ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY

విజయవాడ 18-2-2026 బుధవారం సిటీ సంపుటి 52 . సంచిక 189

రూ. 6-50 పేజీలు 14

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు స్వాగతం పలుకుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్. చిత్రంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

తీరంలో యుద్ధ నౌకల జాతర

రాష్ట్రపతి విందుతో లాంఛనంగా ప్రారంభమైన ఐఎఫ్ఆర్

నేడు ఐఎన్ఎస్ సుమేధలో ప్రయాణించనున్న ద్రౌపదీ ముర్ము

ఈనాడు, విశాఖపట్నం; సింధియా, న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము మంగళవారం రాత్రి విశాఖ ఈఎన్‌సీ ఆఫీసర్స్ మెస్‌లో విందు (ప్రెసిడెన్షియల్ బాంక్వెట్) ఇచ్చారు. ఈ అంతర్జాతీయ ఉత్సవానికి హాజరవుతున్న (మిగతా 11లో)

ఐఎన్ఎస్ విక్రాంత్ రాజసం

ఫ్రాన్స్‌తో బంధం బలోపేతం

కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ అసెంబ్లింగ్ యూనిట్‌ను ముంబయి నుంచి వర్చువల్‌గా ప్రారంభిస్తున్న ప్రధాని మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్

ఆ దేశంతో భాగస్వామ్యం ఇక ప్రత్యేకం

- రక్షణ, వాణిజ్యం, టెక్నాలజీల్లో మరింత విస్తృతం
- మోదీ-మెక్రాన్ చర్చల్లో నిర్ణయం.. 21 ఒప్పందాలు ఖరారు
- ముంబయిలో ఫ్రాన్స్ అధ్యక్షుడి జాగింగ్
- కర్ణాటకలో హెలికాప్టర్ల అసెంబ్లింగ్ యూనిట్ ప్రారంభం

ముంబయి

తమ మధ్య సంబంధాలను 'ప్రత్యేక ప్రపంచవ్యాప్త వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచాలని భారత్-ఫ్రాన్స్ నిర్ణయించాయి. ప్రపంచంలో భౌగోళిక, రాజకీయ కల్లోల పరిస్థితుల్లో రక్షణ, వాణిజ్యం, కీలక ఖనిజాలు, ఉన్నత సాంకేతికత రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని గణనీయంగా పెంచుకోవాలని భారత ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ప్రతినబూనారు. మోదీ ఆహ్వానం మేరకు మూడురోజుల పర్యటన నిమిత్తం మెక్రాన్ మంగళవారం తెల్లవారుజామున ముంబయి చేరుకున్నారు. మెక్రాన్‌ను మోదీ సాదరంగా స్వాగతించారు. లోక్‌భవన్‌లో ఇరువురు నేతలూ ద్వైపాక్షిక చర్చలు జరిపారు. వ్యూహాత్మక సంబంధాలను బలోపేతం చేయడం, (మిగతా 11లో)

రక్షణ ఒప్పందం పునరుద్ధరణ

ఈనాడు, బెంగళూరు: ఫ్రాన్స్‌తో భారత రక్షణ ఒప్పందాన్ని పదేళ్లకు పునరుద్ధరించేలా రెండు దేశాలూ కీలక నిర్ణయం తీసుకున్నాయి. మంగళవారం బెంగళూరులో నిర్వహించిన ఇరు దేశాల ఆరో ద్వైపాక్షిక రక్షణ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఫ్రాన్స్ రక్షణ మంత్రి కేథరిన్ వోట్రిన్, ఇరు దేశాల త్రివిధ దళాధిపతులు పాల్గొన్నారు. రాజ్‌నాథ్ మాట్లాడుతూ- ఫ్రాన్స్‌తో ఒప్పందం.. రక్షణ వ్యవస్థలను ఆధునికీకరించేందుకు ఉపయోగపడుతుందన్నారు.

ఎదురింటోడే యముడయ్యాడు

ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి.. ఆపై నీటి డ్రమ్ములో ముంచి హత్య

మదనపల్లెలో ఘాతుకం

11 లో

శ్రీసిటీలో క్యారియర్ ఏసీ యూనిట్

రూ. వెయ్యి కోట్ల పెట్టుబడితో ఏర్పాటుకు సిద్ధం

వెయ్యి మందికి ఉద్యోగాలు • కుదిరిన ఒప్పందం

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: హీటింగ్, వెంటిలేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ (హెచ్‌వీఏసీ) రంగంలో అగ్రగామిగా ఉన్న క్యారియర్ ఎయిర్ కండిషనింగ్ రిఫ్రిజిరేషన్ లిమిటెడ్ సంస్థ శ్రీసిటీలో కొత్త తయారీ కేంద్రం ఏర్పాటుకు లీజ్ డీడ్‌పై సంతకం చేసింది. రూ.వెయ్యి కోట్లతో ఏర్పాటుచేసే ఈ కేంద్రం ద్వారా వెయ్యి మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి. మరో రెండువేల మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. 39 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటయ్యే ఈ కేంద్రంలో సుస్థిర, ఇంధన సామర్థ్యం కలిగిన కూలింగ్ పరిష్కారాలపై ప్రధానంగా దృష్టి సారిస్తారు. ఈ మేరకు తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ సమక్షంలో క్యారియర్ ఎండీ సుందరేశన్ నారాయణన్, శ్రీసిటీ ఎండీ డా. రవీంద్ర సన్నారెడ్డి పరస్పర ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. (మిగతా 11లో)

కలెక్టర్ వెంకటేశ్వర్ సమక్షంలో ఒప్పందం చేసుకుంటున్న క్యారియర్ ఎండీ సుందరేశన్ నారాయణన్, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి

ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

అక్రమ మైనింగ్ కేసు నుంచి విముక్తి కల్పించాలన్న పిటిషన్ కొట్టేసిన సుప్రీంకోర్టు

- తెలంగాణ హైకోర్టు తీర్పునకు సమర్థన
- ఇక శ్రీలక్ష్మి విచారణను ఎదుర్కోవడం తప్పనిసరి

ఈనాడు, దిల్లీ: ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నిందితురాలి (ఏ6)గా ఉన్న ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసు నుంచి తనకు విముక్తి కల్పించాలంటూ ఆమె దాఖలు చేసిన ఎస్ఎల్‌పీని సుప్రీంకోర్టు కొట్టేసింది. ఈ కేసులో శ్రీలక్ష్మికి వ్యతిరేకంగా తగిన సాక్ష్యాధారాలున్నందున ఆమె విచారణను ఎదుర్కోవాల్సిందేనని గతేడాది జులై 25న తెలంగాణ హైకోర్టు ఇచ్చిన (మిగతా 11లో)



INSTITUTE OF ORTHOPAEDIC SCIENCES

KIMS HOSPITALS

Centre of Excellence in

DEPARTMENT OF SPORTS ORTHOPAEDICS, ARTHROSCOPY, SHOULDER & HAND SERVICE

Heartily Welcomes

Dr. R. A. Purnachandra Tejaswi,
Dr. Manish Kumar Jain & Dr. Harikrishna Bachu

Dr. R. A. Purnachandra Tejaswi
MS (Ortho), DNB (Ortho), FAAC (Fellow of Arthroscopy Association of Canada) Fellowship in Sports Medicine & Arthroscopy of Shoulder Hip and Knee (Dalhousie University, Canada)
Fellowship in Hip and Knee Reconstructive Surgery (Heidelberg, Germany)
Director and Head, Department of Sports Orthopaedics, Arthroscopy & Shoulder Service.
Senior Consultant Orthopaedic Surgeon

Dr. Manish Kumar Jain
MS (Ortho), DNB (Ortho),
D.Ortho, FNB (Hand & Microsurgery)
Fellow in Congenital Hand Deformities
Senior Consultant Wrist, Hand and Brachial Plexus Surgeon

Dr. Harikrishna Bachu
D.Ortho, DNB (Ortho), FARS, FIJR, MNAMS
Fellowship in Arthroscopy and Sport Injuries
Senior Consultant Orthopaedic Trauma and Joint Replacement Surgeon

For appointments, call:
63008 00300, 63058 61497, 040 4488 5000
Hospital Address: Minister Road, Secunderabad, Telangana.

www.kimshospitals.com

(c) eenadu

అమరావతిలో క్యాట్ శాశ్వత బెంచ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వ చర్యలు

- విజయవాడ బెంచ్‌లో 1,420 కేసుల పరిష్కారం
- 50 రోజుల సిట్టింగ్‌లోనే 146 శాతం పరిష్కార రేటు

ప్రగతి పత్రం చదువుతున్న క్యాట్ అడ్మినిస్ట్రేటివ్ సభ్యులు వీఎన్‌కే కౌముది తదితరులు

ఈనాడు, అమరావతి: అమరావతిలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రైబ్యునల్ సర్కూట్(క్యాట్) శాశ్వత బెంచ్ ఏర్పాటుకు భూకేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చర్యలు ప్రారంభించిందని ఆ సంస్థ తెలిపింది. విజయవాడలోని క్యాట్ బెంచ్ ఏర్పాటు చేసిన ఏడాది కాలంలో 1,420 కేసులు పరిష్కరించినట్లు పేర్కొంది. 50 రోజుల సిట్టింగ్‌లో కేసుల పరిష్కారం 146 శాతంగా నమోదైనట్లు వివరించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ నవీన్‌కుమార్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'అమరావతిలో శాశ్వత బెంచ్ ఏర్పాటు చేస్తే కేసుల పరిష్కారం మరింత సులభతరం అవుతుంది. ఏపీ పరిధిలోని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, ప్రభుత్వ పింఛన్‌దారులు తమ సేవలకు సంబంధించిన వివాదాల్లో విజయవాడ బెంచ్ ద్వారా సత్వర న్యాయం పొందుతున్నారు. ప్రతి నెల మూడో వారంలో ఏడు రోజుల పాటు ఇక్కడ విచారణ జరుగుతోంది. హైదరాబాద్ బెంచ్ నుంచి సభ్యులు, సిబ్బంది వస్తున్నారు" అని క్యాట్ ప్రస్తావించింది. కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ మెంబర్లు వీఎస్‌కే కౌముది(విశ్రాంత ఐపీఎస్), ఆన్‌లైన్ ద్వారా శాలిని మిశ్రా(విశ్రాంత ఐఏఎస్) తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శనగల కొనుగోళ్లు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో బుధవారం నుంచి మద్దతు ధరకు శనగలు కొనుగోలు చేయనున్నట్లు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రబీలో 3.25 లక్షల హెక్టార్లలో శనగ సాగైందని.. సుమారు 3.77 లక్షల టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేసినట్లు వివరించారు. '2025-26 రబీ పంటకు సంబంధించి ధరల మద్దతు పథకం కింద 94,500 టన్నుల శనగ కొనుగోలుకు కేంద్రం నుంచి మంగళవారం ఆదేశాలు అందాయి. రైతులు తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో సీఎం యాప్‌లో పేర్లు నమోదు చేసుకుని పంట విక్రయించుకోవచ్చు. కొనుగోలు చేసిన శనగలకు 15 రోజుల్లో నగదు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటాం' అని మంత్రి వివరించారు.

APSRTC
TENDER NOTICE

Tenders are invited through ONLINE ("www.tender.apeprocurement.gov.in") for **1. Providing Civil Infra structure for e-Bus Depots at a)** Rajamahendravaramu in East Godavari District. b) Vidhyadharapuramu in NTR District. c) Mangalagiri & Guntur in Guntur District. d) Nellore in SPSR Nellore District. e) Mangalam in Tirupati District. f) Kadapa in YSR District.
For full Tender Notice please visit "www.apsrtc.ap.gov.in". For Online participation please visit "https://tender.apeprocurement.gov.in". NOTE: Bid Document download Start Date & Time: **24.03.2026, 4.00 PM,** Bid Submission Closing Date & Time : **09.04.2026, 4.00 PM.** Further details: Ph. No: 9948465588/9959224586 (10.00 AM to 5.30 PM). APSRTC reserves the right to cancel or reject any tender or all the tenders of this notification without assigning any reason at any stage.
NIT NO. 26/CCE/APSRTC/2025-26, Dt.16.02.2026 — Chief Civil Engineer, APSRTC, Vijayawada

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 10/2025-26, తేది: 13-02-2026
కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్.డివిజన్ మార్కాపురం పరిధిలోని 11 పనులకు అంచనా విలువ రూ. **400.00 లక్షలకు** గాను 15th FC & PMABHIM గ్రాంటు ద్వారా ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ల లభ్యమగు తేది: 19-02-2026, మ. 3 గం.ల నుండి 05-03-2026, మ. 3 గం.ల వరకు. పూర్తి వివరాలను ఈ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.inలో చూడగలరు.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్. డివిజన్, మార్కాపురం
DIPR No. 19098/CL/ADVT/1/1/2021-22

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పంచాయతీరాజ్ శాఖ
ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం. 22/డి.1/2025-26, సివి నెం. 111 నుండి 116/25-26, తేది: 12-02-2026
గుంటూరు జిల్లా పరిధిలోని వివిధ నియోజకవర్గములలో ఎ.పి.ఆర్.ఆర్.ఎస్.పి. ప్రాజెక్ట్ ద్వారా పి.ఆర్.ఆర్. (ఫ్లెక్స్), జిల్లా ప్రజా పరిషత్ మరియు యం.పి.ఆర్.ఎస్., కర్నూల్ (శ్రీ ఆర్.కృష్ణయ్య) నిధులు క్రింద మంజూరైన "6" పనులకు అంచనా విలువ రూ. **144.75 లక్షలకు** టెండర్లు ది. 18-02-2026 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.apeprocurement.gov.in ద్వారా కోరబడుచున్నవి.
సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, (పి.ఆర్) పి.ఐ.యు. డివిజన్, గుంటూరు
DIPR No. 19095/CL/ADVT/1/1/2021-22

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి — ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
మార్కెటింగ్ విభాగం
టి.టి.దేవస్థానములు, మార్కెటింగ్ విభాగమునకు ఈ-టెండర్ల ద్వారా, ఐదు పేర్కొన్న అయిటమ్స్ 1) 1,25,00,000 సంఖ్యల బయోకంపోస్టబుల్ అట్టా క్యారీ కవర్లు, 2) 300 క్వాష్ జెరాల్ యూజ్ షెడ్డెడ్ లిక్విడ్ (ప్రతీ క్యాన్ 5 లీటర్లు పొందును), సరఫరా నిమిత్తం ఈ-టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు ప్రకటన మరియు టెండరు వివరాల కొరకు లాగిన్ అవ్వవలసిన వెబ్‌సైట్ http://www.tirumala.org మరియు https://tender.apeprocurement.gov.in. తదుపరి వివరాల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం.0877-2264078, 2264555. ఫ్యాక్స్ నెం.0877-2264554.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No.401), Date: 17.02.2026. — కార్యనిర్వహణాధికారి

ANDHRA PRADESH STATE CIVIL SUPPLIES CORPORATION LIMITED
Head Office: 10-152/1, Sri Sai Towers, Bandar Road, Kanuru, Vijayawada - 520007
Lr.No.Mktg.M6/RG Dal/Tenders/April'2026 to June'2026 Dt: 17.02.2026
NATIONAL SHORT TENDER NOTICE
BIDS ARE INVITED FROM ELIGIBLE BIDDERS FOR SUPPLY OF 1687.500 MTs (+25%) OF R.G Dall IN 1 KG PACKET FORM WITH SECONDARY PACKING IN 50 KG NEW POLYPROPYLENE (PP) BAGS UNDER ICDS/THR SCHEMES FOR THE MONTHS FROM APRIL'2026 to JUNE'2026 (Three Months) TO ALL THE MLS POINTS OF (26) DISTRICTS IN ANDHRA PRADESH STATE.
All the interested R.G Dall Manufacturers in All Over India may visit www.apscscl.in & www.neml.in to view and download tender documents at free of cost.
Interested bidders need to register in portal as vendor with NCDEX e Markets Limited to participate in the tenders. **Contact Tel: 9962059599 or 9032429420 or 9885549722 and Email: askus@neml.in.**
Last date for registration and completion of formalities for the e-auction shall be up to **25.02.2026 at 5.00 P.M** and the tentative date of online e-auction through NeML platform would be **27.02.2026** from **11.00 A.M** onwards.
Sd/-
VC & MANAGING DIRECTOR

గుంటూరు నగరపాలక సంస్థ
"ఇ"- ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
ఇ టి నెం. 78,82/2025-2026, తేదీ.17-02-2026
గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు గాను "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫార్మ్ ద్వారా టెండర్ పద్ధతిన రిజిస్టరు కాంట్రాక్టుదారుల నుండి టెండర్లు కోరబడుచున్నవి. ఇతర వివరములకు www.apeprocurement.gov.in (e procurement platform) వద్ద చూడవచ్చును.

(A) షార్ట్ టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	08
అంచనా మొత్తం	:	18,38,000/-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండర్ బిడ్ కనపడు తేదీ	:	17.02.2026 ఉదయం 10:30 AM
టెండర్ బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ	:	24.02.2026 మధ్యాహ్నం 3:00 PM
టెండరు బిడ్‌లను తెరచు తేదీ	:	24.02.2026 మధ్యాహ్నం 3:15 PM

(B) షార్ట్ టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	01
అంచనా మొత్తం	:	9,85,000/-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండర్ బిడ్ కనపడు తేదీ	:	17.02.2026 ఉదయం 10:30 AM
టెండర్ బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ	:	20.02.2026 మధ్యాహ్నం 3:00 PM
టెండరు బిడ్‌లను తెరచు తేదీ	:	20.02.2026 మధ్యాహ్నం 3:15 PM

(C) షార్ట్ టెండర్ నోటీసు

మొత్తం పనుల సంఖ్య	:	06
అంచనా మొత్తం	:	1,64,08,000/-
పనుల వివరములు	:	రోడ్లు, కాలువలు మరియు ఇతర అభివృద్ధి పనులు
టెండర్ బిడ్ కనపడు తేదీ	:	17.02.2026 ఉదయం 10:30 AM
టెండర్ బిడ్‌లను వేయుటకు ఆఖరు తేదీ	:	04.03.2026 మధ్యాహ్నం 3:00 PM
టెండరు బిడ్‌లను తెరచు తేదీ	:	04.03.2026 మధ్యాహ్నం 3:15 PM

Sd/- Superintending Engineer (FAC)
Guntur Municipal Corporation

విలువలు, విధానాలపై కుటుంబ సభ్యులకు స్పష్టత ఉండాలి

- సమర్థులే నాయకత్వ పగ్గాలు చేపట్టాలి
- అప్పుడే కుటుంబ వ్యాపారాలు దీర్ఘకాలం నిలుస్తాయ్
- రామోజీ గ్రూప్ సంస్థల విజయానికి కారణాలివే..
- భారతీయ కుటుంబ వ్యాపారాలపై హార్వర్డ్ బిజినెస్ స్కూల్ చర్చలో మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్ వ్యాఖ్యలు

చర్చా కార్యక్రమంలో మాట్లాడుతున్న మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్. చిత్రంలో జోష్ బారన్, రిషబ్ ష్రాఫ్, అపూర్వ పారేఖ్

బోస్టన్: వ్యాపార సంస్థల నిర్మాణంలో అనుసరించాల్సిన విధానాలు, పాటించాల్సిన విలువలపై కుటుంబ సభ్యులందరికీ స్పష్టమైన అవగాహన ఉన్నప్పుడే.. కుటుంబ వ్యాపారాలు దీర్ఘకాలం మనగలుగుతాయని మార్గదర్శి చిట్‌ఫండ్స్ ఎండీ శైలజా కిరణ్ అన్నారు. రామోజీ గ్రూపు సంస్థల విజయానికి అదే ప్రధాన కారణమని పేర్కొన్నారు. 'దీర్ఘకాలిక వ్యూహంతో నిర్మాణం: దృఢత్వం, వారసత్వం, భారతీయ కుటుంబ వ్యాపారాలు' అనే అంశంపై అమెరికాలోని హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో ఈ నెల 15న నిర్వహించిన చర్చా కార్యక్రమంలో శైలజా కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అంశాలపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. తాను సారథ్య పగ్గాలు చేపట్టేనాటికి మార్గదర్శి చిట్‌ఫండ్స్‌కు కేవలం 12 శాఖలు ఉండేవని గుర్తుచేశారు. కంపెనీపై ప్రజలకు అపార విశ్వాసం ఉండటంతో తాను దాన్ని ఇతర రాష్ట్రాలకు సైతం విస్తరించగలిగానని తెలిపారు. ప్రస్తుతం మార్గదర్శి చిట్‌ఫండ్స్ శాఖోపశాఖలుగా విస్తరించి.. రూ.12 వేలకోట్లకు పైగా వార్షిక టర్నోవరుతో దూసుకెళ్తోందని చెప్పారు.

ఉత్తమ వ్యక్తులకే పగ్గాలు దక్కాలి

కుటుంబ వ్యాపారాల నాయకత్వ పగ్గాలు వారసత్వంగా.. కుటుంబంలోని పెద్దవారి చేతికే వచ్చే రోజులు పోతున్నాయని శైలజా కిరణ్ అన్నారు. చదువు, సరైన ఆలోచనా దృక్పథం, మెరుగైన ప్రవర్తన.. ఇలా అన్ని సామర్థ్యాలూ ఉన్న ఉత్తమ వ్యక్తులకు పగ్గాలు దక్కినేనే కంపెనీలు వృద్ధి బాటలో పయనిస్తాయని పేర్కొన్నారు. నాయకత్వ హోదాల్లో ఉన్నవారు మేధో సామర్థ్యాలతోపాటు మానసిక పరిపక్వత కలిగి ఉండటం ఎంతో అవసరమన్నారు. చిత్తశుద్ధితో పనిచేసేలా ఉద్యోగుల్లో స్ఫూర్తి నింపుతూ వారు ముందుకు సాగాల్సి ఉంటుందని వ్యాఖ్యానించారు. నేటి యువత ఈ విషయాల్ని గుర్తించి.. వ్యాపార బాధ్యతలను చేపట్టేందుకు అవసరమైన అర్హతలను సాధించేందుకు శ్రమించాలని సూచించారు.

కలిసి ఉంటేనే బలమని విశ్వసించాం

రామోజీ గ్రూప్ సంస్థలు విజయవంతంగా నడుస్తుండటానికి.. తమ కుటుంబం విడిపోకుండా, కలిసి ఉండటం మరో కారణమని శైలజా కిరణ్ పేర్కొన్నారు. "కలిసి కొనసాగుతారా.. లేక విడిపోయి ఎవరి వ్యాపారాలు వారు చూసుకుంటారా.. అని రామోజీ గ్రూప్ వ్యవస్థాపకుడు, మా మామగారు రామోజీరావు సుమారు 12-13 ఏళ్ల కిందట మమ్మల్ని అడిగారు. ఆ సమయంలో దాదాపు 14-15 ఏళ్ల వయసున్న మా అమ్మాయి (ముగ్గురు కుమార్తెల్లో ఒకరు) చెప్పిన మాట ఇప్పటికీ బాగా గుర్తుంది. చేతికి ఉన్న ఐదు వేళ్లు విడివిడిగా ఉంటే, వాటితో పెద్దగా ఏమీ చేయలేమని.. ఐదు వేళ్లను కలిపి ఉంచితే మాత్రం చాలా బలం వస్తుందని నాడు తను పేర్కొంది. కలిసి ఉండటం ఎంత బలిమో మా కుటుంబ సభ్యులందరికీ తెలుసు" అని ఆమె వివరించారు.

రామోజీరావు కష్టపడి పనిచేయడం నేర్పించారు

రామోజీ గ్రూపు సంస్థల వ్యవస్థాపకుడు రామోజీరావు తమ కుటుంబ సభ్యులందరికీ కష్టపడి పనిచేయడం నేర్పించారని శైలజా కిరణ్ తెలిపారు. సవాళ్లను స్వీకరిస్తూ.. కొత్త వ్యాపారాలను నిర్మిస్తూ ముందుకు సాగేలా ఆయన ప్రోత్సహించారని చెప్పారు. "మేం కుటుంబపరంగా ఒక రాజ్యాంగాన్ని రాసుకున్నాం. పాటించాల్సిన విలువలు, సూత్రాలను రాతపూర్వకంగా సిద్ధం చేసుకున్నాం. వివాదాలు తలెత్తినప్పుడు వాటిని పరిష్కరించుకునే మార్గాలనూ ఏర్పాటుచేసుకున్నాం. మా కుటుంబంలో ఎవరూ డబ్బును ఇష్టారీతిన ఖర్చుపెట్టరు. ఎలాంటి వ్యాపారాలు చేయాలి.. ఎలా చేయాలి.. ఏం చేయకూడదు.. ఇవన్నీ మేం చర్చించుకుంటాం. నైతికంగా, చట్టబద్ధంగా సరైనవి మాత్రమే చేస్తాం. వ్యాపార సంస్థల నిర్మాణంలో వ్యవహరించే తీరుపై మా కుటుంబ సభ్యుల మధ్య స్పష్టమైన అవగాహన ఉంది" అని వివరించారు. రామోజీ గ్రూప్‌లోని అన్ని వ్యాపారాలకూ తాము సమ ప్రాధాన్యమిస్తుంటామని.. వాటి వృద్ధికి నిరంతరం కృషి చేస్తుంటామని ఆమె చెప్పారు.

బయటి వ్యక్తులనూ తీసుకోవాలి

కుటుంబ వ్యాపారాల్లో బయటి నిపుణులు, అనుభవజ్ఞులను ఉన్నత స్థానాల్లో నియమించుకోవడం మంచిదేనని శైలజా కిరణ్ అభిప్రాయపడ్డారు. "పనిగంటల విషయంలో మనందరికీ పరిమితులు ఉంటాయి. రోజుకు 12-14 గంటలకు మించి పనిచేయలేం. ఆ సత్యాన్ని గుర్తించాలి. 'నువ్వు లేకపోతే కంపెనీ పరిస్థితి ఏంటి..? అందుకోసం ఏమైనా ప్రణాళికలు రూపొందించావా?' అని ఒకరోజు మా మామగారు (రామోజీరావు) నన్ను అడిగారు. వ్యవస్థలు నిరంతరం సజావుగా నడవాలన్నది ఆయన ఆకాంక్ష. కొన్ని బాహ్యశక్తుల వల్ల కొంతకాలం మేం సంక్షోభాన్ని ఎదుర్కొన్నాం. అలాంటి సమయంలోనూ మేం చాలా దృఢంగా ఉన్నాం. మనం మాత్రమే పనిచేస్తే.. ఒక స్థాయిదాకా మాత్రమే వెళ్లగలం. అంతకుమించి ఎదగాలంటే బయటి నిపుణులూ అవసరం. 2-3 ఏళ్లుగా మా కంపెనీల్లో కీలక స్థానాల్లోకి మరింత మెరుగైన వ్యక్తులను తీసుకుంటున్నాం. మార్గదర్శి చిట్‌ఫండ్స్‌లో చేపట్టిన కొత్త నియామకాలతో ఇంకా స్థిరత్వం సాధించాం. ఇప్పుడు నేను లేకున్నా కంపెనీ కార్యకలాపాలు సజావుగా నడుస్తాయన్న విశ్వాసం నాకుంది' అని వివరించారు. బయటి వ్యక్తులను కుటుంబ కంపెనీల్లో ఉన్నత స్థానాల్లోకి తీసుకున్నప్పుడు.. వారిని కుటుంబ సభ్యుల్లానే చూసుకోవాలని శైలజా కిరణ్ సూచించారు. కంపెనీ విషయంలో కుటుంబం ఏం సమస్యిస్తోందో, ఎలాంటి విలువలు పాటించాలో వారికి స్పష్టంగా తెలియజేయాలని పేర్కొన్నారు. కొత్తగా వచ్చినవారు, కంపెనీల్లో అప్పటికే ఉన్న అనుభవజ్ఞులు కలిసికట్టుగా పనిచేసేలా చూడాల్సిన బాధ్యత నాయకత్వ హోదాల్లోని వారిదేనని అన్నారు.

- చర్చలో పాల్గొన్న పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ అపూర్వ పారేఖ్ మాట్లాడుతూ.. భారత్‌లో కుటుంబ వ్యాపారాలు క్రమంగా పరివర్తనం చెందుతున్నాయని అన్నారు. ఒకప్పుడు సంస్థల వ్యవస్థాపకులు అన్నీ తామై వ్యవహరించేవారని, ప్రస్తుతం ఇతరులకూ బాధ్యతలు అప్పగించే ధోరణి పెరుగుతోందని పేర్కొన్నారు. వ్యాపార యజమానులైన కుటుంబ సభ్యులు, వారు నియమించుకునే నిపుణులు కలిసికట్టుగా పనిచేస్తే మెరుగైన ఫలితాలు సాధించడం తేలికవుతుందని అభిప్రాయపడ్డారు.
- సిరిల్ అమర్‌చంద్ మంగళ్‌దాస్ కంపెనీ ఇంటర్నేషనల్ బిజినెస్ డెవలప్‌మెంట్ హెడ్ రిషబ్ ష్రాఫ్ మాట్లాడుతూ.. భారత్‌కు చెందిన కుటుంబ వ్యాపారాలు విదేశాల్లో విస్తరించడంపైనా ఇటీవలి కాలంలో బాగా దృష్టిపెడుతున్నాయని తెలిపారు. అవి తమ పెట్టుబడులను ఒకే రంగానికి పరిమితం చేయకుండా వివిధ రంగాలకు మళ్లిస్తున్నాయని పేర్కొన్నారు. హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌కు చెందిన జోష్ బారన్ (ప్రొఫెసర్ ఆఫ్ స్ట్రాటజీ ఇన్ ఫ్యామిలీ బిజినెస్) సైతం ఈ చర్చలో పాల్గొన్నారు.

శ్రీవారి లడ్డూ నాణ్యత విషయంలో రాజీ లేదు

- నెయ్యి సేకరణలో పారదర్శకత
- 65 లక్షల కిలోల సేకరణకు చర్యలు
- 62 శాతం నందిని డెయిరీ నుంచే
- గుత్తాధిపత్యానికి చెక్.. అపోహలపై తితిదే స్పష్టత

ఈనాడు డిజిటల్, తిరుపతి; తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదం నాణ్యత, పవిత్రత కాపాడటమే ధ్యేయంగా నెయ్యి కొనుగోలు విధానంలో విప్లవాత్మక మార్పులు చేపట్టినట్లు తితిదే మంగళవారం ప్రకటించింది. గతంలో వచ్చిన విమర్శలను దృష్టిలో ఉంచుకొని, ప్రస్తుత బోర్డు ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు ఆధ్వర్యంలో పారదర్శకతకు పెద్దపీట వేస్తున్నట్లు వెల్లడించింది. నెయ్యి రవాణాలో నాణ్యత దెబ్బతినకుండా ఉండేందుకు సేకరణ పరిధిని 1,500 కి.మీ. నుంచి 800 కి.మీ.కు తగ్గించామని, ట్యాంకర్లకు జీపీఎస్ లాక్ సిస్టమ్ తప్పనిసరి చేశామని వెల్లడించింది. ఎఫ్ఎస్ఎస్ఆర్ నిబంధనలతో పాటు ఐఎస్ఓ 17678:2019, ఐఎస్ కోడ్ 7770:1975 ప్రమాణాలు కలిగినవారు మాత్రమే టెండర్లలో పాల్గొనేలా నిబంధనలు రూపొందించామని తెలిపింది. ఎఫ్ఎస్ఎస్ఏఐ స్కోర్ బోర్డు విధానం ద్వారానే డెయిరీలను ఎంపిక చేస్తున్నట్లు స్పష్టం చేసింది. దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కల్తీ నెయ్యి వ్యవహారంలో ఆరోపణలు, వాస్తవాలను తితిదే వెల్లడించింది. ఆ వివరాలిలా ఉన్నాయి..

నందినికే అగ్రతాంబూలం..

"నందిని (కేఎంఎఫ్) డెయిరీని టెండర్ల నుంచి తప్పించారన్న ప్రచారంలో వాస్తవం లేదు. 2024-25 కాలానికి సంబంధించి మొత్తం 7 టెండర్లలో 'నందిని' ఏకంగా నాలుగింటిని దక్కించుకుంది. మొత్తంగా 40 లక్షల కిలోల నెయ్యి సరఫరాకు ఆ సంస్థ అర్హత సాధించింది. ప్రస్తుతం అవసరమైన నెయ్యిలో 62 శాతాన్ని ఆ డెయిరీనే సరఫరా చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో (2019-24) 'నందిని' కి ఒక్క టెండరూ దక్కలేదు" అని తితిదే వెల్లడించింది. ఇందాపూర్ డెయిరీకే టెండర్లు కట్టబెట్టారన్న ఆరోపణలనూ తితిదే ఖండించింది. ఆ సంస్థ కేవలం 2 టెండర్లకు (మొత్తం 10 లక్షల కిలోలు) అర్హత సాధించిందని తెలిపింది. నందిని, మదర్, సంగం, ఇందాపూర్ వంటి డెయిరీలు నాణ్యత ప్రమాణాల పరీక్షల్లో నెగ్గిన తర్వాతే ఆర్డర్లు పొందాయని వివరించింది.

ధరల పెంపు శాస్త్రీయమే

నెయ్యి ధరల పెంపుపై వస్తున్న విమర్శలకు తితిదే బదులిచ్చింది. 2016లో రూ.17-20 మధ్య ఉన్న ఆవు పాల ధర ప్రస్తుతం 147% పెరిగి రూ.42కు చేరిందని, ఆ మేరకే నాడు రూ.278గా ఉన్న నెయ్యి ధర ఇప్పుడు రూ.658కి చేరిందని వివరించింది. ఎన్‌డీడీబీ నిపుణులు సూచించిన ధరలు, దేశవ్యాప్త మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకొనే ధరలు నిర్ణయించామని స్పష్టం చేసింది. శ్రీవారి ప్రసాద పవిత్రతను కాపాడటానికి తాము కట్టుబడి ఉన్నామని బోర్డు పునరుద్ఘాటించింది.

మాకు పింఛన్లు వద్దు

శ్రీలంక చట్టసభ సభ్యుల నిర్ణయం

కొలంబో: శ్రీలంక చట్టసభ సభ్యులు కీలక నిర్ణయం తీసుకున్నారు. పదవీకాలం ముగిశాక పింఛన్లు తీసుకోరాదని వారు నిర్ణయించారు. ఎన్నికల సమయంలో అధికార పార్టీ ఇచ్చిన హామీకి కట్టుబడి ఈ నిర్ణయానికి వచ్చారు. మంగళవారం 225 మంది సభ్యుల చట్టసభలో ఈ తీర్మానానికి అనుకూలంగా 154 మంది ఓటేశారు. దేశంలో ఆర్థిక సంక్షోభం తలెత్తి.. పెద్దఎత్తున అల్లర్లు చెలరేగిన తర్వాత.. ఏర్పడిన దిసనాయకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం.

ఏపీలో వేగవంతమైన అభివృద్ధి

'ఎక్స్'లో బిల్‌గేట్స్

ఈనాడు, అమరావతి: ఏఐ, సాంకేతికతను ఉపయోగించుకుని వ్యవసాయం, విద్య, ఆరోగ్యరంగాల్లో ఆవిష్కరణలతో ఆంధ్రప్రదేశ్ వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటన తనకు ఉత్సాహాన్నిచ్చిందని వివరించారు. ఏపీ పర్యటన సందర్భంగా తనకు స్వాగతం పలికిన సీఎం చంద్రబాబుకు మంగళవారం ఆయన 'ఎక్స్' వేదికగా ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బిల్‌గేట్స్ పర్యటన, ఆర్టీజీఎస్‌కు సంబంధించి చంద్రబాబు చేసిన పోస్టును ట్యాగ్ చేశారు.

శ్రీపెరుంబుదూర్‌లో అతిపెద్ద కార్మిక ఆసుపత్రి

తమిళనాడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో ప్రకటన

ఈనాడు, చెన్నై: తమిళనాడులోని కాంచీపురం జిల్లా శ్రీపెరుంబుదూర్‌లో కార్మికుల కోసం దేశంలోనే అతిపెద్ద ఆసుపత్రి నిర్మించనున్నట్లు ఆర్థికశాఖ మంత్రి తంగం తెన్నరసు ప్రకటించారు. 18,720 పడకల ఈ ఆసుపత్రి నిర్మాణానికి రూ.706 కోట్లు కేటాయించారు. మంగళవారం అసెంబ్లీలో మొత్తం రూ.4,67,264 కోట్లతో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టారు. తొలి సారిగా షిప్ బిల్డింగ్ ఇండస్ట్రీ పాలసీని రాష్ట్రంలో తీసుకొస్తున్నట్లు ప్రకటించారు. మొదటి ప్రాజెక్టును తూత్తుకుడిలో రూ.5,200 కోట్లతో ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఔషధ, ఇంజినీరింగ్‌లాంటి ఉన్నత విద్యా కోర్సులను తమిళ భాషలో అందించే ప్రయత్నం చేపట్టనున్నట్లు మంత్రి వెల్లడించారు. 'ముత్తమిళ్ అరిజ్ఞర్' ప్రాజెక్టు కింద ఈ తరహా కోర్సులకు చెందిన పుస్తకాల్ని తమిళంలోకి అనువదించనున్నట్లు వివరించారు.

రూ.500 కోట్ల రుణం తీసుకునేందుకు ఏపీపీఎఫ్‌సీఎల్‌కు అనుమతి

ఈనాడు, అమరావతి: హడ్కో రుణ వాయిదా చెల్లించేందుకు రూ.500 కోట్ల రుణంగా తీసుకునేందుకు ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీపీఎఫ్‌సీఎల్)కు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ రుణానికి ప్రభుత్వం హామీ ఇచ్చేందుకు అంగీకరించింది.

శ్రీవారి మహాప్రసాదం కల్తీ ఘోర అపరాధం

- కల్తీ నెయ్యి సరఫరాదారులను కఠినంగా శిక్షించాలి
- సీఎంకు మంత్రాలయం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థ శ్రీపాద లేఖ

ఈనాడు, అమరావతి: తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి వైకాపా ప్రభుత్వ హయాంలో కల్తీ నెయ్యి వినియోగించడంపై మంత్రాలయంలోని శ్రీ రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతి సుబుధేంద్రతీర్థ శ్రీపాద తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా క్షమించరాని నేరం చేశారని ఆయన పేర్కొన్నారు. కల్తీ నెయ్యి సరఫరా చేసి మహాపాపానికి ఒడిగట్టినవారిని చట్టప్రకారం శిక్షించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆయన లేఖ రాశారు. 'కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామివారికి మహానైవేద్యమైన లడ్డూను గతంలో కల్తీ, కలుషిత పదార్థాలతో తయారు చేసి సమర్పించారని తెలుసుకుని తీవ్ర ఆవేదన చెందాను. హిందువులు అత్యంత పవిత్రంగా భావించే శ్రీవేంకటేశ్వరస్వామి వారి మహాప్రసాదాన్ని అపవిత్రం చేయడం మహా అపరాధం. పాపభూయిష్ఠం. సనాతన హిందూధర్మ పరిరక్షణ కేంద్రంగా విరాజిల్లుతున్న మంత్రాలయ శ్రీరాఘవేంద్ర స్వామి మఠం పీఠాధిపతులుగా ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాం. కేంద్ర ప్రభుత్వం, మీ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, నిష్పాక్షికమైన విచారణ జరిపి, కోట్ల మంది హిందువుల మనోభావాలు కాపాడేందుకు చర్యలు తీసుకోవాలి. సనాతన హిందూ ధర్మ విలువల్ని పరిరక్షించాలి' అని ఆ లేఖలో సుబుధేంద్రతీర్థ పేర్కొన్నారు.

మూలుగ మార్పిడి చికిత్స ఎప్పటికి వస్తుంది?

- ఈ చికిత్సకు చెల్లించే ఆర్థికసాయాన్ని పెంచే అంశాన్ని పరిశీలించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులు, వైద్య కళాశాలల్లో మూలుగ (బోన్‌మారో) మార్పిడి చికిత్స అందుబాటులో లేకపోవడాన్ని హైకోర్టు ఆక్షేపించింది. ఇతర రాష్ట్రాల్లో ఈ చికిత్స ఉచితంగా అందిస్తున్నప్పుడు అభివృద్ధి దిశగా పయనిస్తున్న ఆంధ్రప్రదేశ్‌లో ఈ సౌకర్యం లేకపోవడం ఏమిటని ప్రశ్నించింది. డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసే

ఊరేగింపులో సోమస్కందమూర్తి, జ్ఞానప్రసూనాంబిక అమ్మవారు

పట్టువస్త్రాలను తీసుకెళ్తున్న తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి దంపతులు, పక్కన ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఆలయ అధికారులు

నందీశ్వరుడిపై సర్వాంతర్యామి

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సర్వాంతర్యామి అయిన సోమస్కందమూర్తి ఆయనకు ప్రియమైన నందీశ్వరుడిపై, జ్ఞానప్రసూనాంబిక అమ్మవారు కామధేనువుపై కొలువుదీరి శ్రీకాళహస్తి తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం ఉత్సవమూర్తులను తమిళ సంప్రదాయం ప్రకారం అలంకరించి ఈ విశేషోత్సవం నిర్వహించారు. ఆద్యంతం రమణీయంగా సాగిన ఊరేగింపులో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆనవాయితీ ప్రకారం కల్యాణోత్సవం సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరపున తితిదే అదనపు ఈవో వెంకయ్యచౌదరి స్వామి, అమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, శ్రీకాళహస్తి ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, బాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ పాల్గొన్నారు.

శ్రీశైలంలో శాస్త్రోక్తంగా పూర్ణాహుతి

పుష్కరిణిలో చండీశ్వరునికి త్రిశూలస్నానం నిర్వహిస్తున్న వేదపండితులు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం పూర్ణాహుతి, చండీశ్వరునికి అవబృథ స్నానం, వసంతోత్సవ క్రతువులు ఘనంగా నిర్వహించారు. స్వామివారి యాగశాలలో జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా దంపతులు, దేవస్థానం ఛైర్మన్ పోతుగుంట రమేష్‌నాయుడు, ఈవో ఎం.శ్రీనివాసరావు, అర్చకులు, వేదపండితులు ప్రత్యేక పూజలు, కలశోద్వాసన చేశారు. ఆలయ పుష్కరిణిలో చండీశ్వరునికి త్రిశూలస్నానం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు ధ్వజావరోహణం చేశారు. బుధవారం రాత్రి 9 గంటలకు ఆలయ ప్రాంగణంలో శ్రీస్వామిఅమ్మవార్లకు అశ్వవాహన సేవ, పుష్పోత్సవం, శయనోత్సవం, ఏకాంతసేవలు నిర్వహిస్తారు.

21 రోజుల్లో జనన మరణాల నమోదు తప్పనిసరి

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో జనన మరణాల నమోదుకు కొత్త నిబంధనలను ప్రభుత్వం అమల్లోకి తెచ్చింది. 21 రోజుల్లో నమోదు తప్పనిసరి చేసింది. ఈ మేరకు వైద్యారోగ్య శాఖ మంగళవారం ఉత్తర్వులు జారీచేసింది. పుట్టిన/మరణించిన తేదీ నుంచి 21-30 రోజుల్లోపు నమోదు చేస్తే రూ.25 అపరాధ రుసుము చెల్లించాలి. 30 రోజుల తర్వాత నుంచి ఏడాది లోపు నమోదు చేయాలంటే జిల్లా రిజిస్ట్రార్ అనుమతితో పాటు రూ.250 అపరాధ రుసుము చెల్లించాలి. బిడ్డ పుట్టినప్పుడు పేరు నమోదు చేయకపోతే.. 12 నెలలలోపు ఉచితంగా పేరు నమోదు చేసుకోవచ్చు.

ఈనాడు ప్రతిభ
10 వ తరగతి
మోడల్ పేపర్లు
ఫైనల్ పరీక్షల కోసం
స్టడీ మెటీరియల్
TG AP
నిపుణుల జవాబులతో!
https://pratibha.eenadu.net https://eenadupratibha.net

నూరుకోట్లకు బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారులు

- కేంద్ర కమ్యూనికేషన్లశాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

ఈనాడు, దిల్లీ: దేశంలో బ్రాడ్‌బ్యాండ్ వినియోగదారుల సంఖ్య గత పదేళ్లలో ఆరు కోట్ల నుంచి వంద కోట్లకు చేరిందని కేంద్ర కమ్యూనికేషన్లశాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. 2014-2025 మధ్యకాలంలో ఈ గొప్ప మైలురాయిని దాటడం సాధ్యమైందని చెప్పారు. దిల్లీలో జరుగుతున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026లో ఆయన మంగళవారం పాల్గొని ప్రసంగించారు. 'దేశంలో 120 కోట్లమందికిపైగా ఉన్న ఇంటర్నెట్ వినియోగదారులు సృష్టిస్తున్న డేటా ఇప్పుడు కృత్రిమ మేధ అభివృద్ధికి బలమైన పునాదిగా మారుతోంది. ప్రతి గ్రామాన్నీ ఇంటర్‌నెట్‌తో అనుసంధానం చేసి ప్రతి పౌరుడినీ ఏఐ వినియోగానికి సిద్ధం చేయడం ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందున్న ప్రధాన లక్ష్యం. ప్రస్తుతం దేశంలో 5జీ విస్తరణ వేగంగా జరుగుతోంది. గ్రామీణ ప్రాంతాలకూ నెట్ సౌకర్యం అందించే భారత్‌నెట్ వంటి ప్రాజెక్టులు దేశ డిజిటల్ సౌధానికి బలమైన పునాదులుగా నిలుస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో టెలీ డెన్సిటీ 85 శాతం దాటింది. ప్రతి వినియోగదారుడూ నెలకు సగటున 24 జీబీ డేటా ఉపయోగిస్తున్నారు. 42 లక్షల కిలోమీటర్లకుపైగా ఆప్టికల్ ఫైబర్ విస్తరించింది. భవిష్యత్తులో ఏఐ అవసరాలకు అనువైన మౌలిక వసతులు ఇప్పుడు భారత్‌లో సిద్ధంగా ఉన్నాయి. దేశంలో డేటా సెంటర్ల సామర్థ్యం ఏటా 20 శాతం మేర పెరుగుతోంది. విశాఖపట్నంలో గూగుల్ ప్రతిపాదించిన ఏఐ డేటా సెంటర్ భారతదేశంపై అంతర్జాతీయంగా వ్యక్తమవుతున్న నమ్మకానికి నిదర్శనం. ఇది ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ స్టార్టప్‌లను అభివృద్ధి చేయడానికి కొత్త అవకాశాలను తీసుకొస్తోంది. 2014 తర్వాత డేటా ధరలు 95% మేర తగ్గడంతో టెక్నాలజీ కోట్లమందికి చేరువైంది. ఇప్పుడు ఏఐ సేవలను ప్రాంతీయ భాషల్లోనూ అందించి ఆధునిక సాంకేతిక ప్రయోజనాలను ప్రతి భారతీయుడికీ చేరువచేయడానికి కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటోంది. మరోవైపు సైబర్ మోసాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఏఏస్‌టీఆర్ టూల్ ద్వారా 86 లక్షల నకిలీ సిమ్‌కార్డులను, రూ.1,400 కోట్ల విలువైన మోసాలను అడ్డుకున్నాం. ఏఐ ఆధారంగా స్పామ్ గుర్తింపు, మోసాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతున్నాయి' అని పెమ్మసాని పేర్కొన్నారు.

'ఎర్లీ మార్నింగ్ యాంటీనాటల్ క్లినిక్' ప్రచారపత్రాన్ని ఆవిష్కరిస్తున్న కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, మంత్రి లోకేశ్, మంగళగిరి ఎయిమ్స్ రిజిస్ట్రార్ సత్యనారాయణన్, రీసెర్చ్ డీన్ జాయ్ ఘోష్, ఈడీ అహెంతమ్ శాంతాసింగ్, ఎయిమ్స్ అధ్యక్షుడు తపన్‌కుమార్ సాహా, డీన్ రామ్‌మోహన్

వైద్యులకు ఏఐ ప్రత్యామ్నాయం కాదు

- కేంద్ర ఆరోగ్యశాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్
- మంగళగిరి ఎయిమ్స్‌లో ఘనంగా స్నాతకోత్సవం

ఈనాడు- అమరావతి, న్యూస్‌టుడే - మంగళగిరి: 'వైద్యరంగంలో కృత్రిమ మేధ విప్లవాత్మక మార్పులు తెస్తోంది. వ్యాధుల నిర్ధారణ, ఆరోగ్య సేవల్లో క్లిష్ట సమస్యలకు ఏఐ టూల్స్ పరిష్కారాలు చూపిస్తున్నాయి. అయితే వైద్యులకు ఏఐ ఎప్పటికీ ప్రత్యామ్నాయం కాదు' అని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి అనుప్రియా పటేల్ అన్నారు. మంగళవారం గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్‌లో నిర్వహించిన రెండో స్నాతకోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 'వైద్య చికిత్స కోసం ప్రజలు తమ ఆస్తులు పోగొట్టుకోకూడదన్నదే ప్రభుత్వ ఉద్దేశం. పీఎం-జేఏవై ద్వారా 65 కోట్ల మందికి రూ.5 లక్షల చొప్పున ఉచిత వైద్య సదుపాయాలను అందిస్తున్నాం. ప్రధాని మోదీ ఉన్నతాశయంతో తీసుకొచ్చిన యూనివర్సల్ హెల్త్ పాలసీపై ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కేంద్ర మంత్రి చెప్పారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్‌తో కలిసి గర్భిణుల సౌకర్యం కోసం 'ఎర్లీ మార్నింగ్ యాంటీ నాటల్ క్లినిక్' ప్రారంభించారు. 58 మంది వైద్య విద్యార్థులకు పట్టాలు, ముగ్గురికి బంగారు పతకాలు అందజేశారు.

విధి నిర్వహణలో నైతికత మరవొద్దు: మంత్రి లోకేశ్

'వైద్యులు అత్యున్నత నైతిక స్థానంలో ఉంటారు. జీవితానికి, మరణానికి మధ్య నిలబడి ప్రాణదాతలుగా సేవలందిస్తున్నారు' అని మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. కొవిడ్ సమయంలో ప్రపంచమంతా ఇళ్లకే పరిమితమైనప్పుడు, రోగుల ప్రాణాలను కాపాడడానికి వైద్యులు విపత్కర పరిస్థితుల్లో సేవలందించారని గుర్తు చేశారు. మీ నైపుణ్యానికి ఏఐ సహాయం చేస్తుందని, కానీ వైద్యుడి చేతి స్పర్శలోని స్వస్థత శక్తి సాటిలేనిదని ఆయన అన్నారు. లాభాపేక్షతో ఔషధాలను సూచించొద్దన్నారు. కార్యక్రమంలో మంగళగిరి ఎయిమ్స్ డైరెక్టర్ తపన్‌కుమార్ సాహా, ఈడీ అహంతెమ్ శాంతాసింగ్, రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ తదితరులు పాల్గొన్నారు.

12వ పీఆర్సీ ప్రకటించకపోతే 'చలో సచివాలయం'

- డిమాండ్ల సాధనకు యూటీఎఫ్ రణభేరి

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : వేతన సవరణ కోసం 12వ పీఆర్సీ కమిషన్‌ను తక్షణమే నియమించి, ఐఆర్‌ను 29 శాతం ప్రకటించాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కె.ఎస్.ఎన్.ప్రసాద్ డిమాండ్ చేశారు. దీనిపై ప్రస్తుత శాసనసభ సమావేశాల్లోనే స్పష్టమైన ప్రకటన చేయకపోతే.. 'చలో సెక్రటేరియట్'కు పిలుపునిస్తామని వారు హెచ్చరించారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం విజయవాడ ధర్నాచౌక్‌లో రణభేరి 2.0 కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయులు తరలివచ్చారు. పీఆర్సీ కమిషన్‌ను నియమించాలని, ఉద్యోగులు, పింఛనర్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం రోడ్‌మ్యాప్ ప్రకటించాలని, పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని, ఆరోగ్య కార్డులు, మెడికల్ బిల్లుల సమస్యలను వెంటనే పరిష్కరించాలన్న నినాదాలతో ధర్నాచౌక్ మారుమోగింది. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. తాము అధికారంలోకి వస్తే మెరుగైన డీఏ, పీఆర్సీ బకాయిలు చెల్లిస్తామని కూటమి హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఏపీ ఐకాస ఛైర్మన్ ఎ.విద్యాసాగర్, పీడీఎఫ్ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి, మాజీ ఎమ్మెల్సీలు కె.ఎస్.లక్ష్మణరావు, వి.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎ.వి.నాగేశ్వరరావు, యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు కొమ్మోజు శ్రీనివాసరావు, సహాధ్యక్షుడు కె.సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐక్యత చాటుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి, మాజీ ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు, ఏపీ ఐకాస ఛైర్మన్ విద్యాసాగర్, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు తదితరులు

తరలివచ్చిన ఉపాధ్యాయులు

డా॥ కె.కె.ఆర్ గౌతమ్
ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ - ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ

దక్షిణ భారతదేశంలో ఒకే ఒక్కడు
300/300 MARKS
2026 IIT JEE Main (Session-1) లో
300కి 300 మార్కులు P. Mohith సాధించాడు.
ఇతను మా డా॥ కె.కె.ఆర్ పూర్వ విద్యార్థి.
P. Mohith
App. No. 260310432291

ఓపెన్ కేటగిరిలో IIT అడ్వాన్స్‌లో All India Below 10 IIT ర్యాంకులు ఎవరైనా ఇన్ని సార్లు సాధించారా?
ఈ ఫలితాలతో మా పూర్వ విద్యార్థులు స్కూలు స్థాయిలో ఐఐటి ఫౌండేషన్‌లో మేమే బెస్ట్ అని నిరూపించారు.

2008 IIT Rank	2011 IIT Rank	2013 IIT Rank	2015 IIT Rank	2020 IIT Rank	2021 IIT Rank	2022 IIT Rank	2024 IIT Rank
7 OC	9 OC	7 OC	9 OC	2 OC	10 OC	6 OC	5 OC
CH Dinesh	J Varun	M Viswa Virinchi	K V Vardhan Reddy	G Bhuvan Reddy	M Hrushikesh Reddy	Polisetty Karthikeya	Putti Kushal Kumar
HT. No 6044346	HT. No 6078245	HT. No 6001059	HT. No 6037138	HT. No 6107225	HT. No 6045193	HT. No 6038078	HT. No 246150349

డా॥ కె.కె.ఆర్ విద్యాసంస్థల వారి
హ్యాపీ వ్యాలీ స్కూల్
ఆగిరిపల్లి (M), తాడేపల్లి(V), కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.

2026 IIT JEE Main (Session-1) లో
రెండు తెలుగు రాష్ట్రాలలో 12 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ పైన సాధించిన ఏకైక స్కూల్ హ్యాపీ వ్యాలీ స్కూల్.

- 40 ఎకరాల విస్తీర్ణం. ప్రకృతి వ్యాలీలో పొల్యూషన్ లేని క్యాంపస్. • AC హాస్టల్, AC క్లాస్ రూములు, AC డైనింగ్ హాల్. • రుచి మరియు శుచితో పాటు న్యూట్రిషన్ విలువలతో కూడిన భోజన వసతి. • అన్ని రకాల ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్ కలవు. • ఇండోర్ స్విమ్మింగ్ పూల్, మెడిటేషన్ కొరకై ఆడిటోరియంలు. • స్కూల్ మరియు +1, +2 లకు అనుభవజ్ఞులైన టీచింగ్ ఫ్యాకల్టీ. • IIT (అడ్వాన్స్), IIT (మెయిన్స్) టీచింగ్ కు స్పెషల్ ఫ్యాకల్టీ. • అన్ని రకాల ఆటలకు, స్పోర్ట్స్ కొరకు విశాలమైన ఆట స్థలాలు. • ఆధునిక టెక్నాలజీతో సెంట్రల్ AC సినిమా థియేటర్. • హ్యూమన్ వాల్యూస్ బోధనకు ప్రత్యేకంగా క్లాసులు.

10th మరియు +2 CBSE బోర్డ్ లో 100% ఫలితాలు.
IIT, NIT, IIIT, మెడికల్, డీమ్డ్ యూనివర్సిటీలలో, విదేశీ యూనివర్సిటీలలో అత్యధికంగా అడ్మిషన్లు సాధిస్తున్న ఏకైక స్కూల్.

అడ్మిషన్స్ జరుగుచున్నవి 4th to +1 CBSE, Co-Education

వివరాలకు : ఫోన్ : 9014 551 223 / 224 / 225,
www: kkrhappyvalley.com సంప్రదించగలరు

ఎమ్మెల్యే ధూళిపాళ్ల తల్లి నివాసంలో 33 తులాల బంగారం చోరీ

పొన్నూరు, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ తల్లి ప్రమీలాదేవి నివాసంలో మంగళవారం తెల్లవారుజామున దొంగతనం జరిగింది. పొన్నూరు మండల పరిధి చింతలపూడిలోని ఆమె ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు బీరువాలో ఉన్న 33.5 తులాల బంగారం, 10 కేజీల వెండి, రూ.లక్ష నగదు దోచుకెళ్లారు. గత నాలుగు రోజులుగా ప్రమీలాదేవి గుంటూరులోని కుమారుడి ఇంట్లో ఉంటున్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదుతో పొన్నూరు గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నారు. చోరీకి గురైన వాటి విలువ సుమారు రూ.70 లక్షలకు పైగా ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. దొంగతనం జరిగిన ఇంటిని డీఎస్పీ జనార్దనరావు ఆధ్వర్యంలో క్లూస్ టీం పరిశీలించింది.

వైభవంగా నూకతాత జాతర

భక్తులపై నుంచి నడిచి వస్తున్న పూజారి

నక్కపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలంలోని రాజయ్యపేటలో మంగళవారం నూకతాత జాతర వైభవంగా సాగింది. నూకతాత ప్రతిమకు పూజారులు, భక్తులు బోయపాడు తీరంలో ఉదయం స్నానం చేయించి పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి రాజయ్యపేట ఆలయానికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో ప్రతిమను తీసుకొచ్చే దారి పొడవునా భక్తులు పడుకొని స్వామికి నమస్కరించారు. ప్రధాన పూజారి పడుకున్న వారి మీదుగా నడుచుకుంటూ.. పసుపుతో బొట్టుపెట్టి ఆశీర్వదిస్తూ విగ్రహాన్ని ఆలయానికి చేరవేశారు.

(c) eenadu

ఈనాడు

విద్యార్థుల జీవితాలతో చెలగాటం

దేశీయంగా పేరెన్నికగన్న ఐఐటీలు, ఎన్ఐటీలు, సెంట్రల్ వర్సిటీలు వంటి వాటితో పాటు వైద్యవిద్యలో ప్రవేశాల కోసం ఎంతో మంది విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడుతుంటారు. ఎలాగైనా కలల కోర్సులో చేరి భవిష్యత్తును ఉజ్జ్వలం చేసుకోవాలని పరితపిస్తుంటారు. పరిమిత సీట్లకు లక్షల సంఖ్యలో అభ్యర్థులు పోటీపడే పరీక్షలను సమర్థంగా, పారదర్శకంగా, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు ఎనిమిదేళ్ల కిందట నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) ఏర్పాటైంది. ఆది నుంచి అది తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించడంలో విఫలమవుతూ విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తోంది. తుది ఆన్సర్‌కీలో తప్పుల కారణంగా నిరుడు తొలివిడత జేఈఈ మెయిన్‌లో 12 ప్రశ్నలను ఎన్టీఏ ఉపసంహరించింది. అంతకు ముందు ఆరింటిని అలాగే పక్కనపెట్టింది. ఏటా పరిపాటిగా మారిన ఈ ప్రహసనం ఈసారీ పునరావృతమైంది. తాజా జేఈఈ మెయిన్‌లో తొమ్మిది ప్రశ్నలను ఎన్టీఏ తొలగించింది. మరో ఆరింటికి జవాబులు మార్చింది. పోటీ చాలా ఎక్కువగా ఉండే ప్రతిష్ఠాత్మక పరీక్షల్లో ఒక్కమార్కు తేడాతోనే విద్యార్థుల తలరాత మారిపోతుంది. దాన్ని దృష్టిలో ఉంచుకుని విధి నిర్వహణలో అత్యంత జాగ్రత్తగా ఉండాల్సిందిపోయి ఎన్టీఏ ప్రదర్శిస్తున్న అలవిమాలిన అలక్ష్యం యువత జీవితాలతో చెలగాటమాడుతోంది!

అసంబద్ధ విధానాలతో ఎన్టీఏ అపఖ్యాతి మూటగట్టుకోవడం కొత్తేమీ కాదు. అయినా, తన వ్యవహారశైలిని ఏమాత్రం మార్చుకోవట్లేదు! నానాటికీ ఆ సంస్థ పనితీరులో ప్రమాణాలు పాతాళానికి పడిపోతుండటాన్ని పార్లమెంటరీ స్థాయీ సంఘం నిరుడు తూర్పారపట్టింది. 2024లో యూజీసీ-నెట్, సీఎస్ఐఆర్-నెట్ పరీక్షలను ఎన్టీఏ అర్ధాంతరంగా వాయిదా వేసింది. ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలతో నీట్-యూజీ వివాదాస్పదమైంది. ఆ సంవత్సరం ఒకే గదిలో నీట్ పరీక్ష రాసిన చాలామందికి వందశాతం మార్కులు రావడం, ప్రశ్నపత్రాలు ఆలస్యంగా అందిన 1,563 మందికి గ్రేస్ మార్కులు కలిపినట్లు తీరిగ్గా చెప్పడం గగ్గోలు రేపింది. నిర్దేశిత సమయానికి ఫలితాలను వెల్లడించకపోవడం, ఆన్సర్‌కీలను చెప్పాపెట్టకుండా తొలగించడమూ ఎన్టీఏకు బాగా అలవాటైంది. తాజా జేఈఈ-మెయిన్ ఫలితాల విడుదలలో నాలుగు రోజుల జాప్యం జరిగింది. 2024లో సీయూఈటీ ఫలితాల వెల్లడి సైతం వాయిదాపడింది. ఇలా ఎన్టీఏ ఏకపక్ష నిర్ణయాలు అభ్యర్థులను గందరగోళానికి గురిచేస్తూ, భరించలేని ఒత్తిడిలోకి నెట్టేస్తున్నాయి!

మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక అమ్మాయి లోగడ నీట్-యూజీలో 590 స్కోరు సాధించినా, ఆరు మార్కులే వచ్చినట్లు ఎన్టీఏ ప్రకటించింది. ఆ బాధలో పాపం ఆమె బలవన్మరణానికి పాల్పడినట్లు కథనాలు వెలువడ్డాయి. అంతకు ముందు జేఈఈ మెయిన్‌కు చాలామంది కవలల్లో ఒక్కరికే హాల్‌టికెట్ రావడంతో మిగిలినవారు పరీక్షకు దూరమవ్వాల్సిన పరిస్థితులు తలెత్తాయి. ఎన్టీఏ బాధ్యతారాహిత్యానికి ఇవి మచ్చుతునకలు. విద్యుత్ కోతల వల్ల ఎగ్జామ్ హాళ్లలో అంధకారం అలముకోవడం, కంప్యూటర్లు పనిచేయకపోవడం, సర్వర్ మొరాయించడం, కనీస వసతులు కొరవడటం వంటివీ పరీక్షల నిర్వహణలో ఎన్టీఏ అసమర్థతను చాటుతున్నాయి. ప్రతి విషయంలో అనవసర గోప్యత, ఒంటెత్తు పోకడలు ఆ సంస్థ పట్ల ప్రజావిశ్వాసాన్ని పెళ్లగిస్తున్నాయి! ఉన్నత చదువుల్లోకి అడుగుపెట్టడానికి ఎంతో శ్రమకోర్చి సన్నద్ధమయ్యే యువభారతానికి అన్యాయం జరగకూడదంటే- ఎన్టీఏని వృత్తి నిపుణులతో బలోపేతం చేయాలి. ఆ సంస్థలో జవాబుదారీతనాన్ని పెంచాలి. ప్రశ్నపత్రాల లీకేజీలకు అస్కారం లేకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలి!

అంతరాత్మ ఏదైనా బలంగా చెబుతోందీ అంటే దాన్ని అనుసరించి తీరాల్సిందే. చదివి నేర్చుకోవడం వల్ల జ్ఞానం వస్తుంది. నిజమే. అయితే ఆ జ్ఞానాన్ని ఆచరణలో పెట్టినప్పుడే జీవితం అర్థవంతంగా సాగుతుంది.

– కృష్ణ సొబ్తి, రచయిత్రి

జీవితమే సందేశం

పాలూ నీళ్లను వేరు చేసేదిగా హంసకు పేరు. భౌతిక సుఖాలను, కష్టాలను సమ స్థితిలో అనుభవించేలా చేయగలిగే వైరాగ్య భావనలను ప్రబోధించిన వారు పరమహంస. శ్రీరామకృష్ణులు ఆచరణయోగ్యమైన ఆధ్యాత్మిక తత్వానికి నిలువెత్తు నిదర్శనం. కలకత్తాలోని దక్షిణేశ్వర్ కాళికా ఆలయంలో పూజారిగా ఉంటూ ఎంతో మందికి జ్ఞానభిక్ష అందించారు.

ఫాల్గుణ మాసం శుక్ల పక్షం విదియ నాడు జన్మించిన రామకృష్ణుడికి తల్లిదండ్రులు పెట్టిన పేరు గదాధరుడు. సామాన్య గృహస్థ ధర్మంలో ఉంటూనే భగవంతుడి దర్శనాన్ని పొందవచ్చు, దానికి తగిన సాధన చేయాలి. తపనే తపస్సుగా మారాలి. శ్రద్ధగా చేసే ఏ పనైనా అది భగవంతుడి పనిగా చేయడమే తపన... అంటారు రామకృష్ణ పరమహంస. విగ్రహారాధనను వ్యతిరేకించిన అనాటి ఆధ్యాత్మిక సంస్థలు కొన్ని రామకృష్ణుడు కాళీమాత పూజారిగా ఉండి ఆమెతో మాట్లాడే అవకాశం పొందాడా అని విమర్శించాయి. 'నిత్యం నేను మాట్లాడుతూ ఉన్నాను, ప్రార్థన అనేది భగవంతుడితో సంభాషణే కదా' అని ఆ విమర్శను తిప్పికొట్టారు. దేవాలయానికి వచ్చే ప్రతి ఒక్కరిలో తనకు దైవం కనిపిస్తుందన్నారు. అన్ని మతాల మధ్య సమన్వయం ఉండాలి, దేవుణ్ని చేరుకునే వివిధ మార్గాలే మతాలు... అంటారు రామకృష్ణ. ఆయన శిష్యుల్లో ప్రథమ స్థానం వివేకానందుడిది. రామకృష్ణ పరమహంస ద్వారా సన్యాసం స్వీకరించి నరేంద్రుడు వివేకానంద అయ్యారు. 'మీరు భగవంతుణ్ని చూశారా' అని నరేంద్రుడు ప్రశ్నించగానే 'అవును నువ్వు నన్ను ఎలా చూస్తున్నావో అలాగే చూశాను. ఆధ్యాత్మిక సాధన ద్వారా ఎవరైనా దర్శించగలరు' అని కచ్చితమైన సమాధానం చెప్పారు. స్వదేశంతో పాటు ప్రాచ్య దేశాల్లో భారతీయ తత్వం, సనాతన ధర్మ విలువలను ప్రచారం చేసేలా వివేకానందుణ్ని తీర్చిదిద్దారు. కేవలం ఉపదేశ వేదాంతం సరిపోదు ఆచరణయోగ్యమైన అనుష్ఠాన వేదాంతం కావాలని, కర్తవ్య నిర్వహణలోనే దైవాన్ని చూడాలని ప్రబోధించారు పరమహంస.

ఒకసారి దేవాలయంలో రామకృష్ణుడు దైవత్వాన్ని బోధిస్తున్నారు. ఆ సమయంలో అందరితో కలిసి అక్కడ కూర్చున్న దేవాలయ అధ్యక్షురాలు రాణీ రాసమణీ దేవి కొంత పరధ్యానంగా ఉంది. అది గమనించిన రామకృష్ణుడు 'ఏ పని చేస్తుంటే దానిమీదే ధ్యాస ఉంచాలి. శరీరం సత్సంగంలో ఉంటే మనసును బజారులో తిప్పుతావా' అంటూ ఆమెను మందలించారు. మానసిక స్థైర్యాన్ని అలవర్చుకోవాలని అనారోగ్యాన్ని కూడా లెక్క చేయకుండా మౌనంగా బాధను భరించారు రామకృష్ణులు. భార్య శారదాదేవిలో కాళీమాతను చూసిన పరమ భక్తుడు ఆయన. ప్రతి మహిళ ఒక శక్తిస్వరూపిణి అని, ఎక్కడ స్త్రీలు గౌరవం పొందుతారో అక్కడ భారతీయ సంస్కృతి వర్ధిల్లుతుందని ఆకాంక్షించారు. సద్గురువు ఎలా ఉండాలో తన జీవితాన్నే సందేశంగా మార్చి చూపించిన మహా పురుషుడు శ్రీరామకృష్ణ పరమహంస.

– రావులపాటి వెంకట రామారావు

వర్ధమాన దేశాలదే జోరంతా!

అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ(ఐఎంఎఫ్) తాజాగా విడుదలచేసిన 'వరల్డ్ ఎకనామిక్ అవుట్‌లుక్-జనవరి 2026' నివేదిక ప్రపంచ ఆర్థిక పరిస్థితిపై ఆసక్తికర చిత్రాన్ని ఆవిష్కరించింది. భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, మారుతున్న వాణిజ్య విధానాలు, కృత్రిమమేధ వంటి సాంకేతిక విప్లవాల మధ్య కూడా ప్రపంచార్థిక ప్రగతి విలకడగా సాగుతోంది. కానీ, ఈ వృద్ధి అన్ని దేశాల్లో ఒకేలా లేదు. ధనిక దేశాలు ఒక వేగంతో వయనిస్తుంటే, భారత్ వంటి వర్ధమాన రాజ్యాలు ఇంకాస్త వడితో దూసుకుపోతున్నాయి.

ఐఎంఎఫ్ అంచనాల ప్రకారం, ప్రపంచ వృద్ధిరేటు నిరుడు 3.3శాతంకాగా, ఈ ఏడాదిలోనూ అదే రీతిన కొనసాగనుంది. 2027 నాటికి స్వల్పంగా తగ్గి 3.2 శాతానికి పరిమితం కావచ్చు. ప్రపంచ ఆర్థిక గమనం ప్రధానంగా రెండు భిన్నమైన శక్తుల మీద ఆధారపడి ఉంటోంది. మొదటిది- కృత్రిమ మేధ(ఏఐ) వంటి నూతన సాంకేతిక రంగాల్లో పెట్టుబడులు పెద్దయెత్తున పెరుగుతుండటం. ఉత్తర అమెరికా, ఆసియా దేశాల్లో ఈ ప్రభావం ఎక్కువగా కనిపిస్తోంది. వాణిజ్య విధానాలు, భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు వృద్ధికి అడ్డుగోడలుగా మారుతుండటం రెండోది. ఇండియా విషయానికి వస్తే, 2025లో వృద్ధిరేటు 7.3శాతమని ఐఎంఎఫ్ అంచనా. 2026, 2027లలో ఇది 6.4 శాతంగా ఉంటుందని భావిస్తున్నారు. దేశీయంగా వస్తుసేవలకు డిమాండ్, వినియోగం అధికంగా ఉన్నాయి. ఏఐ, ఐటీ, సెమీకండక్టర్ వంటి రంగాల్లో పెట్టుబడులు వెల్లువెత్తుతున్నాయి. డిజిటల్ వసతుల కల్పనలో పురోగతి కనిపిస్తోంది. ఇవన్నీ కలిసి ఉత్పాదకతను పెంచి భారతదేశ ఆర్థిక వ్యవస్థకు బలిమిని చేకూరుస్తున్నాయి.

వృద్ధి రేటు అంచనాలు (శాతాల్లో)

	2025	2026	2027
ఇండియా	7.3	6.4	6.4
చైనా	5.0	4.5	4.0
సౌదీ అరేబియా	4.3	4.5	3.6
నైజీరియా	4.2	4.4	4.1
బ్రెజిల్	2.5	1.6	2.3
స్పెయిన్	2.9	2.3	1.9
అమెరికా	2.1	2.4	2.0
కెనెడా	1.6	1.6	1.9
యూకే	1.4	1.3	1.5
దక్షిణాఫ్రికా	1.3	1.4	1.5
జపాన్	1.1	0.7	0.6
ప్రపంచం	3.3	3.3	3.2

స్థిరంగా కొనసాగాలంటే...

ప్రపంచవ్యాప్తంగా ధరలు పెరుగుతుండటం సామాన్యులను వేధిస్తోంది. భారత్‌లో మాత్రం నిరుడు ఆహార ధరలు దిగివచ్చి ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందంటూ ఐఎంఎఫ్ నివేదిక విశ్లేషించింది. రాబోయే రోజుల్లో ద్రవ్యోల్బణం తిరిగి సాధారణ స్థాయికి చేరుకుంటుందని అంచనా వేసింది. ప్రపంచార్థికంలో కొన్ని ప్రతికూల అంశాలు ఉన్నప్పటికీ, భారత్ వాటిని సమర్థంగా ఎదుర్కొంటోంది. అమెరికా, ఇతర దేశాల మధ్య ఉన్న సుంకాల పోటీ, వివాదాలు ప్రపంచ వాణిజ్యాన్ని చాలావరకు ప్రభావితం చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు తగ్గడం భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలకు కలిసివచ్చే అంశం. 2026లో ఇంధన ధరలు సుమారు ఏడు శాతం తగ్గుతాయని అంచనా. ఇండియా తదితర వర్ధమాన దేశాలు వృద్ధిరేటును సుస్థిరంగా కొనసాగించాలంటే- ప్రభుత్వ రుణ భారాన్ని తగ్గించుకోవాలి. దాంతోపాటు విద్య, నైపుణ్యాభివృద్ధి, వ్యాపార నిబంధనల సరళీకరణ వంటి సంస్కరణలు చేపట్టక తప్పదు.

ఐఎంఎఫ్ విడుదలచేసిన వృద్ధి పట్టిక- యుద్ధాలు, వాణిజ్య అంక్షలు వంటి ఒడుదొడుకులను ఎదుర్కొంటూనే ప్రపంచ ఆర్థిక వ్యవస్థ స్థిరంగా ముందుకు సాగుతున్నట్లు చెబుతోంది. ఇది ఒక రకమైన 'సాఫ్ట్ ల్యాండింగ్' స్థితిని సూచిస్తోంది. ద్రవ్యోల్బణం తగ్గుతూనే, ఆర్థిక వ్యవస్థ కుప్పకూలకుండా నిలకడను ప్రదర్శిస్తోందని ఐఎంఎఫ్ పేర్కొంది. ఈ పట్టికలో మిగతా దేశాల కంటే భారత్ అత్యధిక వృద్ధి రేటును నమోదు చేయడం విశేషం. 2026, 27ల్లో ప్రపంచ సగటుకంటే ఇండియా దాదాపు రెట్టింపు ప్రగతిని కళ్లజూడనుందని అంచనా. అయితే, ప్రపంచ ఆర్థిక ఆధిపత్యం విషయంలో అమెరికా తన పట్టు నిలుపుకొంటుంటే, చైనా క్రమంగా తన వేగాన్ని కోల్పోతోంది. 2026లో అమెరికా వృద్ధి 2.4శాతానికి పెరుగుతుందని భావిస్తున్నారు. ధనిక దేశాల విషయంలో ఇది మెరుగైన వృద్ధే. ఏఐ రంగంలో పెట్టుబడులు అగ్రరాజ్య ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపిరులూదుతున్నాయి. ఒకప్పుడు రెండంకెల వృద్ధి సాధించిన చైనా ఆర్థిక వ్యవస్థ క్రమంగా మందగిస్తోంది. 2025లో సుమారు అయిదు శాతంగా ఉన్న ఆ దేశ వృద్ధిరేటు, 2027 నాటికి నాలుగు శాతానికి పడిపోవచ్చని నిపుణులు భావిస్తున్నారు. జనాభా తగ్గుదల, స్థిరాస్తి రంగం కుదేలు కావడం వంటివి ఇందుకు కారణమవుతున్నాయి. ఇక ఐరోపా ప్రాంతం సుమారు 1.4శాతం వృద్ధికే పరిమితమవుతోంది. రష్యా-ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం, ఇంధన ధరల హెచ్చుతగ్గులు, తయారీ రంగం దెబ్బతినడం వంటి పరిణామాలు ఐరోపా వృద్ధి రేటును శాసిస్తున్నాయి.

పరస్పర సహకారం అవసరం

కొన్ని దేశాలు అభివృద్ధి పరంగా దూసుకుపోతుండటం, మరికొన్ని దేశాలు వెనకబడుతుండటం వల్ల ప్రపంచంలో ఆర్థిక అసమానతలు పెచ్చరిల్లే ప్రమాదముంది. కొంతకాలంగా అభివృద్ధి చెందిన దేశాలు నిలకడ కోసం శ్రమిస్తుంటే, భారత్ వంటి దేశాలు ప్రపంచ వృద్ధికి కొత్త చిరునామాలుగా మారుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు ఘర్షణలను, రక్షణవాద విధానాలను విడనాడి అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించుకోవడం మీద దృష్టి సారించడం చాలా అవసరం. దేశాలన్నీ ఆర్థిక క్రమశిక్షణను పాటించడంతో పాటు, సాంకేతిక మార్పులకు అనుగుణంగా నిర్మాణాత్మక సంస్కరణలు చేపడితేనే ప్రపంచం పేదరికం నుంచి విముక్తి పొందుతుంది. అప్పుడే ప్రజలందరికీ ఆర్థిక అవకాశాలు అందివస్తాయి. అమెరికా వంటి దేశాల్లో వృద్ధికి ప్రధాన కారణం సాంకేతిక వికాసం. కాబట్టి, భారత్ కూడా ఏఐ, హైటెక్ రంగాలపై మరింత దృష్టిపెడితే వేగవంతమైన వృద్ధిని సాధించగలుగుతుంది. దీనితోపాటు పరైన ఆర్థిక విధానాల రూపకల్పన, మౌలిక వసతుల కల్పనకూ ప్రాధాన్యమిస్తే- రాబోయే దశాబ్దకాలం భారతదేశ ఆర్థిక వ్యవస్థకు స్వర్ణయుగంగా మారుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

ప్రొఫెసర్ జి.రామకృష్ణ
విజిటింగ్ ప్రొఫెసర్, సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్, హైదరాబాద్

శ్రీలంక చెప్పేదేంటి?

ప్రపంచం వేగంగా మారుతున్న ఈ కాలంలో అభివృద్ధి కావాలంటే ప్రకృతిని ఎంతో కొంత ధ్వంసం చేయక తప్పదనే భావన బలపడుతోంది. అయితే ఈ భావనకు పూర్తి వ్యతిరేకం- శ్రీలంక. చరిత్ర, ఆధ్యాత్మికత, ఆధునికత ఈ మూడు అంశాలను సమపాళ్లలో సమన్వయం చేసుకుంటూ జీవితాలను ఎలా మలచుకోవచ్చో స్పష్టంగా చూపిస్తున్న దేశమది.

శ్రీలంక సమాజాన్ని దగ్గరగా పరిశీలిస్తే... అనవసర ఖర్చులు చేయకపోవడం, ప్రకృతితో సహజీవనం వంటి బుద్ధుడి బోధనలు అక్కడి ప్రజల నిత్యజీవితంలో సహజంగా కలిసిపోయాయని అనిపిస్తుంది. తీర ప్రాంతాలు, దట్టమైన అడవులు, సహజమైన సరస్సులు, ఎత్తయిన పర్వతాలు... వీటన్నిటిని శ్రీలంక ప్రజలు అభివృద్ధికి అవరోధాలుగా చూడలేదు. వాటిని కాపాడుకుంటూనే తమ ప్రగతిపథంలో వాటిని భాగస్వాములను చేశారు. కొండలు, లోయల మధ్య వేలాది కిలోమీటర్ల డబుల్ రోడ్ల నెట్‌వర్క్‌ను సరైన మార్జిన్లతో, ప్రకృతి సౌందర్యానికి ఏమాత్రం ఆటంకం కలగకుండా నిర్మించుకున్న తీరు ముచ్చటగొలుపుతుంది. మనమెందుకు ఇలా చేయలేకపోతున్నామనే ప్రశ్నను ముందుకు తెస్తుంది. పరిశుభ్రత శ్రీలంక వాసులకు చట్టం కాదు, సంస్కృతి. రోడ్ల పక్కన, బహిరంగ స్థలాల్లో చెత్త, ప్లాస్టిక్ కనిపించవు. కఠిన శిక్షలకు భయపడి కాదు, వారి క్రమ శిక్షణలో భాగమది. దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడం- ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదనీ ప్రతి పౌరుడి కర్తవ్యమనీ అక్కడి ప్రజలు భావించి ఆచరించడం స్పూర్తి కలిగిస్తుంది.

శ్రీలంకలో రాజకీయ పార్టీల జెండాలు, హోర్డింగులు, నాయకుల విగ్రహాలు... ప్రజా స్థలాలను ఆక్రమించిన దృశ్యాలు అరుదుగా కనిపిస్తాయి. బహిరంగ, ప్రజోపయోగ ప్రదేశాలను దురాక్రమించకుండా ఉండటం సమాజానికి ఆరోగ్యకరం. పర్యాటకులను ఆదరించడంలోనూ శ్రీలంకది ప్రత్యేక సంస్కృతి. అది వ్యాపార లాభం కోసం తెచ్చిపెట్టుకున్న మర్యాద కాదని స్పష్టంగా తెలుస్తుంది. చిరునవ్వుతో సాదరంగా ఆహ్వానిస్తారు. ఎంతో గౌరవంగా చూస్తారు. ఈ మానవీయ స్పర్శే అక్కడి పర్యాటక రంగానికి అసలైన బలం అనిపిస్తుంది. నిజానికి శ్రీలంక ఎన్నో ఆర్థిక, రాజకీయ సంక్షోభాలను ఎదుర్కొంది. అయినప్పటికీ ఆ సమాజంలో ప్రకృతి పట్ల గౌరవం, క్రమశిక్షణ చెక్కుచెదరలేదు. దాన్ని చూసి ఆశ్చర్యానందాలకు గురైన ఓ భారత పర్యాటకుడు- 'మనం యూరప్‌తో పోల్చుకోనవసరం లేదు. స్వచ్ఛమైన గాలి, శుభ్రమైన పరిసరాలు, మంచి రోడ్లు, సివిక్ సెన్స్ కలిగిన దేశం మన పొరుగునే ఉంది' అంటూ ఇటీవల చేసిన ట్వీట్ బాగా చర్చనీయాంశమైంది.

శ్రీలంక నుంచి నేర్చుకోవాల్సిన విషయాలు చాలానే ఉన్నాయనిపిస్తుంది. ప్రకృతిని కాపాడుకుంటూనే ప్రగతి సాధించవచ్చనీ, చట్టాలకన్నా బలమైన సంస్కృతి ముఖ్యమనీ, రాజకీయ అవసరాల కోసం ప్రజాప్రయోజనాలను పణంగా పెట్టకూడదనీ, అతిథి దేవో భవ అన్నది ఆచరణలో చూపాలనీ... ఇలాంటివే ఇంకా ఎన్నో! శాంతిని ఉపన్యాసాలకు, నినాదాలకు పరిమితం చేయకుండా జీవన విధానంగా మార్చుకుని ఆచరణలోకి తెచ్చుకోవాలనీ శ్రీలంక పిలుపిస్తోంది. అభివృద్ధి అంటే ప్రవారార్భాటం కాదు పాలకుల కర్తవ్యమనీ ఈ ద్వీపదేశం ప్రపంచానికి చాటుతోంది.

– లెనిన్ కోగంటి

ప్రగతి సాధనకు ఏఐ దన్ను

తయారీలో మున్ముందుకు

ప్రపంచ తయారీ రంగమంతా అధిక విలువ కలిగిన, నవ్యావిష్కరణలతో కూడిన కార్యకలాపాల వైపు మళ్లుతోంది. ఉత్పాదకతకోపం ఆర్‌అండ్‌డీపై అధికంగా వ్యయం చేసే ఉన్నత, మధ్యస్థాయి టెక్నాలజీ పరిశ్రమలు 2025 రెండో, మూడో త్రైమాసికాల్లో 1.7, 1.4 శాతాల చొప్పున విస్తరించినట్లు అంచనా. ప్రపంచ తయారీరంగ మొత్తం ఉత్పాదకతను పరిశీలిస్తే 2025 మూడో త్రైమాసికంలో 0.7శాతం పెరిగింది. లాటిన్ అమెరికా, కరేబియన్ ప్రాంతంలో అది 0.6శాతం తగ్గింది కానీ, మిగిలిన ప్రాంతాల్లో ప్రగతి నమోదైంది. 2025 మూడో క్వార్టర్‌లో తయారీరంగ ఉత్పాదకతలో వృద్ధి ఎంతంటే (శాతాల్లో)...

ఇండియా	1.3
చైనా	1.3
ఆఫ్రికా	1.3
ఆసియా, ఓషియానియా (చైనాను మినహాయించి)	0.7
ఉత్తర అమెరికా	0.3
యూరోప్	0.1

(ఆధారం: ఐరాస పారిశ్రామిక అభివృద్ధి సంస్థ వివేదిక)

భారతీయ వ్యవసాయంలో ఇప్పటికే ఏఐ, డ్రోన్ల వినియోగం పెరిగింది. తెలంగాణలో 'సాగు బాగు' ప్రాజెక్టు మిర్చి రైతుల ఆదాయాలను రెట్టింపు చేసినట్లు చెబుతున్నారు. ప్రధానమంత్రి కృషి సించాయీ పథకం కింద చేపట్టిన 'ఒక చుక్కతో ఎక్కువ పంట' కార్యక్రమం బిందు, తుంపర్ల సేద్యం ద్వారా స్మార్ట్ సాగుకు ఊతమిస్తోంది. దీనికింద ఏఐ సెన్సర్లు నేలలోని తేమ శాతాన్ని నిర్ధారిస్తాయి. వాతావరణ సమాచారాన్ని విశ్లేషించి తక్కువ నీరు, ఎరువులతో అధిక దిగుబడి సాధించడమెలాగో చెబుతాయి. ఏఐ సేత్రంతో ఎగిరే డ్రోన్లు తెగుళ్ల ప్రమాదాన్ని ముందే పసిగట్టి హెచ్చరిస్తాయి. దీనివల్ల తెగుళ్ల మందుల వినియోగం సగానికి సగం తగ్గిపోతోంది. కిసాన్ ఇ-మిత్ర వంటి పథకాల కింద ఏఐ చాట్‌బాట్లు, వాయిస్ అసిస్టెంట్లు రైతులకు ప్రాంతీయ భాషల్లో ఉత్తమ సేద్య రీతుల గురించి, ప్రభుత్వ పథకాల గురించి వివరిస్తున్నాయి. భారత వాతావరణ శాఖ మెరుగైన అంచనాలను వెలువరించడానికి 'మాసమ్ జీపీటీ' వంటి చాట్‌బాట్లను ఉపయోగిస్తోంది. 2021లో భారతీయ వ్యవసాయ మార్కెట్‌లో 170 కోట్ల డాలర్లుగా ఉన్న ఏఐ వాటా 2028కల్లా 470 కోట్ల డాలర్లకు పెరగనుంది.

ఏఐ సర్వతోముఖ ప్రభావంపై అంతర్జాతీయ శిఖరాగ్ర సభ దిల్లీలో జరుగుతోంది. ప్రజాజీవితంలో ఏఐని వేగంగా వ్యాప్తి చెందించే మార్గాలపై ఈ సభలో చర్చలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో కృత్రిమమేధలో భారత్ ఇంతవరకు సాధించిన ప్రగతిని ఒకసారి మననం చేసుకోవడం సముచితం.

ఆరోగ్య భద్రతకు తోడుగా...

అమెరికా, ఐరోపా దేశాలకు జనరిక్ మందులను సరఫరా చేస్తున్న భారతీయ ఫార్మా రంగం ఏఐ సాయంతో కొత్త పుంతలు తొక్కనుంది. భారతదేశంలో మొట్టమొదటి ఏఐ ఆధారిత ఔషధం పీఈపీఆర్124 బెంగళూరుకు చెందిన పెప్టిస్ టెక్నాలజీస్ ఆవిష్కరించిన ఈ మందు డుషెన్ మస్క్యులర్ డిస్ట్రఫీ (కండరాల బలహీనత) వ్యాధి చికిత్సకు తోడ్పడుతుంది. చెన్నైకి చెందిన ఆర్కిడ్ ఫార్మా కంపెనీ యాంటీబయాటిక్స్‌కు లొంగని మొండి వ్యాధుల చికిత్సకు కనిపెట్టిన ఎన్మెటాజో బ్యాక్టమ్ ఇంజెక్షన్‌కు అమెరికా ఎఫ్‌డీఏ ఆమోదం లభించింది. న్యుమోనియా, రక్తనాళ వ్యాధులు, మూత్రాశయ వ్యాధుల చికిత్సకు ఇది ఉపకరిస్తుంది. వోకహార్ట్ సంస్థ సైతం యాంటీబయాటిక్స్‌కు తలొగ్గని జబ్బుల చికిత్సకోసం నాఫిత్రోమైసిన్ అనే కొత్త మందు ఆవిష్కరణకు ఏఐని ఉపయోగిస్తోంది. ఇదే కోవకు చెందిన మరో వోకహార్ట్ ఔషధం 'జేనిచ్' ప్రస్తుతం క్లినికల్ ట్రయల్స్ జరుపుకొంటోంది. హైదరాబాద్‌కు చెందిన అరిజీన్ సంస్థ గనేరియా చికిత్సకు జోలిస్ఫోడాసిన్ అనే కొత్త యాంటీబయాటిక్ సృష్టికి ఏఐని ఉపయోగిస్తోంది. దేశంలోని ప్రముఖ సంస్థలు ఎన్నో ఏఐ సాయంతో కొత్త ఔషధాల సృష్టికి ప్రయత్నిస్తున్నాయి. ట్రిపుల్ ఐటీ-హైదరాబాద్, ఏఐఐఎంఎస్ సంస్థలు ఏఐ సాయంతో క్యాన్సర్ తదితర వ్యాధుల చికిత్సా విధానాల రూపకల్పనకు నడుంకట్టాయి.

అందుబాటులో ఉన్న అపార సమాచారాన్ని విశ్లేషించి వివిధ వ్యాధుల చికిత్సకు ఉపకరించగల కొత్త మాలిక్యూల్స్‌ను కనిపెట్టడానికి భారతీయ సంస్థలు ఏఐని ఆశ్రయిస్తున్నాయి. ఇప్పటికే ఉన్న మందుల్లో మార్పుచేర్పులు చేసి కొత్త వ్యాధులపై ప్రయోగించే వీలుందా అని ఏఐ సాయంతో అన్వేషిస్తున్నాయి. హైదరాబాద్, బెంగళూరులలోని అనేక స్టార్టప్‌లు ఏఐతో కొత్త మాలిక్యూల్స్‌ను కనిపెట్టడానికి కృషి చేస్తున్నాయి. హృద్రోగ ప్రమాదాన్ని ముందే పసిగట్టే ఏఐ సాధనాల రూపకల్పనకు ప్రధాన ఆస్పత్రి గ్రూపులు టెక్ సంస్థల సహకారం తీసుకుంటున్నాయి. 2025 చివరి నాటికి ఆరోగ్య సంరక్షణ విపణిలో ఏఐ వాటా 160 కోట్ల డాలర్లకు చేరిందని అంచనా. అలాగే, వినోద రంగంలోనూ ఏఐ ప్రబలమైన మార్పులు తీసుకురానుంది. మన దేశంలోని ఒక మీడియా గ్రూపు ఐషాన్, రుహ్ అనే వర్చువల్ (ఏఐ) గాయనీ గాయకుల జంటను రంగంలోకి దించింది. వారు ఏఐ పాప్‌స్టార్లు అయ్యారు. 2025లో భారతీయ మీడియా, వినోద వ్యాపార పరిమాణం 3,160 కోట్ల డాలర్లయితే, అందులో ఏఐ వాటా 171 కోట్ల డాలర్లని అంచనా.

అగ్రగామిగా ఎదిగేందుకు...

విద్యా రంగంలో వ్యక్తిగతీకరించిన అభ్యసన వేదిక 'సాథీ'తోపాటు ఏఐ యాప్ 'దీక్ష' విద్యార్థులకు కరదీపికలుగా ఉన్నాయి. నిరుడు మహా కుంభమేళా సందర్భంగా భక్తులకు వాట్సాప్ ద్వారా 11 భాషల్లో సమాచారాన్ని అందించడంలో 'కుంభ సహాయక్ యాప్ ఘనవిజయం సాధించింది. దిల్లీ సభలో బెంగళూరు స్టార్టప్ సర్వం ఏఐ రూపొందించిన సర్వం విజన్, బుల్ బుల్ వీలను ఆవిష్కరిస్తున్నారు. సర్వం ఏఐ భారతీయ భాషల్లో ఎల్ఎల్ఎంల రూపకల్పనలో గూగుల్ జెమిని, చాట్ జీపీటీలను మించిపోయింది. తమిళనాడు, ఒడిశా ప్రభుత్వాలు తమ అధికార యంత్రాంగంలో ఏఐ వినియోగానికి సర్వం ఏఐతో ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. ఇండియా ఏఐ మిషన్ ద్వారా కృత్రిమమేధలో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని కేంద్రం లక్షిస్తోంది. మొత్తమ్మీద ఏఐ పందెంలో భారత్ ఉత్సాహంగా పరుగు మొదలుపెట్టింది.

– ఏవీ ప్రసాద్

అంతర్యామి

లెక్క తేలిం

పట్టుగొమ్మ.. మెరిసెనమ్మా..

కలెక్టరేట్‌లో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రాంగణంలో ప్రజలకు అవగాహన కల్పించడానికి ఏపీ పట్టు పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో ఒక స్టాల్‌ని ఏర్పాటు చేశారు. వట్టు ఎన్ని రకాలు, పట్టు పరిశ్రమశాఖ ఇచ్చే రాయితీలను ఇస్తుందో అవగాహన కల్పిస్తున్నారు. కలెక్టరేట్‌లో వినతులు ఇచ్చేందుకు వస్తున్న రైతులు, ప్రజలు ఆసక్తిగా తిలకిస్తున్నారు. - ఈనాడు అమరావతి

పండ్ల గుత్తుల్లా.. టస్సార్ రకం

పట్టు పరిశ్రమశాఖ స్టాల్

దుర్గామల్లేశ్వరా... పాహిమాం...

ఇంద్రకీలాద్రి: ఇంద్రకీలాద్రిపై పాంచాహ్నిక పూర్వక మహాశివరాత్రి కల్యాణ మహోత్సవాలు పూర్ణాహుతి క్రతువుతో మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా కల్యాణమూర్తులు, రుత్వికులతో కలిసి దుర్గగుడి ఈవో శీనానాయక్, ఛైర్మన్ రాధాకృష్ణ దుర్గాఘాట్ వద్దకు తీసుకొచ్చారు. భక్తుల ఆనందోత్సాహాల మధ్య వసంతోత్సవం, దుర్గాఘాట్‌లో కల్యాణ మూర్తులకు అవభృత స్నానం నిర్వహించారు. తర్వాత కల్యాణమూర్తులను తిరిగి ఇంద్రకీలాద్రిపైకి చేర్చడంతో కల్యాణ మహోత్సవాలు ముగిశాయి.

పూర్ణాహుతి క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

సరఫరాలో జాప్యం.. స్పందిస్తే నయం

ఈనాడు, అమరావతి

ఫోర్టిఫైడ్ కెర్నల్స్ కొరతతో ఇక్కట్లు

ఉమ్మడి జిల్లాలో మిల్లరులను ఫోర్టిఫైడ్ రైస్ కెర్నల్స్ కొరత వేధిస్తోంది. కొన్నాళ్లుగా వీటి సరఫరా సరిగాలేక ఇబ్బందులు తప్పడంలేదు. అవి కలిపాకే బియ్యాన్ని మిల్లర్లు సరఫరా చేయాల్సి రావడంతో ఉమ్మడి జిల్లాలో భారీగా నిల్వలు మిల్లుల్లోనే నిలిచిపోయాయి. దీంతో రూ.కోట్లలో వర్కింగ్ చార్జీలు ఆగాయని మిల్లర్లు వాపోతున్నారు.

ప్రక్రియకు నెల.. పేదలకు పోషకాలతో కూడిన ఆహారం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం రేషన్ బియ్యంలో ఫోర్టిఫైడ్ కెర్నల్స్ కలిపి సరఫరా చేస్తుంది. ★ ఉమ్మడి కృష్ణా జిల్లాకు భోపాల్ గుత్తేదారుడు కెర్నల్స్ సరఫరా చేస్తున్నారు. ★ నిబంధనల మేరకు గుత్తసంస్థ కెర్నల్స్ శాంపిల్ తయారు చేశాక.. ఎఫ్‌సీఏకు పంపాలి. అక్కడ ఆమోదించాక.. దిల్లీలో అధికారులకు శాంపిల్ వెళుతుంది. అక్కడ కూడా ఆమోదం పొందాకే లోడ్ చేసి పంపిస్తారు.. ఈ ప్రక్రియకు నెల పట్టడంతో జాప్యం జరుగుతోంది.



మిల్లుల్లో చొక బియ్యం (ప్రాతచిత్రం)

సగమే ఇస్తే ఎలా... ఉమ్మడి జిల్లాకు నెలకు 20 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నారు. ఇందులో 2,000 టన్నుల కెర్నల్స్ కలపాలి. కానీ నెలకు 1,000 టన్నులు మించి రావట్లేదు. దీంతో ఆ మేరకే బియ్యం సరఫరా చేయడంతో మిల్లుల్లోనే బియ్యం నిల్వలు పెరిగిపోతున్నాయి.

కాపాడటం భారమే... సాధారణంగా మూడు నెలలకు సరిపడా కెర్నల్స్‌తో కూడిన చొక బియ్యం లబ్ధిదారులకు సరఫరా చేసేందుకు గిడ్డంగుల్లో ఉంచుతారు. దీంతో కార్డుదారులకు సమస్య రాకున్నా మిల్లర్లే అవస్థలు పడుతున్నారు. ★ కెర్నల్స్ రాకపోవడంతో దాదాపు 2 లక్షల టన్నుల బియ్యం మిల్లుల్లో ఉంది. వాటిని కాపాడటం సమస్యగా మారింది. ★ కెర్నల్స్ కలిపాక బియ్యం తరలిస్తేనే వర్కింగ్ చార్జీలు వస్తాయి. తాజాజాప్యంతో మిల్లర్లకు రూ.కోట్ల సొమ్ము ఆలస్యం అవుతోంది.

★ ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల పౌరసరఫరాల అధికారులు మాట్లాడుతూ.. 'కెర్నల్స్ సరఫరా జాప్యమైనా రేషన్ బియ్యం పంపిణీలో ఇబ్బందిలేదు. గతంలో కెర్నల్స్ నమూనాల పరిశీలన స్థానికంగా జరిగేది. ప్రస్తుతం విధానం మారడంతో కొంత ఆలస్యం అవుతోంద'న్నారు.

మునేరు కరకట్టకు మోక్షం..!

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, నందిగామ

2024 వరదలు మునేరు వెన్ను విరిచాయి. కరకట్టకు 23చోట్ల గండ్లు పడ్డాయి. అనేకచోట్ల గట్టు బలహీనపడ్డాయి. భవిష్యత్తు దృష్ట్యా.. ముందు జాగ్రత్తగా కూటమి సర్కారు నడుం కట్టింది. గండ్లు పూడ్చే పనులకు రంగం సిద్ధం చేసింది. ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తవగా మార్చిలో పనులు చేపట్టనున్నారు.

గండ్లు పూడ్చేందుకు రూ.2.4 కోట్లు

మునేరు కరకట్టకు పడిన భారీ గండి

16.5 కిలోమీటర్ల మేర పటిష్ఠం...

- మునేరు ఆనకట్ట సమీపంలో ఎడమ కరకట్టకు 500 మీటర్ల భారీ గండి పడింది.
- ఇదే కరకట్ట పెనుగంచిప్రోలు వైపు సైతం 16 కిమీ మేర బలహీన పడింది. ఈ గండ్లు పూడ్చి.. గట్టు పటిష్ఠానికి రూ.1.2 కోట్లు కేటాయించారు. వేసవిలోగా పనుల పూర్తికి.. టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి వర్క్ ఆర్డర్ ఇచ్చారు.
- ఇప్పటికే బుడమేరు గట్టు బలోపేతం, గండ్లు పూడ్చివేతకు రూ.43 కోట్లతో 126 పనులు చేశారు.
- బుడమేరు అనుసంధాన చెరువులు, డ్రెయిన్ల వాలాచోట్ల బలహీనపడగా.. వాటి బలోపేతానికి 140 పనులకు.. రూ.37 కోట్లు మంజూరు చేశారు. వీటినీ త్వరలో మొదలు పెట్టనున్నారు.

ఇసుక మేటలతో ఇక్కట్లు..

- ఈ కాలువ పరిధిలో 5 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 2024లో గండ్లు పడ్డాక రెండుసార్లు వరదలు వచ్చాయి. నిరుడు వరద తీవ్రతకు 100 ఎకరాలకుపైగా పొలాల్లో ఇసుక మేటలు వేసి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. రైతులు ఇసుక తొలగించి మళ్లీ నాట్లు వేసుకున్నారు.
- వరదల సీజన్ నాటికి గట్టు పటిష్ఠం చేయకపోతే ఆళ్లూరిపాడు, పాత వేమవరం, ముచ్చింతాల, పెనుగంచిప్రోలు, అనిగండ్లపాడుల్లో పొలాలకు ముంపు ముప్పు తప్పదు.
- జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజినీర్ మోహనరావు మాట్లాడుతూ.. టెండర్లు పూర్తవగానే పనులు మొదలుపెట్టి వేసవిలోగా పూర్తి చేస్తామన్నారు.

సిమ్‌లు మారుస్తూ.. సీన్ ఏమారుస్తూ!

ఈనాడు - అమరావతి

పరారీలో కీలక నిందితురాలు ప్రియాంక

సంచలనం రేపిన పిల్లల విక్రయాల కేసులో కీలక నిందితురాలు ప్రియాంక తప్పించుకు తిరుగుతోంది. గత నెలలో మేరత్‌లో త్రుటిలో తప్పించుకున్న నిందితురాలు ఇంటికి రాకుండా ఇతర ప్రాంతాల్లో సంచరిస్తోంది. బెజవాడ పోలీసులు గట్టి నిఘా పెట్టడంతో.. సిమ్‌లు మారుస్తూ ఏమారుస్తోంది. దిల్లీ ముఠాకు ఈమే సూత్రధారి. ఈమె దొరికితేనే కేసు సాగేది.

నిరుపేద పిల్లలను తెచ్చి...

ఇప్పటికే అరెస్టయిన నిందితులు.. దిల్లీలో ప్రియాంక నుంచి తాము పిల్లలను తీసుకున్నట్లు వెల్లడించారు. కిరణ్‌శర్మ కూడా ఇదే తెలిపింది. దిల్లీలో కిరణ్‌శర్మ, ప్రియాంక ఒకేచోట ఉండేవారు. పేదింటి బిడ్డలను ఈమె ప్రియాంక నుంచి తీసుకుని.. అమ్మకానికి విజయవాడలో బలగం సరోజినికి చేర్చేది. దీంతో కేసు దర్యాప్తు ప్రియాంక వద్ద ఆగిపోయింది. ఈమె ఎక్కడి నుంచి పిల్లలను తెచ్చిందనేది తేలలేదు. ఉత్తరాది నుంచి పలు ప్రాంతాల కార్మికులు దిల్లీ వచ్చి మురికివాడల్లో ఉంటారు. వీరిలో పోషించే స్థోమత లేని వారి పిల్లలను తీసుకుందని అనుమానిస్తున్నారు.

పాపపు సొమ్ముతో విలాసం..

పిల్లల విక్రయాలతో వచ్చే సొమ్ముతో ప్రియాంక విలాస జీవితం గడిపేది. ఈమెకు దిల్లీ, యూపీలో మేరత్‌లోనూ ఇళ్లు ఉన్నాయి. దిల్లీలో పశ్చిమవిహార, హరియాణాలో ఫరీదాబాద్, బెజవాడలో మూడు స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. ప్రియాంక ఫోన్ లొకేషన్‌ను ట్రాక్ చేస్తున్నారు. పాత సిమ్‌ను తీసేసి.. కొత్తది ఉపయోగిస్తోంది. మేరత్‌లో బాయ్‌ఫ్రెండ్‌తో టచ్‌లో ఉన్నట్లు గుర్తించారు. తర్వాత కొద్దిరోజులకే ఆ సిమ్ స్విచాఫ్ అయింది. కొత్తది తీసుకున్నట్లు గుర్తించి.. ఆ నెంబరునూ పట్టుకున్నా.. దానినీ మార్చేసింది.

తొలుత మేరత్‌కు..

నిందితురాలి బాయ్‌ఫ్రెండ్‌పై నిఘా పెట్టి.. ఆమె వివరాల కోసం రెక్కీ బృందం మేరత్ వెళ్లనుంది. అతడిని అదుపులోకి తీసుకుని విషయం తేల్చాక.. మరో బృందం ప్రియాంకను అదుపులోకి తీసుకునేందుకు వెళ్లనుంది. మరోవైపు.. ముంబయి ముఠాలోని కవిత సహాయకురాలు నూరిని అరెస్టు చేయాల్సి ఉంది. ఠానేలో ఉంటున్నట్లు గుర్తించారు. ఈమె రెండుసార్లు పిల్లలను విజయవాడకు తెచ్చి సరోజినికిచ్చింది. నిందితుడు అనిల్ విచారణలో అతని బంధువు బాబు పేరు బయటకు రాగా.. అతడినీ నిందితుడిగా చేర్చారు. వీరి అరెస్టుకు ముంబయికి మరో బృందం వెళ్లనుంది.

నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

సజావుగా నిర్వహించేందుకు ఏర్పాట్లు : డీఐఈవో

మాచవరం, న్యూస్‌టుడే : జిల్లాలో ఈ నెల 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను సీసీ కెమెరాలతో పర్యవేక్షించనున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాధికారి (డీవైఈవో) బీ.ప్రభాకరరావు తెలిపారు. స్థానిక ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని కార్యాలయంలో మంగళవారం ఆయన 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. జిల్లాలో మొదటి సంవత్సరం విద్యార్థులు 36,734 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 39,534 మంది ఉన్నారని చెప్పారు. 98 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక్కో కేంద్రానికి ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారిని నియమించామన్నారు. ముగ్గురు సభ్యులు గల జిల్లా పరీక్షల కమిటీ పర్యవేక్షణలో నాలుగు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు, 3 సిట్టింగ్ స్క్వాడ్‌లు తనిఖీలు నిర్వహిస్తారన్నారు. అన్ని పరీక్షల కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఆమర్చినట్లు తెలిపారు. వీటిని ఇంటర్ ప్రాంతీయ తనిఖీ అధికారి, ఇంటర్ విద్యా మండలి కార్యాలయాలకు అనుసంధానం చేసినట్లు వివరించారు. మంచినీరు, గాలి-వెలుతురు, ఇతర వసతులు ఉండేలా ఏర్పాట్లు చేశామన్నారు. సమీపంలోని జిరాక్స్ దుకాణాలు మూసివేయాల్సి ఉందన్నారు. డీఎం అండ్ హెచ్‌వో అధ్వర్యంలో వైద్య బృందం, పోలీస్ బందోబస్తు ఉంటుందన్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. ఒక్క నిమిషం ఆలస్యమైనా విద్యార్థులను అనుమతించమని.. అర్ధ గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఆయన సూచించారు.

చువ్వలు తేలినా చూడరే!

విజయవాడ నుంచి మైలవరం వెళ్లే రహదారిలో ఉన్న రెండు వంతెనలు ప్రమాదకరంగా మారాయి. వెలగలేరు వద్ద పోలవరం కాలువపై ఉన్న నందమూరి తారకరామారావు వంతెన, దానిని ఆనుకుని బుడమేరు కాలువపై ఉన్న వంతెనలపై రోడ్డులో భారీ గుంతలు పడి చువ్వలు తేలాయి. విజయవాడ నుంచి జి.కొండూరు, మైలవరం, విస్సన్నపేట వెళ్లడానికి నిత్యం కొన్ని వందల వాహనాలు రాకపోకలు సాగిస్తాయి. ఇప్పటికైనా మరమ్మతులు చేపట్టకపోతే వాటి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుంది.

- ఈనాడు, అమరావతి

స్వర్ణ శోభితం

యనమలకుదురు రామలింగేశ్వరస్వామికి విజయవాడ పటమటకు చెందిన కొడాలి సీతారాంబాబు, ఉషారాణి దంపతులు మంగళవారం రూ.10 లక్షల విలువైన జటాజూటము, నాగాభరణాలను స్వామి వారికి సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి దాత సంగా నరసింహారావు, ఈవో భవానీ, తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కానూరు

చేసేది మ్యూల్ వ్యవహారాలు.. చెప్పేది సాఫ్ట్‌వేర్ కొలువు

సూత్రధారి సుబ్రమణి రాజా వెంకట్ కోసం చెన్నైలో వేట

ఈనాడు, అమరావతి: తాను సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌ని అనీ, జీతం నెలకు రూ.30 వేలనీ.. ఇంట్లో అందరినీ నమ్మించాడు. కానీ చేసేది చట్టవిరుద్ధ కార్యకలాపాలే. ఇటీవల విజయవాడలో వెలుగు చూసిన మ్యూల్ ఖాతాల కేసులో కీలక సూత్రధారి రాజా వెంకట్ వ్యవహారమిది. ఈమధ్య సైబర్ పోలీసులు అరెస్టు చేసిన మ్యూల్ ఎకౌంట్స్ గ్యాంగ్ మూలాలు చెన్నైలో తేలుతున్నాయి. ఇప్పటికే ఈ కేసులో రవికుమార్, స్టీవెన్, బాజి, దుర్గాప్రసాద్‌లు అరెస్టయ్యారు. సూత్రధారి కోసం సైబర్ పోలీసుల ప్రత్యేక బృందం చెన్నై వెళ్లింది. ఇప్పటికే అరెస్టయి రిమాండ్‌లో ఉన్న నిందితుల నుంచి సేకరించిన వివరాల ఆధారంగా చెన్నైకి చెందిన సుబ్రమణి రాజా వెంకట్, ఆకాశ్‌ల అద్దె ఖాతాలు చేరే వని గుర్తించారు.

పరారీలో సూత్రధారి... ఈ వివరాల ఆధారంగా ప్రత్యేక బృందం.. మంగళవారం చెన్నై వెళ్లింది. అక్కడికి వెళ్లేసరికే కీలక సూత్రధారి పరారయ్యాడు. ఇంటి, పరిసర ప్రాంతాల్లో విచారించగా., వెంకట్ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నట్లు చెప్పారు. కుటుంబ సభ్యులకు కూడా అసలు విషయం తెలియకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిసింది. ప్రాంతాల వారీగా ఏజెంట్లను పెట్టి అద్దె ఖాతాలు తెరిపిస్తున్నట్లు తేలింది. ఆకాశ్ వివరాలు తెలియలేదు. తప్పు దారి పట్టించేందుకు నిందితులు అలా చెప్పారా అనే కోణంలోనూ విచారిస్తున్నారు. సుబ్రమణి రాజా వెంకట్ కుటుంబం.. అద్దె ఇంట్లో ఉంటోంది. నిందితుడి తండ్రి చనిపోయాడు, తల్లి ఉంది. అతనికి వివాహమై.. ఒక పిల్లాడు ఉన్నాడు. నిందితుడి వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు విచారిస్తున్నారు.

నైపుణ్యాలపై పట్టు.. ఉపాధికి మెట్టు

ద్విచక్ర వాహనానికి మరమ్మతులు చేస్తున్న విద్యార్థులు

విద్యార్హతలు ఉన్నా నైపుణ్యాలు లేక కొంతమంది విద్యార్థులు కొలువులు సాధించలేకపోతున్నారు. అందుకే పాఠశాల స్థాయిలోనే చదువుతో పాటు నైపుణ్యాల పెంపు, వృత్తి విద్యల్లో శిక్షణ ఇప్పిస్తోంది సమగ్ర శిక్షా. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించేలా కృషి చేస్తోంది. వృత్తి విద్యా నైపుణ్యాలు వృద్ధి చెందితే స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయవచ్చు. ఉద్యోగాలు సాధించవచ్చనే లక్ష్యంతో నిర్ణయం తీసుకుంది.

పీఎంశ్రీ పాఠశాలల్లో వృత్తి విద్యా కోర్సులు..

43 చోట్ల...

ఎన్టీఆర్ జిల్లాలోని 43 పీఎంశ్రీ పాఠశాలల్లో 9 నుంచి 12వ తరగతి విద్యార్థులకు సమగ్ర శిక్షా అధికారులు వృత్తి విద్య కోర్సులు నేర్పిస్తున్నారు. అనుభవజ్ఞులైన శిక్షకులను నియమించారు. ★ అగ్రికల్చర్, ఆటోమోటివ్, అపరెల్, ఎలక్ట్రానిక్స్, బ్యాంకింగ్, ఐటీ, బ్యూటీ అండ్ వెల్‌నెస్, రిటైల్, హెల్త్ కేర్.. మొత్తం తొమ్మిది ట్రేడుల్లో శిక్షణ ఇప్పిస్తున్నారు. విద్యార్థుల ఆసక్తులు, సామర్థ్యాలకు అనుగుణంగా ఆయా ట్రేడుల్లో తర్ఫీదు పొందవచ్చు. ★ వృత్తి విద్యలో భాగంగా క్షేత్ర స్థాయి అనుభవం కోసం విద్యార్థులు సెలవుల్లో ఇంటర్న్‌షిప్‌నకు వెళ్లారు. తాము నేర్చుకుంటున్న విభాగానికి సంబంధించిన సంస్థలు, పరిశ్రమలను సందర్శించారు. అక్కడ ఉద్యోగులు, యంత్రాల పనితీరు, ఉత్పత్తుల తయారీ తదితర అంశాలను ప్రత్యక్షంగా చూశారు. పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రాక్టికల్ నాలెడ్జి పెంపునకు కూడా చర్యలు తీసుకుంటున్నారు. నేర్చుకున్న వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు ఇటీవల ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులు తాము తయారు చేసిన నమూనాలు, ప్రాజెక్టులు, ఉత్పత్తులను ప్రదర్శించారు. బహుమతులు సాధించారు.

పిల్లల భవిత బాగు: విశ్వభారతి, జిల్లా జీసీడీవో

పాఠశాల స్థాయిలోనే చదువుతో పాటు వృత్తివిద్యా కోర్సులు నేర్చుకోవడం వల్ల సృజన, నైపుణ్యాలు మెరుగుపడతాయి. స్వయం ఉపాధి పొందవచ్చు. ఉద్యోగాలు పొందడానికి నైపుణ్యాలు మెరుగుపడతాయి. ఫలితంగా విద్యార్థుల భవిష్యత్తు బాగుంటుంది.

- విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

ఎయిమ్స్ ప్రస్థానం అద్వితీయం

మంత్రి లోకేశ్ ఘనంగా స్నాతకోత్సవం

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, మంగళగిరి: మంగళగిరి ఎయిమ్స్ ప్రస్థానం అద్వితీయం. బోధన, పరిశోధన, రోగి సంరక్షణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉంది. నమ్మకం అనే నాలుగో స్తంభాన్ని కూడా చేర్చాలని కోరుకుంటున్నానని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ ఆకాంక్షించారు. మంగళవారం మంగళగిరి ఎయిమ్స్‌లో నిర్వహించిన రెండో స్నాతకోత్సవంలో ఆయనతోపాటు కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి అనుప్రియ పటేల్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తొలుత ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా హెంతమ్ శాంతాసింగ్ అనువత్రి ప్రగతి నివేదిక వివరించారు.

ఆకట్టుకున్న వస్త్రాలంకరణ.. ఎయిమ్స్ విభాగాధిపతుల నుంచి వైద్యులు, వైద్య విద్యార్థులు మంగళగిరి చేనేత వస్త్రాలంకరణతో ఆకట్టుకున్నారు. పురుషులు అచ్చమైన పంచెకట్టు, పైజామా ధరించగా.. మహిళలు చేనేత చీరలు ధరించారు. యువ వైద్యులు సైతం సంప్రదాయ వస్త్రధారణతో కనువిందు చేశారు.

- వైద్య పట్టాలందుకున్నవారు : 58 మంది
- బంగారు పతకాలందుకున్నవారు : ముగ్గురు

మంత్రి లోకేశ్‌ను సన్మానిస్తున్న అహొంతమ్ శాంతాసింగ్. వేదికపై కేంద్ర సహాయ మంత్రి అనుప్రియ పటేల్, ఎయిమ్స్ అధ్యక్షుడు తపన్‌కుమార్ సాహా, డీన్ రామ్మోహన్

"మంగళగిరి ఎయిమ్స్ 2015లో అతి సామాన్యంగా ప్రారంభమైంది. నేడు అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్, పీజీ, సూపర్ స్పెషాలిటీ, నర్సింగ్, అనుబంధ ఆరోగ్య రంగాల్లో 1,300 మందికిపైగా విద్యార్థులతో సమగ్ర సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం 650 పడకలున్నాయి."

- నారా లోకేశ్, మంత్రి

"వైద్య విద్య కోసం విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే దేశీయంగా విరివిగా వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నాం. మంగళగిరి ఎయిమ్స్‌లోనూ ఆయుష్ సేవలు మరింత పరిపుష్టం చేస్తాం."

- అనుప్రియ పటేల్, కేంద్ర సహాయ మంత్రి

ఉత్తమ ప్రతిభ చూపినందుకు...

- డాక్టర్ మోగ్యతి పూజారి, విశాఖపట్నం

మంగళగిరి ఎయిమ్స్‌లో 2019 బ్యాచ్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేశా. నాన్న పోలినాయుడు బీల్డర్, అమ్మ విజయ గృహిణి. సిద్ధాంత పరమైన పరిజ్ఞానాన్ని రోగులపై ప్రయోగిస్తూ.. క్లినికల్ నైపుణ్యాలు, చికిత్స చేసే విధానంలో ఉత్తమ ప్రతిభ చూపినందుకు బెస్ట్ ఇంటర్న్ కింద బంగారు పతకం అందించారు.

బెస్ట్ ఆల్‌రౌండర్‌గా ఎంపికయ్యా...

- డాక్టర్ విజయలక్ష్మి, రాజమహేంద్రవరం.

పరిశోధన, క్రీడలు, సాంస్కృతిక, ఇతర అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుని బెస్ట్ ఆల్‌రౌండర్‌గా ఎంపిక చేసి బంగారు పతకం ఇచ్చారు. ఎయిమ్స్‌లో బోధన చాలా బాగుంది. ప్రస్తుతం గుంటూరు వైద్య కళాశాలలో ఎండీ డెర్మటాలజీ చేస్తున్నా. నాన్న రామకృష్ణారెడ్డి వ్యాపారి, అమ్మ విజయలక్ష్మి గృహిణి.

అన్ని పరీక్షల్లో అత్యధిక మార్కులు

- డాక్టర్ గొతమ్ అంబటి, ఉంగుటూరు, ఏలూరు జిల్లా

వైద్యుడిగా స్థిరపడతానని ఇంట్లో చెప్పా కాదనలేదు. అమ్మానాన్నలకిచ్చిన మాట నిలబెట్టడం కోసం కష్టపడి చదివా. 2019 బ్యాచ్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేశా. అన్ని పరీక్షల్లో అత్యధిక మార్కులు వచ్చినందుకు అకడమిక్ ఎక్సలెన్స్ కింద బంగారుపతకం దక్కింది. నాన్న తపాలా శాఖలో పని చేస్తారు.

త్వరలో ప్రధాని చేతుల మీదుగా రాయనపాడు రైల్వేస్టేషన్ ప్రారంభం

- నగరంలో లెవల్ క్రాసింగ్‌లు పూర్తిగా ఎత్తివేత
- విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే : అమృత్ పథకం కింద ఆధునికీకరించిన రాయనపాడు రైల్వేస్టేషన్‌ను త్వరలోనే ప్రధాని మోదీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. కొండపల్లి రైల్వేస్టేషన్‌లో రెండు ప్లాట్‌ఫారాలను విస్తరించడంతో పాటు మౌలిక సదుపాయాల కల్పన, ఆధునికీకరణ పనులకు రూ.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. దీన్ని అమృత్ భారత్ పథకం 2.0 కింద కూడా తీసుకురాబోతున్నట్లు చెప్పారు. విజయవాడ డివిజన్‌లో రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం, పురోగతిపై మంగళవారం డీఆర్‌ఎం మహిత్ సొనాకియాతో ఆయన కార్యాలయంలో ఎంపీ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ.. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా రైల్వే లెవల్‌క్రాసింగ్ నంబరు 147 దగ్గర ఆర్వోబీ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తి చేసి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని తెలిపారు. గుణదలలో ఎల్‌సీ నంబరు 8 వద్ద ఆర్వోబీకి నాలుగు రోజుల్లో టెండర్ ప్రక్రియ మొదలవుతుందని.. ఎల్‌సీ నంబరు 148 టెండర్ దశలో ఉన్నట్లు వెల్లడించారు. నగరంలో 50ఏళ్ల క్రితం నిర్మించిన కేఎల్‌రావు (ఎర్రకట్ట) వంతెన ఫిజిబీలిటీ స్టడీ కింద డీపీఆర్ సిద్ధం చేయడానికి జెంగ్‌కూరు సంస్థకు అప్పగించినట్లు తెలిపారు. వాంబే కాలనీవాసులు ఎప్పటి నుంచో కోరుతున్న ఆర్యూబీ త్వరలోనే ముందుకు రాబోతుందన్నారు.

మాట్లాడుతున్న ఎంపీ శివనాథ్. పక్కన డీఆర్‌ఎం మోహిత్ సొనాకియా తదితరులు

అత్యాధునిక సౌకర్యాలతో..

విజయవాడ రైల్వేస్టేషన్ ఆధునికీకరణ పనులపై ఇటీవల పార్లమెంటులో ప్రస్తావించగానే.. వెంటనే ఆమోదం తెలిపారని ఎంపీ పేర్కొన్నారు. నీతి ఆయోగ్ నుంచి కూడా అనుమతి లభించినట్లు తెలిపారు. మార్చి 31 నాటికి బిల్డింగ్ పూర్తయి త్వరలోనే అత్యాధునిక సౌకర్యాలతో విజయవాడ రైల్వేస్టేషన్ రూపుదిద్దుకుంటుందని ఆయన చెప్పారు. భారతదేశంలోనే ఒక ప్రత్యేకత చాటుకోనుందన్నారు. ట్రాఫిక్ రద్దీ నేపథ్యంలో విజయవాడ రైల్వేస్టేషన్‌పై ఒత్తిడి తగ్గించేందుకు నగర శివారులోని శాటిలైట్ స్టేషన్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు వివరించారు. విజయవాడలో రైల్వే క్వార్టర్ల సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని.. జర్నలిస్టుల రైల్వే పాస్‌ల సమస్యలను రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడు దిల్లీ వచ్చినా.. ఏపీలో రైల్వేకి సంబంధించి సమస్యలపైనే ఎక్కువ దృష్టి పెడతారని, ఇటీవల బడ్జెట్‌లో అమరావతి రైల్వేస్టేషన్, విశాఖ కేంద్రంగా కొత్త రైల్వే జోన్ ఉండేలా కృషి చేసినట్లు తెలిపారు. విజయవాడ నగరం మీదుగా ఎన్నో రైల్వే లైన్లు వెళ్లడం వల్ల ట్రైనేజీ సమస్యలు ఉన్నాయని.. డీఆర్‌ఎంతో అన్ని విషయాలు కూలంకషంగా చర్చించినట్లు ఎంపీ వెల్లడించారు. ఈ సమావేశంలో వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

చంద్రబాబుతో రాష్ట్రానికి అంతర్జాతీయ గుర్తింపు

పటమట, న్యూస్‌టుడే: సీఎం చంద్రబాబు నాయకత్వం రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిందని తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామికవేత్త బిల్ గేట్స్ సుమారు 30 ఏళ్ల తర్వాత ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించడం వెనుక చంద్రబాబు విజన్, పరిపాలన నైపుణ్యం, అంతర్జాతీయ స్థాయి గుర్తింపు ప్రధాన కారణాలుగా ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సాంకేతిక, వ్యవసాయ, ఆరోగ్య, విద్యా రంగ సంస్కరణలు అంతర్జాతీయ సంస్థల దృష్టిని ఆకర్షిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం తీసుకుంటున్న ప్రగతిశీల నిర్ణయాలకు ప్రజలు అండగా నిలవాలని ఆమె కోరారు.

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
ఉగాది & వెడ్డింగ్ ప్రత్యేకం
చివరి 2 రోజులు
శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక,
బందర్ రోడ్డు, విజయవాడ
భారతదేశం వ

కొండపల్లి బొమ్మ.. ఖండాలు దాటుతోందమ్మ

సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం

కొండపల్లి, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

ఆన్‌లైన్ విక్రయాల ద్వారా కొండపల్లి బొమ్మ వివిధ ఖండాలకు విస్తరిస్తోంది. వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా ప్రస్తుత బొమ్మలు ఆకృతులను మార్చుకుంటూ వారిని చేరుకొంటున్నాయి. గతంలో కొయ్య బొమ్మల కళాకారులు స్థానికంగా ఉన్న కూడలి వద్దనే అమ్మకాలు చేసేవారు. సంద ర్భానుసారంగా నిర్వహించిన కార్యక్రమాల్లో విక్ర యాలు జరిగేవి. దీంతో పాటు ప్రభుత్వ హస్తక ళల సంస్థ లేపాక్షి ద్వారా కొంత అమ్మకాలు జరు గుతుండేవి. అయితే ఈ కళపై ఆధార పడిన కుటుంబాలకు ఆ వ్యాపారాలు సరిపడేవి కావు. కరోనా సమయంలో కళాకారులు, వ్యాపారులు.. విక్రయాలు లేక తీవ్ర నిరాశకు లోనయ్యారు. ఆ సమయంలో కొందరు యువకులు ఆన్‌లైన్‌లో వ్యాపారాన్ని ప్రారంభించారు. అయితే ఆరంభంలో ఇది ఆశించిన ఫలితాలు ఇవ్వక పోయినా రెండేళ్ల నుంచి ఊపందుకోంది. ప్రత్యక్షంగా, పరోక్షంగా 82 దేశాలకు కొండపల్లి బొమ్మ చేరుకొంటోంది. దీంతో కొందరు స్థానిక వ్యాపారులతో పాటు ఎక్స్, ఫేస్‌బుక్, వాట్సప్ వంటి సామాజిక మాధ్యమాల్లో వ్యాపారం నిర్వహిస్తున్నారు.

ఆన్‌లైన్ విక్రయదారులతో మాట్లాడుతున్న యూరోపియన్ అంబాసిడర్

ఇండియన్ పోస్టు ద్వారా..

యూఎస్ఏ, కెనడా, జర్మనీ, ఇటలీ, ఆస్ట్రేలియా, న్యూజిల్యాండ్, సింగపూర్, రష్యా, స్కాట్‌ల్యాండ్, యునైటెడ్ కింగ్‌డమ్, నార్వన్ ఐలాండ్, దుబాయ్, సౌదీఅరబ్, నెదర్లాండ్, సౌత్ ఆఫ్రికా తదితర దేశా లకు స్థానిక కళాకారులు, వ్యాపారుల ద్వారా ఆన్ లైన్ వేదికగా విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో పాటు ఎంఎన్‌సీ కంపెనీలు, మరి కొందరు అన్ని రకాల ఆన్‌లైన్ వ్యాపారాలు నిర్వహించే వారు బొమ్మలను కొరియర్ల ద్వారా రవాణా చేస్తున్నారు. స్థానికేతరులు సైతం మరో ఇరవై దేశాలకు బొమ్మల విక్రయాలు చేస్తుండడం విశేషం.సామా జిక మాధ్యమాల్లోని అకౌంట్లలో వ్యాపారులు అందమైన బొమ్మల పోస్టులు పెడుతుం టారు. ఆ అకౌంట్‌కు లింక్‌కై ఉన్న కస్టమర్లు, వారి స్నేహితులు వీటి కోసం ఆర్డర్లు పెడ తుంటారు. దీంతో వారి చిరునామాకు తగిన సమయంలో డెలివరీ జరుగుతోంది.

గతం కంటే మిన్నగా..

కొయ్య బొమ్మల ఆన్‌లైన్ విక్రయాలు ఆశించిన మేరకు జరుగుతున్నాయి. గతం కన్నా ఇప్పుడు మార్కెట్ విస్తృతమైంది. దీంతో వీటిని ఇండియన్ పోస్టు ద్వారానే డెలివరీ ఇస్తున్నాం. కొందరి ఆసక్తి మేరకు ప్లాస్టాఫ్ ప్యారిస్ బొమ్మలను రవాణా చేస్తున్నాం. ఏడాదికి వందల పార్సిల్స్ వెళ్తు న్నాయి. కళాకారులు, బొమ్మల వ్యాపారులే కాకుండా స్థానికేతరులు కూడా ఆన్‌లైన్‌లో బొమ్మల విక్రయాలు చేస్తున్నారు. ప్రభుత్వ ప్రోత్సాహంతో ఆయా కార్యక్రమాలకు కొండ పల్లి బొమ్మలే ఇవ్వడం ఆహ్వానించదగ్గ విషయం. - **విజయభార్గవ్, హేమంత్ కుమార్, ఆన్‌లైన్ వ్యాపారులు**

పది కేంద్రానికి చేరుకోవడమే ఓ పరీక్ష

సీబీఎస్ఈ విద్యార్థులకు పదో తరగతి పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆటో నగర్ - కానూరు మధ్యనున్న కేసీపీ సిద్ధార్థ రెసిడెన్షి యల్, స్కాట్‌స్మెన్ ఇంటర్నేషనల్ పాఠశాలల్లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఎక్కువ మంది తల్లిదండ్రులు కార్లలో, ద్విచక్రవాహనాలపై, పాఠ శాలల యాజమాన్యాలు బస్సుల్లో విద్యార్థులను కేంద్రాలకు తీసుకురావడంతో ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో ట్రాఫిక్ నిలిచిపోయింది. గంటల తర బడి వాహనాలు కదలలేదు. చేసేది లేక విద్యా ర్థులు వాహనాలు దిగి ట్రాఫిక్ నుంచి వడుచుకొని పరీక్షా కేంద్రానికి చేరుకున్నారు. కేంద్రాలు ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేశారో గుర్తించి, పరీక్షలు పూర్తయ్యే వరకు ఆయా రహదారుల్లో ట్రాఫిక్ నిలి చిపోకుండా పోలీసులు చర్యలు తీసుకోవాలని తల్లి దండ్రులు కోరుతున్నారు. - **ఈనాడు, అమరావతి**

ఆటోనగర్ - కానూరు రహదారిపై భారీగా నిలిచిన వాహనాలు, వడుచుకొని పరీక్షా కేంద్రానికి వస్తున్న విద్యార్థులు

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సమష్టిగా కృషి చేద్దామని కలెక్టర్ జి.లక్ష్మీశ పిలుపు నిచ్చారు. ఎక్కడైనా డ్రగ్స్ అనవాళ్లు కనిపిస్తే 1972 నంబర్‌కు సమా చారం అందించాలని సూచించారు. నగరంలోని కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో మంగ ళవారం ఆయన సమావేశం నిర్వహించారు. పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు, డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.రామకృష్ణయ్య తదిత రులు హాజరయ్యారు. జిల్లా స్థాయి నార్కో కోఆ ర్డినేషన్ కేంద్ర సమన్వయం, నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మాదక ద్రవ్యాల నియంత్రణ, దుష్ప్రభావాలు, అవగా హన కార్యక్రమాల నిర్వహణ, కౌన్సెలింగ్ సేవలు తదితరాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. 29 అంశాలతో చేపట్టిన డ్రగ్స్‌పై దండయాత్ర విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లాలో గుర్తిం చిన 150 హాట్‌స్పాట్‌లపై దృష్టి పెట్టాలని పేర్కొ న్నారు. ఈగల్ ఆధ్వర్యంలో గత ఏడాది 27 కేసులకు సంబంధించి 71 మందిని అరెస్టు చేసి నట్లు పేర్కొన్నారు. సీపీ రాజశేఖరబాబు మాట్లాడుతూ.. ప్రత్యేక వెబ్‌సైట్‌ను అందుబా టులో ఉంచామని, ప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేసుకుని షెడ్డ్ తీసుకోవాలని సూచించారు. సమావేశంలో డ్రగ్స్ వద్దు.. స్కిల్స్ ముద్దు, ఈగల్ టోల్ ఫ్రీ నంబరు 1972, ఈగల్ క్లబ్స్ ప్రచార పత్రాలను ఆవిష్కరించారు. డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, కె.జి.వి.సరిత, బి.లక్ష్మీనారా యణ, వివిన్న ప్రతిభావంతుల శాఖ ఏడీ వి. కామరాజు, ఈగల్ అధికారులు ఎం.రవీంద్ర, డి. నాగార్జున, ఎం.వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార పత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ, సీపీ రాజశేఖరబాబు తదితరులు

రేణుకను సన్మానిస్తున్న సూర్యనారాయణ

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షురాలి నియామకం

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ ప్రభుత్వ ఉద్యో గుల సంఘం(ఏపీజీఈఏ) ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షు రాలిగా వై.రేణుక నియమితులయ్యారు. వ్యవ సాయ శాఖలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఆమెను అధ్యక్షురాలిగా మంగళవారం ఎంపిక చేశారు. ఏపీజీఈఏ రాష్ట్ర అధ్యక్షుడు కె. ఆర్.సూర్యనారాయణ విజయవాడలోని కార్యాల యంలో ఆమెను అభినందించారు. ఈ సంద ర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.. మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సంఘం మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హేమలత, కోశాధికారి ఇందిరాదేవి, జిల్లా ఉపాధ్యక్షురాలు సుధాశ్రీనివాస్, షబానా తదితరులు అభినందనలు తెలిపారు.

నులిపురుగుల నిరోధంతో చక్కని ఆరోగ్యం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : చిన్నారులు, కిశోర బాలికల్లో రక్తహీనత, పోషకాల లోపా లకు కారణమైన నులి పురుగులను నిరోధించేం దుకు అల్బెండజోల్ మాత్రలు ఉపయోగపడ తాయని కలెక్టర్ జి.లక్ష్మీశ పేర్కొన్నారు. విద్యా ర్థులు ఈ మాత్ర తప్పనిసరిగా వినియోగిం చేలా చూడాలని కోరారు. జాతీయ నులి పురు గుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకుని మంగళవారం గవర్నర్‌పేటలోని సీపీఆర్ స్కూల్‌లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖల సంయుక్త ఆధ్వర్యంలో నులి పురుగుల నివా రణ మాత్రలు వంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లా డుతూ.. చిన్నారుల ఆరోగ్యంపై నులి పురు గులు తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయని చెప్పారు. వీటిని నివారిస్తే పోషకాల లోపం, అలసట, బలహీనత వంటి సమస్యలను అధిగ మించవచ్చని వివరించారు. ఏడాది నుంచి 19 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిస రిగా అల్బెండజోల్ మాత్రలు తీసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన నీటిని తాగడం, చేతులను తరచూ శుభ్రం చేసుకోవాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ఎం.సుహాసిని, విద్యాశాఖాధికా రిణి ఎల్.చంద్రకళ, సీనియర్ మెడికల్ ఆఫీ సర్ ఎం.ఉషారాణి, ప్రధానోపాధ్యాయుడు సి. హెచ్.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కాంప్లెక్స్‌లో తూనికలు.. కొలతల శాఖ దాడులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : తూనికలు, కొలతల శాఖ నిబంధనలు ఉల్లం ఘించి వ్యాపారం చేస్తున్న గవర్నర్‌పేట ఎన్టీఆర్ కాంప్లెక్సులోని ఎలక్ట్రానిక్ వస్తువుల విక్రయ దుకాణాలపై తూనికలు, కొలతల శాఖ అధికారులు 7 కేసులు నమోదు చేశారు. వినియో గదారుల అవగాహనా రాహిత్యాన్ని వ్యాపారులు సొమ్ము చేసుకుంటూ బ్రాండెడ్ పేరుతో నకిలీవి అంట గడుతున్నారు. వారి మోసాలపై 'చూస్తే తరుగు.. తూస్తే తరుగు' శీర్షికన ఈ నెల 15న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందిం చారు. తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ కుమారి తన సిబ్బందితో కలిసి మంగళవారం ఎన్టీఆర్ కాంప్లెక్సులోని పలు దుకాణాల్లో తనిఖీలు చేశారు. పలు వురు వ్యాపారులు ప్యాకింగ్ నిబంధనలు ఉల్లంఘించి నట్లు గుర్తించారు. తయారీదారుని పేరు, చిరునామా, ప్యాకింగ్ తేదీ వంటి వివరాలు లేకుండా ఎలక్ట్రానిక్ విడిభా గాలను విక్రయిస్తున్నట్లు గుర్తించి.. వారిపై కేసు నమోదు చేశారు. ప్రతి ఒక్కరూ తూనికలు, కొలతల శాఖ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, తయారీదారుని వివరాలు తప్ప నిసరిగా ప్యాకింగ్‌పై ఉండాలని అమె సూచించారు.

కేసు నమోదు చేస్తున్న అసిస్టెంట్ కంట్రోలర్ కుమారి

బ్రాయిలర్ ధరలు (కిలోలో కే రూ.లలలో)

విసాపట్నం: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిజర్వ్ ధర 142 బిజెవ్ విత్ స్కిన్ - 206 బిజెవ్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పార్టీ ఫార్మర్స్ & ప్రైవేట్ వెల్నెర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 బిజెవ్ విత్ స్కిన్ - 240 బిజెవ్ స్కిన్‌లెస్ - 250.

APSRTC టెండరు ప్రకటన

ట్రైనర్ స్టార్ ట్రైనింగ్ కాలేజ్, విజయవాడ నందు రైటింగ్‌లేస్‌లింగ్, గార్డెనింగ్, కాపలా మెయింటెనెన్స్ మరియు ప్లైవేట్ సీరింగ్ చేయడంకు అనుమతించు, ఆసక్తి గల ఫ్యాక్టరీస్ లిమిటెడ్‌కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు కోరుచున్నవి. (1) టెండరు పత్రములు జూనర్ స్టార్ ట్రైనింగ్ కాలేజ్, విద్యాధరపురం, విజయవాడ, ప్రిన్సిపాల్ వారి కార్యాలయం నుండి తేది.18-02-2026 నుండి తేది.20-02-2026 వరకు ఉ॥ 9.00 గంటల నుండి సా॥ 5.00 వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.27-02-2026న ఉ॥ 10.30 గంటల వరకు రూ॥ 4.00 గంటల లోపున కాలేజ్ స్టార్ ట్రైనింగ్ కాలేజ్, విద్యాధరపురం, విజయవాడ, ప్రిన్సిపాల్ వారి కార్యాలయం నందు ఎర్పాటు చేసిన పెట్టెలో వేయబడును. అదేరోజు ఉ.8.00 గంటలకు దొనకుదాయగు, కనిపిస్తుగులో మొదట్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మరి వెబ్‌సైట్ https://www.apsrtc.ap.gov.in లో tenders నందు చూడగలరు (4) ఏ కారణమునైనా, ఎట్టి దానినుకు చూపకుండా తిరస్కరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం.P1/122(01)2026-ZSTC/VJA, తేది.17-02-2026 సంఒ- ప్రిన్సిపాల్, సౌత్ జోన్ స్టార్ ట్రైనింగ్ కాలేజ్, విజయవాడ.

శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దేవస్థానం
శ్రీశైలం-518 101, నంద్యాల జిల్లా.
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

అర్.సి.నెం.ఇ4/444814/2026 08-02-2026

శ్రీశైల దేవస్థానము నందుండి 2026-27 అనగా 01-05-2026 నుండి 30-04-2027 వరకు ఈ దేవస్థానమునకు అవసరమైన (1) ఎం.టి.పాప్స్, (2) స్టేషనరీ వస్తువులు మరియు బయోడిగ్రేడబుల్ రవ్వు సరఫరా చేయుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్లు కోరబడుచున్నవి. తేది 20-02-2026 నుండి టెండరు షెడ్యూళ్లను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

టెండరు నిబంధనలు మరియు పూర్తి వివరములకు www.apeprocurement.gov.in ద్వారా తెలుసుకొనగలరు. ఆవసరమైన సమాచారము కొరకు 99634 40248, 84413 35756 కార్యాలయ వేళలలో సంప్రదించవచ్చును.

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో...

యం.శ్రీనివాస రావు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

OFFICE OF THE EXECUTIVE ENGINEER
AP EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION, NTR DISTRICT, VIJAYAWADA.

'E' Procurement Short Tender Notice

Short Tender Notice. No. 09/DB/EE/APEWIDC/NTR/2025-26. Dated 17-02-2026.
Tenders are invited for Construction of Toilet Block to S.W. Hostel at NTR District Works of 1 No. **(Vide NIT. Nos. 23)** of APEWIDC., Division in NTR District on e-procurement platform of Government of Andhra Pradesh. Further Details are can be viewed 'E' procurement market place i.e., www.apeprocurement.gov.in.
Bid Document Downloading Start Date from : 18-02-2026.
Bid Document Downloading End Date : 25-02-2026 up to 3.00 PM.
Bid Submission Closing Date : 25-02-2026 up to 4.00 PM.
Bid Opening Date : 25-02-2026 @ 4.30 PM.
Note: Tender Published through online Executive Engineer, APEWIDC, Krishna, Machilipatnam
Sd/- Executive Engineer, APEWIDC, NTR, Vijayawada.

శ్రీకాకుళం ఖాతా ఖమ్మం ఖాతా
అలహాబాద్ ALLAHABAD
మొఘల్‌రాజపురం బ్రాంచి
డి.నెం. 40-9-32, ఆచార్య రంగా నగర్, నిలంద విద్యానికేతన్ ఎదురు, పెంజిలెక్కల్ దగ్గర, విజయవాడ-520010. ఫోన్ నం. 0866-2474003

బంగారు ఆభరణాల వేలం ప్రకటన

దిగువ పేర్కొనబడిన ఖాతాదారులకు నోటీసులు పంపినప్పటికీ ఖాతరు చేయని కారణంగా ఇకాయి వసూలు నిమిత్తం బ్యాంక్ నిబంధనలు ప్రకారం **ది. 24-02-2026,** మంగళవారం మధ్యాహ్నం గం. 3-00 లకు బ్రాంచి ఆవరణములో బహిరంగ వేలం వేసి మా బాకీని చెల్లించు కొందుమని ఈ ప్రకటన ద్వారా తెలియపరచడమైనది. వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు రూ.5,000/- చెల్లించవలెను.

క్ర.సం.	ఋణగ్రహీత పేరు	ఋణ ఖాతా నెం.	లోన్ అమౌంట్	స్థూల బరువు (గ్రాములలో)
1	శ్రీమతి కర్నాటి వెంకట రమణ	7609232657	రూ. 2,14,000/-	52.9
2	శ్రీమతి కర్నాటి వెంకట రమణ	7609278852	రూ. 2,02,000/-	50
3	శ్రీమతి కర్నాటి వెంకట రమణ	7770071610	రూ. 5,87,000/-	128
4	శ్రీమతి కర్నాటి వెంకట రమణ	7787723886	రూ. 1,66,000/-	36.6
5	శ్రీమతి కర్నాటి వెంకట రమణ	7787957995	రూ. 3,09,000/-	82.2
6	శ్రీమతి కర్నాటి వెంకట రమణ	7787963806	రూ. 3,00,000/-	96.2
7	శ్రీ కర్నాటి ఫణీంద్ర కుమార్	7620335567	రూ. 4,46,000/-	114.3
8	శ్రీ కర్నాటి ఫణీంద్ర కుమార్	7643888222	రూ. 4,53,000/-	110.6
9	శ్రీ కర్నాటి ఫణీంద్ర కుమార్	7705052030	రూ. 4,74,000/-	109.8
10	శ్రీ కర్నాటి ఫణీంద్ర కుమార్	7705094874	రూ. 3,91,000/-	90.7
11	శ్రీమతి కర్నాటి రమాదేవి	7751830367	రూ. 3,90,000/-	87
12	శ్రీమతి కర్నాటి రమాదేవి	7751837590	రూ. 1,54,000/-	34.3
13	శ్రీమతి కర్నాటి రమాదేవి	7751841358	రూ. 3,15,000/-	70
14	శ్రీమతి కర్నాటి రమాదేవి	7762011175	రూ. 4,92,000/-	110.4
15	శ్రీ జయ సంతోష్ ద్వారం	7787707489	రూ. 2,71,000/-	62.2
16	శ్రీ జయ సంతోష్ ద్వారం	7787848636	రూ. 2,00,000/-	47.2
17	శ్రీ జయ సంతోష్ ద్వారం	7787935788	రూ. 2,28,000/-	53
18	శ్రీ జయ సంతోష్ ద్వారం	7795510222	రూ. 4,19,000/-	104.7

షరతులు & నిబంధనలు: 1) అభరణాల న్యూనత కొరకు బ్యాంక్ బాధ్యత వహించదు. అభరణాలు ఉన్నవి ఉన్నట్లుగా వేలం చేయబడతాయి. 2) వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల వ్యక్తులు తెలిపిన టైమ్ షెడ్యూల్ ప్రకారం వేలం తేదీన ఒక ఫోటోగ్రాఫ్ మరియు చెల్లుబాటుగు ఫోటో గుర్తింపు రుజువు మరియు విరునామా రుజువుతో పాటు చెల్లుబాటగు పాన్ కార్డు తీసుకురావాలి. హెచ్చు పాటదారుడు మొత్తం సొమ్ము అదే రోజు చెల్లించి వస్తువులును పొందవలెను. 3) వివిధమైన కారణం మాపకనే షరతులు మార్చుకొనుటకు గాని, వాయిదా వేయుటకు గాని, వేలం ఆపుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంక్ వారికి పూర్తి అధికారం కలదు. 4) ఖాతాదు చెల్లేత అభరణాలు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" ప్రాతిపదికన వేలం వేయబడును. 5) ఋణగ్రహీత మరణించినా, తెప్పుపోయినా, స్వస్థలం వెలువల నివసిస్తున్నా, విదేశాల్లో నివసిస్తున్నా చట్టబద్ధమైన వారసులకు ఈ నోటిఫికేషన్ వర్తిస్తుంది. 6) అప్పు నోటీసులు అందని వారు & తిరస్కరించిన వారు ఈ ప్రకటనను ఖుది నోటీసుగా భావించి వేలం తేదీలోగా సొమ్ము చెల్లించవలెను. 7) ఈ ప్రకటన ఖర్చు ఖుదులో కనబరిచే వారే భరించవలెను.

తేదీ: 17-02-2026, ప్రదేశము: విజయవాడ ఖ్రాంచి మేనేజర్, ఖుండియన్ బ్యాంక్

సభా కార్యక్రమాలపై చిన్నారుల ప్రశ్నలు

మధురానగర్, న్యూస్‌టుడే : 'ప్రజా సమ స్యలను శాసనసభలో ఎలా ప్రస్తావిస్తారు? ఎమ్మెల్యేల బాధ్యతలు ఏంటి? యువత రాజ కీయాల్లోకి రావాలంటే ఏం చేయాలి?...' అంటూ పలువురు చిన్నారులు ప్రజాప్రతినిధు లను ప్రశ్నలు వేసి వివరాలు తెలుసుకు న్నారు. మంగళవారం గుంటూరు జిల్లా నంబూరు వివా వరల్డ్ స్కూల్ విద్యార్థులు శాసన సభ సమావేశాలకు విచ్చేసి, సభా కార్యక్రమాలు జరుగుతున్న తీరును పరిశీలించారు. సభ అనం తరం స్పీకర్ అయ్యన్నపాత్రుడు, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తదితరులను కలిశారు. ఈ సందర్భంగా వారు అడి గిన ప్రశ్నలకు స్పీకర్ ఓపికగా సమాధానం ఇచ్చారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విద్యార్థులతో ముచ్చటించారు. చదువులో ప్రతిభ కనబరుస్తూ సమాజంపై అవగాహన పెంచుకుంటే భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదుగుతా రంటూ వారిని ప్రోత్సహించారు. సమాజానికి ఉప యోగపడే బాధ్యతాయుత పౌరులుగా ఎదుగుతా మని విద్యార్థులు పేర్కొన్నారు.

విద్యార్థులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు

దేశానికి మాజీ సైనికుల సేవలు అమూల్యం

విజయవాడ సిటీ: మాజీ సైనికులు సమాజానికి అంది స్తున్న సేవలు అమోఘమని, దేశ నిర్మాణానికి అందించిన సహకారం అమూల్యమని హోం మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం బందర్ రోడ్డులోని ఓ హోట ల్‌లో సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'వెట రన్స్ డే'ని ఘనంగా నిర్వహించారు. వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన అనిత మాట్లాడుతూ... దేశ భద్రత కోసం ఆహర్నిశలు పని చేస్తున్న వీర జవాన్ల వల్లే ప్రజలు ప్రశాం తంగా జీవిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం మాజీ సైని కుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని, ప్రత్యేకంగా సైనిక్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తున్నామని తెలిపారు. యువత మాజీ సైనికుల సేవలను ఆద ర్శంగా తీసుకోవాలని సూచించారు. అనంతరం మాజీ సైనికులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

మాజీ సైనికుడికి క్షాపిక అందజేస్తున్న హోం మంత్రి అనిత

హోరాహోరీగా మహిళా నెట్‌బాల్ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక మారిస్ స్టెల్లా కళాశాలలో కృష్ణా వర్సిటీ ఆధ్వర్యంలో జరుగు తున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా నెట్‌బాల్ పోటీల్లో భాగంగా మంగళవారం జరిగిన పూల్ ఫైనల్స్ మ్యాచ్‌లు హోరాహో రీగా సాగాయి.

● పూల్ 'డి'లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా నేరుగా బరిలోకి దిగిన సీహెచ్ చరణ్‌సింగ్ వర్సిటీ (ఉత్తరప్ర దేశ్) జట్టును కాలికట్ వర్సిటీ (కేరళ) జట్టు మట్టికరి పించింది. ● పూల్ 'ఏ'లో నేరుగా పోటీకి దిగిన పంజాబ్ వర్సిటీ (చండీగఢ్) జట్టుకు సావిత్రిబాయి పూలే వర్సిటీ (మహారాష్ట్ర) జట్టు షాకిచ్చింది. ● పూల్ 'బి'లో నేరుగా పోటీకి దిగిన దిల్లీ వర్సిటీ (దిల్లీ) జట్టును హేమచంద్ యాదవ్ విశ్వవిద్యాలయం (దుర్గ్) జట్టు ఓడించింది. ● పూల్ 'సి'లో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కవికులగురు కాళి దాస్ సంస్కృత విశ్వవిద్యా లయం (మహారాష్ట్ర) జట్టును కృష్ణా వర్సిటీ (ఆంధ్రప్రదేశ్) జట్టు ఓడించి లీగ్ దశలోకి అడుగుపెట్టింది.

● సాయంత్రం ప్రారంభమైన లీగ్ పోటీల్లో కాలికట్, సావిత్రిబాయి పూలే వర్సిటీ జట్లు శుభారంభం చేశాయి. కాలికట్ వర్సిటీ... కృష్ణా వర్సిటీ జట్టుపై గెలిచింది. సావిత్రిబాయి పూలే, హేమ చంద్ యాదవ్ వర్సిటీ జట్ల మధ్య హోరాహోరీగా పోటీ సాగింది. చివరికి సావిత్రిబాయి పూలే జట్టు విజయం సాధించింది. లీగ్ పోటీలకు ఎమ్మెల్సీ ఆల పాటి రాజేంద్రప్రసాద్, వర్సిటీ ఉపకులపతి ఆచార్య కూన రాంజీ, కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ జి.ఇన్యాసమ్మ హాజరై క్రీడాకారిణులను పరిచయం చేసుకున్నారు.

తలపడుతున్న కృష్ణా, కవికులగురు కాళిదాస్ వర్సిటీ క్రీడాకారిణులు

రాజ్ కెసిరెడ్డి పిటిషన్‌పై విచారణ వాయిదా

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో నిందితుడు రాజ్ కెసిరెడ్డి ఆస్తుల ఎటాచ్‌మెంట్ పిటిషన్‌పై విచా రణ వాయిదా పడింది. రాజ్ కెసిరెడ్డి ఆస్తులను ఎటాచ్ చేసేందుకు గతంలో సిట్ దాఖలు చేసిన పిటిషన్.. మంగ ళవారం అనిశా కోర్టులో విచారణకు వచ్చింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని నిందితుడి తరపు న్యాయవా దులను ఆదేశించింది. తదుపరి విచార ణను ఈనెల 20కి వాయిదా పడింది.

నకిలీ మద్యం కేసులో సుదర్శన్‌కు బెయిల్

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితుడు సుదర్శన్ (ఏ21)కు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. గత వారం బెయిల్ పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. దీనిపై మంగళవారం నగరంలోని ఎక్సైజ్ కోర్టు న్యాయాధికారి బెయిల్ ఇస్తూ తీర్పు ఇచ్చారు. ఒక్కొక్కటి రూ.25 వేలు చొప్పున రెండు పూచీకత్తులు సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొ న్నారు. ఇదే కేసులో నిందితుడైన సెంథిల్ (ఏ22) కస్టడీ పిటి షన్‌పై నిందితుడి న్యాయవాది కౌంటర్ దాఖలు చేసేందుకు ప్రత్యేక పీపీ నోటీసులు ఇచ్చారు. తదుపరి విచారణకు ఈనెల 19కి వాయిదా పడింది. ● సెంథిల్ తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశాడు. ప్రాసిక్యూషన్‌కు నోటీసుల నిమిత్తం కేసును 19వ తేదీకి వాయిదా వేశారు.

19న ఏపీ ట్రెజరీ, అకౌంట్స్ అసోసియేషన్ ఎన్నికలు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ, అకౌంట్స్ గెజిటె

తిరువూరు

• తిరువూరు • మైలవరం

గోపాలపురం ప్రాథమిక పాఠశాల తనిఖీ

చిన్నారులతో కలిసి భోజనం చేస్తున్న రమేష్‌బాబు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : గోపాలపురంలోని ప్రాథమిక పాఠశాలను ఎంఈవో పి. రమేష్‌బాబు మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, రికార్డులు పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసి చిన్నారులతో కలిసి తిన్నారు. ప్రతి రోజు మెనూ మేరకు తప్పకుండా విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయాలని ఆయన ఉపాధ్యాయులకు సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన: ★ నరసాపురం ఎన్టీఆర్ కాలనీలో చెత్త వేరుకుందని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ అధికారులకు తెలిపారు. ఈవో జి.స్వాతి స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి శుభ్రం చేయించి సమస్య పరిష్కరించారు. **- న్యూస్‌టుడే, విస్సన్నపేట**

★ జి.కొండూరు మండలంలోని గ్రామాలైన వెంకటాపురం ఓసీ కాలనీ, మునగపాడు పాలకేంద్రం సమీపంలోని పంచాయతీ బోర్లు మరమ్మతులకు గురై నీటి సరఫరాకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు రాజా, మనోజ్ సిబ్బందితో బోర్లకు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, జి.కొండూరు**

? కొండపల్లి ఆర్టిజన్ స్ట్రీట్ ఆర్చీ వద్ద ఎగువ నీరు వచ్చి ఆగిపోతున్నాయి. దీంతో వాహనాల రాకపోకల సమయంలో బస్సుల కోసం నిలిచి ఉన్న ప్రయాణికులపై బురద నీరు పడుతున్నాయి. **- డి.సురేష్, స్థానికుడు**

✔ ఆ ప్రాంతంలో దిగువకు నీరు ప్రవహించేందుకు వీలుగా కల్వర్టు లేనందున వాడుక నీరు అలా రహదారిపైకి వస్తున్నాయి. అయితే ఎప్పటికప్పుడు ఆ నీటిని తరలిస్తున్నాం. **- పవన్, పారిశుద్ధ్య మేస్త్రి – న్యూస్‌టుడే, కొండపల్లి**

శాస్త్రీయ విజ్ఞానం సమాజ అభివృద్ధికి దోహదం

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండలంలోని పుట్రేల అక్షర హైస్కూల్‌లో మంగళవారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సత్యాన్వేషణ దినోత్సవం జరిగింది. జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి ఎల్.గంగాధర్, పాఠశాల ప్రిన్సిపల్ ఎ.శైలజ, జవివే విస్సన్నపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు ఎంజీ నాగేశ్వరరావు, కె. రామారావు పాల్గొన్నారు.

తిరువూరు: తిరువూరు గీతమ్స్ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్.హరికృష్ణ మాట్లాడారు. ప్రతి రోజు జీవితంలో ఎదురయ్యే సమస్యలను, మూఢ నమ్మకాలకు దూరంగా ఉండి పరిశోధనాత్మక ఆలోచనలను అలవర్చుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. శాస్త్రీయ విజ్ఞానం సమాజ అభివృద్ధికి దోహదపడుతుందని చెప్పారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధం.. పట్టించుకోని యంత్రాంగం

కాలుష్యం బారిన పడుతున్నామని ప్రజల ఆందోళన

రెడ్డిగూడెం, జి.కొండూరు, న్యూస్‌టుడే

నిబంధనలకు విరుద్ధంగా ఇటుకల తయారీ కేంద్రాలు రెడ్డిగూడెం, జి.కొండూరు మండలాల్లోని గ్రామాల్లో పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వీటిని అధిక శాతం అర్‌అండ్‌బీ రహదారులు ఆనుకొని ఉన్న పంట పొలాలు, మామిడి తోటల భూముల్లో ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల సమీపంలో బట్టీలు పెట్టడం వల్ల కాలుష్యం పెరిగి అనారోగ్య సమస్యలతో రోగాల బారిన పడాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బట్టీల వద్ద పోస్తున్న సైయాస్, ఇటుకలను కాల్చడానికి ఉపయోగించే ఊక వల్ల వచ్చే పొడి గాలి వీచిన సమయంలో రహదారులపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారుల కళ్లలో పడుతుందని పలువురు వాపోతున్నారు.

పంటకు నష్టం జరుగుతోందని..

బట్టీల యజమానులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా ఇష్టానుసారంగా ఇలా చేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

రంగాపురం సమీపంలో రోడ్డు పక్కన వెలసిన ఇటుక బట్టీలు

పొలాల దగ్గర ఇటుక తయారీ కేంద్రాలతో పంటలపై దుమ్ము, ధూళి పడి పంటలకు నష్టం వాటిల్లుతోందని అన్నదాతలు చెబుతున్నారు. గతంలో రెండు, మూడు గ్రామాల్లోనే ఒకటి, రెండు బట్టీలే ఉండేవి. ధనార్జనే ధ్యేయంగా నిర్వాహకులు పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకొచ్చి ఇటుకలు తయారు చేయించి బట్టీలు పెట్టేస్తున్నారు. వీటి తయారీకి చెరువుల్లోని మట్టి అనువుగా ఉండడంతో ఎలాంటి అనుమతులు లేకుండానే మట్టిని కేంద్రాల వద్దకు తరలిస్తున్నారు.

ఎక్కడ పడితే అక్కడ..

విజయవాడ వయా రెడ్డిగూడెం, విస్సన్నపేట ఆర్‌అండ్‌బీ రహదారిలోని పాత నాగులూరు, కొత్త నాగులూరు, వెలగలగూడెం, బూరుగగూడెం, రంగాపురం, అన్నేరావుపేట, మద్దులపర్వ గ్రామాలు, నూజివీడు-గంపలగూడెం రోడ్డులో రంగాపురం చెరువు దగ్గర నుంచి కుదప, రుద్రవరం గ్రామాల వరకు, నరుకుళ్లపాడు వెళ్లే కూడలి దగ్గర పెద్ద ఎత్తున ఇటుకల తయారీ కేంద్రాలు ఉన్నాయి. రెడ్డిగూడెం నుంచి కుదప వెళ్లే రోడ్డులో రాఘవాపురం నుంచి కోవవాగు వరకు ఇటుక బట్టీలు వెలిశాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీటిపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపకార వేతనానికి ఎంపిక

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీకాం ప్రథమ సంవత్సర విద్యార్థిని పసుపులేటి డామిని సరయు, రిలయన్స్ ఎడ్యుకేషన్ ఉపకార వేతనానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ ఇళ్లా రవి తెలిపారు. ఆ సంస్థ నిర్వహించిన పోటీ పరీక్షలో ప్రతిభ చాటి ఎంపికైనట్లు ఆయన చెప్పారు. ఆమె పీజీ పూర్తయ్యే వరకు ఆయిదేళ్ల పాటు ఏడాదికి రూ.50 వేలు చొప్పున ఆ సంస్థ ద్వారా అందుతుందని తెలిపారు.

విద్యార్థిని డామిని సరయుకి ధ్రువపత్రం అందిస్తున్న ప్రిన్సిపల్ రవి

రెడ్డిగూడెం ఎంఈవో- 1గా శంకరరావు

రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల ఎంఈవో-1(ఎఫ్ఏసీ)గా కుమ్మరి శంకరరావును నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు వచ్చినట్లు ఎంఈవో- 2 పి.రమేష్ బాబు తెలిపారు. తిరువూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో సూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న శంకరరావు ఇప్పటికే విస్సన్నపేట ఎంఈవో- 1(ఎఫ్ఏసీ)గా పని చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకే రెడ్డిగూడెం ఎంఈవో- 1 ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

ప్రసంగిస్తున్న ట్రాఫిక్ ఏసీపీ రామచంద్రరావు

ఇబ్రహీంపట్నం: రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని ట్రాఫిక్ ఏసీపీ రామచంద్ర రావు అన్నారు. శిరస్త్రాణంపై అవగాహన కార్యక్రమాన్ని పశ్చిమ ఇబ్రహీంపట్నంలో మంగళవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన చోదకుడు రహదారి భద్రత విషయంలో స్పష్టత కలిగి ఉండాలని కోరారు. సూచించిన ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో ట్రాఫిక్ ఆర్‌ఐ కృష్ణ, ఎస్సై లక్ష్మణరావు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

మాట్లాడుతున్న రుక్సానా సుల్తానాబేగం

జి.కొండూరు, న్యూస్‌టుడే : బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు ఇవ్వాలని జిల్లా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖాధికారి షేక్ రుక్సానా సుల్తానాబేగం కోరారు. కుంటముక్కలలోని డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో మంగళవారం నిర్వహించిన బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. పలు విషయాలను విద్యార్థులకు తెలిపారు. సీడీపీవో పుష్పలత, జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎం. రాజేశ్వరరావు, వాసవ్య మహిళా మండలి అధికారి హృదయరాజు, ప్రిన్సిపల్ బ్యూలా, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు అన్నామణి, జోజికటాక్షం, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధనే లక్ష్యం

పెదకొమిర కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఏపీసీ రజనీ కుమారి

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండల పరిధి పెదకొమిరలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని సమగ్ర శిక్షా జిల్లా అదనపు పథక సమన్వయకర్త(ఏపీసీ) ఎం.రజనీ కుమారి మంగళవారం సందర్శించారు. విద్యాలయంలో సౌకర్యాలు, పారిశుద్ధ్యం, విద్యార్థులకు మెనూ మేరకు అందిస్తోన్న భోజనం, వంట సరకులు, రికార్డులు పరిశీలించారు. అనంతరం ఇంటర్, పది విద్యార్థులతో సమావేశమై త్వరలో ప్రారంభం కానున్న తుది పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని సూచించారు. జీసీడీవో బి.విశ్వభారతి, ప్రిన్సిపల్ ఎం.వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాన్ని ఏపీసీ ఎం.రజనీ కుమారి తనిఖీ చేశారు. విద్యాలయంలో ఎలుకలు కరిచిన విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఆడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం రుచి చూసి బాలికలతో కలిసి తిన్నారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇన్‌చార్జి ఎంపీడీవో ఎ.సుందర్‌లాల్, జీసీడీవో విశ్వభారతి, ప్రిన్సిపల్ విజయ సుందరి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

రక్షణ గోడ నిర్మాణానికి సాయం

సత్యనారాయణను సత్కరిస్తున్న రామకృష్ణ, సురేష్ తదితరులు

జి.కొండూరు, న్యూస్‌టుడే : విజయవాడకు చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ మంగళవారం ఆత్కూరు గ్రామంలోని సీసీఎస చర్చిని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన సంఘ స్థులు చర్చి రక్షణ గోడ నిర్మాణానికి ఆర్థిక సాయం కావాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించి రూ.లక్ష నగదును అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ మొత్తాన్ని త్వరలోనే సంఘస్థులకు అందజేస్తానని ఆయన చెప్పారు. అనంతరం సత్యనారాయణను గ్రామస్థులు సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్.రామకృష్ణ, సర్పంచి పోతురాజు సురేష్, పినపాక మాజీ సర్పంచి జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు డీవీఆర్ వితరణ

పరికరాన్ని అందజేస్తున్న దాత అనిల్‌కుమార్ రెడ్డి

మైలవరం, న్యూస్‌టుడే : స్థానిక వీవీఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాల నిర్వహణకు అవసరమైన డీవీఆర్ పరికరాన్ని సరస్వతీ సేవా ఫౌండేషన్ ద్వారా ప్రవాస భారతీయ వైద్యుడు కుదుముల అనిల్‌కుమార్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ మేరకు దాతకు కృతజ్ఞతలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మత్తు పదార్థాలు లేని సమాజ నిర్మాణానికి కృషి

సైకిల్ యాత్రలో దేవదత్, పోలీసు అధికారులు, విద్యార్థులు

తిరువూరు, న్యూస్‌టుడే : యువతను మత్తు పదార్థాల బారి నుంచి కాపాడేందుకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 'డ్రగ్స్‌పై దండయాత్ర' సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం తిరువూరు నుంచి చింతలపాడు వరకు సాగిన ప్రదర్శనలో రాష్ట్ర ఆర్గానిక్ సర్టిఫికేషన్ ఆథారిటీ చైర్మన్ శవల.దేవదత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చింతలపాడు గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. మత్తు పదార్థాలను సమాజం నుంచి దూరంగా తరిమికొట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో తిరువూరు సీఐ గిరిబాబు, ఎస్సై శాతకర్ణి, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు

అనుమతులు ఉండవ్.. తోలకాలు ఆగవ్

జి.కొండూరు, న్యూస్‌టుడే

జి.కొండూరులో అక్రమ తవ్వకాలు జరిపిన ప్రదేశం

మైనింగ్ శాఖ అధికారుల అనుమతులు లేకుండా కొందరు వ్యక్తులు జి.కొండూరు మండలంలో అక్రమ తవ్వకాలు చేపట్టి అక్రమార్జనకు పాల్పడుతున్నారు. తెదేపా హయాంలో జి.కొండూరు శివారు గొల్లగూడెం సమీపంలో పూరుబళ్ల అనే కొండ ప్రాంతాన్ని ఏపీ ఐఐసీకి కేటాయించారు. ఇది కొండ ప్రాంతం కావడంతో గతంలో దిలీప్ క్వారీకు అనుమతులు ఇవ్వగా ఆ ప్రాంతంలోని కంకరను సేకరించి మచిలీపట్నం ప్రధాన రహదారి నిర్మాణానికి ఉపయోగించారు. ఆ రోడ్డు కాస్త వైకాపా ప్రభుత్వంలో పూర్తి కావడంతో క్వారీ అనుమతులు నిలిచిపోయాయి. గతంలో తవ్వి వదిలేసిన తవ్వకాలను సాకుగా చూపుతూ స్థానికంగా కొందరు కొండ చుట్టుపక్కల అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నారు. తవ్వకాలు చేపట్టగా వచ్చిన గ్రావెల్‌ను అనుమతులు లేకుండా రాత్రుళ్లు నూతనంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్ల అభివృద్ధికి తరలిస్తున్నారు. దీంతో అందినకాడికి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు.

ఒప్పందం చేసుకుని..: అంతేకాక చుట్టు పక్కల గ్రామాల్లో ఎవరికి గ్రావెల్ అవసరమో తెలుసుకుని ముందుగా ఒప్పందం చేసుకుని రాత్రికి రాత్రే అక్రమ తవ్వకాలు చేపడుతున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు అటు వైపు కన్నెత్తి చూడక పోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల ఓ వ్యక్తి పట్టపగలే అనుమతులు ఉన్నాయంటూ సీసీ రోడ్డుకు బెర్మాంలు పోసేందుకు అక్కడి గ్రావెల్‌ను తరలించినట్లు రైతులు ఆరోపిస్తున్నారు. సిమెంటు రహదారుల నిర్మాణానికి బిల్లులు చెల్లిస్తున్నా ఎటువంటి అనుమతులు లేకుండా గ్రావెల్ తరలించడం ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సామాన్యులు ఇళ్ల మెరక చేసుకొనేందుకు ఓ ట్రక్కు మట్టి కావాలంటే అధికారులు అనుమతులను నిరాకరిస్తున్నారు.

★ దీనిపై మండల తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో బీవీ రామకృష్ణ నాయక్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఇలా స్పందించారు. తాము ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని, ఇది అక్రమ మైనింగ్ కిందకు వస్తుందని తెలిపారు. మైనింగ్ ఏడీ వీరాస్వామిని వివరణ కోరగా తమకు ఎటువంటి ఫిర్యాదులు రాలేదని చెప్పారు. మైనింగ్ విజిలెన్స్ అధికారులను పంపించి క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

అపోహలు వీడాలి.. అవగాహనతో ఉండాలి

రెడ్డిగూడెంలో అవగాహన కల్పిస్తున్న వైద్యుడు మణిబాబు

కొండపల్లి ఎంపీపీ పాఠశాలలో..

తిరువూరులో..

సత్యాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో..

మైలవరం, న్యూస్‌టుడే : జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా మంగళవారం స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జి. కొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ద్వారా అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. అపోహలు వీడి.. అవగాహనతో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ప్రిన్సిపల్ ఇళ్ల రవి, ఉప ప్రిన్సిపల్ రంగారావు, ఎన్ఎస్ఎస్ అధికారి వి.ఫణికుమార్ పాల్గొన్నారు.

రెడ్డిగూడెం,న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రెడ్డిగూడెం పీహెచ్‌సీ వైద్యుడు మణిబాబు నులిపురుగుల నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎంపీడీవో టి.కె.వి.రమణ, ఎంఈవో పి. రమేష్ బాబు, హెచ్ఎం ధర్మశీల పాల్గొన్నారు. అన్నేరావుపేటలో జరిగిన కార్యక్రమంలో వైద్యురాలు కీర్తి, సిబ్బంది పాల్గొని విద్యార్థులతో బిళ్లలు మింగించారు.

కొండపల్లి, ఇబ్రహీంపట్నం గ్రామీణం : కొండపల్లి పురపాలికతో పాటు ఇబ్రహీంపట్నం గ్రామీణ మండల పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు, కమిషనర్ వెంకటరత్నం, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విస్సన్నపేటలో విద్యార్థినికి మాత్రలు వేస్తూ..

ఏ.కొండూరులో అధికారులు, వైద్యులు

తిరువూరు,న్యూస్‌టుడే : తిరువూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు రేష్మా, డీపైఈవో. శ్యామ్‌సుందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ అరవింద్, ఎంఈవో కేశవరావు, వైద్యులు వేముల స్వాతి, పి.దివ్య తదితరులు పాల్గొన్నారు.

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని పాఠశాలల్లో 98 శాతం విద్యార్థులతో అల్బెండాజోల్ బిళ్లలు మింగించినట్లు గంపలగూడెం, ఊటుకూరు పీహెచ్‌సీల వైద్యాధికారులు వి.శృతి, వి.విజయ్‌కృష్ణ తెలిపారు.

విస్సన్నపేట, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ కె.లక్ష్మీ కల్యాణి, ఎంఈవోలు కె.శంకరరావు, ఈ.సుధాకర్, హెచ్ఎం శోభారాణి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

కొండపర్వ గట్టు తిరునాళ్లు..

కొండపర్వలో మల్లేశ్వర స్వామి వారి గ్రామోత్సవం

చింతామణి నాటక ప్రదర్శన చేస్తున్న కళాకారులు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కొండపర్వ శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి గ్రామోత్సవం ఊరేగింపు అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మంగళవారం రాత్రి జరిగిన గ్రామోత్సవంతో మూడు రోజులుగా ప్రతి స్థాత్మకంగా జరిగిన తిరునాళ్ళు ఘనంగా ముగిసాయి. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ, ట్రస్ట్ సభ్యులు, గ్రామ పెద్దలు, పలు స్వచ్ఛందసంస్థల ప్రతినిధులు, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు వేలాదిగా పాల్గొన్నారు.

శివాలయంలో ద్వాదశ ప్రదక్షిణలు

మైలవరం : మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం సాయంత్రం స్థానిక భ్రమరాంబిక సమేత మల్లేశ్వర స్వామి ఆలయంలో ద్వాదశ పూజలు నిర్వహించారు. ఉత్సవమూర్తులతో ఆలయంలో ప్రదక్షిణలు చేశారు.

ముగిసిన వెల్దడం ఉత్సవాలు

మైలవరం, న్యూస్‌టుడే : మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని వెల్వడంలో బాలకోటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉత్సవాలు మంగళవారం రాత్రి ముగిశాయి. ప్రత్యేక పూజలతో పాటు మూడ్రోజులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వేలాది మంది ప్రజలు తిలకించారు. అధిక సంఖ్యలో ప్రవాసులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ- పంట నమోదుతో లాభాలు

తిరువూరు: తిరువూరు మండలం వామకుంట్ల గ్రామంలో మంగళవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం నిర్వహించారు. ఈ- పంట నమోదు వల్ల కలిగే ప్రయోజనాలను ఏవో పి.పద్మ రైతులకు వివరించారు. గ్రామ సర్పంచి సత్యనారాయణ, గ్రామ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఫెర్రీలో భక్తులకు అన్నదానం

ఇబ్రహీంపట్నం: మహాశివరాత్రి సందర్భంగా ఇబ్రహీంపట్నం ఫెర్రీలోని శివాలయంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకుడు జంపాల సీతారామయ్య, కొండపల్లి మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు, స్థానిక తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

బత్తుల గిరీష్ (పాత చిత్రం)

జి.కొండూరు, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు విజయవాడలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే.. మునగపాడు గ్రామానికి చెందిన బత్తుల గిరీష్ (20) మైలవరంలోని ఎల్‌బీఆర్‌ఎస్ కళాశాలలో బీటెక్ చదువుకుంటున్నాడు. ఈ క్రమంలో ఇటీవల కళాశాల నుంచి ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో జి.కొండూరు వరకు చేరుకున్నాడు. అక్కడ నుంచి తన గ్రామానికి చెందిన గంజి స్వామి ద్విచక్ర వాహనంపై వస్తుండగా జి.కొండూరు శివారు గొల్లగూడెం సమీపంలోని ఓ క్వారీ దగ్గర ఎదురుగా వస్తున్న పాఠశాల బస్సు వీరి వాహనాన్ని ఢీకొంది. దీంతో వాహనం నడుపుతున్న స్వామికి స్వల్ప గాయం కాగా, గిరీష్‌కు కాలుకు తీవ్రగాయమై విజయవాడలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందాడు. అతని తండ్రి బాలస్వామి ఫిర్యాదు మేరకు జి.కొండూరు ఎస్సై సతీష్ కుమార్ కేసు నమోదు చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

గంపలగూడెం మండలం నుంచి రణభేరికి తరలిన నాయకులు

విజయవాడ ధర్నా చౌక్ వద్ద విస్సన్నపేట యూటీఎఫ్ శ్రేణులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ యూటీఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో మంగళవారం నిర్వహించిన రణభేరి ఉద్యమంలో పాల్గొనేందుకు గంపలగూడెం మండలం నుంచి ఆ సంఘ నాయకులు తరలివెళ్లారు. పీఆర్సీ కమిషన్ నియమించాలని, మధ్యంతర భృతి విడుదల చేయాలని, డీఏ బకాయిలు ఇవ్వాలని నినాదాలు చేశారు.

విస్సన్నపేట: విస్సన్నపేట మండలం నుంచి యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి బీసీహెచ్‌వీ సూర్యనారాయణ, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్. చంటిబాబు, ఏ.మురళీకృష్ణ, పి.రామకృష్ణారెడ్డి, ఈ. నాగేశ్వరరావు, వి.రవి తదితరులు తరలివెళ్లారు.

ఇబ్రహీంపట్నంలో పోక్సో కేసు..!

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో పోక్సో కేసు నమోదు అయినట్లు సమాచారం. హైదరాబాద్‌కు చెందిన యువకుడికి, ఇబ్రహీంపట్నానికి చెందిన బాలిక కొంతకాలం కిందట పరిచయమైంది. ఈ నేపథ్యంలో ఇరువురు ఇబ్రహీంపట్నంలోని ఓ లాడ్జిలో కలిశారు. ఇదిలా ఉంటే కొన్ని రోజుల కిందట బాలిక అస్వస్థతకు గురైంది. విషయం ఏంటని ఆరా తీసిన బాలిక తల్లి దండ్రులకు యువకుడి సంగతి తెలిసింది. అస్వస్థతకు గురైన బాలికను ఆసుపత్రిలో చేర్పించి ఆ యువకుడిపై స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అయితే యువకుడిని అదుపులోకి తీసుకొని నిర్ధారణ చేసుకొన్న తర్వాత మీడియా ముందుకు తీసుకొచ్చే ఆలోచనలో పోలీసులు ఉన్నారు.

డీఆర్‌డీఏ కార్యాలయం వద్ద ఆందోళన

అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డ్వాక్రా మహిళలు

గొల్లపూడి, న్యూస్‌టుడే : స్థానిక డీఆర్‌డీఏ జిల్లా కార్యాలయం వద్ద డ్వాక్రా మహిళలు మంగళవారం ఆందోళనకు దిగారు. ఇబ్రహీంపట్నం మండలం చిలుకూరు గ్రామంలోని 13 స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన రూ.11 లక్షల నగదును వీవోఏ కాండ్రు సుమ సొంతానికి వినియోగించుకున్నారు. ఆమె డ్వాక్రా మహిళల నుంచి నెల వారీగా డబ్బులు తీసుకుంటూ బ్యాంకులో జమ చేయక పోవడంతో ఇటీవల ఆ విషయం వెలుగులోకి వచ్చింది. వెంటనే మహిళలు సుమను నిలదీయగా చెల్లిస్తానని చెప్పారు. అయితే ఎంతకు చెల్లించకుండా వాయిదాలు వేయడంతో డ్వాక్రా మహిళలు గొల్లపూడిలోని డీఆర్‌డీఏ కార్యాలయానికి వచ్చారు. అధికారులు సుమను అక్కడకు పిలిపించి విచారించారు. వాడుకున్న నగదులో మొదటి విడతగా రూ.3.5 లక్షలు, రెండో విడతగా రూ.1.5 లక్షలు చెల్లిస్తానని ఆమె అంగీకరించారు. ఆ మేరకు.. లేఖ రాసేందుకు సిద్ధమవుతుండగా ఏపీఎం కారు డ్రైవర్ అక్కడకు వచ్చి సుమను పంపించేశారు. దీంతో డ్వాక్రా మహిళలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి కార్యాలయం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని డిమ

మార్చి మొదటివారంలో పదో తరగతి హాల్‌టికెట్లు

ఈనాడు, అమరావతి: పదో తరగతి పబ్లిక్ పరీక్షల హాల్‌టికెట్లు మార్చి మొదటి వారంలో విడుదల చేయనున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు కేవీ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వెబ్‌సైట్‌తో పాటు లీప్ యాప్, మన మిత్ర వాట్సప్ నంబరులోనూ అందుబాటులో ఉంటాయని వెల్లడించారు. విద్యార్థుల పేర్లు, ఇంటి పేర్లు, పుట్టిన తేదీ లాంటి తప్పులు ఉంటే వచ్చే నెలలో సవరణకు అవకాశం కల్పిస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. మార్కుల మెమోలు జారీ చేసే వరకు విద్యార్థుల వివరాలను సరి చేసేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు 2.60 టీఎంసీలు

ఈనాడు, అమరావతి: రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టుకు ఏడాదికి 2.60 టీఎంసీల నీటిని కేటాయిస్తూ జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు ఇచ్చారు. అంతకు ముందు శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి రిజర్వాయర్ నుంచి ఏడాదికి 1.40 టీఎంసీలు తీసుకునేందుకు ఇచ్చిన అనుమతిని రద్దు చేశారు. ఇప్పుడు గండికోట లేదా మైలవరం జలాశయం నుంచి తీసుకునేందుకు వీలు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. తాగు, సాగునీటి అవసరాలు తీరిన తర్వాత మాత్రమే ఈ నీటిని ఇవ్వాల్సి ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బిల్‌గేట్స్ పర్యటన.. సీఎం విజన్‌కు ప్రపంచవ్యాప్త గుర్తింపు

తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు

ఈనాడు, అమరావతి: గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ అమరావతి పర్యటన.. సీఎం చంద్రబాబు విజన్‌కు ప్రపంచ స్థాయి గుర్తింపని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. చంద్రబాబు పాలనావిధానం, సాంకేతిక దూరదృష్టిని ఆయన ప్రశంసించడం రాష్ట్రానికి గర్వకారణమని మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో పాలన, సాంకేతిక వ్యవస్థల్ని పరిశీలించిన గేట్స్.. చంద్రబాబును ప్రశంసించారు. దేశ డిజిటల్ విప్లవంలో ప్రధాని మోదీతో పాటు సీఎం చంద్రబాబు కూడా కీలక పాత్ర పోషిస్తున్నారు" అని పల్లా శ్రీనివాసరావు తెలిపారు.

రోజూ ఇలా చేయండి

- ప్రతిరోజూ మీకు సంతోషాన్నిచ్చే పనులు కొన్నైనా చేయండి
- వ్యక్తిత్వ వికాస పుస్తకాలు చదవండి
- తగినన్ని నీళ్లు తాగుతుండండి
- కృతజ్ఞతతో వ్యవహరించండి
- ధ్యాన సాధన చేయండి

– డెనిస్ వాకర్, ఫిజీషియన్

ప్రతి ముగ్గురిలో ఒక చిన్నారికి భారతీయ టీకాలు

- భారత్ బయోటెక్ ఆధ్వర్యంలో మరో నాలుగు వ్యాక్సిన్లు
- బయో ఆసియా సదస్సులో డాక్టర్ రేచస్ ఎల్ల

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచంలోని ప్రతి ముగ్గురు చిన్నారుల్లో ఒకరికి భారత్ నుంచి టీకాలు సరఫరా అవుతున్నాయని భారత్ బయోటెక్ చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ రేచస్ ఎల్ల తెలిపారు. ప్రపంచ వ్యాక్సిన్ల ఉత్పత్తిలో భారత్ లీడర్‌గా ఉందని, పరిశోధన-అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ)లోనూ కీలక భూమిక పోషిస్తోందని చెప్పారు. బయో ఆసియా-2026 సదస్సులో 'భవిష్యత్ తరం బయోలాజికల్ ఔషధాలు, అధునాతన చికిత్స పద్ధతులు, ఔషధాల ఆవిష్కరణ, క్లినికల్ టెస్టింగ్' అంశంపై చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మానవాళిపై విరుచుకుపడుతున్న కొత్త వ్యాధి కారకాలపై పరిశోధనలు, ఔషధాలు, వ్యాక్సిన్ల తయారీలో వేగవంతమైన ప్రతిస్పందన అవసరమని చెప్పారు. భారత్ బయోటెక్ ప్రస్తుతం నాలుగు కొత్త టీకాలకు సంబంధించి మూడో దశ ప్రయోగాలు చేపడుతోందని వెల్లడించారు. క్షయ నివారణకు ప్రపంచంలోనే అతి పెద్ద క్లినికల్ ట్రయల్స్‌ను భారత దేశంలో ప్రారంభించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. దీంతోపాటు గన్యా, టైఫాయిడ్ రహిత సాల్మొనెల్లా, అతిసార వ్యాధికి ప్రధాన కారణమైన షిగెల్లా నివారణ టీకాల కోసం మూడోదశ క్లినికల్ ట్రయల్స్‌ను ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. వినూత్న ఔషధ ఉత్పత్తుల తయారీలో, ఆవిష్కరణల్లో భారతదేశం ఎదిగేందుకు ఇదే సరైన దశాబ్దం అని, ఈ దిశగా భారత్ బయోటెక్ అదర్శంగా నిలుస్తోందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సదస్సులో... వ్యాక్సిన్లు, పెల్‌జీన్ థెరపీలు, అడ్వాన్స్‌డ్ బయోలాజికల్స్ ఆవిష్కరణలపై పలువురు తమ అభిప్రాయాలను తెలిపారు.

● సదస్సుకు సమన్వయకర్తగా వ్యవహరించిన ఫైర్ గ్లోబల్ హెల్త్ అండ్ పర్పస్ (యూఎస్ఏ) గిల్ బాషే మాట్లాడుతూ.. ఔషధాలు, టీకాలపై పరిశోధనలు, ఆవిష్కరణలు చేయడం సులభమే కానీ.. క్లినికల్ గుర్తింపు, నియంత్రణ, తయారీస్థాయి, ఖర్చు, అందరికీ అందించడం అనేవి సవాలుగా మారాయన్నారు. ప్రస్తుతం ప్రపంచ ఫార్మా మార్కెట్‌లో బయోలాజికల్స్ వాటా 40 శాతం కంటే ఎక్కువ ఉందని, 2 వేల కంటే ఎక్కువ కణ, జన్యు చికిత్సలు అభివృద్ధిలో ఉన్నాయని పేర్కొన్నారు.

● బెల్జియంకు చెందిన క్వాంటూమ్ బయోసైన్సెస్ సీఈవో డాక్టర్ జోస్ కాస్టిల్లో, ఎన్‌వీఐఆర్టీ (ఐర్లాండ్) సీఈవో డాక్టర్ డారిన్ మోరిస్సే, ఆపోలో యాక్సెస్ నుంచి డాక్టర్ సాయి ప్రవీణ్, ఆక్టినియం ఫార్మాస్యూటికల్స్ ఎండీ డాక్టర్ మాధురి వుసిరికల, ఇమ్యూనోయాక్ట్ అధ్యక్షుడు సింప్సన్ వి.ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రేచస్ ఎల్ల. వేదికపై డాక్టర్ జోస్‌కాస్టిల్లో, డాక్టర్ డారిన్ మోరిస్సే, సింప్సన్ వి.ఇమ్మాన్యుయేల్, డాక్టర్ సాయి ప్రవీణ్, డాక్టర్ మాధురి వుసిరికల తదితరులు

పర్యాటకానికి 'స్వర్ణ' కళ!

- నేటితో ఏపీటీడీసీకి యాభై ఏళ్లు పూర్తి
- చేదు అనుభవాల నుంచి సందర్శకులకు చేరువగా
- వినూత్న కార్యక్రమాలతో ముందుకు

ఈనాడు, అమరావతి: వైకాపా హయాంలో నిర్లక్ష్యానికి గురైన రాష్ట్ర పర్యాటక రంగం తిరిగి గాడిలో పడుతోంది. కూటమి ప్రభుత్వం దానికి పారిశ్రామిక హోదా కల్పించి ప్రోత్సాహకాలు ప్రకటించడంతో పెద్ద ఎత్తున పెట్టుబడులొస్తున్నాయి. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య (పీపీపీ) విధానంలో హోటళ్లు, రిసార్ట్‌లు సిద్ధమవుతున్నాయి. మరోవైపు వినూత్న కార్యక్రమాలతో రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ పర్యాటకులను ఆకట్టుకుంటోంది. హౌస్‌బోట్లు, అడ్వెంచర్, కారవాన్, ఆధ్యాత్మిక పర్యాటక సేవలు అందిస్తోంది. రాష్ట్ర పర్యాటక రంగం అభివృద్ధిలో కీలక భూమిక వహిస్తున్న రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) బుధవారం నాటికి 50 ఏళ్ల పూర్తి చేసుకుంటోంది. 1976 ఫిబ్రవరి 18న పరిమిత సేవలతో ప్రారంభమైన ఈ సంస్థ అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతోంది.

దేశంలోనే మూడో స్థానంలో ఏపీ

హరిత హోటళ్లు, రిసార్ట్‌ల విస్తరణ, పర్యాటక సర్క్యూట్ల అభివృద్ధి, పాపికొండలకు క్రూయిజ్‌లు, హౌస్‌బోట్లు, స్పీడ్ బోట్లు, హోంస్టే, చారిత్రక ప్రదేశాల్లో సౌండ్, లైట్ షోలు వంటి ఏపీటీడీసీ వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రానికి దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకుల సంఖ్య పెరుగుతోంది. గతేడాది అత్యధికంగా పర్యాటకులు సందర్శించిన రాష్ట్రాల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో నిలిచింది. ఏటా సుమారు 27.8 కోట్ల మంది దేశీయ పర్యాటకులు, 1.8 లక్షల విదేశీ పర్యాటకులు రాష్ట్రాన్ని సందర్శిస్తున్నారు. 2025లో ఏపీటీడీసీకి గ్లోబల్ టూరిజం అవార్డు కూడా లభించింది.

కలిసొచ్చిన పారిశ్రామిక హోదా

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించి ప్రోత్సాహకాలు ప్రకటించడంతో పీపీపీ విధానంలో పర్యాటక రంగంలో రూ.17,973 కోట్ల పెట్టుబడులకు 103 ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా 97,876 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. అనేక చోట్ల కొత్త స్టార్ హోటళ్లు, రిసార్ట్‌ల నిర్మాణాలు ప్రారంభమై వివిధ దశల్లో ఉన్నాయి. రాష్ట్ర స్థూల విలువ (జీవీఏ) జోడింపులో ప్రస్తుతం 4.6 శాతంగా ఉన్న పర్యాటక రంగం వాటాను 2029 నాటికి 8 శాతానికి పెంచడమే లక్ష్యంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2028 నాటికి 50 వేల గదులు అందుబాటులో ఉంచాలన్న లక్ష్యంతో కొత్త హోటళ్ల నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. పీపీపీ విధానంలో పర్యాటక శాఖే భూములు, స్థలాలు లీజుకి కేటాయిస్తోంది. సొంత భూముల్లో చేపట్టే హోటళ్ల నిర్మాణాలకు రిజిస్ట్రేషన్లలో స్టాంపు డ్యూటీ, విద్యుత్తు ఛార్జీలు, ఆస్తి పన్ను, జీఎస్‌టీ వంటి విషయాల్లో పలు రాయితీలు అందిస్తోంది.

కృష్ణా నదిలో బోటులో విహరిస్తున్న పర్యాటకులు

గత ప్రభుత్వ నిర్ణయంతో కష్టాలు

వైకాపా ప్రభుత్వంలో విశాఖలోని రుషికొండపై హరిత రిసార్ట్స్‌ను కూల్చి వేయడంతో రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థ 2021 నుంచి ఏటా రూ.6 నుంచి రూ.8 కోట్ల చొప్పున ఆదాయం కోల్పోయింది. సంస్థకు భారీగా ఆదాయం వచ్చిన రిసార్ట్‌లలో ఇది మొదటిది. కూల్చేసిన రిసార్ట్ స్థానంలో రూ.350 కోట్లకు పైగా ప్రజాధనం వెచ్చించి నిర్మించిన ప్యాలెస్‌కు ఇప్పుడు విద్యుత్తు ఛార్జీలు, ఇతరత్రా నిర్వహణ ఖర్చులకే నెలకు రూ.5 లక్షలకు పైగా వెచ్చించాల్సి వస్తోంది. మరోవైపు రాష్ట్ర, రాష్ట్రేతర ప్రాంతాల నుంచి భక్తులను తిరుమలకు బస్సుల్లో తీసుకెళ్లి దర్శనం కల్పించే ప్యాకేజీలు గత ప్రభుత్వంలో దుర్వినియోగమయ్యాయి. ఇందులో పెద్దఎత్తున అవకతవకలు చోటుచేసుకోవడంతో వీటి కట్టడికి కూటమి ప్రభుత్వం ప్యాకేజీలు తాత్కాలికంగా రద్దు చేసింది. వీటి ద్వారా రాష్ట్ర పర్యాటకాభివృద్ధి సంస్థకు నెలకు రూ.6 కోట్ల ఆదాయం వచ్చేది. ప్యాకేజీలు పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని ఏపీటీడీసీ పాలకవర్గం ఇటీవల కోరింది.

'ఆరెంజ్ ఎకానమీ' అభివృద్ధికి త్వరలో వర్క్‌షాపులు

- సాంస్కృతిక శాఖపై సమీక్షలో కందుల దుర్గేష్

ఈనాడు, అమరావతి: సాంస్కృతిక, పర్యాటక, ఫిల్మ్ టూరిజం విభాగాల్ని సమన్వయం చేస్తూ 'ఆరెంజ్ ఎకానమీ'ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆ శాఖల మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇందుకోసం జూన్ లేదా జులై నెలల్లో ప్రత్యేక వర్క్‌షాపులు నిర్వహిస్తామని తెలిపారు. విజయవాడలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో సాంస్కృతిక శాఖ అధికారులతో మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. "ప్రతి వారం దేవాలయాలు, హ్యాపీ సండే లాంటి వేదికల్లో స్థానిక కళాకారులకు ప్రదర్శనలిచ్చే అవకాశం కల్పిస్తాం. ఉగాది పురస్కారాల ఎంపికలో ఎలాంటి సిఫార్సులకు తావులేకుండా ప్రతిభ ఉన్నవారినే అవకాశం కల్పిస్తున్నాం" అని దుర్గేష్ పేర్కొన్నారు. కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల పథకం పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. రాజమహేంద్రవరంలో 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా' బ్రాంచ్ ఏర్పాటుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేసిందన్నారు. కార్యక్రమంలో సాంస్కృతిక సమితి వైస్‌ఛైర్మన్ తేజస్వి పొడపాటి, నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, జానపద కళల అకాడమీ ఛైర్మన్ గంగులయ్య, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగడి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

సాంస్కృతిక శాఖపై సమీక్షిస్తున్న మంత్రి కందుల దుర్గేష్. చిత్రంలో తేజస్వి పొడపాటి తదితరులు

అమర్‌నాథ్ బృందాన్ని కలవని అంబటి!

- సాయంత్రం ఏఏ, మరో ఇద్దరితో మాట్లాడిన రాంబాబు

ఈనాడు, రాజమహేంద్రవరం, కంబాలచెరువు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబు తమ పార్టీకే చెందిన కొందరు నేతలను ములాఖత్‌లో కలిసేందుకు ఇష్టపడలేదు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, విజయనగరం ఐడీసీ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కారాగారానికి రాగా ఈ విషయాన్ని జైలు అధికారులు అంబటికి తెలియజేశారు. వారిని కలవడానికి ఆయన ఆసక్తి చూపలేదని జైలు అధికారులు అన్నారు. తర్వాత వెనుదిరిగిన మాజీమంత్రి అమర్‌నాథ్, ఇతర నేతలు.. రాంబాబుకు నీరసంగా ఉందన్నారని, మరోసారి వస్తామని చెబుతూ వెళ్లిపోయారు. సాయంత్రం అంబటి వ్యక్తిగత సహాయకుడు అనిల్‌రెడ్డి, స్థానిక వైకాపా నాయకులు ఆకుల వీర్రాజు, యార్ల సురేష్ మాత్రం రాంబాబును ములాఖత్‌లో కలిశారు.

ఐబొమ్మ రవికి బెయిల్

ఈనాడు, హైదరాబాద్: సినిమాల పైరసీ కేసులో అరెస్టయిన ఐబొమ్మ రవి ఎలియాస్ ఇమ్మంది రవికి మంగళవారం తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. అరెస్టుచేసి 90 రోజులుదాటినా అభియోగపత్రం దాఖలు చేయకపోవడంతో బెయిల్ మంజూరు చేసింది. రవి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌లపై జస్టిస్ కె.సుజన విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. దర్యాప్తు పూర్తికాలేదని, గతఏడాది నవంబరు నుంచి పిటిషనర్ జైలులోనే ఉన్నారన్నారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పల్లె నాగేశ్వరరావు బెయిల్‌ను తీవ్రంగా వ్యతిరేకించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి నిందితుడికి బెయిల్ మంజూరు చేస్తూ.. రూ.25 వేల వ్యక్తిగత బాండ్‌తోపాటు అంతే మొత్తానికి మరోఇద్దరి పూచీకత్తులు సమర్పించాలన్నారు. అభియోగపత్రం దాఖలుచేసేదాకా ప్రతిరోజు ఉదయం 11 నుంచి సాయంత్రం 5లోగా ఎస్‌హెచ్‌వో ముందు హాజరుకావాలన్నారు. పాస్‌పోర్టును వారంలోగా సంబంధిత కోర్టులో స్వాధీనం చేయాలని, కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదన్నారు. షరతులను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దుకు దరఖాస్తు చేసుకోవడానికి ప్రాసిక్యూషన్‌కు అవకాశం ఉందన్నారు.

బయో వరల్డ్‌గా తెలంగాణ

- రాష్ట్రం వేగంగా ఎదుగుతోంది.. భాగస్వాములవ్వండి
- 'బయో ఆసియా 2026' సదస్సు ప్రారంభోత్సవంలో ఆ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: 'బయో ఆసియా తన పేరును దాటి.. బయో వరల్డ్‌గా మారుతోంది. ఈ సభను చూస్తుంటే.. బయో వరల్డ్‌గా తెలంగాణ ఎదుగుతుందనే విషయాన్ని నేను గర్వంగా చెప్పగలను. ప్రపంచవ్యాప్తంగా ఉన్న 500 ప్రముఖ సంస్థలకు చెందిన 4,000 మందికి పైగా ప్రతినిధులు ఇక్కడికి వచ్చారు. ఫార్మా, బయోసైన్సెస్, బయోటెక్, బల్క్ డ్రగ్స్, వ్యాక్సిన్ల, ఆరోగ్య రంగాల్లో ప్రముఖులు, బిజినెస్ లీడర్స్ మనతో ఉన్నారు. సైన్స్, ఏఐ, బయోటెక్ వంటి రంగాల్లో ప్రముఖులు కలిస్తే.. అసాధారణమైన ఫలితాలు వస్తాయి" అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. టెక్ బయో అన్‌లీష్డ్: ఏఐ ఆటోమేషన్-బయాలజీ రివల్యూషన్ థీమ్‌తో మాదాపూర్ హైటెక్స్‌లో నిర్వహిస్తున్న 'బయో ఆసియా 2026'., 23వ అంతర్జాతీయ సదస్సును మంగళవారం ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి సీఎం ప్రారంభించారు. "తెలంగాణ రాష్ట్రం వేగంగా ఎదుగుతోంది. మనమంతా కలిసి పనిచేస్తే.. ప్రపంచ వ్యాక్సిన్ రాజధానిగా ఉన్న స్థితి నుంచి హైదరాబాద్ ప్రపంచ జీవ విజ్ఞాన రాజధానిగా వృద్ధి చెందుతుంది. తెలంగాణ అంటే వ్యాపారం. వ్యాపార విస్తరణల కోసం.. అంతర్జాతీయ పెట్టుబడులకు తెలంగాణ సిద్ధంగా ఉంది. ఈ ఎదుగుదలలో మీరు భాగస్వాములవ్వండి హైదరాబాద్‌లో జరుగుతున్న బయో ఆసియా సదస్సు. దావోస్‌లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరంలా అంతర్జాతీయ గుర్తింపు పొందుతుందనే నమ్మకం నాకు బలంగా ఉంది' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

మీ విజయంలో భాగస్వాములవుతాం

"28 సంవత్సరాల క్రితం బయో ఆసియా ప్రారంభమైనప్పుడు.. హైదరాబాద్ అంటే చార్మినార్, బిర్యానీ, ఔషధ తయారీ, సాఫ్ట్‌వేర్ నగరం అనే గుర్తింపు ఉండేది. ఈరోజు హైదరాబాద్ ప్రపంచ వ్యాక్సిన్ తయారీ కేంద్రంగా నిలిచింది. దూరదృష్టి గల నాయకత్వం, స్పష్టమైన విధానాలు, నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు.. ఈ బలాల ఆధారంగా హైదరాబాద్.. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు(జీసీసీలకు), పరిశోధన, డిజైన్లలో విశిష్టతకు ప్రపంచ కేంద్రంగా ఎదిగింది. ఈ రెండు సంవత్సరాల్లోనే జీవ విజ్ఞాన రంగంలో రూ.73,000 కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయి. కొద్ది వారాల కిందట దావోస్‌లో మా కొత్త లైఫ్ సైన్సెస్ పాలసీని ప్రకటించాం. జీనోమ్ వ్యాలీని విస్తరించాం. ప్రపంచ స్థాయి పరిశోధన, ఆవిష్కరణలకు 'వన్-బయో'ను ప్రారంభించాం. గ్రీన్ ఫార్మా సిటీని వేగవంతం చేశాం. అనేక కొత్త జీసీసీలను ఆహ్వానించాం. ఇది సాధారణ అభివృద్ధి కాదు. ఇది దృఢమైన, చిత్తశుద్ధితో కూడిన దూరదృష్టి ఫలితం. దానికి ప్రత్యక్ష సాక్ష్యం బయో ఆసియా 2026 సదస్సు. ఇటీవల మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ప్రకటించాం. ఆపటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడం మా లక్ష్యం. పరిశోధన సంస్థలు, కార్పొరేట్లు, స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా సంస్థలు.. ప్రభుత్వం మధ్య బలమైన భాగస్వామ్యం అవసరం. మీరు విశ్వసనీయమైన, స్థిరమైన, భవిష్యత్తు కోసం మంచి వాతావరణాన్ని కోరుకుంటున్నారు. తెలంగాణ ఆది అందిస్తుంది. అంతర్జాతీయ పెట్టుబడులకు.. హైదరాబాద్ మీకు సరైన సమాధానం. మేము కేవలం భారతదేశంలోనే పోటీ పడటం లేదు. ప్రపంచంలోని అగ్రగామి క్లస్టర్లతో పోటీ పడుతున్నాం. హైదరాబాద్ ఇప్పటికే గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లకు ప్రాధాన్య గమ్యస్థానంగా మారింది. ఇప్పుడు మనం కలిసి దీన్ని సమగ్ర జీవవిజ్ఞాన రంగానికి ప్రపంచ కేంద్రంగా తీర్చిదిద్దుదాం. ఇక్కడ పెట్టుబడులు పెట్టండి. మీ జీసీసీలను స్థాపించండి. ఆవిష్కరణ కేంద్రాలను నిర్మించండి. మాలిక్యూల్స్, ఔషధాలను డిజైన్ చేయండి. క్లినికల్ ఎనలిటిక్స్‌ను నిర్వహించండి. ఏఐ ప్లాట్‌ఫామ్స్‌ను అభివృద్ధి చేయండి. డిజిటల్ తయారీని ముందుకు తీసుకెళ్లండి. మా ప్రజా ప్రభుత్వం, అధికారులు, శాస్త్రవేత్తలు, నైపుణ్యంతో కూడిన యువత.. మీ విజయానికి భాగస్వాములుగా ఉంటారు" అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పునరుద్ఘాటించారు. నోవార్టిస్ భారత్‌లో తమ జీసీసీ కార్యకలాపాలను ప్రారంభించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేదికపై ప్రత్యేక లోగోను సీఎం ఆవిష్కరించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన దేశ, విదేశీ కంపెనీలకు చెందిన సుమారు 100కి పైగా స్టాళ్ల ఎగ్జిబిషన్‌ను సీఎం ప్రారంభించారు. స్టాళ్ల వద్దకు వెళ్లి విశేషాలను అడిగి తెలుసుకున్నారు.

బ్రూస్ లెవిన్‌కు జీనోమ్ వ్యాలీ పురస్కారం అందజేత

ఈ సదస్సుకు సుమారు 50 దేశాలకు చెందిన నాలుగు వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. క్యాన్సర్ చికిత్సలో విశేషంగా కృషిచేసిన పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ డాక్టర్ బ్రూస్ ఎల్ లెవిన్‌కు ప్రతిష్ఠాత్మక జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీ, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్‌కుమార్, తెలంగాణ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శక్తి నాగప్పన్, టీసీఎస్ ప్రెసిడెంట్(టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్, సేవలు) వి.రాజన్న, సాయిలైఫ్ సైన్సెస్ ఎండీ అండ్ సీఈవో కృష్ణ కనుమూరి, అమ్జెన్ గ్లోబల్ బిజినెస్ సొల్యూషన్స్ ఎస్‌వీపీ అండ్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ సోమ ఛటోపాధ్యాయ, ఎలీ లిల్లీ ప్రెసిడెంట్ విన్ సెలో టక్కర్, ఎంఎస్‌డీ చీఫ్ ఏఐ ఆఫీసర్ అంటోన్ గ్రూమ్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి, సనోఫీ హెడ్ ఆఫ్ బిజినెస్ ఆపరేషన్స్ మడెలియెన్ రోచ్, లారస్ ల్యాబ్స్ సీఈవో, వ్యవస్థాపకుడు డాక్టర్ సత్యనారాయణ చావ, నోవార్టిస్ ప్రతినిధి గన్‌పట్ అంచాలియా, బయో ఆసియా బోర్డు మాజీ ఛైర్మన్ అజిత్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ బ్రూస్ ఎల్ లెవిన్‌కు ప్రతిష్ఠాత్మక జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును అందజేస్తున్న తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి. పక్కన మంత్రి శ్రీధర్‌బాబు

మీ టాయిలెట్టే మీ డాక్టర్

- వినూత్న ఆవిష్కరణలను ముందుకుతెచ్చిన బయో ఆసియా సదస్సు

ఈనాడు, హైదరాబాద్: వైద్యఆరోగ్య రంగంలో సాంకేతికంగా పెను మార్పులు వస్తున్నాయి. వైద్య నిర్ధారణ పరీక్షలు సులభతరం అవుతున్నాయి. శరీరంలో ఏ చిన్న మార్పు వచ్చినా కనిపెట్టే పరికరాలు అందుబాటులో ఉన్నాయి. అలాంటి ఆధునిక ఆవిష్కరణలు, వైద్య పరికరాలు హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో మంగళవారం ప్రారంభమైన బయో ఆసియా-2026 సదస్సు ఎగ్జిబిషన్‌లో కొలువుదీరాయి.

గట్ సెన్స్‌ప్రో

మైక్రోహిల్ సంస్థ రూపొందించిన 'గట్ సెన్స్‌ప్రో' పరికరం సాధారణ టాయిలెట్‌ను స్మార్ట్ టాయిలెట్‌గా మార్చేస్తుంది. దీనిని టాయిలెట్ కమోడ్‌కు అమర్చుకోవడం ద్వారా ఇందులోని సెన్సర్ మనం విసర్జించే మలమూత్రాల ద్వారా శరీరంలో జరుగుతున్న మార్పులను పసిగడుతుంది. గ్యాస్, అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలుంటే ఆహారపు అలవాట్లలో ఎలాంటి మార్పులు చేసుకోవాలో సూచిస్తుంది. ఏఐ, మెషిన్ లెర్నింగ్(ఎంఎల్) ద్వారా మల విసర్జన పద్ధతులను విశ్లేషించి, ఇన్ఫెక్షన్లు ఉంటే హెచ్చరిస్తుందని సంస్థ ప్రతినిధి తెలిపారు. డేటాను మొబైల్ యాప్‌నకు పంపిస్తుందన్నారు. పేగు సంబంధిత క్యాన్సర్ వచ్చే అవకాశాలను ప్రాథమిక దశలోనే గుర్తిస్తుందని తెలిపారు.

గామా కెమెరా

శరీరంలో క్యాన్సర్ కణాలను గుర్తించేందుకు,, శస్త్రచికిత్సకు ముందు లేదంటే తర్వాత గామా కెమెరాలతో స్కాన్ చేస్తారు. ఇది చాలా పెద్దగా ఉంటుంది. పుట్టపర్తిలోని సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్‌లో రూపొందించిన 'స్మాల్ ఏరియా ఇమేజింగ్ గామా కెమెరా' విప్లవాత్మక ఆవిష్కరణని అక్కడి సహాయ ఆచార్యులు డాక్టర్ ప్రదీప్ తెలిపారు. ఆపరేషన్ చేస్తున్న సమయంలోనే.. క్యాన్సర్ సోకిన కణాలు ఎంతవరకు ఉన్నాయో కచ్చితంగా గుర్తించి వాటిని మాత్రమే తొలగించడానికి ఇది సహాయపడుతుందన్నారు. సాధారణ గామా కెమెరాలతో పోలిస్తే ఖర్చు 8 నుంచి 10 రెట్లు తక్కువ అన్నారు.

అంబులెన్స్‌లో ఉపయోగపడేలా..

గ్రామీణ ప్రాంతాల్లో, అంబులెన్స్‌లో అత్యవసర సమయంలో గుండెపోటును ముందుగానే గుర్తించి, ప్రాణాలను కాపాడే పోర్టబుల్ ఈసీజీ పరికరం ఇది. సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ లెర్నింగ్ పరిశోధకులు దీన్ని రూపొందించారు. రోగి ఛాతీపై ఉంచిన సెన్సర్ల ద్వారా ఈసీజీ డేటాను స్మార్ట్‌ఫోన్ లేదా క్లౌడ్ ద్వారా ఆసుపత్రిలో ఉన్న వైద్యులకు చేరవేస్తుంది. వైద్యులు గుండెపోటు అని నిర్ధారిస్తే అంబులెన్స్ సిబ్బందికి వెంటనే తగిన మందులు ఇవ్వమని ఫోన్ ద్వారా సూచిస్తారు. రోగి ఆసుపత్రికి చేరేలోపే తదుపరి చికిత్సకు సిద్ధం చేస్తారు. గుండెపోటు వచ్చిన మొదటి గంటలోనే రోగికి సరైన

వసుంధర

vasundhara@eenadu.in

వదిలివెళ్లాలంటే బాధగా ఉంది..!

నేను ఎంబీఏ చదువుకున్నా. ఓ ప్రైవేటు కంపెనీలో నాలుగేళ్లుగా పనిచేస్తున్నా. కొన్ని రోజులుగా ఈ ఉద్యోగాన్ని వదిలేయాలి అనుకుంటున్నా. ఎంత కష్టపడినా చేస్తున్న పనిలో వృద్ధి లేకపోవడమే కారణం. వేరే పెద్ద కంపెనీలో ఇంటర్వ్యూకీ వెళ్లాను. అది బాగా జరిగింది. కానీ, ఈ కంపెనీనీ, నేను ఏర్పాటుచేసుకున్న నెట్‌వర్క్‌నీ వదిలివెళ్లాలంటే బాధగా ఉంది. ఎందుకిలా? ఇది సాధారణమేనా? – ఓ సోదరి

మీకే కాదు, ఇలాంటి నిర్ణయాలు తీసుకునేటప్పుడు చాలామంది మహిళలకు ఎదురయ్యే సమస్యే ఇది. కొన్నేళ్లుగా ఓచోట బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేసుకుని... ఒక్కసారిగా విడిచిపెట్టాలంటే వేల ప్రశ్నలు వెంటాడుతుంటాయి. కంఫర్ట్ జోన్‌ను వదిలివెళ్తారు కాబట్టి బాధ, కొత్త చోటు ఎలా ఉంటుందోనన్న భయమూ సహజమే. వీటివల్లే చాలామంది కెరియర్ నిర్ణయాలు తీసుకోవడంలో వెనకపడుతున్నారు. ఇప్పుడు మీరూ అదే దశలో ఉన్నారు. అందులోనూ మీరు పనిచేస్తున్న ఆఫీసులో వృద్ధి పరంగానే సమస్య కానీ, వ్యక్తులు, పని పరంగా సానుకూలంగానే ఉన్నట్లు మీరు చెబుతున్న దానిబట్టి అర్థమవుతుంది. వాళ్లతో ఏర్పరచుకున్న బంధం మిమ్మల్ని నిర్ణయం తీసుకోవడంలో వెనకడుగు వేసేలా చేస్తోంది. దాంతో అందోళనకు గురవుతున్నారు. కెరియర్‌లో వృద్ధి చాలా అవసరం. అది లేకపోతే ఎంత శ్రమించినా వృథానే. ధైర్యం చేసి ముందడుగు వేయండి. ఇవేమీ ఆలోచించకండి. ఈ బాధ, అందోళన మీకు కొన్ని రోజుల్లోనే తగ్గుతాయి. కొత్త ప్రాంతంలోనూ మీరు ఇంతే బలమైన నెట్‌వర్క్‌ను ఏర్పరచుకోగలరు. ఆల్ ది బెస్ట్.

డియర్ వసుంధర

కవితా గూడపాటి
ఆర్గనైజేషనల్ సైకాలజిస్ట్

రాస్తారా... ఓ లెటర్?

ఫోన్, మెసేజ్‌లు లేని రోజులు గుర్తున్నాయా? ఎవరికైనా సమాచారం, మనసులో మాట చెప్పాలంటే రాతే మార్గం. ఓ పేపరో, లెటరో తీసుకుంటే మనసులోని మాటలన్నీ కాగితమ్మీద పరుగులు తీసేవి. అయినా చెప్పినంత సులువా అదిగో అందమైన పదాలకోసం మెదడు పరుగులు తీస్తుంది. ఈ వాక్యం ఆకర్షించేలా ఇంకెలా రాయొచ్చు అంటూ ఆలోచనలూ చాలానే. ఈ మాత్రం మాటలు మెసేజ్‌లోనూ పంపొచ్చుగా అంటారా? అక్కడ అందమైన పదాలు, మాటలేనా ఆకట్టుకునేది? మనకోసం ఒకరు పనిగట్టుకుని ఉత్తరం రాయడమంటే మనమీద ఎంత అభిమానం ఉండుండాలి? 'నువ్వు నాకు ప్రత్యేకం' అన్న భావన చెప్పకనే చెప్పినట్టే కదా! అందుకే పుట్టిన రోజు, పెళ్లిరోజు, ఇతర సందర్భాలకి ఇలా భిన్నంగా ప్రయత్నించండి. మెసేజ్‌లోనూ మాటలు దొర్లుతాయి. కానీ దాన్ని తోచినప్పుడల్లా చేతిలోకి తీసుకోలేం కదా! ఇదైతే అందమైన జ్ఞాపకంగా ఉండిపోతుంది. ఆ ఉత్తరాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పదే పదే చదవడం ఇచ్చే ఆనందం మరేదీ ఇవ్వదంటే నమ్మండి. ఇది రాసేవాళ్లకీ మేలు చేసేదే. సరైన పదాలను వెతుక్కోవడం, వమత్కారాలను ప్రయత్నించడం... ఈ క్రమంలో ఎన్నో జ్ఞాపకాలను నెమరేసుకోవడం... కొత్త అనుభూతినిస్తుంది. మనసుకి శాంతి, సృజనాత్మకత, సంతోషం... ఎన్నెన్ని మానసిక ప్రయోజనాలో. ఏ టైపింగ్ ఇవ్వని ఆనందమిది. ఒక్కసారి మొదలు పెడితే ఏనాటి సంగతులో తన్నుకొస్తుంటాయి. ఇంకా ఏవో మిగిలిపోయాయే అనిపిస్తుంది. అంతేనా, ఇక్కడ ఆశ్చర్యార్థకం, ఓ చిన్న స్మైలీ, అందంగా కనిపించాలంటూ చిన్న పాటి డిజైన్లు... అవతలివాళ్లని మెప్పించడానికి చేసే ప్రయత్నాలకు లెక్కే ఉండదు. ఇక్కడ అందమైన దస్తూరీ, అందమైన మాటలకన్నా... ప్రయత్నమే ఎక్కువ మెప్పిస్తుంది. పైగా రాసిన మీకూ, అందుకున్న వ్యక్తికీ ఆనందాన్ని పంచుతుంది. ఇంతకన్నా కావాల్సిందేముంది చెప్పండి. అందుకే... మీ ప్రియమైన వారికి ఓ ఉత్తరం రాయండి... అప్పుడప్పుడైనా!

ఆహ్వానం

వసుంధర పేజీపై మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలకు ప్రశ్నలు... ఇలా మీతో పది పంచుకోవాలన్నా 9154091911కు వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఊళ్లో ఎవరికైనా అనారోగ్యం అంటే చాలు అక్కడి ఆడవాళ్లకు గుండెల్లో గుబులే! దాడి జరగొచ్చు లేదంటే అయినవాళ్లకి దూరం కావొచ్చు. ఒక్కోసారి ప్రాణమే పోవచ్చు. వాళ్లకి అండగా నిలుస్తూ కాపాడటానికి వచ్చిందే... 'దుర్గ'

దుర్గ... వాళ్లకు రక్ష!

దక్షిణ గుజరాత్‌లోని గిరిజన గ్రామం జమన్యామల్. అక్కడ ఓ బాబుకి సుస్తీ చేసింది. ఎన్ని మందులు వాడినా నయం కావట్లేదు. ఇక చేసేదేం లేక పిల్లాడిని బాబా దగ్గరికి తీసుకెళ్లారు తల్లిదండ్రులు. కొన్ని పూజలు చేసిన బాబా 'పిల్లాడిపై దుష్టశక్తి ప్రభావం ఉంది. శాంతి చేస్తే కానీ నయం కాదు' అని చెప్పాడు. భయపడిన తల్లిదండ్రులు ఊరి పెద్దల్ని కలిశారు. శాంతి పూజ మొదలైంది. ఊళ్లోని ఆడవాళ్లం దరినీ ఒక పెద్ద ముగ్గు వేసి కూర్చోబెట్టారు. వాళ్ల ముందు కూర్చున్న బాబా కళ్లు మూసుకుని ఏవో మంత్రాలు చదువుతున్నాడు. ఆపై కళ్లు తెరిచి, ముగ్గురు మహిళల్ని చూపించాడు. 'వీళ్లే మంత్రగత్తెలు. బాబుకి హాని చేస్తున్నారు' అన్నాడు. భయపడిన ఆ ఆడవాళ్లు 'మాకేం తెలియదు' అని వారిస్తున్నా ఎవరూ వినలేదు. రాత్రంతా చిత్ర హింసలు పెట్టారు. రక్తమోడుతున్న వాళ్లను ఈడ్చుకెళ్లి నదిలో ముంచుతూ పూజలు చేశారు. ఈ తతంగాన్ని ఊరంతా నిశ్శబ్దంగా గమనిస్తూ ఉండే తప్ప ఒక్కరూ ఆపలేదు. ఎందుకంటే ఇది అక్కడ నిత్యకృత్యం.

అంతటితో ఆ ఆడవాళ్ల తిప్పలు తొలగవు. ఎవరూ ఆదరించరు, ఇంట్లో చోటివ్వరు. ఊరవతల ఒంటరిగా వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తుంటారు. ఈ వెలివేతలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకునే వాళ్లూ చాలామందే. ఓసారి ఈ తతంగ మంతా చూసిన ఓ వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఓ కేసుగా భావించి ఊళ్లోకి వెళ్లిన పోలీసులు అక్కడి పరిస్థితికి అవాక్కయ్యారు. అక్కడి వాళ్లని మార్చాల్సిన, మహిళల్ని కాపాడాల్సిన అవసరాన్ని గుర్తించారు. అలా మొదలైందే 'ఆపరేషన్ దుర్గ'. దీన్ని ముందుండి నడిపిస్తున్నారు ఎస్‌పీ పూజా యాదవ్. 'వితంతువులు, వృద్ధులు, పెద్దగా ఆదరణ లేని మహిళల్నే 'మంత్రగత్తె'గా ముద్రవేసి హింసిస్తుంటారు. వాళ్లకి అండగా నిలిచాం. దాడులను అడ్డుకోవడమే కాదు... చేసినవారిని అరెస్టు చేశాం. అంతకన్నా ముందు గ్రామాల్లో అవగాహన కల్పించి, బాధితులను అయిన వాళ్ల దగ్గరికి చేర్చాం, తిరిగి గౌరవం దక్కేలా చేశాం. ఇప్పటికీ నెలలో రెండుసార్లు మా షీటీమ్ వాళ్లతో మాట్లాడుతూనే ఉంటుంది. ఇదంతా కష్టమే అయ్యింది. అయితేనేం, 64మంది మహిళలు తిరిగి సమాజంలో కలిసేలా చేశా' మంటున్న పూజ... ఎన్‌జీఓలతో కలిసి పొలాలకీ తాగడానికీ నీళ్లు, రోడ్లు, పాఠశాల సదుపాయాల కోసమూ కృషి చేస్తున్నారు. బాధితురాళ్ల ఇళ్లల్లో బావులు తవ్విస్తున్నారు. అప్పుడు వీళ్లకోసమైనా గ్రామస్థులు వీళ్లపై ఆధారపడతారు అంటున్నారు. ధ్రువపత్రాలు, ప్రభుత్వ పథకాలు అందేలానూ కృషి చేస్తున్నారు. 'మా లక్ష్యం ఒక్కటే... ఈ మూఢాచారాలతో ఏ మహిళా హింసకీ ఒంటరితనానికీ గురవ్వొద్దనే' అంటోన్న ఈ ఆఫీసర్ ప్రయత్నాన్ని అభినందించాల్సిందే కదూ!

ఎండల్లో... జ్యూస్‌లూ, ఐస్‌క్రీములే చల్లని ఉపశమనం. అలా అని బయట దొరికే వాటిమీద ఆధారపడలేం. ఫుడ్ కలర్లు అధికమొత్తంలో వాడుతున్నారు. కాస్త శ్రమిస్తే, ఈ గ్యాడ్జెట్లను వినియోగించి ఇంట్లోనే మనకు కావాల్సిన రసాల్ని తయారుచేసుకోవచ్చు.

పండ్ల రసాలూ... ఐస్‌క్రీమ్‌లూ... నిమిషాల్లో రెడీ..!

స్విచ్ నొక్కితే చాలు...

కమలా, బత్తాయి రసాలు రోగనిరోధక శక్తిని పెంచడమే కాదు... అలసట, నిస్సత్తువ ఆవరించినప్పుడు తక్షణ ఉపశమనాన్నీ ఇస్తాయి. చిక్కుంతా వీటిని జ్యూస్ చేసేటప్పుడే. చేతుల నొప్పులు. అలాకాకూడదంటే ఈ 'ఎలక్ట్రికల్ సిట్రస్ జ్యూసర్'ని వాడి చూడండి. రసం తీయాలనుకున్న పండ్లను రెండు ముక్కలుగా కోసి... సగభాగాన్ని జ్యూసర్‌పై కోన్ ఆకారంలో ఉండే దానిమీద పెట్టి, స్విచ్ ఆన్ చేస్తే సరి. రసం జార్‌లోకి వచ్చేస్తుంది. సిట్రస్ జ్యూస్‌లు తాగేటప్పుడు చాలామంది కాస్తంత పల్ప్ జ్యూస్‌లో ఉండటాన్ని ఇష్టపడతారు. ఆ సౌలభ్యాన్ని కూడా అందిస్తుందీ జ్యూసర్. దీనికే పక్కభాగంలో ఒక డయల్ ఉంటుంది. దాన్ని తిప్పి మీకు కావాల్సిన మోతాదును సెట్ చేసుకుంటే... ఆ మేర పల్ప్‌ను పొందొచ్చు.

నిల్వ చేసుకునేలా...

పిల్లలకు ఓ పట్టాన ఏపీ నచ్చవు. ఒకసారి ఆరెంజ్ జ్యూస్ కావాలి అంటే... ఇంకోసారి యాపిల్ జ్యూస్ కావాలంటారు. ఒకేసారి అన్ని రకాల రసాలూ తీసి పెట్టాలన్నా చికాకే. ఒక్కోదానికీ ఒక్కో జార్ కావాలి. అలాంటప్పుడు ఈ 'రొటేటింగ్ డ్రింక్ డిస్పెన్సర్'ను ఉపయోగించి చూడండి. ఇది మూడు లేదా ఐదు రకాల కంటైనర్లతో వస్తుంది. ట్యాప్, ఫిల్టర్ అమర్చి ఉంటాయి. మనకు నచ్చిన రసాల్ని పోసి, ఫ్రిడ్జ్‌లో పెట్టేస్తే సరి. ఎప్పుడు కావాలంటే అప్పుడు ట్యాప్ తిప్పి పట్టుకోవచ్చు.

నిమిషాల్లో సులువుగా...

ఐస్‌క్రీమ్‌ని మెచ్చని వాళ్లుంటారా. చిన్నా పెద్దా అందరికీ ఇష్టమే. అందుకే ఈ 'నింజా క్రీమీ స్కూప్' మెషీన్‌ని ఇంటికి తెచ్చుకోండి. ఐస్‌క్రీమ్ తయారు చేసుకోవాలి అనుకునే ముందు రోజు కంటైనర్‌లో నచ్చిన పండ్లు, పాలు, క్రీమ్‌లను వేసి, మూతపెట్టి 24 గంటలు ఫ్రిజ్‌లో పెట్టాలి. మరుసటి రోజుకి గడ్డకడుతుంది. ఆ మిశ్రమాన్ని బౌటర్ బౌల్‌లోకి మార్చుకుని, లాక్ చేయాలి. ఐస్‌క్రీమ్, మిల్క్ షేక్ లాంటి ఆప్షన్లను ఎంపిక చేసుకుని, స్విచ్ ఆన్ చేస్తే సరి. నిమిషాల్లో మీకు నచ్చిన విధంగా స్మూత్ షేక్స్ తయారవుతాయి.

స్మార్ట్ కిచెన్

చిన్నప్పుడు వలస కార్మికులుగా శారీరక, శ్రమ దోపిడీలకి గురైన ఆ అమ్మాయిలు ప్రస్తుతం వేలమంది వలస కార్మికులకి మార్గనిర్దేశం చేస్తున్నారు. వాళ్లే ఒడిశాకి చెందిన రితాంజలి రాణా, సంతోషిణి రౌత్‌లు.

ఇద్దరి లక్ష్యం... వలసలు తగ్గాలనే..!

అడవిలో తలదాచుకున్నాం...

ఒడిశాలోని బలాంగిర్ జిల్లా... పేరు వినగానే అప్పు చెల్లించలేక వలస వెళ్లిన కార్మికులే గుర్తుకు వస్తారు ఆ చుట్టుపక్కల ప్రాంతాల వారికి. ఆలా జీవనోపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లి దొర్లన్యాలు, బానిసత్వం, మానసిక వేదనను అనుభవించిన కుటుంబాలూ ఎక్కువే. వారిలో రితాంజలి కుటుంబం కూడా ఉంది. పట్నాగఢ్ బ్లాక్‌లోని తమియా గ్రామం వీళ్లది. ఎనిమిదిమంది సంతానంలో ఆఖరి అమ్మాయి రితాంజలి. తండ్రి రూ.70లకు కూలి చేసేవాడు. అది వారి అవసరాలకు సరిపోయేది కాదు. దాంతో ఆయన లేబర్ కాంట్రాక్టర్ దగ్గర రూ.20వేలు అడ్వాన్స్ తీసుకుని తిరిగి చెల్లించలేకపోయాడు. రితాంజలి కుటుంబం మొత్తం వేరే రాష్ట్రానికి వలస వెళ్లింది. 'మాతో అక్కడ డబ్బు ఇవ్వకుండా పనులు చేయించుకునేవారు. చేయకపోతే కొట్టేవారు. ఒకానొక సమయంలో వాళ్ల నుంచి తప్పించుకోవడానికి తిండి, నీళ్లు లేకుండా రోజుల తరబడి అడవిలో తలదాచుకున్నాం. ఇది మా ఒక్కరి పరిస్థితే కాదు. వలస వెళ్లిన ప్రతి ఒక్కరూ ఈ నరకంలో చిక్కుకుని బందీలుగా మిగిలిపోయినవారే' అంటారీమె. అక్కడి నుంచి తప్పించుకుని బయటకొచ్చాక తిరిగి స్కూల్లో చేరింది రితాంజలి. బ్యూటీషియన్ కోర్సు పూర్తిచేసింది. బ్యూటీపార్లర్ నడుపుతూ నెలకు రూ.40వేలు సంపాదిస్తోంది. అంతేకాదు, పారా- లీగల్ వాలంటీర్‌గానూ పనిచేస్తోంది. బలహీన వర్గాల తరపున న్యాయ పోరాటం చేస్తోంది.

ఆ బాధ మరొకరికి వద్దు...

సంతోషిణి రౌత్ కూడా ఇందుకు భిన్నమేమీ కాదు. లోయిసింగ్డా బ్లాక్‌లోని మహర్ పాలి గ్రామం ఈమెది. కుటుంబ పోషణకి అప్పుగా తీసుకున్న డబ్బు తిరిగి కట్టలేక ఈ జంట వలస వెళ్లింది. అక్కడ తిన్నదానికీ, ఉండడానికీ ఎలాంటి ఇబ్బంది లేదు కానీ, వేధింపులు, శ్రమ దోపిడీని భరించలేకపోయిందీ జంట. సొంతూరికి తిరిగొచ్చేశారు. సంతోషిణి టైలరింగ్ నేర్చుకుని ఇంట్లోనే బట్టలు కుట్టడం ప్రారంభించింది. నెమ్మదిగా స్థానిక దుకాణాలకు సరఫరా చేయడం మొదలుపెట్టింది. తరవాత స్రామిక్ బాహినీలో చేరింది. బానిసత్వం నుంచి బయటపడిన కార్మికులకు సలహాలిస్తూ నైపుణ్య శిక్షణలు అందిస్తోంది. అలాగే దాదాపు 4 వేలమందికి ఉపాధి పథకాలు అందేలా చూసుకున్నారీమె.

'మేము ఎదుర్కొన్న బాధను మరొకరు అనుభవించకూడదు అనుకున్నా. అందుకే సొంతూరిలోనే ఉపాధి వెతుక్కోమని సూచిస్తూ మంటోంది సంతోషిణి. దాంతో వలసల సంఖ్యా తగ్గింది. గతంలో ఏటా లక్ష మందికి పైగా వలస వెళ్లేవారట. వీళ్ల కృషి వల్ల ఇప్పుడు ఆ సంఖ్య దాదాపు 27వేలకు తగ్గిందని అక్కడి అధికారులు చెబుతున్నారు.

ఈటీవీ భారత్
యావత్ దేశానికి సంబంధించిన వార్తలను ఎప్పటికప్పుడు అందిస్తోంది

డెస్క్ అందాన్ని పెంచే మొక్కలివి..!



కొంతమంది ప్రకృతి ప్రేమికులు ఇల్లు, బాల్కనీ ఇలా ప్రతిచోట పచ్చని మొక్కల్ని పెంచుతుంటారు. ఇదే సూత్రాన్ని ఆఫీసులో పనిచేసే ప్రదేశంలో కూడా పాటించమంటున్నారు నిపుణులు. రోజులో ఎక్కువ గంటలు గడిపే పని ప్రదేశం ఇంపుగా కనిపిస్తే కళ్లకు ఉపశమనం కలగడంతోపాటు, మానసిక ప్రశాంతత కూడా లభిస్తుందట. అంతేకాదు, పనిలో ఉత్పాదకతా పెరుగుతుందని ఎన్‌వాపెచ్ నివేదికలో పేర్కొంది. ఇందుకు కొన్ని ప్రత్యేక మొక్కల్ని సూచిస్తోంది కూడా...

- స్పైడర్, క్యాక్టస్, జేడ్, ఇంగ్లిష్ ఐవీ, పీస్‌లిల్లీ... వంటి మొక్కలతో డెస్క్‌ని అలంకరించుకుంటే మనసుకి ఆహ్లాదంగానూ, పని ప్రదేశం అందంగానూ కనిపిస్తుంది.
- ఈ మొక్కలు తక్కువ సీటితో, సూర్యరశ్మితో పెరుగుతాయి. అంతే కాదు, ఆక్సిజన్‌ని విడుదల చేసి, గాల్లో ఉండే విష పదార్థాలను గ్రహించి గాలిని శుద్ధి చేస్తాయి.
- కొన్ని రకాల రంగులు ఒత్తిడిని తగ్గించి మనసుకి ప్రశాంతతను ఇస్తా

యని చెబుతున్నారు నిపుణులు. అందుకే ఆయా రంగుల్లో దొరికే కుండీలను ఎంచుకుంటే మంచిది. వీటిని కిటికీ, పుస్తకాల కబోర్డు, కంప్యూటర్... ఇలా ఎక్కడైనా అమర్చుకుంటే అందంగా కనిపిస్తాయి.

చర్మం మెరిసిపోవాలి, ముడతలు దరిచేరొద్దు, నడుస్తోంటే దుర్వాసన కాదు... పరిమళాలు వెదజల్లాలి. ఇలాగని సౌందర్య ఉత్పత్తులతో ఎన్నెన్ని ప్రయోగాలు చేస్తామో కదా! అయితే అందం సంగతేమో కానీ... అవి అనారోగ్యాలకి కారణం అవ్వొచ్చని తెలుసా మరి?

అందం కాదు... అనారోగ్యం!

హార్మోన్లలో అసమతుల్యత... ఇప్పుడు చాలామంది అమ్మాయిల్లో కనిపిస్తోన్న సమస్యే. దీనికి చర్మ సంరక్షణపై అతి శ్రద్ధ కూడా కారణమే అంటున్నారు నిపుణులు. ఉత్పత్తుల్లోని రసాయనాలే అందుకు కారణం. కాబట్టి...

థాలేట్స్, కృత్రిమ పరిమళాలు

గులాబీ, మల్లె, స్ట్రాబెర్రీ... క్రీముల్లో ఇలాంటి సువాసనలు వెతుక్కుంటూ ఉంటాం కదూ. కానీ వాటిల్లోని థాలేట్స్, కృత్రిమ పరిమళాలు హార్మోన్లపై ప్రభావం చూపుతాయి. ఇవి ఈస్ట్రోజన్‌లా పనిచేసి, మన వ్యవస్థని తికమకపెడతాయి. అందం దరిచేరకపోగా అదనపు సమస్యలన్నమాట. క్రీములు, పెర్ఫ్యూమ్‌లు ఏవైనా నష్టం చేసేవే. అందుకే థాలేట్స్, ఆర్టిఫిషియల్ ఫ్రాగ్రెన్స్ లేని ఉత్పత్తులను వాడటం మేలు.

తొందరొద్దు...

'ఇన్‌స్టంట్ రిజల్ట్' కావాలంటోంది నేటితరం. రెండు రోజుల్లో మొటిమలు మాయం కావాలి. తక్షణం చర్మం మెరిసిపోవాలి... ఇలాగే కోరుకుంటున్నారు. దీనికోసం తరచూ మృతకణాల్ని తొలగిస్తున్నారు. ఎక్స్‌ఫోలియేషన్ ఎక్కువగా జరిగే ఉత్పత్తులను వాడుతున్నారు. అడపాదడపా చేస్తే మంచిదే! కానీ ఈ ప్రక్రియ రోజూ జరిగితేనే చర్మం దెబ్బతింటుంది. అంతేనా, ఇన్‌ఫ్లమేషన్‌తోపాటు ఒత్తిడి హార్మోను కార్టిసాల్ ఎక్కువ విడుదలకు కారణమవుతుంది. ఇది మెటబాలిజం మీద ప్రభావం చూపి, చర్మం నిర్జీవంగా కనిపించేలా చేస్తుంది. కాబట్టి, త్వరిత ఫలితాలు కాదు... చర్మ ఆరోగ్యంపై దృష్టిపెట్టండి.

రెటినాయిడ్స్ వాడుతున్నారా?

త్వరగా వృద్ధాప్యఛాయలు చుట్టుముట్టొద్దు అనుకున్నవాళ్ల ఆదరపడుతోంది రెటినాయిడ్స్ మీదే! వీటితోనూ కొన్ని రిస్క్‌లున్నాయి. పైపూతలా రాసినా, మందుల రూపంలో తీసుకున్నా... సింథటిక్ రెటినాయిడ్స్ హార్మోన్ల మీద ప్రభావం చూపుతాయన్నది వాస్తవం. అందుకే గర్భిణులను ఈ క్రీములు వాడొద్దని సూచిస్తుంటారు. లేదూ మీ చర్మానికి తప్పనిసరి అనిపిస్తే నిపుణుల సలహా మేరకైనా వాడాలి.

ఎసెన్షియల్ ఆయిల్స్‌తోనూ...

ఇవి అందించే ప్రయోజనాలూ బోలెడు. అందుకే ఒత్తిడి, అందం... దేనికైనా వీటి వాడకం ఇప్పుడు పెరిగింది. అతి ప్రమాదమన్న సూత్రం వీటి విషయంలోనూ వర్తిస్తుంది. ఇవీ హార్మోన్లపై ప్రభావం చూపేవే. అందుకే ఎలాపడితే అలా వాడకూడదు. వీటిలోని ప్రతి చుక్కా ప్రభావవంతమైనదే! నీళ్ల లేదా ఇతర నూనెల్లో కలిపి మాత్రమే వాడాలి. అప్పుడే కోరుకున్న ప్రయోజనాలు పొందగలం.

చూశారా... అందానికి మంచివని వీటిని వాడుతున్నాం. కానీ కొన్ని అంశాలను గమనించుకోకుండా, లేని అపాయాల్ని కొని తెచ్చుకుంటున్నాం. పేరుకు క్రీములు చర్మానికి రాస్తాం కానీ... ఇవి మన ఆరోగ్యంపైనా ప్రభావం చూపగలవు. ఇవి హార్మోన్ల మీద చూపే దుష్ప్రభావాలు జీర్ణవ్యవస్థ పనితీరుసీ ప్రభావితం చేస్తాయి. కాబట్టి, ఇలాంటి వాటికి తావుండొద్దు అంటే... ఏం వాడుతున్నారో వాటి తయారీలో ఏమేం వాడారో గమనించుకోవాల్సిందే! అప్పుడు అందం అనారోగ్యం కాదు. ఏమంటారు?

మీకు తెలుసా

ప్రసవానంతరం స్త్రీలలో హార్మోన్లు... ఈస్ట్రోజన్, ప్రొజెస్టరాన్ స్థాయిలు తిరిగి సాధారణ స్థితికి రావడానికి కనీసం ఆరు నెలల సమయం పడుతుంది. అంతేకాదు, డెలివరీ తర్వాత వచ్చే రుతుక్రమం దాదాపు మొదటిసారి వచ్చిన నెలసరిలా అనిపిస్తుందట.

బంగారం - వెండి

17న ముగింపు

	బంగారం (24క్యా.)	ఆర్నమెంట్ (22క్యా.)	వెండి (కిలో)
హైదరాబాద్	1,56,020	1,41,750	2,40,672
విజయవాడ	1,52,725	1,46,260	2,51,000
ప్రొద్దుటూరు	1,54,000	1,41,680	2,43,800
రాజమహేంద్రవరం	1,54,200	1,41,350	2,65,000
విశాఖపట్నం	1,54,210	1,41,350	2,44,000
తమిళనాడు	-----	1,43,200	2,65,000

చెమట పట్టకుండా ఫిట్‌గా..!

రోజంతా ఇంటిపని... ఆఫీసు పనితోనే సరిపోతుంది. ఇక వ్యాయామం చేసే తీరిక ఎక్కడిది. రేపు చేద్దాంలే అనుకుంటూ వ్యాయామాన్ని వాయిదా వేస్తున్నారా? ఇలా చేయడం మంచిది కాదంటున్నాయి అధ్యయనాలు. శారీరక శ్రమ లేకపోతే కండరాల పటుత్వం తగ్గడంతోపాటు కొవ్వు పెరుగుతుందని చెబుతున్నారు నిపుణులు. అందుకే 'జోన్ జీరో ఎక్సర్‌సైజ్'ని పాటించమంటున్నారు. ఈ వ్యాయామంలో పెద్దపెద్ద బరువులు ఎత్తనక్కర్లేదు. ట్రెడ్‌మిల్‌పై పరుగులూ పెట్టనక్కర్లేదు. ఎక్కడంటే అక్కడ ఎప్పుడంటే అప్పుడు చెమట పట్టకుండా ఎక్సర్‌సైజ్ చేసి ఫిట్‌గా ఉండొచ్చన్నది దీని ఉద్దేశం. దీన్నెలా చేయాలంటే... ఆఫీసులో ఉంటే గంటకోసారి లేచి నెమ్మదిగా నడవడం, ఇంటి పనుల్లో కాస్త వేగంగా కదలడం,

కుర్చీలో కూర్చునే మధ్య మధ్యలో స్ట్రెచ్ చేయడం, సహోద్యోగులను కలవటానికి వెళ్లడం, మెట్లు ఎక్కడం... వంటివన్నీ ఈ జోన్ జీరో ఎక్సర్‌సైజ్ కోవలే వస్తాయట. రోజంతా కదలకుండా కూర్చుంటే జీవక్రియ నెమ్మదిస్తుంది, దాంతో బరువు పెరుగుతారు. బదులుగా శరీరానికి ఈ తేలికపాటి కదలికల్ని అందించడం వల్ల మానసిక, శారీరక ఆరోగ్యాలు మెరుగుపడతాయి అంటున్నారు నిపుణులు. కీళ్ల నొప్పులున్నవాళ్లకి ఉపశమనం కలుగుతుంది. అంతేకాదు, టైమ్ లేదు అనే వాళ్లకీ, కొత్తగా ఫిట్‌నెస్ మొదలుపెట్టాలనుకున్న వాళ్లకీ ఇది బాగా ఉపయోగపడుతుందట. అయితే రోజూ ఇది చేసినా వారంలో రెండు రోజులైనా పూర్తిస్థాయిలో కసరత్తులు చేయాలి. దాంతోపాటు పోషకాహారం తీసుకోవాలి అంటున్నారు నిపుణులు.

(c) eenadu

కొంకణ్ తీర పర్యాటకులకు
డాల్ఫిన్ల గుంపు కనువిందు

మహారాష్ట్రలోని సింధుదుర్గ్ జిల్లా పరిధిలో గల కొంకణ్ తీరంలో పర్యాటకులకు డాల్ఫిన్లు గుంపుగా కనిపించి కనువిందు చేశాయి. దేవ్‌బాగ్ - తార్కర్లీ బీచ్ సమీపాన సముద్రంలో దాదాపు 75 డాల్ఫిన్లు గుంపుగా ఈదుతూ వెళ్లడం చూసి పర్యాటకులతో పాటు స్థానిక మత్స్యకారులు సైతం ఆశ్చర్యచకితులయ్యారు. ఒకేచోట ఇంత పెద్దసంఖ్యలో డాల్ఫిన్లు కనిపించటం ఇదే మొదటిసారి అని మత్స్యకారులు తెలిపారు. ఈ అద్భుతమైన దృశ్యాన్ని సముద్ర జీవ శాస్త్రవేత్త విశాల్ భావే డ్రోన్ సాయంతో చిత్రీకరించారు. ఈ ప్రాంతంలో కనిపించే డాల్ఫిన్లు హిందూ మహాసముద్ర హంప్‌బ్యాక్ జాతికి చెందినవిగా సముద్ర నిపుణులు పేర్కొంటున్నారు. సింధుదుర్గ్, రత్నగిరి తీర ప్రాంతాలు డాల్ఫిన్ల ఆవాసాలుగా ప్రసిద్ధి. సముద్ర జలాల్లో ఇలా డాల్ఫిన్లు కనిపించినపుడు మర పడవలు వాటికి దగ్గరగా వెళ్లకుండా, శబ్దాలతో ఆటంకాలు కలిగించకుండా బాధ్యతాయుతమైన పర్యాటక వ్యవస్థ అవసరమని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఈటీవీ భారత్

వైద్యుడి ఫోన్ నంబరు కోసం
గూగుల్‌లో వెదికితే.. ఖాతా ఖాళీ

సైబర్ కేటుగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతుల్లో ప్రజల ఖాతాలను గుల్ల చేస్తున్నారు. మధ్యప్రదేశ్‌లోని శహడోల్ జిల్లాలో మరో ఉదంతం వెలుగులోకి వచ్చింది. శివేష్‌కు మార్ సింగ్ వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. ఈయన కుమారుడు ఎముకల సంబంధిత వ్యాధికి నాగ్‌పుర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. అపాయింట్‌మెంటు తీసుకునేందుకు వైద్యుడి ఫోన్ నంబరు గూగుల్‌లో వెదకమని శివేష్ తన భార్య అర్తీ సింగ్‌కు చెప్పారు. ఆమె సెర్చ్ చేయగా ఒక నంబరు కనిపించింది. అర్తీ సింగ్ ఆ నంబరుకు ఫోను చేయగా.. అవతలి వైపు వ్యక్తులు తాము వైద్యుడి సిబ్బంది అని నమ్మబలికారు. అపాయింట్‌మెంటు కోసం ఒక మొబైల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

ఫిర్యాదు ప్రతితో శివేష్

అర్తీ ఆ యాప్‌ను తన ఫోనులో ఇన్‌స్టాల్ చేసుకోగానే ఆమె ఫోను నియంత్రణ సైబర్ నేరగాళ్ల చేతుల్లోకి వెళ్లిపోయింది. ఆమె బ్యాంకు ఖాతా నుంచి మూడు విడతలుగా మొత్తం రూ.1,59,000 నిమిషాల వ్యవధిలో మాయ మయ్యాయి. కొడుకు వైద్యం కోసం దాచుకున్న డబ్బు కోల్పోవడంతో కంగుతిన్న దంపతులు శహడోల్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.

భారతీయ
ప్రతిభా సామర్థ్య వేదిక

- ఏఐ ఎక్స్‌పోపై ప్రధాని వ్యాఖ్య

దిల్లీ: ఆలోచనలు, ఆవిష్కరణలు, సంకల్పాల శక్తిమంత కలయిక 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026' అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచ శ్రేయస్సు కోసం ఏఐని తీర్చిదిద్దడంలో భారతీయ ప్రతిభా సామర్థ్యాలకు ఇది వేదికని వ్యాఖ్యానించారు. మానవాభివృద్ధిలో బాధ్యతాయుతంగా, సమగ్రంగా ఏఐని ఉపయోగించుకోవడంలో భారత్ నిబద్ధతను ఈ ఎక్స్‌పో పునరుద్ఘాటించిందని మంగళవారం ఎక్స్ వేదికగా ప్రధాని పేర్కొన్నారు.

దిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఏఐ గ్లోబల్ సమిట్‌లో ప్రదర్శనలను తిలకిస్తున్న సందర్శకులు

ఎక్స్‌పోలో గందరగోళంపై కేంద్ర మంత్రి క్షమాపణ

ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో తొలి రోజైన సోమవారం నెలకొన్న గందరగోళంపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ క్షమాపణలు చెప్పారు. రానున్న రోజుల్లో ఇబ్బందుల్లేకుండా చూస్తామని మంగళవారం ఆయన ప్రకటించారు. ప్రపంచంలోనే అతి పెద్ద ఏఐ సమిట్‌లో తొలి రోజున హాళ్లన్నీ జనంతో నిండిపోయాయి. భారీ క్యూలు కనిపించాయి. మొబైల్ డేటా కనెక్టివిటీ సమస్యలు తలెత్తాయి. దీంతో గందరగోళం నెలకొంది. దీనిపై మంత్రి స్పందించారు. 'ఇది అతి పెద్ద సమిట్. స్పందన అనూహ్యంగా ఉంది. తొలి రోజు 70,000 మంది వచ్చారు. సోమవారం చోటుచేసుకున్న పరిణామాలకు క్షమాపణలు చెబుతున్నా' అని వేదిక వద్ద జరిగిన మీడియా సమావేశంలో వైష్ణవ్ పేర్కొన్నారు.

■ అంతకుముందు సమిట్‌లో గందరగోళంపై కాంగ్రెస్ ఆందోళన వ్యక్తం చేసింది. అంతర్జాతీయంగా భారత్ ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కొవాల్సి వచ్చిందని అభిప్రాయపడింది.

బెంగాల్, తమిళనాడుల్లో ఏప్రిల్‌లో ఎన్నికలు!

- కేరళ, అస్సాం, పుదుచ్చేరిల్లోనూ..
- మార్చి రెండో వారంలో ఒకేసారి షెడ్యూల్

దిల్లీ: నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికలను ఏప్రిల్‌లో నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) అధికారులు మంగళవారం వెల్లడించారు. వీటికి సంబంధించిన షెడ్యూల్‌ను మార్చి రెండో లేదా మూడో వారంలో ఒకేసారి విడుదల చేయనున్నట్లు తెలిపారు. పుదుచ్చేరిలో జూన్ 15న, పశ్చిమబెంగాల్‌లో మే 7న, తమిళనాడులో మే 10న, అస్సాంలో మే 20న, కేరళలో మే 23న అయిదేళ్ల పాలన ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల నిర్వహణకు ఈసీ సన్నద్ధమవుతోంది. ఇప్పటికే ఎన్నికల సన్నద్ధత కోసం ఆయా చోట్ల ఈసీ అధికారులు పర్యటిస్తున్నారు. గత ఆసెంబ్లీ ఎన్నికలు పశ్చిమబెంగాల్‌లో ఎనిమిది దశల్లో, అస్సాంలో రెండు దశల్లో, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలో ఒకే విడతలో జరిగాయి.

వారిది భిన్నమైన తీరు

అత్యుత్తమ పనితీరు ప్రదర్శించే వారు సాధారణ వ్యక్తుల స్వభావానికి భిన్నంగా వ్యవహరిస్తారు. అంతా వెనకడుగు వేసే సమయంలో పట్టుదలతో ముందుకు వెళ్తారు. ఇతరులు భయపడి తప్పించుకునే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొంటారు. తక్షణ లాభాల కంటే దీర్ఘకాల ప్రయోజనాలపై దృష్టి పెడతారు.
– జూలీ గర్నర్, సైకాలజిస్టు

అమెరికా పౌరహక్కుల నేత
జెస్సీ జాక్సన్ మృతి

షికాగో: అమెరికాలో శ్వేతజాతి దురహంకారానికి వ్యతిరేకంగా పోరాడిన మార్టిన్ లూథర్ కింగ్ అనుచరుడు, రెండుసార్లు దేశాధ్యక్ష పదవికి పోటీచేసిన మానవ హక్కుల ఉద్యమ ప్రముఖుడు రెవరెండ్ జెస్సీ ఎల్.జాక్సన్ మంగళవారం మరణించారు. ఆయనకు 84 సంవత్సరాలు. జాక్సన్ తమ ఇంట్లో కుటుంబ సభ్యుల మధ్య తుదిశ్వాస విడిచారని జెస్సీ జాక్సన్ కుమార్తె సంతితా జాక్సన్ తెలియజేశారు. హత్యకు గురైన మార్టిన్ లూథర్ కింగ్‌కు తానే వారసుడినని జాక్సన్ ప్రకటించుకున్నారు. అమెరికాతోపాటు ఇతర దేశాల్లోనూ నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం, వారి రాజకీయ ప్రాతినిధ్యం కోసం జీవితకాలం వెచ్చించిన నిత్య ఉద్యమకారునిగా జాక్సన్ మన్ననలు పొందారు. నిరుపేదలకు విద్య, వైద్య, ఉపాధి అవకాశాల కోసం పోరాటం సాగించారు. మార్టిన్ లూథర్ కింగ్ తర్వాత అంతటి నాయకునిగా పేరు గడించారు. నల్ల జాతీయులకు గౌరవాన్ని, సమానత్వాన్ని సాధించడం కోసం కృషిచేసి అనేక సందర్భాల్లో విజయం సాధించారు. "పీడిత, తాడిత వర్గాలకు సేవ చేసిన నాయకుడు మా నాన్న. నిరుపేదలకు విద్య, వైద్య, ఉపాధి అవకాశాల కోసం జీవితాంతం పోరాడిన యోధుడు. ఆయన ఎంచుకున్న మార్గం లక్షల మందికి స్ఫూర్తినిచ్చింది" అని జాక్సన్ కుటుంబ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మెదడు సంబంధ వ్యాధితోపాటు అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముట్టినా ఆయన క్రియాశీల కార్యకర్తగా ప్రదర్శనలు, నిరసనల్లో పాల్గొనేవారు. జాక్సన్ సేవలకు గుర్తింపుగా 2000 సంవత్సరంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ ఆయనకు దేశ అత్యున్నత పౌర పురస్కారమైన 'ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడం' అందజేశారు.

మార్టిన్ లూథర్‌కింగ్‌తో జెస్సీ జాక్సన్ (ఎడమ)

బంగ్లా ప్రధానిగా రహమాన్ ప్రమాణం

ఢాకా: బంగ్లాదేశ్ ప్రధానమంత్రిగా బీఎన్‌పీ నేత తారిఖ్ రహమాన్ (60) మంగళవారం పదవీ ప్రమాణం చేశారు. సంప్రదాయానికి భిన్నంగా బంగ భవన్‌ను కాదని జతియా సంసద్‌వద్ద ఉన్న దక్షిణ ప్లాజా బహిరంగ ఆవరణలో ఆయన ప్రమాణం చేశారు. అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ ఆయనతో ప్రమాణం చేయించారు. రహమాన్‌తోపాటు 25 మంది క్యాబినెట్, 24 మంది సహాయ మంత్రులు ప్రమాణం చేశారు. వివిధ పార్టీల నాయకులు, సైన్యాధికారులు, భారత లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, విదేశీ వ్యవహారాల కార్యదర్శి విక్రమ్ మిస్రీ, పాకిస్థాన్‌కు చెందిన పలువురు నేతలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కొత్త క్యాబినెట్‌లో ఇద్దరు మైనారిటీ వర్గానికి చెందిన సభ్యులున్నారు. బీఎన్‌పీ ఉపాధ్యక్షుడు నితాయ్ రాయ్ చౌధురి, (హిందువు), దీపేన్ దివాన్‌లకు (బౌద్ధం) క్యాబినెట్‌లో చోటు దక్కింది. రహమాన్‌తో ఓం బిర్లా సమావేశమయ్యారు. ప్రధాని మోదీ అభినందనలను ఆయనకు తెలియజేశారు. భారత పర్యటనకు రావాలని ఆహ్వానించారు.

ఇమ్రాన్ అనారోగ్యంపై పాక్‌కు క్రికెటర్ల లేఖ

- కపిల్, గావస్కర్ సహా 14 మంది సంతకాలు

ఇంటర్నెట్‌డెస్క్: పాకిస్థాన్ మాజీ ప్రధాని, ఆ దేశ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ ఇమ్రాన్‌ఖాన్ ఆరోగ్య పరిస్థితిపై వస్తున్న వార్తలకు అంతర్జాతీయ మద్దతు దక్కుతోంది. ఆయన కుడికన్ను 85 శాతం చూపు కోల్పోయిన్నట్లు తెలుస్తున్న నేపథ్యంలో ఇమ్రాన్‌కు మెరుగైన చికిత్స అందించాలని దిగ్గజ క్రికెటర్లు పాక్ ప్రభుత్వాన్ని కోరారు. టీమ్ ఇండియా మాజీ కెప్టెన్లు కపిల్ దేవ్, సునీల్ గావస్కర్ సహా 14 మంది అంతర్జాతీయ క్రికెటర్లు సంతకాలు చేసిన ఓ ప్రకటనను మంగళవారం విడుదల చేశారు. వీరిలో పలు దేశాల క్రికెట్ జట్ల మాజీ కెప్టెన్లు మైఖెల్ అథర్టన్, అలన్ బోర్డర్, మైఖెల్ బ్రేర్లీ, గ్రెగ్ చాపెల్, ఇయాన్ చాపెల్, బెలిందా క్లార్క్, డేవిడ్ గ్రోవర్, కిమ్ హ్యూస్, నాసిర్ హుసేన్, క్లైవ్ లాయిడ్, స్టీఫెన్ వా, జాన్ రైట్‌లు ఉన్నారు. ఇమ్రాన్‌కు సరైన చికిత్స అందించాలని భారత మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ కూడా కోరారు.

పిటిషన్లలో ఏఐ వినియోగం ఆందోళనకరం

- సుప్రీం కోర్టు వ్యాఖ్య

దిల్లీ: కృత్రిమ మేధ సాధనాల సాయంతో రూపొందించిన పిటిషన్లను న్యాయస్థానాలకు సమర్పించే వైఖరి న్యాయవాదుల్లో ప్రబలడంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇలా రాసిన పిటిషన్లలో ఏ కోర్టూ.. ఎక్కడా వెలువరించని తీర్పులను ఉటంకిస్తున్నారని పేర్కొంది. 'కొందరు న్యాయవాదులు తమ పిటిషన్లు రాసేందుకు కృత్రిమ మేధను వినియోగించడం ప్రారంభించారు. ఇది పూర్తిగా అసంబద్ధం' అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ బి.వి.నాగరత్న, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీల ధర్మాసనం మంగళవారం స్పష్టం చేసింది. రాజకీయ ప్రసంగాలకు మార్గదర్శకాలు రూపొందించాలని కోరుతూ విద్యావేత్త రూప్ రేఖా వర్మ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరుపుతున్న సందర్భంగా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటీవల ఒక పిటిషన్‌లో 'మెర్సీ వర్సెస్ మ్యాన్‌కైండ్' అనే శీర్షిక కలిగిన ఒక కేసు ప్రస్తావన చూశానని, ఈ కేసు అసలెక్కడా లేనిదని జస్టిస్ నాగరత్న తెలిపారు. జస్టిస్ దీపాంకర్ దత్తా కోర్టులో ఇలాంటి అనేక తీర్పుల్ని ఉటంకిస్తూ పిటిషన్లు దాఖలయ్యాయని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. కొన్ని సార్లు సరైన తీర్పుల్ని ఉటంకించినా అందులో ప్రస్తావించిన మాటలు ఆ తీర్పుల్లో రాయనివని జస్టిస్ నాగరత్న స్పష్టం చేశారు. 'ఇది న్యాయమూర్తులపై అదనపు భారం మోపుతోంది' అని వివరించారు. 'చట్టపరమైన దస్తావేజుల రచన అనేది ఒక కళ. అది క్రమంగా కనుమరుగు అవుతోంది' అని జస్టిస్ బాగ్చీ వ్యాఖ్యానించారు.

గ్రేట్ నికోబార్ ప్రాజెక్టుకు ఎన్జీటీ అనుమతి

దిల్లీ: గ్రేట్ నికోబార్ ఐలాండ్ ప్రాజెక్టుకు జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ) నుంచి సోమవారం అనుమతి లభించింది. గ్రేట్ నికోబార్ మెగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతులను సవాలు చేస్తూ.. దాఖలైన పిటిషన్లను ఎన్జీటీ ఛైర్ పర్సన్ జస్టిస్ ప్రకాశ్ శ్రీవాస్తవ ఆధ్వర్యంలోని ధర్మాసనం కొట్టేసింది. ప్రాజెక్టుకు వ్యూహాత్మక ప్రాముఖ్యం, తగినంత రక్షణ చర్యలు ఉన్నాయని, ఇందులో జోక్యం చేసుకునేందుకు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంది. ఈ ప్రాజెక్టులో అంతర్జాతీయ కంటైనర్ ట్రాన్షిప్‌మెంట్ టెర్మినల్, టౌన్‌షిప్, విమానాశ్రయం ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వడంపై పర్యావరణ వేత్తలు, కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఎన్జీటీ అనుమతి ఇవ్వడం నిరాశకు గురి చేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు. ఎన్జీటీ తీర్పు దురదృష్టకరమని ముంబయికి చెందిన 'కన్జర్వేషన్ యాక్షన్ ట్రస్ట్' సంస్థ కార్యనిర్వాహక ధర్మకర్త దేబీ గోయెంకా ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తీర్పు నమ్మశక్యంగా లేదని, ఆమోదయోగ్యం కాదని రాజ్యసభ మాజీ సభ్యుడు జవహర్ సిర్కార్ పేర్కొన్నారు.

అరుణాచల్ సమీపంలో చైనా అణ్వస్త్ర ప్లాంట్లు

ఈటీవీ భారత్: అరుణాచల్ ప్రదేశ్ తమదంటూ భారత్‌తో దశాబ్దాలుగా వాదిస్తున్న చైనా, ఇప్పుడు ఆ ప్రాంతానికి సమీపంలో అణ్వస్త్ర ప్లాంట్లను విస్తరిస్తోందన్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అరుణాచల్ ప్రదేశ్‌కు 800 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిచువాన్ ప్రావిన్సు పర్వతాల్లోని రహస్య స్థావరాల్లో చైనా అణు కేంద్రాలను నిర్మిస్తున్నట్లు అంతర్జాతీయ మీడియా తెలిపింది. వందల మంది శాస్త్రవేత్తలు, కార్మికులు కలిసి అణు సామ్రాజ్యాన్ని సృష్టించారని శాటిలైట్ చిత్రాల ద్వారా వెల్లడైందని పేర్కొంది. అక్కడ కొత్త బంకర్లు, ప్రాకారాలు సహా అత్యంత భారీ పేలుళ్లను తట్టుకోగల విస్తృత ప్రైపింగ్ ఏర్పాట్లను గుర్తించినట్లు వెల్లడించింది. చైనా తమ దగ్గర ఉన్న 600 అణువార్‌హెడ్ల సంఖ్యను 2030 నాటికి వెయ్యికి పైగా పెంచుకునేందుకు యత్నిస్తున్నట్లు అమెరికా నిఘా వర్గాలు గుర్తించాయి. అమెరికా మెరీన్ కోర్ మాదిరి చైనా సైతం ఒక దళాన్ని సిద్ధం చేసింది. 30 వేలమందితో దీన్ని ఏర్పాటు చేసింది. దీంతో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద మెరీన్ కోర్ ఉన్న దేశంగా చైనా నిలిచింది.

ఓ పార్టీలోని వ్యక్తులనే
లక్ష్యంగా చేసుకున్నట్లుంది

- రాజకీయ ప్రసంగాలపై మార్గదర్శకాలు జారీచేయాలన్న పిటిషన్లపై సీజేఐ వ్యాఖ్య

దిల్లీ: రాజకీయ నాయకులు విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా కొత్త మార్గదర్శకాలు జారీ చేయాలని దాఖలైన పిటిషన్లపై విచారణకు సుప్రీంకోర్టు మంగళవారం నిరాకరించింది. ఓ పర్యాన్ని ఉద్దేశిస్తూ అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ విద్వేషపూరిత ప్రసంగాలు చేశారన్న వార్తల నేపథ్యంలో 12 మంది పిటిషన్లను దాఖలు చేశారు. వారి తరపున సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ వాదనలు వినిపించారు. దేశంలో వాతావరణం ప్రమాదకరంగా మారిందని, వివిధ వర్గాల మధ్య సౌభ్రాతృత్వానికి హాని కలిగించేలా ప్రసంగాలు చేసిన వారిని చట్టం ముందు నిలబెట్టేలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీల ధర్మాసనాన్ని కోరారు. ఈ పిటిషన్ ఏ ఒక్కరినో లక్ష్యంగా చేసుకున్నది కాదని ఆయన పేర్కొన్నారు. ఈ వాదనతో సీజేఐ ఏకీభవించలేదు. 'ఈ సమయంలో ఈ పిటిషన్ ఓ పార్టీలోని వ్యక్తులే లక్ష్యంగా వేసినట్లు ఉంది. దీనిని వెనక్కి తీసుకుని సరళమైన, నిస్పక్షపాత పిటిషన్‌ను దాఖలు చేయండి. మేం అలాంటి పిటిషన్ల కోసం, వాటిని దాఖలు చేసేవారి కోసం ఎదురు చూస్తున్నాం" అని పేర్కొన్నారు. రాజకీయ నాయకులు తప్పనిసరిగా సౌభ్రాతృత్వాన్ని పెంపొందించే ప్రసంగాలే చేయాలని జస్టిస్ బీవీ నాగరత్న అన్నారు. ఒకవేళ తాము ఆ తరహా ఆదేశాలు ఇచ్చినా క్షేత్రస్థాయిలో వాటిని ఎవరు అమలు చేస్తారని ప్రశ్నించారు. 'ప్రసంగం మన ఆలోచన నుంచి పుడుతుంది. రాజ్యాంగ విలువలకు అనుగుణంగానే మన ఆలోచనలు ఉండాలి' అని ఆమె అభిప్రాయపడ్డారు. విద్వేష ప్రసంగాలు చేయకుండా నాయకులను నిలువరించాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలకూ ఉంటుందని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ అన్నారు.

శివాజీ అనుచరులందరికీ నా క్షమాపణలు: సప్కాల్

ముంబయి: చత్రపతి మహారాజ్‌ను టిప్పు సుల్తాన్‌తో పోల్చినందుకు విమర్శలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ మహారాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ మంగళవారం క్షమాపణలు చెప్పారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే ఆలోచన తనకు లేదని ఆయన స్పష్టంచేశారు. "సామాజిక ఉద్రిక్తతలు సృష్టించేందుకు భారతీయ జనతా పార్టీ నేతలు ఉద్దేశపూర్వకంగానే నా వ్యాఖ్యలను వక్రీకరించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పలువురు జాతీయ ప్రముఖుల చిత్రాలను ప్రదర్శించడం ద్వారా ఐక్యతను పెంపొందించడమే నా ఉద్దేశం. నా ప్రసంగంలో కొంత భాగాన్ని తీసేసి శివాజీ మహారాజ్‌ను టిప్పు సుల్తాన్‌తో పోల్చానంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నా వ్యాఖ్యల ద్వారా మనోభావాలు దెబ్బతిన్న శివాజీ అనుచరులందరికీ క్షమాపణ చెబుతున్నా" అని 'ఎక్స్'లో హర్షవర్ధన్ పోస్టు చేశారు.

ఫిలిప్పీన్స్‌కు మరిన్ని అమెరికా క్షిపణులు

మనీలా: దక్షిణ చైనా సముద్రంలో డ్రాగన్‌ను అడ్డుకోవడానికి ఫిలిప్పీన్స్‌కు మరిన్ని అత్యాధునిక క్షిపణులను ఇవ్వాలని అమెరికా నిర్ణయించింది. ఆ సముద్రంలో చైనా చట్ట విరుద్ధ, దుందుడుకు, కపట కార్యకలాపాలకు ఒడిగడుతోందని అమెరికా, ఫిలిప్పీన్స్‌లు విమర్శించాయి. తమ రాజకీయ, ఆర్థిక, భద్రత బంధాన్ని పటిష్ఠం చేసుకోవాలని సోమవారం మనీలాలో జరిగిన వార్షిక చర్చల్లో రెండు దేశాల అధికారులు నిర్ణయించారు.

3 డ్రగ్ బోట్లపై అమెరికా దాడి 11 మంది మృతి

వాషింగ్టన్: లాటిన్ అమెరికా జలాల్లో 3 డ్రగ్ బోట్లపై జరిపిన దాడుల్లో 11 మంది మృతి చెందారని అమెరికా సైన్యం మంగళవారం వెల్లడించింది. సోమవారం వరుసగా ఈ దాడులు జరిపినట్లు తెలిపింది. పసిఫిక్ మహా సముద్రంలో నలుగురు చొప్పున వెళ్తున్న రెండు బోట్లపై తొలుత దాడులు చేశామని, ఆ తర్వాత కరీబియన్ సముద్రంలో ముగ్గురితో వెళ్తున్న మరో బోటుపై దాడి చేశామని వివరించింది. అయితే ఆ బోట్లలో డ్రగ్స్ దొరికినట్లు ఆధారాలను అమెరికా చూపలేదు.

అన్న అంత్యక్రియలు ముగిశాక.. ఇంటికొచ్చి తమ్ముడి తుదిశ్వాస

పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్ జిల్లా కుల్‌గడి గ్రామంలో ఇద్దరు అన్నదమ్ములు కొన్ని గంటల వ్యవధిలో మృతిచెందారు. గతంలో బైపాస్ సర్జరీ జరిగిన రాజ్‌వంత్ సింగ్ సంధు (71) ఉదయం ఎనిమిదింటికి అకస్మాత్తుగా కుప్పకూలిపోయారు. కుటుంబసభ్యులు ఆస్పత్రికి తరలించగా గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మధ్యాహ్నం గ్రామ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. వచ్చిన బంధువులంతా వెనుదిరుగుతున్న సమయంలో మరో విషాద వార్తతో అందరూ కొయ్యబారిపోయారు. అన్నను కోల్పోయిన బాధను తట్టుకోలేకపోయిన భగవంత్ సింగ్ (69).. రాజ్‌వంత్ గదిలోకి వెళ్లి, అదే మంచంపై పడుకొని ప్రాణాలు విడిచారు. గుండెపోటుతో భగవంత్ కూడా మరణించారని తెలిసి ఆ ఇంటి ఆవరణ మరోమారు శోకసంద్రంగా మారిపోయింది. కష్టమొస్తే అన్నదమ్ములిద్దరూ ఒకరికొకరు తోడుగా ఉంటూ భరోసా ఇచ్చుకునేవారని గ్రామస్థులు కన్నీరు మున్నీరయ్యారు.

వీధికుక్కల సంరక్షణకు భోపాల్‌లో 'స్మార్ట్' షెల్టర్

ఈటీవీ భారత్

వీధికుక్కల సమస్య పరిష్కారానికి మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో స్మార్ట్ డాగ్ షెల్టర్ నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. నగర శివార్లలోని కాలాపానీ వద్ద షెల్టర్ ఏర్పాటు కానుంది. ఇందుకోసం 20 ఎకరాల భూమిని కేటాయించాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కోరింది. జిల్లా కలెక్టర్ కౌశలేంద్ర విక్రమ్‌సింగ్‌కు దీనిపై ఇప్పటికే సమగ్ర ప్రజెంటేషను ఇచ్చారు. భూమి కేటాయింపు తర్వాత ఈ ఏడాది చివరినాటికి షెల్టర్ నిర్మాణం పూర్తిచేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. భోపాల్ నగరంలో సుమారు 1.25 లక్షల వీధికుక్కలు ఉన్నట్లు అంచనా. మైక్రోచిప్ టెక్నాలజీ ద్వారా డిజిటల్ ట్రాకింగ్‌ను ఈ ప్రాజెక్టులో ప్రధానమైనది. స్టెరిలైజేషను చేసిన ప్రతి కుక్క మెడలో మైక్రోచిప్ అమర్చి, దాని పూర్తి వివరాలు ఆన్‌లైనులో నమోదు చేస్తారు. ఈ కేంద్రంలో పెంపుడు కుక్కల కోసం డేకేర్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంటుందని మునిసిపల్ కార్పొరేషన్ కమిషనరు సంస్కృతి జైన్ తెలిపారు. యజమానులు నామమాత్రపు రుసుముతో తమ పెంపుడు జంతువులను ఇక్కడ వదిలి వెళ్లవచ్చు. వాటికి ఆహారం, సాధారణ వైద్య పరీక్షలు, సంరక్షణ వంటి సేవలు అందిస్తారు. ప్రొఫెషనల్ ఏజెన్సీ ద్వారా దీని నిర్వహణ చేపట్టనున్నారు.

పశ్చిమబెంగాల్‌లో జరిగే ప్రతి హత్యపై మేం నిఘా ఉంచాలా?

- సుప్రీంకోర్టు ప్రశ్న

దిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో జరిగే ప్రతి హత్య హింసాత్మక ఘటనలపై ఈ న్యాయస్థానం నిఘా ఉంచాలా అని సుప్రీం కోర్టు మంగళవారం ప్రశ్నించింది. రాష్ట్రంలో 2018లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం ముగ్గురు భాజపా కార్యకర్తలు హత్యకు గురి కావడంపై దాఖలైన వ్యాజ్యంపై విచారణ సందర్భంగా కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ కేసులో పిటిషనర్ కలకత్తా హైకోర్టును ఎందుకు ఆశ్రయించలేదని జస్టిస్ విక్రం నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్.వి.అంజారియాల ధర్మాసనం ప్రశ్నించింది. సీనియర్ న్యాయవాది గౌరవ్ భాటియా ఈ వ్యాజ్యాన్ని 2018లో దాఖలు చేశారు. నాటి స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం జరిగిన మూడు హత్యల నేపథ్యాన్ని ఆయన కోర్టుకు వివరించారు. మొత్తంగా 19 రాజకీయ హత్యలు ఆనాడు రాష్ట్రంలో జరిగాయని తెలిపారు. 'పశ్చిమ బెంగాల్‌లో హత్యలు, హింసాత్మక ఘటనలు జరుగుతాయి. వాటన్నిటిపై ఈ కోర్టు నిఘా ఉంచాలా' జస్టిస్ విక్రం నాథ్ ప్రశ్నించారు. ఈ అంశంలో పరిష్కారం కోసం హైకోర్టును ఆశ్రయించాలని సూచించారు.

శ్రీ భద్రతల దృష్ట్యా నిరసనలు నిషేధించిన డీయూ

దిల్లీ: శాంతి భద్రతల దృష్ట్యా దిల్లీ విశ్వవిద్యాలయం (డీయూ) క్యాంపస్‌లో సమావేశాలు, ర్యాలీలు, నిరసనలపై నెల రోజుల పాటు నిషేధం విధించింది. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. "బహిరంగ ప్రదేశాల్లో సభలు సమావేశాలు నిర్వహించడం, నినాదాలు చేయడం వంటి వాటితో ప్రజల శాంతి భద్రతలకు భంగం కలిగే అవకాశం ఉంది. క్యాంపస్‌లో ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది సమావేశమై నినాదాలు చేయడం, ప్రమాదకర వస్తువులు క్యాంపస్‌లోకి తీసుకురావడం తదితర వాటిపై నిషేధం విధిస్తున్న

ఫ్రాన్స్‌తో బంధం బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

సరికొత్త రంగాలకు వాటిని విస్తరించడం, భాగస్వామ్యంలో పురోగతిపై సమాలోచనలు జరిపారు. ప్రాంతీయ, ప్రపంచవ్యాప్త ప్రాధాన్యమున్న అంశాలపై చర్చించారు. 21 ఒప్పందాలపై సంతకాలు జరిగాయి. భారత్‌లో హామర్ క్షిపణుల ఉత్పత్తికి భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, సాఫ్రాన్ (ఫ్రాన్స్) మధ్య కుదిరిన ఒప్పందం దీనిలో ఒకటి. ఇరు దేశాల సైన్యాల మధ్య అధికారులను పరస్పరం నియుక్తం చేయడం మరొకటి. చర్చల అనంతరం మోదీ తరఫున ఒక ప్రకటన విడుదలయింది.

ఎవరెస్టు పైనా ఎగరగలిగే హెలికాప్టర్ల ఉత్పత్తి

"భారత్-ఫ్రాన్స్‌ల మధ్య ఎంతో ప్రత్యేకమైన అనుబంధం ఉంది. మనకు ఎంతోకాలంగా వ్యూహాత్మక భాగస్వామిగా ఉన్న దేశాల్లో ఫ్రాన్స్ ఒకటి. మెక్రాన్‌తో కలిసి ఈ భాగస్వామ్యాన్ని మునుపెన్నడూ లేనంత బలోపేతం చేసుకుంటున్నాం. విశ్వాసం, దార్శనికతల ప్రాతిపదికన దీనిని వ్యూహాత్మక స్థాయికి తీసుకువెళ్తున్నాం. ఎవరెస్ట్ పర్వత శిఖరంపైనా ఎగరగలిగే సత్తా ఉన్న హెలికాప్టర్ల తయారీని రెండు దేశాలూ కలిసి కర్ణాటకలో చేపట్టాయి. ఇలాంటిది ప్రపంచంలో మరొకటి లేదు. వీటిని ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తాం. భారత్-ఐరోపా సంబంధాల్లో 2026 సంవత్సరం కీలక మలుపుగా నిలుస్తుంది. కొద్దిరోజుల క్రితమే ఈయూతో చరిత్రాత్మక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్నాం. అంతటా అనిశ్చితి అలముకున్న వేళ ఫ్రాన్స్‌తో కుదిరిన బంధం.. ప్రపంచ సుస్థిరతకు ప్రబల శక్తిగా నిలుస్తుంది" అని భారత ప్రధాని పేర్కొన్నారు. తమకు అత్యంత విశ్వసనీయ భాగస్వాముల్లో భారత్ ఒకటని మెక్రాన్ వ్యాఖ్యానించారు. రఫేల్ యుద్ధ విమానాల నుంచి జలాంతర్గాముల వరకు రక్షణరంగంలో సహకారాన్ని రెండు దేశాలూ విస్తరించుకుంటున్నాయని చెప్పారు. ఉగ్రవాదంపై పోరులోనూ సహకారాన్ని కొనసాగిస్తామన్నారు. కర్ణాటకలోని వేమగల్‌లో ఎయిర్‌బస్ హెచ్125 హెలికాప్టర్ల అసెంబ్లింగ్ యూనిట్‌ను ఇద్దరూ కలిసి వర్చువల్‌గా ప్రారంభించారు. 'భారత్-ఫ్రాన్స్ నవ కల్పన ఏడాది'ని కూడా ప్రారంభించారు.

26/11 మృతులకు నివాళి.. సముద్ర తీరాన వ్యాహ్యాళి

ద్వైపాక్షిక చర్చలకు ముందు మెక్రాన్, ఆయన సతీమణి బ్రిజిట్ తాజ్ హోటల్ వద్దకు వెళ్లి 26/11 ముంబయి పేలుళ్ల మృతులకు నివాళులర్పించారు. అక్కడి నుంచి మెరైన్ డ్రైవ్‌వద్దకు చేరుకుని ముమ్మరంగా జాగింగ్ చేశారు. నేవీ బ్లూ టీ షర్ట్, నల్లని షార్ట్స్‌తో వచ్చి తమతో కలిసిపోయిన వారిద్దరిని చూసి అక్కడివారు ఆశ్చర్యపోయారు. వీడియోలు తీసి సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. రెండు దేశాల భద్రత బలగాలు కాస్త దూరంలో అనుసరిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకున్నాయి. మెక్రాన్ ముంబయికి రావడం ఇదే తొలిసారి. ఫ్రాన్స్ అధినేతకు 'ఎక్స్' వేదికగా కూడా మోదీ స్వాగతం పలికారు. ఒకరినొకరు స్నేహితులుగా సంబోధించుకున్నారు. దిల్లీలో జరుగుతున్న ఏఐ అంతర్జాతీయ సదస్సులో మెక్రాన్ పాల్గొంటారు.

ముంబయిలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మ్యాన్యుయేల్ మెక్రాన్‌తో భేటీ సందర్భంగా బాలీవుడ్ నటులు మనోజ్ బాజ్‌పాయ్, రీచా పద్దా, అనిల్ కపూర్ తదితరులు



ముంబయిలో జాగింగ్ చేస్తున్న ఇమ్మ్యాన్యుయేల్ మెక్రాన్

ముంబయిలోని లోక్‌భవన్‌లో ద్వైపాక్షిక చర్చల సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్‌ను అప్యాయంగా ఆలింగనం చేసుకుంటున్న ప్రధాని మోదీ

కర్ణాటకలో హెలికాప్టర్ అసెంబ్లింగ్ యూనిట్

ఈనాడు, బెంగళూరు: కర్ణాటకలోని కోలారు జిల్లా వేమగల్‌లో భారత తొలి ప్రైవేటురంగ హెలికాప్టర్ అసెంబ్లింగ్ యూనిట్ 'ఫైనల్ అసెంబ్లీ లైన్ (ఎఫ్‌ఏఎల్)'ను మంగళవారం ప్రధాని నరేంద్ర మోదీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మ్యాన్యుయేల్ మెక్రాన్‌తో కలిసి ముంబయి నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. వేమగల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌నాయుడు, ఫ్రాన్స్ రక్షణ మంత్రి కేథరిన్ వోట్రిన్, కర్ణాటక భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఎం.బి.పాటిల్, ఎయిర్‌బస్ హెలికాప్టర్స్ సీఈవో బ్రూనో ఈవెన్ పాల్గొన్నారు. ఎఫ్‌ఏఎల్ నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ , రూ 1,000 కోట్లతో ఏర్పాటవుతున్న ఈ కేంద్రంతో వేల మందికి ఉపాధి దొరుకుతుందన్నారు, భారత్‌లో తయారీ, ఆత్మనిర్భర్ భారత్‌లు దేశ ఆర్థిక విధానానికి మూల స్తంభాలుగా మారాయన్నారు. ప్రోత్సాహకాలు, పెట్టుబడుల్లో సరళీకరణ విధానాలు అమలు చేయటంతో రక్షణ రంగంలో దశాబ్దకాలంగా ప్రైవేటు భాగస్వామ్యం పెరిగిందన్నారు. భారతీయ ఎంఎస్ఎంఈలు విదేశాలకు అవసరమైన రక్షణ పరికరాలు తయారు చేస్తున్నాయని వివరించారు.

2027 నాటికి తొలి హెలికాప్టర్: ఎఫ్‌ఏఎల్ కేంద్రంలో తొలి ఉత్పత్తిని 2027 నాటికి సిద్ధం చేయాలన్నది లక్ష్యం. ఇందులో హెచ్125 హెలికాప్టర్‌కు సంబంధించిన విడిభాగాల అమరిక, నిర్వహణ, మరమ్మతు పనులు చేస్తారు. టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్, ఫ్రాన్స్‌కు చెందిన ఎయిర్‌బస్ సంయుక్తంగా ఈ కేంద్రం నుంచి హెలికాప్టర్లు ఉత్పత్తి చేస్తాయి. ఆరు సీట్లతో 630 కి.మీ.ల వేగం కలిగిన ఈ హెలికాప్టర్.. అంబులెన్స్ సేవలకు ఉపయోగపడుతుంది.

ఎఫ్‌ఏఎల్ కేంద్రం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో కేథరిన్ వోట్రిన్, రాజ్‌నాథ్‌సింగ్, రామ్మోహన్‌నాయుడు తదితరులు

ఐఏఫ్‌ఆర్ సన్నాహక విన్యాసాల్లో యుద్ధనౌకల సందడి ● విశాఖ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

తీరంలో యుద్ధ నౌకల జాతర

(మొదటి పేజీ తరువాయి)

వివిధ దేశాల నేవీ చీఫ్‌లకు దేశ రక్షణ దళాల సుప్రీం కమాండర్ హోదాలో రాష్ట్రపతి విందు ఇవ్వడం ఆనవాయితీ. ఈ విందుతో ఐఏఫ్‌ఆర్ లాంఛనంగా ప్రారంభమైనట్లు భావిస్తారు. ఈ కార్యక్రమానికి గవర్నర్ అబ్దుల్ నజీర్, ఏపీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకుర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఆయన సతీమణి అన్నా లెజినోవా, విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, విశాఖ పోర్టు డిప్యూటీ ఛైర్మన్ రోషిణి ఆపరంజి, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చీఫ్ నేవల్ అధికారులు, ఫ్లీట్ కమాండర్లు, డీజీసీజీ, సీజీసీ(ఈఎస్), ఇతర కమాండర్లతో రాష్ట్రపతి గ్రూప్ ఫొటో దిగారు. అంతకుముందు దిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖ ఐఎన్ఎస్ డేగకు చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు స్వాగతం పలికారు.

విందు అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కుమార్ త్రిపాఠి, గవర్నర్ అబ్దుల్ నజీర్, తూర్పు నౌకాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ సంజయ్‌భల్లా, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ వివిధ దేశాల నౌకాదళ అధికారులు, కమాండోలు

తుది సన్నాహకాలు పూర్తి

ఐఏఫ్‌ఆర్‌లో భాగంగా బుధవారం ఐఎన్ఎస్-సుమేధ నౌకపై రాష్ట్రపతి ప్రయాణిస్తారు. ఆరు వరుసల్లో నిలిపిన 71 యుద్ధనౌకల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తారు. ఈ నేపథ్యంలో మంగళవారం నౌకా దళం నిర్వహించిన తుది సన్నాహక విన్యాసాలను నేవీ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. విక్రాంత్‌పైకి మిగ్-29 జెట్ విమానాలు చేసిన ల్యాండింగ్, టేకాఫ్ విన్యాసాలు సందర్శకులను మైమరిపించాయి. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ.. తదితర దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు, భారత నేవీకి చెందిన 45 నౌకలు, కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ, పరిశోధన నౌకలు 7 ఫ్లీట్ రివ్యూలో పాల్గొననున్నాయి.

విశాఖకు చేరుకున్న సీఎం

బుధవారం జరిగే ఫ్లీట్ రివ్యూలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు మంగళవారం రాత్రి విశాఖ చేరుకున్నారు. ఎంపీ శ్రీభరత్, జిల్లా ఉన్నతాధికారులు, నేవీ అధికారులు స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం నేరుగా పోర్టు గెస్ట్‌హౌస్‌కు వెళ్లారు.

ఐఎన్ఎస్ కృష్ణ జలప్రవేశం

విశాఖపట్నం (సింధియా), న్యూస్‌టుడే: తొలి స్వదేశీ కేడెట్ శిక్షణ నౌక (సీటీఎస్) ఐఎన్ఎస్ కృష్ణ జలప్రవేశం చేసినట్లు నేవీ వర్గాలు మంగళవారం తెలిపాయి. చెన్నైలోని కట్టుపల్లి వద్ద లార్సన్ అండ్ టుబ్రో యార్డులో ఈ కార్యక్రమం జరిగినట్లు వెల్లడించాయి. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సతీమణి అనుపమా చౌహాన్ చేతుల మీదుగా నౌకను జలప్రవేశం చేయించారు. ఈ నౌకను ఏడాది చివరలో నేవీకి అప్పగించనున్నారు

ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

తీర్పును సమర్థించింది. జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎన్‌కే సింగ్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. 2006 నుంచి 2009 వరకు ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలు, వాణిజ్య శాఖ కార్యదర్శిగా ఉన్న సమయంలో శ్రీలక్ష్మి ఓబుళాపురం మైనింగ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థకు ఇనుప గనుల లీజులకు సంబంధించి జీవో 151, 152లు జారీ చేశారు. వాటిలో ఆ గనులను కేవలం 'క్యాప్టివ్ మైనింగ్' కోసమే ఉపయోగించాలన్న షరతును తొలగించి ఓఎంసీ అక్రమాలకు సహకరించి, ప్రభుత్వాన్ని మోసం చేశారని సీబీఐ ఆమెపై కేసు నమోదు చేసింది. సీబీఐ తొలి చార్జిషీట్‌లో తన పేరు లేకున్నా, అనుబంధ చార్జిషీట్‌లో నిందితురాలిగా చేర్చారని, తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టేయాలని శ్రీలక్ష్మి హైదరాబాద్‌లోని సీబీఐ ప్రత్యేక కోర్టులో పిటిషన్ వేశారు. సీబీఐ కోర్టు ఆమె డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరు 17న కొట్టేసింది. ఆ ఉత్తర్వులను శ్రీలక్ష్మి తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు. 2022 నవంబరు 8న హైకోర్టు ఏకసభ్య ధర్మాసనం ఆమెకు అనుకూలంగా తీర్పిచ్చింది. హైకోర్టు తమ వాదనలు వినకుండా ఏకపక్షంగా శ్రీలక్ష్మికి అనుకూలంగా తీర్పిచ్చిందని 2023లో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన సుప్రీంకోర్టు హైకోర్టు తీర్పును కొట్టేసింది. ఆ కేసును మళ్లీ మొదటి నుంచి విచారించి మెరిట్స్ ప్రాతిపదికన మూడు నెలల్లోగా నిర్ణయం వెలువరించాలని 2025 మే 2న ఉత్తర్వులిచ్చింది. దీంతో తెలంగాణ హైకోర్టు మరోసారి ఈ కేసును విచారించింది. శ్రీలక్ష్మికి సీబీఐ కేసు నుంచి విముక్తి కల్పించడానికి నిరాకరించింది. 'తనపై వచ్చిన ఆరోపణలపై పిటిషనర్ వాదనలను ట్రయల్ కోర్టులోనే చెప్పుకోవాలి. ఏవైనా తీవ్రమైన తప్పులు, అన్యాయం జరిగే పరిస్థితులు ఉంటే తప్ప ఇందులో జోక్యం చేసుకోలేం' అని తీర్పు చెప్పింది. దాన్ని సవాల్ చేస్తూ గత ఏడాది ఆగస్టు 12న శ్రీలక్ష్మి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. అదే నెల 28న దానిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎం సుందరేష్ నేతృత్వంలోని ధర్మాసనం హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తూ, ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్ మంగళవారం మరోసారి ధర్మాసనం ముందుకు వచ్చింది.

అధికార దుర్వినియోగానికి పాల్పడలేదు: శ్రీలక్ష్మి న్యాయవాది

శ్రీలక్ష్మి తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ దవే వాదనలు వినిపిస్తూ విధి నిర్వహణలో ఆమె ఎక్కడా అధికార దుర్వినియోగానికి పాల్పడలేదన్నారు. 'ఈ కేసులో పిటిషనర్ కంటే ముందు కార్యదర్శి, అప్పటి మంత్రి నిర్దోషులుగా విడుదలయ్యారు. ఎంఎండీఆర్ చట్టం ప్రకారం గనుల లీజుల కేటాయింపునకు క్షేత్ర స్థాయిలో వివరాలను కేంద్రానికి పంపడం వరకే రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. తర్వాత గనుల కేటాయింపు కేంద్ర ఇష్టం. మేం అదే చేశాం. ఇందులో గనుల కేటాయింపులో పిటిషనర్ కొందరు వ్యక్తుల నుంచి రూ.కోట్లు డిమాండ్ చేశారని మాత్రమే సీబీఐ పేర్కొంది. అర్థికంగా ప్రయోజనం పొందినట్లు ఎక్కడా ఆధారాలు చూపలేకపోయింది. పిటిషనర్ ఆ పదవిలో ఉన్నప్పుడు ఆమె మరిది రాకేష్‌బాబు ఆదాయానికి మించి భారీగా ఆస్తులు కూడగట్టినట్లు తేలిందని సీబీఐ చార్జిషీట్‌లో చెప్పింది. కానీ ఎలాంటి డబ్బూ రికవరీ చేయలేదు. జీవోలో క్యాప్టివ్ మైనింగ్ అన్న పదాన్ని ఉద్దేశపూర్వకంగా తొలగించారని ఆరోపిస్తున్నారు. ఆ షరతును కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకించింది కాబట్టే పిటిషనర్ తొలగించారు. పిటిషనర్‌కు ఆర్థిక ప్రయోజనాలు కలగనప్పుడు అవినీతి నిరోధక చట్టం కింద ఆమెను ప్రాసిక్యూట్ చేయరాదు. అనుచిత ప్రయోజనాలు పొందడం అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ 7 కింద నేరం కాదు. డబ్బు డిమాండ్ చేసి తీసుకుంటేనే నేరం' అని పేర్కొన్నారు

శ్రీలక్ష్మి డబ్బులు డిమాండ్ చేశారు: సీబీఐ

ఆ వాదనలను సీబీఐ తరపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ డి.పి.సింగ్ వ్యతిరేకించారు. శ్రీలక్ష్మి తన పదవిని అడ్డుపెట్టుకొని ఒక కంపెనీకి ప్రయోజనం కల్పించారన్నారు. ఆమె డబ్బు డిమాండ్ చేసినట్లు సాక్షులు వాంగ్మూలం ఇచ్చారన్నారు. వాటిపై విచారణ జరగాలని కోరారు. జస్టిస్ ఎన్‌కే సింగ్ జోక్యం చేసుకుంటూ 'డిమాండ్ అన్నది డబ్బుగానే కాదు మరేదైనా ఆస్తి రూపంలో కూడా ఉండొచ్చు' అని వ్యాఖ్యానించారు. దాన్ని సీబీఐ న్యాయవాది సమర్థించారు. ఆమె మరిది బారీగా ఆస్తులు కూడగట్టారన్నారు. ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత శ్రీలక్ష్మి పిటిషన్‌ను కొట్టేస్తున్నట్లు జస్టిస్ ఎంఎం సుందరేష్ ఉత్తర్వులు జారీచేశారు. దీంతో ఓబుళాపురం కేసులో శ్రీలక్ష్మి విచారణను ఎదుర్కోవడం తప్పనిసరి కానుంది

అనాడు పొరపాటున స్టే ఇచ్చాం

ఈ పిటిషన్‌పై గత ఏడాది తొలిసారి విచారించినప్పుడు తాను దీన్ని మరో కేసుగా పొరబడి స్టే ఇచ్చానని, దానివల్ల మీకు కొంతకాలం ఉపశమనం లభించిందని జస్టిస్ సుందరేష్ శ్రీలక్ష్మి న్యాయవాదిని ఉద్దేశించి నవ్వుతూ అన్నారు

రాంబిల్లిలో మెగా ఔషధ కంపెనీ

● రూ. 2,300 కోట్ల పెట్టుబడి ● 1750 మందికి ఉద్యోగ అవకాశాలు ● 28న మంత్రి లోకేశ్ శంకుస్థాపన

రాంబిల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలంలో మెగా ఔషధ తయారీ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు సాగుతున్నాయి. జాతీయ స్థాయిలో గుర్తింపు ఉన్న బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్ పరిశ్రమ ఏర్పాటు చేసేయకు ప్రత్యేక ఆర్థిక మండలిలో(సెజ్) రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలు ప్రభుత్వం కేటాయించింది. ఎకరా రూ. 40 లక్షలకు కేటాయిస్తూ నూతన పారిశ్రామిక అభివృద్ధి విధానంలో పలు రాయితీలు కల్పించేయకు నిర్ణయించింది. రూ.2,300 కోట్ల పెట్టుబడితో నిర్మించే ఈ పరిశ్రమకు రాంబిల్లి మండలం జెడ్.వింతువ రెవెన్యూ పరిధి సీతపాలెం వద్ద భూములు కేటాయించారు. ఈ పరిశ్రమను మూడు దశల్లో పూర్తి చేయనున్నారు. మొదటి దశ జులై 2027, రెండో విడత ఏప్రిల్ 2030కి, మూడో విడత అక్టోబరు 2031కి పూర్తి చేసేందుకు ప్రభుత్వంతో ఈ పరిశ్రమ ఒప్పందం చేసుకుంది. ప్రత్యక్షంగా 1,750 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు. ఏపీఐవీసీ అధికారులు సుమారు రూ. 10 కోట్లతో 1.4 కిమీటర్ల మేర వందడుగుల వెడల్పుతో రోడ్డు నిర్మిస్తున్నారు. ఇవే నిధులతో 2,700 కేఎల్‌డీ నీటి సరఫరాకు పైప్‌లైన్ నిర్మించనున్నారు. పరిశ్రమ నిర్మాణానికి అన్ని అనుమతులు రావడంతో ఈనెల 28న మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా శంకుస్థాపనకు పరిశ్రమ యాజమాన్యం నిర్ణయించింది.

బ్లూ జెట్ ఔషధ పరిశ్రమకు నిర్మిస్తున్న రహదారి

జేఈఈ మెయిన్ ఫలితాల్లో 'ఆకాష్' విద్యార్థుల ప్రతిభ

ఈనాడు, హైదరాబాద్: జేఈఈ మెయిన్-2026 ఫలితాల్లో 'ఆకాష్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్(ఏఈఎస్ఎల్)' విద్యార్థులు ప్రతిభకనబర్చారు. ఆరుగురు విద్యార్థులు 99.9 పర్సంటైల్ కంటే ఎక్కువ స్కోర్ సాధించి సత్తా చాటారు. ఈ విద్యాసంస్థకు చెందిన జయంత్ శేఖర్ 99.996 పర్సంటైల్ సాధించి టాపర్‌గా నిలిచాడు. హంజాల అబేదిన్ 99.992, అలమూరి చైతన్య 99.97, హరీశ్ ఆదిత్య ఎండీ 99.92, బి.అభిజీత్‌రెడ్డి 99.91, లోకేశ్ ఉదుముల 99.91 పర్సంటైల్‌తో ప్రతిభచాటారు. 24 మంది విద్యార్థులు 99.5 పర్సంటైల్ పైగా.. 43 మంది విద్యార్థులు 99 పర్సంటైల్ కంటే ఎక్కువ స్కోర్‌తో సత్తాచాటారని ఏఈఎస్ఎల్ చీఫ్ అకడమిక్, బిజినెస్ హెడ్ దీరజ్ కుమార్ మిశ్రా హర్షం వ్యక్తంచేశారు

శ్రీసిటీలో క్యారియర్ ఏసీ యూనిట్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ ప్రభుత్వం అనుసరిస్తున్న సులభతర వ్యాపారం, వేగవంతమైన అమలుకు అనుగుణంగా శ్రీసిటీ ఇప్పుడు ఎయిర్ కండిషనింగ్, ఆటోమొబైల్ రంగంలో ప్రధానకేంద్రంగా ఎదుగుతోందన్నారు. ఎండీ సుందరేశన్ నారాయణన్ మాట్లాడుతూ శ్రీసిటీలోని ప్రపంచస్థాయి మౌలికవసతులు, పెట్టుబడులకు అనువైన వాతావరణం ఉండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్‌ల ప్రోత్సాహంతో నూతన ప్లాంటు ఏర్పాటుచేస్తున్నామని పేర్కొన్నారు

విలేజ్ టు విరాట్

88 నియోజకవర్గాల్లో క్రికెట్ ఆటగాళ్ల ఎంపికకు కసరత్తు

వారికి కోచ్‌లతో ఉచిత శిక్షణ, వసతి సౌకర్యాలు

ఈనాడు, అమరావతి: మీరు క్రికెట్ బాగా ఆడతారా..? మీ ప్రతిభకు తగిన గుర్తింపు, వేదిక కోసం చూస్తున్నారా..? అయితే.. మీ కోసమే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) 'విలేజ్ టు విరాట్' ట్యాగ్‌తో 'రూరల్ టాలెంట్ సెర్చ్' ప్రోగ్రాంకు రూపకల్పన చేస్తోంది. రాష్ట్రంలోని మారుమూల పల్లెలకు చెందిన క్రీడాకారుల్లోని క్రికెట్ ప్రతిభను గుర్తించి, శిక్షణ ఇప్పించడం ద్వారా వారు రాష్ట్ర, జాతీయస్థాయిలో మెరిసేలా కసరత్తు ప్రారంభించింది. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా 88 నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇప్పటికే ఏసీఏ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ.. సాధ్యాసాధ్యాల్ని పరిశీలిస్తున్నాయి. ఏప్రిల్ 5న అధికారికంగా రూరల్ టాలెంట్ సెర్చ్ ప్రోగ్రాంను ప్రారంభించనున్నట్లు ఏసీఏ వర్గాలు చెబుతున్నాయి.

వీరు అర్హులు: ● యువతీ యువకులు ఎవరైనా ఇందులో పాల్గొనవచ్చు ● 19 ఏళ్ల లోపు వయోపరిమితి ఉన్నవారికి తొలి ప్రాధాన్యం ● ఆపై వయసుల వారిని నైపుణ్యం ఆధారంగా ఎంపిక చేస్తారు.

ఇది లక్ష్యం..: ● ప్రతి నియోజకవర్గం నుంచి కనీసం 20 నుంచి 50 మంది ఎంపిక ● ఇప్పటి వరకు అర్బన్ ప్రాంతాల నుంచే మెజారిటీ క్రీడాకారులు క్రికెట్ సెలక్షన్స్‌కు వస్తున్నారు ● గ్రామీణ ప్రాంతాల్లోని వారి ప్రతిభ వెలుగులోకి రావడం లేదు వారికి సరైన వేదిక కల్పించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు ● క్రికెట్‌ను కెరియర్‌గా ఎంచుకునేలా వారిని ప్రోత్సహిస్తారు ● దీనిపై తల్లిదండ్రులకు సైతం అవగాహన కల్పిస్తారు.

ఎంపిక ప్రక్రియ ఇలా..

■ ఏసీఏ సెలక్టర్లు, సిబ్బంది క్షేత్రస్థాయికి వెళతారు ■ రాష్ట్రంలోని మూడు జోన్లలో ఏకకాలంలో ఎంపికలు చేపడతారు ■ ప్రతి నియోజకవర్గంలో రెండు, మూడు చోట్ల ఎంపికలు ఉంటాయి ■ ఆయాచోట్ల దీని గురించి విస్తృత ప్రచారం కల్పిస్తారు ■ బ్యాట్స్‌మెన్, బౌలర్స్, ఫాస్ట్ బౌలర్స్, ఆల్‌రౌండర్స్, వికెట్ కీపర్స్ ఇలా అన్ని విభాగాల ఆటగాళ్లను తీసుకుంటారు ■ ఎంపికైన వారి ప్రతిభ ఆధారంగా అకాడమీలు, ఫెసిలిటేటింగ్ సెంటర్లలో శిక్షణ ఇప్పిస్తారు ■ అవసరాన్ని బట్టి ఉచిత వసతి, రవాణా భత్యం కల్పిస్తాడు ■ వయోపరిమితి ఆధారంగా జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయి టోర్నమెంట్లు ఆడిస్తారు ■ నైపుణ్యం ఉన్న క్రికెటర్లు ఎక్కువ మంది ఉంటే ఆయా ప్రాంతాల్లో స్థానికంగా ఓ కోచ్‌ను నియమించి, ప్రాక్టీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తారు ■ వారికి క్రీడా పరికరాలు ఉచితంగా అందిస్తారు.

ఎదురింటోడే యముడయ్యాడు

- ఏడేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసి.. ఆపై నీటి డ్రమ్ములో ముంచి హత్య
- మృతదేహం ఉన్న గదిలోనే పడుకున్న నిందితుడు
- మదనపల్లెలో ఎదురింటి వ్యక్తి ఘాతుకం
- నిందితుణ్ని తమకు అప్పగించాలని స్థానికుల ఆందోళన

ఈనాడు- అన్నమయ్య, న్యూస్‌టుడే, మదనపల్లె (నేర వార్తలు, పట్టణం, గ్రామీణ): అన్నమయ్య జిల్లా మదనపల్లె పట్టణంలో ఘోరం జరిగింది. గంజాయికి అలవాటుపడిన ఒక దుర్మార్గుడు ఏడేళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి సీళ్ల డ్రమ్ములో ముంచి చంపేశాడు. రాత్రంతా మృతదేహాన్ని అందులోనే ఉంచి అదే గదిలో నిద్రపోయాడు. పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించడంతో పాటు పట్టణమంతా గాలించగా చివరకు ఎదురింటి వ్యక్తే బాలికను తీసుకెళ్లి హతమార్చాడని తేలింది. నిందితుడిని తమకు అప్పగించాలంటూ కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానికులు.. పట్టణంలో రెండు చోట్ల ఆందోళనకు దిగారు. వేలమంది రోడ్లపై బైఠాయించడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. స్థానికులు, బాధితులు తెలిపిన మేరకు.. మదనపల్లె పట్టణానికి చెందిన ఓ బాలిక (7) రెండో తరగతి చదువుతోంది. సోమవారం బడికి సెలవు కావడంతో ఇంటి దగ్గరే ఉంది. పనికి వెళ్లిన ఆమె తల్లి సాయంత్రం 4.30 గంటలకు ఇంటి వద్ద ఉన్న తన తండ్రికి ఫోన్ చేసి పాప గురించి అడగ్గా, చిన్నారి ఇంట్లో లేదని తెలిపారు. స్నేహితుల ఇళ్ల వద్ద ఆడుకోడానికి వెళ్లిందేమో అని మొదట భావించారు. ఎంతసేపటికీ రాకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే రంగంలోకి దిగి గాలింపు మొదలుపెట్టారు. స్థానికంగా వాట్సప్ గ్రూపుల్లో బాలిక ఆచూకీ తెలిస్తే చెప్పాలని పోస్టు చేశారు.

నిందితుడు కులవర్ధన్

నిందితుడిని తమకు అప్పగించాలని జాతీయ రహదారిపై బైఠాయించిన స్థానికులు

రాత్రే చూసి ఉంటే?

బాలిక ఎదురింట్లో ఉంటున్న కులవర్ధన్ (30)కు నేర చరిత్ర ఉందని తెలియడంతో రాత్రి 1.30 గంటలకు పోలీసులు అతడి ఇంట్లో గాలించడానికి వెళ్లారు. తలుపు కొట్టినా తీయకపోవడంతో కానిస్టేబుళ్లు కిటికీలోంచి చూశారు. కులవర్ధన్ పడుకుని కనిపించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాలిక చివరిసారిగా కుల వర్ధన్‌తోనే కనిపించిందని ఆమె తాత చెప్పడంతో మంగళవారం ఉదయం 7 గంటలకు మళ్లీ అతడి ఇంటికి వచ

రాత్రి 7 నుంచి

అజేయమేనా?

టీ20 ధమాకా ప్రపంచకప్ ఫిబ్రవరి 7 - మార్చి 8

నేడు నెదర్లాండ్స్‌తో భారత్ చివరి గ్రూప్ మ్యాచ్

అహ్మదాబాద్

హ్యాట్రిక్ విజయాలు.. గత మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారీ గెలుపు.. టోర్నీలో మరే జట్టుకూ సాధ్యం కాని విధంగా అత్యధిక నెట్ రన్‌రేట్.. ఇలా టీ20 ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా హవా మామూలుగా లేదు. ఫేవరెట్‌గా మొదలుపెట్టి.. హాట్ ఫేవరెట్‌గా మారిన సూర్యకుమార్ సేన.. అజేయంగా గ్రూప్ దశను ముగించే లక్ష్యంతో బుధవారం నెదర్లాండ్స్‌తో చివరి పోరుకు సిద్ధమైంది. మూడు మ్యాచ్‌లు ఆడి, ఒకటే నెగ్గి, నెట్‌రన్‌రేట్‌లోనూ వెనుకబడిన డచ్ జట్టు సూపర్-8 రేసులో నామమాత్రంగానే ఉంది. ఆ జట్టు టీమ్ ఇండియాకు ఏమాత్రం పోటీ ఇస్తుందో చూడాలి

అభిషేక్ అందుకుంటాడా?: సూపర్-8 చేరినా ఈ మ్యాచ్‌ను భారత్ తేలిగ్గా తీసుకునే అవకాశం లేదు. దక్షిణాఫ్రికాతో పోరు ముంగిట ఉత్తమ స్థితిలో ఉండేలా ఈ మ్యాచ్‌లో మనవిజయం సాధించాలని టీమ్‌ఇండియా చూస్తోంది. సఫారీలతో సూపర్-8 మ్యాచ్ జరిగే అహ్మదాబాద్‌లోనే ఈ మ్యాచ్ జరగనుండడంతో దీన్ని ప్రాక్టీసులా ఉపయోగించుకోవాలనుకుంటోంది. ప్రపంచకప్‌లో అంచనాలను అందుకోలేకపోతున్న అభిషేక్ శర్మ మీద అందరి దృష్టీ నిలిచి ఉంది. ఇప్పటిదాకా టోర్నీలో అతను ఖాతానే తెరవలేదు. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా నమీబియాతో మ్యాచ్ ఆడలేకపోయిన అభిషేక్ అమెరికా, పాకిస్థాన్‌లపై డకౌటయ్యాడు. మరి నెదర్లాండ్స్‌పై అయినా అభిషేక్ లయ అందుకుంటాడేమో చూడాలి. అతను క్రీజులో కుదురుకునే వరకు ఆచితూచి ఆడాలని అభిమానులు కోరుకుంటున్నారు. పాక్‌పై మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన ఇషాన్ కిషన్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. తిలక్ వర్మ నుంచి జట్టు ఇంకొంచెం వేగం కోరుకుంటోంది. సూర్యకుమార్, శివమ్ దూబె మంచి లయలోనే ఉన్నాడు. పాక్‌పై తొలి బంతికే ఔటై విమర్శలు ఎదుర్కొన్న హార్దిక్‌కు ఈ మ్యాచ్‌లో బ్యాటింగ్ చేసే అవకాశం వస్తుందా అన్నది చూడాలి. టోర్నీలో బౌలర్లు నిలకడగా రాణిస్తుండడం భారత్‌కు సంతోషాన్నిచ్చే విషయం. కొత్త బంతితో ఆదరగొడుతున్న బుమ్రాకు హార్దిక్ పాండ్య చక్కటి సహకారం అందిస్తుండగా.., స్పిన్నర్లు అక్షర్ పటేల్, వరుణ్ చక్రవర్తి కూడా నిలకడగా రాణిస్తున్నారు. గత మ్యాచ్‌కు అర్ష్‌దీప్

తుది జట్లు (అంచనా)

భారత్: అభిషేక్, ఇషాన్, తిలక్, సూర్యకుమార్ (కప్తెన్), హార్దిక్, దూబె, రింకు, అక్షర్, కుల్‌దీప్, బుమ్రా, వరుణ్

నెదర్లాండ్స్: ఒడౌడ్, లెవిట్, డెలీడ్, ఆకర్‌మ్యాన్, ఎడ్వర్డ్స్ (కప్తెన్), క్యాషే, పాండర్‌మెర్వ్, వాన్‌బీక్, ఆర్యన్ దత్, మీకెరన్, క్రైగ్ క్లీన్

స్థానంలో తుది జట్టులో ఆడిన కుల్‌దీప్ కూడా ఆకట్టుకున్నాడు. ఇదే కూర్పును నెదర్లాండ్స్ పైనా కొనసాగించే అవకాశముంది.

హోమ్‌మేడ్ కాదు: నెదర్లాండ్స్ చిన్న జట్టే కానీ.. పసికూన అనలేం. టోర్నీ తొలి మ్యాచ్‌లో ఆ జట్టు పాకిస్థాన్‌కు ముచ్చెమటలు పట్టించింది. త్రుటిలో ఓడింది. ఆ జట్టు ఆల్‌రౌండర్లకు నెలవు. బాస్ డెలీడ్, ఆకర్‌మ్యాన్, మైకేల్ లెవిట్, జాక్ క్యాషే బ్యాటుతోనే కాక బంతితోనూ రాణించగలరు. కప్తెన్ స్కాట్ ఎడ్వర్డ్స్, ఒడౌడ్ లాంటి ప్రతిభావంతులైన బ్యాటర్లు అందుబాటులో ఉన్నారు. మీకెరన్, ఫ్రెడ్ క్లాసెన్, క్రైల్ క్లీన్, ఆర్యన్ దత్, వాండర్‌మెర్వ్‌లతో బౌలింగూ బాగుంది. భారత్‌పై గెలిచేంత సత్తా లేకపోయినా పోటీ ఇవ్వగల ప్రతిభ ఆ జట్టు సొంతం

నెదర్లాండ్స్‌తో భారత్ ఇప్పటిదాకా ఒకే ఒక్క టీ20 మ్యాచ్ ఆడింది. 2022 టీ20 ప్రపంచకప్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో 56 పరుగుల తేడాతో నెగ్గింది.

సూపర్-8లో భారత్ ఇలా

డిఫెండింగ్ ఛాంపియన్ భారత్.. సూపర్ 8లో దక్షిణాఫ్రికా, జింబాబ్వే, వెస్టిండీస్‌లతో పాటు గ్రూప్-1లో ఉంది. ఈ నెల 22న అహ్మదాబాద్‌లో దక్షిణాఫ్రికా మ్యాచ్‌తో టీమ్‌ఇండియా సూపర్ 8 పోరు మొదలవుతుంది. ఆ తర్వాత చెన్నైలో 26న జింబాబ్వేను ఢీకొంటుంది. చివరగా మార్చి 1న కోల్‌కతాలో వెస్టిండీస్‌తో తలపడుతుంది.

చాంపియన్

దక్షిణాఫ్రికా × యూఎస్ఏ
వేదిక: దిల్లీ, ఉ॥ 11.00

పాకిస్థాన్ × నమీబియా
వేదిక: కొలంబో, మ॥ 3.00

ఆస్ట్రేలియా ఔట్

పల్లెకెలె

మాజీ ఛాంపియన్ ఆస్ట్రేలియాకు షాక్. మంగళవారం జింబాబ్వే, ఐర్లాండ్ మధ్య గ్రూప్-బి మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో కంగారూ జట్టు టీ20 ప్రపంచకప్ నుంచి నిష్క్రమించింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు ఓడిన ఆసీస్.. జింబాబ్వే మిగిలిన తన రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిపోతేనే సూపర్-8 రేసులో ఉండేది. కానీ వర్షం ఆ జట్టు ఆశలపై నీళ్లు చల్లింది. వాన కారణంగా ఐర్లాండ్, జింబాబ్వే పోరులో ఒక్క బంతీ పడలేదు. దీంతో రెండు జట్లకు చెరో పాయింట్ ఇచ్చారు. ఫలితంగా అయిదు పాయింట్లతో జింబాబ్వే సూపర్-8కు దూసుకొచ్చింది. జింబాబ్వే తన తొలి రెండు మ్యాచ్‌ల్లో ఒమన్, ఆస్ట్రేలియాపై గెలిచింది. ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ నెగ్గిన శ్రీలంక ఆరు పాయింట్లతో ఇప్పటికే ముందంజ వేసింది. ఈ గ్రూప్ నుంచి వేరే ఏ జట్టూ నాలుగు పాయింట్లు దాటే అవకాశం లేదు. అన్ని మ్యాచ్‌లూ ఆడిన ఐర్లాండ్ కేవలం మూడు పాయింట్లు సాధించింది. తన ఆఖరి మ్యాచ్‌లో ఒమన్‌పై గెలిచినా.. ఆస్ట్రేలియా నాలుగు పాయింట్లతో లీగ్ దశను ముగిస్తుంది. గురువారం జింబాబ్వే, శ్రీలంక మధ్య మ్యాచ్ విజేత గ్రూప్ టాపర్ అవుతుంది.

ఐర్లాండ్‌ మ్యాచ్ రద్దుతో సూపర్-8లో జింబాబ్వే

కంగారు పడింది..

ఈనాడు క్రీడావిభాగం

ఎన్నోసార్లు ఐసీసీ టోర్నీలు గెలిచిన ఆస్ట్రేలియా, ప్రపంచకప్ అనగానే టాప్ ఫామ్‌ను అందుకునే జట్టు టీ20 ప్రపంచకప్ నుంచి ఇంత త్వరగా నిష్క్రమించడం ఏమాత్రం ఊహించనిదే. శ్రీలంక, జింబాబ్వే చేతిలో ఓడిన ఆ జట్టు గ్రూప్ దశ దాటలేకపోయింది. గాయాల నుంచి టీమ్ సెలక్షన్ వరకు ఆసీస్ పరాభవానికి కారణాలెన్నో. అనుభవజ్ఞులైన పేసర్లు హేజిల్‌వుడ్, కమిన్స్‌లు గాయాలతో దూరం కావడంతో అరంభానికి ముందే కంగారూల కప్పు వేట పట్టాలు తప్పింది. అదే సమయంలో బిగ్‌బాష్ లీగ్‌లో అదరగొట్టిన స్టీవ్ స్మిత్‌ను జట్టులోకి తీసుకోవాలన్న అనేక మంది మాజీల సూచనలను ఆసీస్ సెలక్టర్లు పెడచెవిన పెట్టారు. చివరి నిమిషంలో శ్రీలంకతో కీలక పోరుకు ముందు ఆతడ్ని.. హేజిల్‌వుడ్ స్థానంలో జట్టులోకి తీసుకున్నా, ఆడించలేదు. బ్యాటుతో ఇంగ్లిస్, మ్యాక్స్‌వెల్, స్టాయినిస్‌ల వైఫల్యం ఆ జట్టును దెబ్బతీసింది. గ్రీన్ కూడా తీవ్రంగా నిరాశపరిచాడు. అతడు మూడు మ్యాచ్‌ల్లో 24 పరుగులే చేశాడు. బంతితోనూ ఆసీస్ తేలిపోయింది. శ్రీలంకతో పోరులో కంగారూ బౌలర్లు కనీస ప్రభావం చూపలేకపోయారు. "మొదట స్టీవ్ స్మిత్‌ను ఎంపిక చేయకపోవడం పెద్ద తప్పిదం. అత్యుత్తమ బ్యాటర్ అయిన స్మిత్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడం అతడ్ని అవమానించడమే. ఇది చాలా రోజులు గుర్తుండిపోతుంది" అని ఆస్ట్రేలియా మాజీ బ్యాటర్ మార్క్ వా అభిప్రాయపడ్డాడు. ఆసీస్ క్రికెట్ చరిత్రలో హీన దశల్లో ఇదొకటి అనుకోవచ్చు. 2021 టీ20 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన తర్వాత.. ఆసీస్ సెమీస్ చేరలేకపోవడం ఇది వరుసగా మూడోసారి. 2022లో సూపర్ 12 దశలో, 2024లో సూపర్ 8 దశలో ఆ జట్టు నిష్క్రమించింది. 51 ఏళ్ల ఐసీసీ టోర్నమెంట్ చరిత్ర (1975 వన్డే ప్రపంచకప్ నుంచి)లో ఒక ఫార్మాట్ ప్రపంచకప్‌లో వరుసగా మూడు సార్లు సెమీస్‌లో అడుగుపెట్టలేకపోవడం ఆస్ట్రేలియాకు ఇదే మొదటిసారి. మొత్తంగా గత పది ఐసీసీ టోర్నమెంట్లలో కంగారూ జట్టు సెమీఫైనల్లోకి ప్రవేశించడంలో విఫలం కావడం ఇది ఆరోసారి. ఆ జట్టు ఓ ఐసీసీ ఈవెంట్లో సూపర్ 6/8/12 లేదా క్వార్టర్‌ఫైనల్ చేరలేకపోవడం ఇది రెండోసారి మాత్రమే. తొలిసారి 2009 టీ20 ప్రపంచకప్‌లో ఆ జట్టు గ్రూప్ దశలోనే నిష్క్రమించింది.

పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	నెరన్‌రేట్
శ్రీలంక	3	3	0	0	6	2.462
జింబాబ్వే	3	2	0	1	5	1.984
ఐర్లాండ్	4	1	2	1	3	0.150
ఆస్ట్రేలియా	3	1	2	0	2	0.414
ఒమన్	3	0	3	0	0	-4.546

పాక్ నిలుస్తుందా?

నేడు నమీబియాతో చావోరేవో పోరు

కొంపదీసి: టీ20 ప్రపంచకప్ నుంచి ఇప్పటికే ఆస్ట్రేలియా నిష్క్రమించింది. మరో పెద్ద జట్టు భవితవ్యం బుధవారం తేలిపోనుంది. గత మ్యాచ్‌లో భారత్ చేతిలో గట్టి దెబ్బ తిన్న పాకిస్థాన్ తన చివరి గ్రూప్ పోరులో నమీబియాను ఢీకొనబోతోంది. మూడు మ్యాచ్‌లోనూ ఓడి ఇప్పటికే సూపర్-8 రేసు నుంచి నిష్క్రమించిన నమీబియాకు.. ఈ మ్యాచ్ ఓడినా పోయేదేమీ లేదు. కాబట్టి ఆ జట్టు తెగించి ఆడేందుకు ఆస్కారముంది. 3 మ్యాచ్‌లు ఆడి రెండు నెగ్గి, భారత్ చేతిలో భారీ తేడాతో ఓడడంతో పాక్ నెట్ రన్‌రేట్ (-0.403)లో మెరుగుపడింది. నాలుగు మ్యాచ్‌లూ ఆడేసిన అమెరికా.. ప్రస్తుతం పాక్‌తో సమానంగా 4 పాయింట్లతో ఉంది. నెట్ రన్‌రేట్‌లో యుఎస్ఏ (0.788)నే మెరుగు. కాబట్టి నమీబియా చేతిలో పాక్ ఓడితే టోర్నీ నుంచి నిష్క్రమిస్తుంది. అమెరికాకే ముందంజ వేసే అవకాశాలుంటాయి. గ్రూప్‌లో ఉన్న మరో జట్టు నెదర్లాండ్స్ (3 మ్యాచ్‌ల్లో 2 పాయింట్లు, -1.352 నెట్‌రన్‌రేట్) తన చివరి మ్యాచ్‌లో భారత్‌ను భారీ తేడాతో ఓడిస్తే తప్ప సూపర్-8 చేరదు. నమీబియాపై పాక్ గెలిస్తే మాత్రం ఆ జట్టుదే గ్రూప్-ఎలో రెండో సూపర్-8 బెర్తు. అమెరికా, నెదర్లాండ్స్ నిష్క్రమిస్తాయి. మిగతా మూడు గ్రూపుల నుంచి సూపర్-8 బెర్తులు ఇప్పటికే ఖరారయ్యాయి. 'బి' నుంచి శ్రీలంక, జింబాబ్వే. 'సి' నుంచి వెస్టిండీస్, ఇంగ్లాండ్. 'డి' నుంచి దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ ముందంజ వేశాయి

కివీసూ ముందుకు

- సూపర్-8లో న్యూజిలాండ్
- కెనడాపై ఘనవిజయం

చెన్నై: టీ20 ప్రపంచకప్‌లో సమీకరణాలతో పని లేకుండా న్యూజిలాండ్ సూపర్-8కు దూసుకెళ్లింది. మంగళవారం గ్రూప్-డి పోరులో కివీస్ 8 వికెట్ల తేడాతో కెనడాను చిత్తు చేసింది. మొదట కెనడా 4 వికెట్లకు 173 పరుగులు చేసింది. 19 ఏళ్ల యువరాజ్ సమ్రా (110; 65 బంతుల్లో 11×4, 6×6) మెరుపు శతకం బాదాడు. కెప్తెన్ దిల్‌ప్రీత్ బజ్వా (36) రాణించాడు. గ్లెన్ ఫిలిప్స్ (76 నాటౌట్; 38 బంతుల్లో 4×4, 6×6), రచిన్ రవీంద్ర (59 నాటౌట్; 39 బంతుల్లో 4×4, 3×6) సత్తా చాటడంతో కివీస్ 15.1 ఓవర్లలో 2 వికెట్లే కోల్పోయి లక్ష్యాన్ని అందుకుంది. 4 మ్యాచ్‌ల్లో 6 పాయింట్లతో రెండో స్థానంలో నిలవడం ద్వారా కివీస్., సూపర్-8 చేరింది. మరోవైపు 2 పాయింట్లే ఖాతాలో ఉన్న అఫ్గానిస్థాన్‌కు ఆశలు ఆవిరయ్యాయి. ఆ జట్టు తర్వాతి మ్యాచ్‌లో కెనడాపై గెలిచినా., 4 పాయింట్లతో ముందుకెళ్లే అవకాశం ఉండదు. ఈ గ్రూప్ నుంచి దక్షిణాఫ్రికా ఆడిన మూడు మ్యాచ్‌లూ గెలిచి 6 పాయింట్లతో సూపర్-8 చేరిన తొలి జట్టుగా నిలవగా 2 పాయింట్లే సాధించిన యూఏఈ., ఖాతా తెరవని కెనడా ఇప్పటికే రేసు నుంచి నిష్క్రమించాయి.

ఫిలిప్స్, రచిన్ ధనాధన్: ఛేదన ఆరంభంలో న్యూజిలాండ్ ధాటిగా ఆడింది. అలెన్ (21) దూకుడుతో 2 ఓవర్లకే వికెట్ కోల్పోకుండా 29 పరుగులు చేసింది. కానీ ఓవర్ తేడాతో ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ (6), అలెన్ వికెట్లు పడిపోయాయి. ఈ స్థితిలో ఫిలిప్స్, రచిన్ రవీంద్ర నిలిచారు. ఈ జంట దూకుడుగా ఆడడంతో 10 ఓవర్లకు 106/2తో కివీస్ విజయం దిశగా దూసుకెళ్లింది. ఫిలిప్స్ 22 బంతుల్లోనే . రచిన్ 35 బంతుల్లో అర్ధసెంచరీలు పూర్తి చేసుకున్నారు. వీరిద్దరూ ఆదే దూకుడు ప్రదర్శించడంతో 29 బంతులు మిగిలుండగానే కివీస్ ఛేదన పూర్తయింది.

యువరాజ్ అదుర్స్: అంతకుముందు కెనడా ఇన్నింగ్స్‌లో యువరాజ్ సమ్రా ఆటే హైలైట్. ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన ఈ ఎడమ చేతివాటం బ్యాటర్.. సీషమ్ వేసిన ఆరో ఓవర్లో హ్యాట్రిక్ ఫోర్లతో పాటు ఓ సిక్స్ అందుకుని టాప్ గేర్‌కు వెళ్లాడు. పవర్‌ప్లే ఆఖరికి కెనడా 50/0తో మెరుగైన స్థితిలో నిలిచింది. 36 బంతుల్లో అర్ధసెంచరీ అందుకున్న యువరాజ్, మరో 22 బంతుల్లోనే టీ20ల్లో తొలి సెంచరీ అందుకున్నాడు. కానీ ఆఖర్లో కివీస్ బౌలర్లు పుంజుకుని ఆ జట్టును 180లోపే కట్టడి చేశారు.

సంక్షిప్త స్కోర్లు... కెనడా: 173/4 (యువరాజ్ సమ్రా 110, దిల్‌ప్రీత్ 36; హెన్రీ 1/28, డఫీ 1/25, జేమీసన్ 1/41, సీషమ్ 1/38) **న్యూజిలాండ్:** 15.1 ఓవర్లలో 176/2 (రచిన్ 59 నాటౌట్, ఫిలిప్స్ 76 నాటౌట్, అలెన్ 21)



ముగింపులో నేపాల్ మెరుపు

స్కాట్లాండ్‌పై 171 పరుగుల ఛేదన

వాంఖడే: పెద్ద జట్టు ఇంగ్లాండ్‌పై విజయానికి అత్యంత చేరువగా వెళ్లి, త్రుటిలో ఓడిన నేపాల్.. టీ20 ప్రపంచకప్‌ను ఆదిరే విజయంతో ముగించింది. గ్రూప్-సిలో తొలి మూడు మ్యాచ్‌లూ ఓడి సూపర్-8 రేసు నుంచి నిష్క్రమించిన ఆ జట్టు.. స్కాట్లాండ్‌తో మంగళవారం చివరి పోరులో 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. సూపర్ ఫామ్ కొనసాగిస్తూ దీపేంద్ర సింగ్ ఐరీ (50 నాటౌట్; 23 బంతుల్లో 4×4, 3×6) మెరుపు ఇన్నింగ్స్ ఆడడం.. కుశల్ బుర్తెల్ (43; 35 బంతుల్లో 1×4, 4×6), ఆసిఫ్ షేక్ (33; 27 బంతుల్లో 2×6), గుల్షన్ ఝా (24 నాటౌట్; 17 బంతుల్లో 1×4, 2×6) కూడా సత్తా చాటడంతో 171 పరుగుల లక్ష్యాన్ని నేపాల్ 19.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి ఛేదించింది. బుర్తెల్, ఆసిఫ్ తొలి వికెట్‌కు 74 పరుగులు జోడించి బలమైన పునాది వేసినప్పటికీ.. మైకేల్ లియాస్కు (3/30) విజృంభించడంతో 24 పరుగుల వ్యవధిలో 3 వికెట్లు కోల్పోయిన నేపాల్, 98/3తో ఇబ్బందుల్లో పడింది. ఈ స్థితిలో ఐరీ, ఝా చెలరేగి ఆడి జట్టును గెలిపించారు. మొదట స్కాట్లాండ్ 7 వికెట్లకు 170 పరుగులు చేసింది. ఓపెనర్ మైకేల్ జోన్స్ (71; 45 బంతుల్లో 8×4, 3×6) టాప్ స్కోరర్. మన్సీ (27), మెక్‌ములన్ (25)లతో జోన్స్ కీలక భాగస్వామ్యాలు నెలకొల్పడంతో స్కాట్లాండ్ ఒక దశలో 133/2తో నిలిచింది. కానీ సోంపాల్ కామి (3/25), నందన్ యాదవ్ (2/34)ల ధాటికి తడబడ్డ ఆ జట్టు.. అనుకున్న దాని కంటే తక్కువ స్కోరే చేయగలిగింది. 4 మ్యాచ్‌ల్లో స్కాట్లాండ్.. ఇటలీపై మాత్రమే నెగ్గింది. 2014లో తొలిసారి టీ20 ప్రపంచకప్ ఆడిన నేపాల్.. అప్పుడు అఫ్గానిస్థాన్, నెదర్లాండ్స్‌లను ఓడించింది. మళ్లీ 2024 టోర్నీకి అర్హత సాధించిన ఆ జట్టు.. అందులో ఖాతా తెరవలేకపోయింది. అయితే దక్షిణాఫ్రికా చేతిలో కేవలం ఒక్క పరుగు తేడాతో ఓడడం గమనార్హం. ప్రస్తుత టోర్నీలో ఇంగ్లాండ్ 185 పరుగుల ఛేదనలో గొప్పగా పోరాడిన నేపాల్, 4 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. భారత్‌లో స్థిరపడిన నేపాలీలు.. ఈ ప్రపంచకప్‌లో తమ జట్టు ఆడే ప్రతి మ్యాచ్‌కూ పెద్ద ఎత్తున తరలివచ్చారు. మంగళవారం 19 వేల మందికి పైగా అభిమానులు వాంఖడేను ముంచెత్తారు. నేపాల్ విజయంతో వారి సంబరాలు మిన్నంటాయి.

స్కాట్లాండ్: 170/7 (మైకేల్ జోన్స్ 71, మన్సీ 27, మెక్‌ములన్ 25; సోంపాల్ కామి 3/25, నందన్ యాదవ్ 2/34), **నేపాల్:** 19.2 ఓవర్లలో 171/3 (కుశల్ బుర్తెల్ 43, ఆసిఫ్ షేక్ 33, దీపేంద్ర సింగ్ ఐరీ 50 నాటౌట్, గుల్షన్ ఝా 24 నాటౌట్, లియాస్కు 3/30)

భారత్‌లో బిగ్ బాష్ లీగ్?

మెల్‌బోర్న్, చెన్నై: బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్) తర్వాతి సీజన్‌లో ప్రారంభ మ్యాచ్‌ను భారత్‌లో నిర్వహించేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) ప్రయత్నిస్తోంది. లాభదాయక మార్కెట్‌ను దృష్టిలో ఉంచుకుని., ఈ మ్యాచ్‌కు వేదికగా చెన్నైలోని చెపాక్ మైదానాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇద్దరు సీఏ అధికారులు., తమిళనాడు క్రికెట్ సంఘం (టీఎన్‌సీఏ) అధికారులతో చర్చలు జరిపినట్లు సమాచారం. కానీ టీసీసీఐ చెప్పే వరకు నిర్ణయం తీసుకోమని టీఎన్‌సీఏ అధికారి తెలిపారు.

సెమీస్‌లో ఇండియా-ఎ

బ్యాంకాక్: మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టీ20 క్రికెట్ టోర్నీలో ఇండియా-ఎ సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. తనూజ కన్వర్ (4/12), మిన్నుమణి (3/8), రాధ యాదవ్ (2/17) విజృంభించడంతో మంగళవారం ఇండియా-ఎ ఏడు వికెట్ల తేడాతో నేపాల్-ఎను చిత్తుచేసింది. మొదట నేపాల్ 18 ఓవర్లలో 78 పరుగులకే కుప్పకూలింది. ఇండియా-ఎ 7.5 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. దినేశ్ వృంద (39 నాటౌట్, 18 బంతుల్లో 8×4) మెరిసింది. మూడు మ్యాచ్‌ల్లో రెండు నెగ్గిన ఇండియా-ఎ 4 పాయింట్లతో పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. గ్రూపు-ఎ నుంచి పాకిస్థాన్-ఎకు రెండో సెమీస్ బెర్తు దక్కింది.

వచ్చాడో బేబీ యువరాజ్

ఈనాడు క్రీడావిభాగం

అతడి దేశంలో క్రికెట్‌కు అనుకూలమైన పరిస్థితుల్లేవ్., ఏడాదికి మూడు నెలలే ఆట. అలాంటి చోట నుంచి క్రికెట్లో ఎదిగి జాతీయ జట్టుకు ఆడడమే గొప్ప. అలాంటిది ప్రపంచకప్‌లో బరిలో దిగే అవకాశం వచ్చింది. తన ఆరాధ్య ఆటగాడు యువరాజ్ సింగ్ పుట్టిన గడ్డపై జరుగుతున్న ఈ కప్‌లో ఎప్పుడు ఆడతానా అని ఎదురు చూశాడు. ఒక నిఖార్సైన ఇన్నింగ్స్ పడితే తన జీవితం మలుపు తిరుగుతుందని భావించాడు. చివరికి అనుకున్నది సాధించాడు. న్యూజిలాండ్‌పై ఆ అవకాశాన్ని అందుకున్నాడు. మెరుపు సెంచరీతో అదరగొట్టి వార్తల్లోకి ఎక్కిన ఆ కుర్రాడే యువరాజ్ సింగ్ సమ్రా. ఈ 19 ఏళ్ల బ్యాటర్ ఒకే ఒక్క ఇన్నింగ్స్‌తో తనవైపు చూసేలా చేసుకున్నాడు. భారత మాజీ స్టార్ యువరాజ్ మాదిరి స్టాన్స్.. బ్యాటింగ్‌లో అదే స్వింగ్.. అతడి మాదిరే ఎడమ చేతి వాటం బ్యాటింగ్.. యువీ ఆటను తలపించే షాట్లు.. ఇవన్నీ కలగలిసిన ఈ కెనడా కుర్రాడు న్యూజిలాండ్‌పై అదిరే ఆటతో సెంచరీ బాది జోరా అనిపించాడు.

కెనడాలోనే పుట్టి పెరిగిన యువరాజ్ సమ్రా.. యువీ స్ఫూర్తితోనే క్రికెట్‌లోకి వచ్చాడు. ఇందుకు అతడి నాన్న బల్జీత్ సింగే కారణం. బల్జీత్ తనకు ఇష్టమైన యువరాజ్ పేరునే తన యుడికి పెట్టాడు. అతడిని క్రికెట్ వైపు మళ్లించాడు. స్థానికంగా ఏ మ్యాచ్‌లు జరిగినా.. బల్జీత్ తనతో పాటు తనయుడిని కూడా తీసుకెళ్లేవాడు. దీంతో యువరాజ్‌కు క్రికెట్‌పై ప్రేమ పెరిగింది. టొరంటో జిల్లా క్రికెట్ సంఘం తరపున అతడి ప్రయాణం మొదలైంది. ఆరంభం నుంచి అతడు దూకుడైన బ్యాటర్‌గా పేరు తెచ్చుకున్నాడు. గతేడాది కెనడా తరపున బహమాస్‌పై అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఈ మ్యాచ్‌లో 15 బంతుల్లోనే అర్ధసెంచరీతో అదరగొట్టాడు. ఇప్పుడు ప్రపంచకప్‌లో అదిరే ఇన్నింగ్స్ ఆడాడు.

యువరాజ్ 8 వన్డేల్లో ఒక శతకం సహా 172 పరుగులు.. 18 టీ20ల్లో ఒక సెంచరీ, 3 అర్ధసెంచరీలతో 459 పరుగులు సాధించాడు. "ఈ ఇన్నింగ్స్ నా జీవితాన్ని మారుస్తుందని అనుకుంటున్నా. నాన్న ప్రోత్సాహంతోనే క్రికెట్లోకి వచ్చా. ఆయనకు ఇష్టమైన యువరాజే నా ఆరాధ్య క్రికెటర్. ఇకపై క్రికెట్ జీవనోపాధిగా మారుతుందని అనుకుంటున్నా. కెనడా నుంచి వచ్చి పెద్ద వేదికపై ఇలాంటి ప్రదర్శన చేయడం ఓ కల. ఈ గడియ కోసమే చాలా రోజులుగా ఎదురు చూస్తున్నా. దాదాపు ఏడాది మొత్తం మైనస్ 25 డిగ్రీల చలి వాతావరణం ఉండే కెనడాలో మూడు నెలలు మాత్రమే క్రికెట్ ఆడే అవకాశం ఉంటుంది. ఆ మూడు నెలల్లో సాధన చేయాలి. మ్యాచ్‌లు ఆడాలి. మా మేనేజ్‌మెంట్ సహకారం వల్లే కెనడా ప్రపంచకప్‌నకు అర్హత సాధించగలిగింది. నేను వెలుగులోకి రాగలిగాను" అని యువరాజ్ చెప్పాడు.

- **టీ20 ప్రపంచకప్‌లో సెంచరీ చేసిన పిన్న వయస్కుడిగా యువరాజ్ (19 ఏళ్లు) ఘనత సాధించాడు. షెజాద్ (పాకిస్థాన్, 22 ఏళ్లు, 2014) రికార్డును అతడు బద్దలు కొట్టాడు.**

ఫైనల్‌కు చేరువలో జమ్ముకశ్మీర్

లక్ష్యం 126 ప్రస్తుతం 43/2

కల్యాణి: రంజీ ట్రోఫీలో జమ్ము కశ్మీర్ చరిత్రకు చేరువైంది. బ్యాటింగ్.. బౌలింగ్‌లో స్ఫూర్తిమంతమైన ప్రదర్శనతో సత్తాచాటుతున్న ఆ జట్టు రంజీ చరిత్రలో తొలిసారిగా ఫైనల్ దిశగా అడుగులేస్తోంది. బెంగాల్‌తో సెమీఫైనల్లో 126 పరుగుల లక్ష్యంతో బరిలో దిగిన జమ్ముకశ్మీర్.. మూడో రోజు ఆట చివరికి 2 వికెట్లకు 43 పరుగులు సాధించింది. రెండ్రోజుల ఆట మిగిలివున్న ఈ మ్యాచ్‌లో జమ్ముకశ్మీర్.. విజయానికి 83 పరుగుల దూరంలో ఉంది. ఓవర్‌నైట్ స్కోరు 198/5తో మంగళవారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన జమ్ముకశ్మీర్.. 302 పరుగులకు ఆలౌటైంది. ఆకిబ్ నబీ (42), యుధ్‌వీర్‌సింగ్ (33) తొమ్మిదో వికెట్‌కు 64 పరుగులు జోడించి జట్టుకు గౌరవప్రదమైన స్కోరు అందించారు. పేసర్ మహ్మద్ షమి (8/90) కెరీర్ అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయడంతో బెంగాల్‌కు 26 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన బెంగాల్‌ను అకిబ్ నబీ (4/36), సునీల్‌కుమార్ (4/27), యుధ్‌వీర్‌సింగ్ (2/29) హడలెత్తించారు. ఆ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో 99 వరుసగులకే కుప్పకూలింది. షాబాజ్ అహ్మద్ (24) టాప్ స్కోరర్. శుభమ్ పుందిర్ (23 బ్యాటింగ్), వంశ్‌రాజ్ శర్మ (9 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు. బెంగాల్ తొలి ఇన్నింగ్స్‌లో 328 పరుగులకు ఆలౌటైంది

పట్టుబిగించిన కర్ణాటక: ఉత్తరాఖండ్‌తో రంజీ ట్రోఫీ సెమీఫైనల్‌పై కర్ణాటక పట్టుబిగించింది. ఓవర్‌నైట్ స్కోరు 639/6తో మంగళవారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన కర్ణాటక 736 పరుగులకు ఆలౌటైంది. రవిచంద్రన్ స్మరణ్ (135), విద్యాధర్ పాటిల్ (54) జట్టు స్కోరును 700 పరుగులు దాటించారు. ఆట ముగిసే సమయానికి ఉత

30 ఏళ్లొచ్చినా చంటిబిడ్డే.. పింఛనైనా ఇప్పించరూ

కనీసం నిల్చోలేని స్థితిలో ఉన్న కుమార్తెను ఎత్తుకొని ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌కు వెళ్తున్న ఈ తండ్రి పేరు మోగులూరి యేహోను. ఇబ్రహింపట్నం మండలం కేతనకొండకు చెందిన ఆయన కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఆతనికి 80 ఏళ్ల క్రితం కవలలు జన్మించారు. వయసు పెరిగే కొద్దీ అబ్బాయి ఆరోగ్య పరిస్థితి బాగా ఉండగా అమ్మాయి మాత్రం మానసిక వైకల్యంతో బాధపడుతోంది. నేటికీ చంటి బిడ్డలానే చూసుకోవాల్సిన పరిస్థితి. దీంతో దివ్యాంగుల పింఛను వచ్చేది. నాలుగేళ్ల క్రితం కుమారుడికి సచివాలయం ఉద్యోగం వచ్చిందనే కారణంతో కుమార్తె పింఛను నిలిపివేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుమారుడు పెళ్లి చేసుకుని వేరుగా ఉంటున్నాడని, ఎటువంటి ఆసరా లేక దివ్యాంగురాలైన కుమార్తెకు మందుల ఖర్చు కూడా భరించలేని స్థితిలో ఉన్నానని వాపోయారు. అధికారులు స్పందించి పింఛను ఇప్పించాలని ఇటీవల కలెక్టరేట్‌కు వెళ్లి వినతిపత్రం ఇచ్చారు. – ఈనాడు, అమరావతి

సినీ నటి ప్రత్యూష మృతి కేసులో.. సిద్ధార్థరెడ్డికి రెండేళ్ల జైలు శిక్ష ఖరారు

- హైకోర్టు ఆదేశాలను సమర్థిస్తూ సుప్రీంకోర్టు తీర్పు
- 4 వారాల్లో లొంగిపోవాలని ఆదేశం
- హత్య, అత్యాచారం అనుమానాలను తోసిపుచ్చిన సర్వోన్నత న్యాయస్థానం
- 2002 ఫిబ్రవరిలో ఘటన.. ఎట్టకేలకు కేసు కొలిక్కి

ఈనాడు, దిల్లీ: రెండు దశాబ్దాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన సినీ నటి ప్రత్యూష మృతి కేసులో నిందితుడిగా ఉన్న గుడిపల్లి సిద్ధార్థరెడ్డికి తెలంగాణ హైకోర్టు విధించిన రెండేళ్ల జైలు శిక్షను సుప్రీంకోర్టు ఖరారు చేసింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సిద్ధార్థరెడ్డి దాఖలు చేసిన అప్పీల్‌ను కొట్టేసింది. మిగిలిన కాల జైలుశిక్ష అనుభవించడానికి వీలుగా నాలుగు వారాల్లోపు లొంగిపోవాలని ఆదేశించింది. అదే సమయంలో అతని శిక్షను పెంచాలని కోరుతూ ప్రత్యూష తల్లి సరోజినీదేవి దాఖలుచేసిన అప్పీల్‌నూ సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. మంగళవారం జస్టిస్ రాజేష్‌బిందల్, జస్టిస్ మన్మోహన్‌లతోకూడిన ధర్మాసనం 60 పేజీల తీర్పు వెలువరించింది. 2002 ఫిబ్రవరి 23న జరిగిన ఈ సంఘటనపై ట్రయల్ నిర్వహించిన హైదరాబాద్ మెట్రోపాలిటన్ సెషన్స్ జడ్జి ఇందులో నిందితుడిగా ఉన్న సిద్ధార్థరెడ్డికి ఐపీసీ సెక్షన్ 306 (ఆత్మహత్యకు పురికొల్పడం), 309 (ఆత్మహత్యకు ప్రయత్నించడం) కింద ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ 2004 ఫిబ్రవరి 23న తీర్పు చెప్పారు. దాన్ని సవాల్ చేస్తూ సిద్ధార్థరెడ్డి హైకోర్టును ఆశ్రయించగా... జైలుశిక్షను రెండేళ్లకు తగ్గించి, జరిమానాను 50 వేలకు పెంచుతూ 2011 డిసెంబరు 28న తీర్పు వెలువరించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆటు నిందితుడు, ఆతడికి విధించిన శిక్షను పెంచాలంటూ ఇటు సరోజినీదేవి 2012లో సుప్రీంకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. గత ఏడాది నవంబరు 19న తీర్పు రిజర్వ్ చేసిన సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం దాన్ని వెలువరించింది. ప్రత్యూష పురుగుల మందు తాగడంవల్లే చనిపోయారు తప్పితే ఆమెది హత్య కాదని స్పష్టంచేసింది. "రికార్డుల్లో ఉన్న ఆధారాలను లోతుగా పరిశీలించినప్పుడు ఆమె ఆర్గానోఫాస్ఫేట్ విషం తాగడంవల్లే మరణించినట్లు స్పష్టమవుతోంది. ఆమెపై సిద్ధార్థరెడ్డి అత్యాచారానికి పాల్పడినట్లు నిరూపితంకాలేదు. పురుగుల మందు ప్రాణాంతకం అని తెలిసీ సిద్ధార్థరెడ్డి దాన్ని కొనుగోలుచేసి ఇద్దరూ కలిసి తాగేలా మృతురాలిని పురిగొల్పాడు. ఆతని దోషిత్వం పూర్తిగా నిరూపితమైంది" అని సుప్రీంకోర్టు తన తీర్పులో పేర్కొంది.

ఇదీ నేపథ్యం...

ప్రత్యూష, సిద్ధార్థరెడ్డి 1993లో హైదరాబాద్ ఎస్ఆర్ నగర్‌లోని ఓ కాలేజీలో ఇంటర్ చదువుతున్నప్పుడు ప్రేమలో పడ్డారు. ఇంటర్ పూర్తయిన తర్వాత సిద్ధార్థరెడ్డి ఇంజినీరింగ్‌కు వెళ్లగా, ప్రత్యూష సినిమాల్లోకి వెళ్లారు. ఇద్దరి వివాహానికి ప్రత్యూష తల్లి మొదట వ్యతిరేకించినా తర్వాత అంగీకరించారు. సిద్ధార్థరెడ్డి తల్లి మాత్రం ఆ అమ్మాయిని పెళ్లిచేసుకుంటే ఆత్మహత్య చేసుకుంటానని హెచ్చరించడం వారి వివాహానికి అడ్డంకిగా మారింది. ఆ విషయాన్ని సిద్ధార్థరెడ్డి 2002 ఫిబ్రవరి 23న ఫోన్‌ద్వారా ప్రత్యూషకు చెప్పాడు. సాయంత్రం 5 గంటల సమయంలో పంజాగుట్టలో బ్యూటీపార్లర్‌లో ఉన్న ప్రత్యూషను వెంటబెట్టుకొని కారులో బయటికి వెళ్లాడు. రాత్రి 7.30-8 గంటల మధ్యలో ఇద్దరూ ప్రాణాపాయస్థితిలో బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రికి వచ్చి చేరారు. ప్రత్యూష 24వ తేదీ కన్నుమూశారు. సిద్ధార్థరెడ్డి మరుసటి నెల మార్చి 9న డిశ్చార్జి అయ్యాడు. 'ఆమెను గొంతు నులిమి చంపేసినట్లు ప్రత్యూషకు తొలుత పోస్టుమార్టం చేసిన గాంధీ మెడికల్ కాలేజీ ఫోరెన్సిక్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ డా.బి.మునుస్వామి నివేదిక ఇచ్చారు. ఆ రోజు విధుల్లో డా.కృపాల్‌సింగ్ ఉన్నప్పటికీ.. ఎవరూ పిలవకపోయినా వచ్చి మునుస్వామి పోస్టుమార్టం నిర్వహించారు. ఉన్నతాధికారుల నుంచి ముందస్తు అనుమతి కూడా తీసుకోలేదు' అని న్యాయస్థానం పేర్కొంది. ఈ పోస్టుమార్టం నివేదికపై వివాదం రేగడంతో ఏపీ ప్రభుత్వం దానిపై ఉస్మానియా ఆసుపత్రి, సిద్ధార్థమెడికల్ కాలేజీ, మెటర్నిటీ ఆసుపత్రులకు చెందిన ముగ్గురు డాక్టర్ల బృందంతో పాటు, దిల్లీ ఎయిమ్స్‌లోని ఫోరెన్సిక్ మెడిసిన్ బృందంతో అధ్యయనం చేయించింది. రెండు బృందాలు అత్యాచారం, హత్య ఆరోపణలను తోసిపుచ్చాయి. చికిత్స సమయంలో ఆయిన గాయాలను అత్యాచార గాయాలుగా డా.మునుస్వామి ప్రకటించినట్లు తెలిపాయి. దీని ఆధారంగానే సీబీఐ దర్యాప్తు నిర్వహించింది. నిందితుడిపై సెక్షన్ 306, 309 కింద ఛార్జిషీట్ దాఖలు చేసింది

మునుస్వామి పోస్టుమార్టం నివేదికపై సుప్రీంకోర్టు ఆగ్రహం

ప్రత్యూషపై లైంగిక దాడి చేసి గొంతు నులిమి చంపేశారని డాక్టర్ మునుస్వామి తప్పు నివేదిక ఇచ్చారని సుప్రీంకోర్టు తన తాజా తీర్పులో తీవ్రంగా తప్పుబట్టింది. దాని ద్వారా ఆయన అనవసరంగా వివాదాన్ని రాజేశారని పేర్కొంది. అయన అభిప్రాయాల ఆధారంగా వచ్చిన మీడియా కథనాలు దర్యాప్తు సిబ్బందిపై తీవ్ర అనుమానాలను రేకెత్తించినట్లు అభిప్రాయపడింది. "ఒక తప్పు నివేదికను తొందరపడి ప్రమరిస్తే అది ప్రజాభిప్రాయాన్ని ఎలా తప్పుదోవ పట్టించగలదో, న్యాయ ప్రక్రియ గమనాన్ని ఎలా దారి మళ్లించగలదో చెప్పడానికి ఇదో ఉదాహరణ. ఒక వైద్యుడు తప్పుడు పోస్టుమార్టం నివేదికను ఇచ్చి, దాన్ని మీడియా ద్వారా ప్రచారం చేయడంవల్ల దర్యాప్తు సంస్థల నమ్మకాన్ని దెబ్బతీయడంతోపాటు.. పోలీసు, న్యాయ వ్యవస్థలపై ఉన్న విశ్వాసాన్ని సన్నగిల్లేలా చేస్తుంది. ఈ దుష్ప్రభావం కేవలం ఈ కేసుకే పరిమితంకాదు... వైద్యం, చట్టం, పరిపాలన వ్యవస్థలపై ఉన్న నమ్మకాన్ని.. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని దెబ్బతీస్తుంది. డాక్టర్ మునుస్వామి ప్రవర్తన కోర్టు ధిక్కరణ, వైద్య విలువల ఉల్లంఘన కిందికి వస్తుంది. అయన ఇప్పటికే చనిపోయినందున అయనపై తదుపరి చర్యలు చేపట్టడంలేదు" అని సుప్రీంకోర్టు పేర్కొంది

శ్రీవారి ఆలయం ఎదుట ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు కుటుంబం

శ్రీవారి సేవలో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.గోపాలకృష్ణారావు మంగళవారం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో కుటుంబ సభ్యులతో కలిసి ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి మూలమూర్తి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం, అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీకాళహస్తీశ్వరస్వామిని కూడా జస్టిస్ వి.గోపాలకృష్ణారావు దర్శించుకున్నారు.

పదవీ విరమణ వయసు పెంపుపై వివక్ష ఎందుకు?

వ్యవసాయశాఖ పరిధిలోని వర్సిటీల ప్రొఫెసర్ల పిటిషన్లపై ప్రభుత్వాన్ని ప్రశ్నించిన హైకోర్టు

ఈనాడు, అమరావతి: ఉన్నత విద్యాశాఖ పరిధిలోని విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న ప్రొఫెసర్ల పదవీ విరమణ వయసును 62 నుంచి 65 ఏళ్లకు పెంచి, వ్యవసాయశాఖ పరిధిలోని ఉద్యాన వర్సిటీ, శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ వర్సిటీ, ఏపీ ఫిషరీస్ విశ్వవిద్యాలయం, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తూ యూజీసీ స్కేల్ పొందుతున్న ప్రొఫెసర్ల విషయంలో వివక్ష ఎందుకు చూపుతున్నారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయమై స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని వ్యవసాయశాఖ ప్రత్యేక సీఎస్ బుడితి రాజశేఖర్‌ను ఆదేశిస్తూ తదుపరి విచారణను ఈ నెల 23కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ కిరణ్మయిల ధర్మాసనం ఈ మేరకు ఉత్తర్వులిచ్చింది.

★ పదవీ విరమణ వయసును పెంచాలని కోరుతూ ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ వర్సిటీ, ఫిషరీస్ వర్సిటీ, తదితర యూనివర్సిటీలకు చెందిన ప్రొఫెసర్లు, డీన్లు, శాఖాధిపతులు ఈ వ్యాజ్యాలు వేశారు. వీటిపై విచారణ జరిపిన హైకోర్టు సింగిల్ జడ్జి.. పదవీ విరమణ వయసు పెంపు ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని స్పష్టం చేశారు. ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ప్రొఫెసర్లకు పదవీ విరమణ వయసు పెంపును జారీ చేసిన జీవోను వ్యవసాయశాఖ పరిధిలోని ప్రొఫెసర్లు, తదితర ఉద్యోగులకు వర్తింపచేసే విషయంపై సమగ్ర నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ గత ఏడాది నవంబర్ 5న తీర్పు ఇచ్చారు. దీనిని సవాలు చేస్తూ పిటిషనర్లు అప్పీళ్లు వేశారు.

గ్రూప్-1 అక్రమాల కేసు దస్త్రాలు సీఐడీకి

అప్పగించిన విజయవాడ పోలీసులు

ఈనాడు, అమరావతి: వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన గ్రూప్-1 మూల్యాంకనంలో అక్రమాల కేసు సీఐడీకి బదిలీ అయింది. ఇప్పటి వరకు ఈ కేసు దర్యాప్తును విజయవాడ పోలీసులు పర్యవేక్షించారు. ఇటీవల హైకోర్టు తీర్పు మేరకు ప్రభుత్వం సీఐడీ చీఫ్ రవిశంకర్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసింది. ఇప్పటి వరకు సాగిన దర్యాప్తు, విపరాలు, దస్త్రాలు, వాంగ్మూలాలను ట్రంక్ పెట్టెల్లో తీసుకెళ్లి మంగళగిరిలోని సీఐడీ కేంద్ర కార్యాలయంలో అందజేశారు. ఇక నుంచి సీఐడీ దర్యాప్తు చేయనుంది. మూల్యాంకనంలో జరిగిన అక్రమాలపై గత ఏడాది ఏప్రిల్ 25న అప్పటి ఏపీపీఎస్సీ కార్యదర్శి రాజబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయవాడలోని సూర్యారావుపేట స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి, ఇందులో నిందితులుగా ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి సీతారామాంజనేయులు (ఏ1), క్యామ్‌సైన్ మీడియా యాజమాన్యాన్ని (ఏ2) పేర్కొన్నారు పీఎస్సార్‌తోపాటు క్యామ్‌సైన్ మీడియా అధిపతి పమిడి కాల్వ మధుసూదన్‌లను అరెస్టు చేయగా వారు బెయిల్‌పై విడుదలయ్యారు

సినీనటుడు మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ

- కిడ్నాప్ కేసులో అరెస్టు నుంచి రక్షణ కల్పించేందుకు నిరాకరణ

ఈనాడు, అమరావతి: విద్యార్థి నాయకుల కిడ్నాప్ కేసులో సినీనటుడు, మోహన్‌బాబు యూనివర్సిటీ (ఎంబీయూ) చాన్స్‌లర్ మోహన్‌బాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. అరెస్టు నుంచి రక్షణ కల్పించాలని, ఈ కేసులో తదుపరి చర్యలను నిలువరించాలని మోహన్‌బాబు చేసిన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది. అనుబంధ పిటిషన్‌ను కొట్టేసింది. కిడ్నాప్‌కు ముందు, తర్వాత వర్సిటీ పీఆర్వో సతీష్‌తో మోహన్‌బాబు మాట్లాడారని, మెసేజ్‌లు పంచుకున్నారని పోలీసులు చెబుతున్న విషయాన్ని గుర్తుచేసింది. ప్రధాన వ్యాజ్యంపై లోతైన విచారణ జరుపుతామంటూ మార్చి 3కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి మంగళవారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. విద్యార్థి నాయకుల కిడ్నాప్ వ్యవహారంపై ఎస్ఎఫ్ఐ నేత రెడ్డికుమార్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీసులు ఈ నెల 9న పలువురిపై కేసు నమోదు చేశారు. తనపై కేసును కొట్టేయాలని సినీనటుడు మోహన్‌బాబు (ఏ-2) హైకోర్టులో పిటిషన్ వేశారు. అరెస్టుతో పాటు కేసులో తదుపరి చర్యలను నిలువరించాలని కోరారు. ఇటీవల జరిగిన విచారణలో పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాది కేవీస్ మూర్తి, న్యాయవాది ఎన్.అశ్వనీకుమార్ వాదనలు వినిపించారు. నేర ఘటనతో పిటిషనర్‌కు సంబంధం లేదన్నారు. మోహన్‌బాబు పాత్రకు ఆధారాలున్నాయని సహాయ పీపీ చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే భవిష్యత్తులో అన్యాయంపై మాట్లాడటానికి ఎవరూ ముందుకు రారని రెడ్డికుమార్ తరపున న్యాయవాది నల్లూరి మాధవరావు అన్నారు. కిడ్నాప్‌కు వర్సిటీ వాహనాలను వినియోగించారని తెలిపారు

నా బిడ్డకు పూర్తి న్యాయం జరగలేదు

'ఈనాడు-ఈటీవీ'తో సినీ నటి ప్రత్యూష తల్లి సరోజినీదేవి

ఈనాడు, హైదరాబాద్: తన బిడ్డకు వందశాతం న్యాయం జరిగిందని భావించట్లేదని ప్రత్యూష తల్లి సరోజినీదేవి అన్నారు. ఆమె మంగళవారం ఇక్కడ 'ఈనాడు-ఈటీవీ'తో మాట్లాడారు. "ప్రత్యూష ఆత్మహత్య చేసుకోలేదు. అన్యాయంగా చంపేశారు. ఇదే విషయాన్ని నా ప్రాణం పోయేంత వరకు చెప్తూనే ఉంటా. నా కుమార్తె అత్యాచారానికి, హత్యకు గురైందని బలంగా నమ్ముతున్నా. సిద్ధార్థరెడ్డికి యావజ్జీవ శిక్షపడి ఉంటే ఇన్నేళ్లూ చేసిన ఒంటరి పోరాటానికి నాకు సంతృప్తి ఉండేది... పాపకు ఆత్మశాంతి ఉండేది. భర్త మరణించాక ఇద్దరు చిన్న పిల్లలతో ప్రభుత్వ ఉద్యోగిగా కుటుంబాన్ని నెట్టుకుంటూ వచ్చా' అని అన్నారు. తనకున్న సమాచారం మేరకు సిద్ధార్థరెడ్డి విదేశాల్లో ఉన్నాడని అన్నారు.

॥ नैनं छिन्दन्ति शस्त्राणि नैनं दहति पावकः
न चैनं क्लेदयन्त्यापो न शोषयति मारूतः ॥

Weapons can't cut the Soul, neither fire burn it, nor water wet it, nor the wind dry it.
It is eternal, all-pervading, divine, beyond the interaction of material objects.

- Bhagvad Gita, Ch 2, Text 23

You left us, yet you continue to inspire us with the extraordinary life you have led. Today we renew our pledge to carry forward your vision.

In loving memory...

Dr. Velagapudi Lakshmana Dutt

27th December, 1937 - 18th February, 2020

The KCP Limited

KCP Vietnam Limited

Fives Cail KCP Limited

(c) eenadu

ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

సభా సమయం

కల్తీ నెయ్యిని కప్పిపుచ్చేందుకు వైకాపా కుట్ర

సంబంధమే లేని హెరిటేజ్ పేరుతో మండలిలో రభస

- మంత్రి అచ్చెన్నాయుడు ధ్వజం
- హిందూ సంస్కృతి, దేవుళ్లపై ఆ పార్టీ దాడి చేస్తోందని ఆగ్రహం
- సభా కార్యకలాపాలకు పదేపదే అడ్డుతగిలిన వైకాపా సభ్యులు
- మూడుసార్లు వాయిదా

ఈనాడు, అమరావతి: తిరుపతి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వ్యవహారం శాసనమండలిని కుదిపేసింది. అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య సవాళ్లు ప్రతిసవాళ్లకు దారి తీసింది. తమ హయాంలో జరిగిన నెయ్యి కల్తీ నుంచి జనం దృష్టి మరల్చేందుకు వైకాపా సభ్యులు మండలిని వేదికగా చేసుకున్నారని, ఈ వ్యవహారంతో సంబంధం లేని హెరిటేజ్ సంస్థను తెరపైకి తెచ్చి, రభస చేశారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. హిందూ దేవుళ్లు, సంప్రదాయాలను దెబ్బతీసే వ్యూహంతో వైకాపా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. హెరిటేజ్‌పై వైకాపా సభ్యుల ఆరోపణలు నిరాధారమని కొట్టిపారేశారు. ఆధారాలు తెస్తే దీనిపై ఎన్ని రోజులైనా చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సవాల్ విసిరారు.

సాంకేతిక సమస్యతో మైక్‌లు పనిచేయకపోవడంతో మండలి మంగళవారం గంట ఆలస్యంగా ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. ఇందాఫూర్ డెయిరీ పేరుతో హెరిటేజ్ సంస్థ తితిదేకి నెయ్యి సరఫరా చేసిందని ఆరోపిస్తూ.. ఆ అంశంపై చర్చించేందుకు వైకాపా ఎమ్మెల్సీలు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానాన్ని ఛైర్మన్ మోషేనురాజు తిరస్కరించారు. దీంతో వైకాపా సభ్యులు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ ఛైర్మన్ పోడియంలోకి దూసుకెళ్లారు. ఆయన కుర్చీని చుట్టుముట్టి పెద్దపెట్టున నినాదాలతో సభ నిర్వహణకు అడ్డుపడ్డారు. వైకాపా, తెదేపా ఎమ్మెల్సీల పోటాపోటీ నినాదాలతో గందరగోళం నెలకొనడంతో ఛైర్మన్ ఉదయం 11.15 గంటలకు సభను వాయిదా వేశారు.

హిందూ సంస్కృతిపై జగన్ పగబట్టారు: అచ్చెన్నాయుడు

'హిందూ సంస్కృతి, దేవుళ్లపై జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా పగ పట్టినట్లుంది. వారు హిందూ సంప్రదాయాలను దెబ్బతీయాలని చూస్తున్నారు. దీన్ని ప్రతి ఒక్కరూ ఖండించాలి. సీఎం హోదాలో తిరుపతి వెళ్లి (జగన్) కనీసం డిక్లరేషన్ కూడా ఇవ్వకుండా హిందువుల మనోభావాలను దెబ్బతీశారు. అలాంటి పార్టీ వారు తిరుపతి లడ్డూ గురించి మాట్లాడుతుంటే చాలా బాధ కలుగుతోంది. వైకాపా ఐదేళ్ల పాలనలో రాముడి విగ్రహం తల నరికారు. రథాలు ధ్వంసం చేశారు. వైకాపా నేతలంతా కల్తీ నెయ్యి వ్యవహారంలో కూరుకుపోయారు. దేశమంతా వారిని ఛీ కొడుతోంది. అందుకే ఈ అంశాన్ని తప్పుదారి పట్టించాలని శతవిధాలా ప్రయత్నిస్తున్నారు' అని మంత్రి మండిపడ్డారు. వైకాపా హయాంలో తిరుపతి లడ్డూ తయారీకి వినియోగించిన నెయ్యిలో కల్తీ జరిగిందని మాజీ సీఎం (జగన్) వ్యాఖ్యానించారని, ఆ మాటలకు ఆధారాలు ఉన్నాయా? లేవా? అని ప్రశ్నించారు.



బాబాయి, తితిదే మాజీ ఛైర్మన్ సుబ్బారెడ్డి స్వయంగా ఒప్పుకొన్నారని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. 'ఈ అంశంపై సిట్ విచారణ జరుగుతోంది. నెయ్యి కల్తీ లేదని వైకాపా సభ్యులు మాట్లాడుతున్నారు. దీనిపై చర్చించడానికి మేం సిద్ధం' అని అన్నారు.

హెరిటేజ్‌కు, కల్తీ నెయ్యికి సంబంధం ఏంటి?

హెరిటేజ్ కంపెనీకి, తిరుపతి లడ్డూ తయారీకి అసలు సంబంధమేంటని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. 'తితిదే ఆలయానికి నెయ్యి సరఫరానే చేయని హెరిటేజ్ సంస్థపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారు. సంబంధం లేని అంశాన్ని సభలో ప్రస్తావించినప్పుడు ఆధారాలు చూపాలని మీరు వైకాపా సభ్యులను అడగాలి. వారు పోడియం పైకి ఎక్కి గందరగోళం చేసేలా అనుమతించి, ఈ విధంగా సభ నడపడం మంచి విధానం కాదు. వారిపై ఛైర్మన్‌గా కఠిన చర్య తీసుకోవాలి' అని మోషేనురాజును ఉద్దేశించి మంత్రి పేర్కొన్నారు. హెరిటేజ్‌కు సంబంధం లేని అంశంతో.. ఒక రోజంతా సభ నిర్వహణకు వైకాపా సభ్యులు అడ్డుపడ్డారన్నారు. దేవుడి పేరుతో వారి సొంత మీడియాలో హెరిటేజ్ అంశంపై మండలి స్తంభించిందని రాసుకోడానికి డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు.

కల్తీకి బ్రాండ్ వైకాపా

– మంత్రి సత్యకుమార్

వైకాపా నేతల మాటలు ఆదిగో పులి అంటే.. ఇదిగో తోక అన్నట్లున్నాయి. నెయ్యి కల్తీ గురించి మాట్లాడే నైతిక హక్కు వైకాపా సభ్యులకు లేదు. వారి ఐదేళ్ల పాలనలో మద్యం, నూనె, నెయ్యి, సిమెంటు, బందాలు, మానవ సంబంధాలూ.. ఇలా అన్నింటినీ కల్తీ చేశారు. అలాంటి వీళ్లా కల్తీ గురించి మాట్లాడేది? ఎలాంటి ఆధారాలు లేకుండా హెరిటేజ్ గురించి వైకాపా సభ్యులు సభలో మాట్లాడుతున్నారు.

చర్చకు మేం సిద్ధం

– బొత్స సత్యనారాయణ, మండలిలో ప్రతిపక్ష నేత

సభ నిర్వహించాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా? మంత్రి (అచ్చెన్నాయుడు) ఇన్ని మాటలు మాట్లాడారు. దేవుడి పేరు చెప్పి.. సీఎం చంద్రబాబు అవినీతి కోసం ఇందాఫూర్ అనే సంస్థను తీసుకొచ్చారు. హెరిటేజ్‌కు, ఇందాఫూర్ సంస్థకు సంబంధాలు ఉన్నాయి. దీనిపై చర్చకు మేం సిద్ధమే.

శాసనమండలిలో ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ ఛైర్మన్ పోడియం వద్దకు వెళ్లిన వైకాపా ఎమ్మెల్సీలు

అడుగడుగునా వైకాపా అడ్డంకులు

వాయిదా అనంతరం మధ్యాహ్నం 12.17 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే ఛైర్మన్ ప్రశ్నోత్తరాలను చేపట్టారు. వెంటనే వైకాపా సభ్యులు ఛైర్మన్ కుర్చీ చుట్టూ చేరి, నినాదాలు చేస్తూ సభకు అటంకం కలిగించారు. ఈ గందరగోళ పరిస్థితుల మధ్యే రెండు ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. అప్పటికీ వైకాపా సభ్యులు ఆందోళన విరమించకపోవడంతో మధ్యాహ్నం 12.28 గంటలకు సభ వాయిదా వేశారు. మధ్యాహ్నం 1.43 గంటలకు మరోసారి సమావేశమైనా వైకాపా ఆందోళనతో సభను బుధవారానికి వాయిదా వేస్తున్నట్లు ఛైర్మన్ ప్రకటించారు.



వైకాపా ఎమ్మెల్సీలను అదుపు చేయాలని ఛైర్మన్‌ను కోరుతున్న మంత్రులు, కూటమి ఎమ్మెల్సీలు

తరగతికి ఒక ఉపాధ్యాయుడు

- ఈ విధానాన్ని 33 శాతం పాఠశాలలకు పెంచాం
- విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడి

ఈనాడు, అమరావతి: గతంలో 3 శాతం పాఠశాలల్లో మాత్రమే తరగతికి ఒక ఉపాధ్యాయుడు చొప్పున ఉంటే ఇప్పుడు దాన్ని 33 శాతం పాఠశాలలకు పెంచామని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం 2019-24 మధ్య 117 జీవోను తీసుకొచ్చి పేద పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు దూరం చేస్తే, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట మేరకు కూటమి అధికారంలోకి రాగానే ఆ జీవోను రద్దు చేశామని ఆయన గుర్తుచేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యురాలు గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'గత ప్రభుత్వం విద్యార్థులు లేని బడులకు 'నాడు-నేడు' అమలు చేసింది. ఇలాంటి 238 పాఠశాలలు మూసివేసే పరిస్థితి వచ్చింది. ఇప్పుడు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 5 కీలక అంశాలను పరిగణనలోకి తీసుకుని ప్రాధాన్యాల వారీగా అన్ని పనులూ పూర్తి చేస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలకు 5 స్టార్ రేటింగ్ ఇస్తే, ఏపీలో ఆ స్థాయి పాఠశాల ఒక్కటి కూడా లేదు. 40 శాతం పాఠశాలలు 1, 2 స్టార్ రేటింగ్‌లో ఉన్నాయి. ప్రతి పాఠశాలనూ 5 స్టార్ రేటింగ్ స్థాయికి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. పాఠశాలల్లో అసంపూర్తి పనుల పూర్తిపై దృష్టి సారించాం. తరగతి గదులు అవసరమున్నచోట యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని నిర్ణయించాం. ఎస్ఎంసీ ఖాతాలో రూ.200 కోట్లు ఉన్నాయి. బడ్జెట్‌లో మరో రూ.800 కోట్లు కేటాయించాం. వీటిని వచ్చే ఆర్థిక సంవత్సరంలో మౌలిక వసతుల మెరుగుకు ఖర్చు చేస్తాం. 2014-19 మధ్య చేపట్టిన పనుల బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకుంటాం' అని వివరించారు. గౌతు శిరీష మాట్లాడుతూ గత ప్రభుత్వం పాఠశాలల్లో నాడు-నేడు పనుల పేరుతో అక్రమాలకు పాల్పడిందని, విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

గంజాయి అక్రమ రవాణాను సమర్థంగా కట్టడి చేశాం

- అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో 33 చెక్‌పోస్టుల ఏర్పాటు
- హోంమంత్రి అనిత

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించామని, ఒడిశా నుంచి రాష్ట్రం మీదుగా సాగే అక్రమ రవాణాను అరికట్టేందుకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. అంతర్రాష్ట్ర సరిహద్దు వెంబడి 5 జిల్లాల పరిధిలో 33 చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి సమర్థంగా కట్టడి చేస్తున్నామని తెలిపారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యుడు నిమ్మక జయకృష్ణ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. '2019-24 మధ్య వైకాపా ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత దీనిపై ఉక్కుపాదం మోపాం. ఈగల్ బృందాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలో గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించాం. ఒడిశా నుంచి అక్రమ రవాణాను అడ్డుకునేందుకు పాలకొండ నియోజకవర్గ పరిధిలో బత్తిలి వద్ద చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశాం. పాలకొండ, సాలూరు, పార్వతీపురం మీదుగా రవాణా మార్గాలపై గట్టి నిఘా పెట్టాం. సీసీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షిస్తున్నాం. 44 డ్రోన్లను వినియోగిస్తున్నాం. 1423 కేసులు నమోదు చేశాం. 762 వాహనాల్ని సీజ్ చేశాం. 3,515 మందిని అరెస్ట్ చేశాం. గంజాయి ఎంత ప్రమాదకరమో తెలియజేసేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం' అని వివరించారు.

రూ.150 కోట్లతో ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త గేట్లు

మంత్రి నిమ్మల రామానాయుడు

ఈనాడు, అమరావతి: గోదావరి డెల్టాకు అత్యంత కీలకమైన ధవళేశ్వరం బ్యారేజీలో దెబ్బతిన్న 117 గేట్ల స్థానంలో కొత్త గేట్లను ఏర్పాటు చేసే ప్రక్రియను ఈ సీజన్‌లోనే చేపట్టనున్నట్లు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. దీనికి సంబంధించిన టెండరు పది రోజుల్లో పూర్తవుతుందని పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యుడు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'ధవళేశ్వరం బ్యారేజ్ 10.03 లక్షల ఎకరాలకు సాగునీరు, లక్షల మందికి తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీరుస్తుంది. 2014-19 మధ్య తెదేపా ప్రభుత్వం రూ.31.77 కోట్లు మంజూరు చేసి బ్యారేజీకి ఉండే 175 గేట్లలో 58 గేట్లు కొత్తవి ఏర్పాటు చేసింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా.. మిగతా 117 గేట్లను మార్చాల్సి ఉండగా ఒక్క రూపాయి కూడా కేటాయించలేదు. బ్యారేజీ ప్రమాదంలో ఉందని సీడబ్ల్యూసీ (సెంట్రల్ వాటర్ కమిషన్) హెచ్చరించినా లెక్కచేయలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మిగతా 117 గేట్లను మార్చేందుకు రూ.150.09 కోట్లు మంజూరు చేసింది. వెంటనే టెండరు ప్రక్రియ పూర్తిచేసి గోదావరి డెల్టా కాలువల్లో నీటి సరఫరాకు అంతరాయం లేకుండా స్టాప్ లాగ్ గేట్లను వినియోగిస్తూ దశల వారీగా పనులు చేస్తాం' అని వివరించారు.

ఆదరణ 3.0 ద్వారా పారిశ్రామికవేత్తలుగా బీసీలు

బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత

ఈనాడు, అమరావతి: ఆదరణ 3.0 పథకం కింద బీసీలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేసేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ఆ దిశగా ఇప్పటికే అడుగులు పడ్డాయని బీసీ సంక్షేమశాఖ మంత్రి సవిత తెలిపారు. తాజాగా ఈ పథకానికి రూ.1000 కోట్లు కేటాయించినట్లు వివరించారు. బీసీ వసతిగృహాల్లో త్వరలో 1291 మంది పారిశుద్ధ్య సిబ్బందిని, 142 మంది అదనపు కుక్‌లు, సహాయకులను నియమిస్తామని పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యుడు వంశీ కృష్ణ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు.

ఉపసభాపతి వ్యాఖ్యలతో నవ్వులు

ఈనాడు, అమరావతి: ఉప సభాపతి రఘురామకృష్ణరాజు వ్యాఖ్యలతో శాసన సభలో మంగళవారం నవ్వులు విరిశాయి. బడ్జెట్‌పై చర్చ ముగింపు సందర్భంగా గంగా ధరనెల్లూరు ఎమ్మెల్యే వీఎం థామస్ మాట్లాడుతూ.. 'జనాభా తగ్గిపోతోందని సీఎం చంద్రబాబు చెబుతున్నారు. నలుగురు పిల్లల్ని కనమని చెప్పారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రిలో ఐవీఎఫ్, టెస్ట్ ట్యూబ్ బేబీ ట్రీట్‌మెంట్ తీసుకొస్తే ఇది ఒక గేమ్ ఛేంజర్ అవుతుంది. ఐవీఎఫ్ ద్వారా ఒకే కాన్పులో ఒకరి నుంచి నలుగురు పిల్లల వరకు జన్మించే అవకాశం ఉంది" అని తెలిపారు. దీనికి ఉపసభాపతి స్పందిస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు మంచి ఆశయాన్ని మీ వ్యాపారానికి అనుగుణంగా చాలా చక్కగా అన్వయించారని అనడంతో సభలో నవ్వులు విరిశాయి "మామూలుగా కనొద్దు. టెస్ట్ ట్యూబ్ బేబీలనే కనండని మాట్లాడడం కొంత అన్యాయమైనప్పటికీ చక్కగా వివరించారు" అని ఎమ్మెల్యేను ప్రశంసించారు.

విధులు నిర్వర్తించని ఎమ్మెల్యేలను రీ-కాల్ చేయాలి

- ఏడెనిమిది దేశాల్లో ఈ విధానం ఉంది
- సభకు రాని ఎమ్మెల్యేలు జీతాలెలా తీసుకుంటారు?
- స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ఈనాడు, అమరావతి: సాఫ్ట్‌వేర్, సాంకేతిక సమస్యకారణంగా మైకులు పనిచేయనందునే మంగళవారం ఉదయం శాసనసభ కాస్త ఆలస్యంగా ప్రారంభమైందని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. సభ ప్రారంభానికి ముందే సిస్టమ్‌ను తనిఖీ చేసుకోవాలి కదా అని అధికారులను హెచ్చరించానని చెప్పారు. 'సభ్యులు రానందువల్ల కోరం లేక ఆలస్యమైందనేది వాస్తవం కాదు. వైకాపా వాళ్లు దేన్నయినా రాజకీయం చేస్తారు.. ప్రచారం చేస్తారు.. గతంలో ఫేస్ టు ఫేస్ రాజకీయాలు ఉండేవి.. ఇప్పుడు వెనుక నుంచి గుంతలు తవ్వుతున్నారు.. రాజకీయాలు అలా మారిపోయాయి' అని వ్యాఖ్యానించారు. అసెంబ్లీ లాబీల్లో ఆయన విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. వైకాపా సభ్యులు సభకు రాకపోవడంపై విలేకరులు ఆడిగిన ప్రశ్నకు స్పీకర్ స్పందిస్తూ.. 'అసెంబ్లీకి రావడమనేది ఎమ్మెల్యేల డ్యూటీ.. దాన్ని నిర్వర్తించనందుకు ఆ ఎమ్మెల్యేలను ఎన్నుకున్న ప్రజలు రీ-కాల్ చేసే విధానం రావాలి. ఏడెనిమిది దేశాల్లో ఈ పద్ధతి ఉంది. సభకు రాకుండా జీతాలు తీసుకుంటే ఎలా? ఉద్యోగులు విధులకు గైర్హాజరైతే వారి జీతాల్లో కోత పెట్టడమే కాకుండా, వారిపై క్రమశిక్షణ చర్యలూ తీసుకుంటున్నారు కదా? మరి విధులను పాటించని ఎమ్మెల్యేలకు దీన్ని ఎందుకు వర్తింపజేయకూడదు? ఈ విషయాలనే నేను జాతీయస్థాయి సభాపతుల సమావేశంలోనూ లేవనెత్తా' అని చెప్పారు. సభలో ప్రారంభించిన డిజిటల్ అటెండెన్స్ సభ్యులు ఎంత సేపు కూర్చుంటున్నారనేది కూడా రికార్డవుతోందని తెలిపారు.

అసెంబ్లీ సమావేశాలు వీక్షించడానికి వచ్చిన పాఠశాల విద్యార్థులతో మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు. చిత్రంలో ఎమ్మెల్యే బొండా ఉమ

విద్యార్థులే బాగా మాట్లాడుతున్నారు

ఇటీవల విద్యార్థులతో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో వారు మాట్లాడిన తీరు చూస్తే ఆశ్చర్యమేసిందని స్పీకర్ చెప్పారు. మంత్రులు, ఎమ్మెల్యేల కంటే ఆ విద్యార్థులే అనర్గలంగా మాట్లాడారని తెలిపారు. అది చూశాకే వారికి సభా వ్యవహారాల పట్ల అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో.. ఈ సమావేశాల సమయంలో సభకు వచ్చి ప్రత్యక్షంగా వీక్షించే ఏర్పాట్లు చేశామన్నారు. 200 పాఠశాలల నుంచి దరఖాస్తులు వచ్చాయని, రోజూ 20 మంది విద్యార్థులు వచ్చి సభా కార్యక్రమాలను తిలకించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. మంగళవారం సభకు వచ్చిన విద్యార్థులతో ఆయన అసెంబ్లీ ఆవరణలో కాసేపు ముచ్చటించారు. వారితో గ్రూప్ ఫొటో దిగారు.

అమరావతిలో హజ్‌హౌస్!

మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్

ఈనాడు, అమరావతి: రాజధాని అమరావతిలో హజ్‌హౌస్‌ను నిర్మించనున్నట్లు మైనారిటీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. సీఆర్‌డీఏ పరిధిలోని 10 ఎకరాల్లో నిర్మించనున్న ఇస్లామిక్ సెంటర్‌కు అనుబంధంగా హజ్‌హౌస్ ఉంటుందని వెల్లడించారు. విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి హజ్ యాత్రకు వెళ్లే వారికి మాత్రమే రూ.లక్ష ఆర్థిక సాయం వర్తిస్తుందని స్పష్టం చేశారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యుడు మహమ్మద్ నసీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'తెదేపా ప్రభుత్వం 2014-19 మధ్య కడపలో హజ్‌హౌస్ నిర్మాణానికి రూ.25 కోట్లు మంజూరు చేసింది. ఇందులో రూ.12 కోట్లు ఖర్చు చేసి నిర్మాణాన్ని దాదాపుగా పూర్తి చేసింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా దాన్ని పూర్తి చేయకుండా పాడుబెట్టింది. కూటమి ప్రభుత్వం దీన్ని పూర్తి చేసే బాధ్యత తీసుకుంటుంది.' అని వివరించారు.

విద్యుత్తు ప్రమాదాల నివారణకు రూ.10 కోట్లు

విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

ఈనాడు, అమరావతి: విద్యుత్తు ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రత చర్యలు తీసుకునేందుకు కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రత్యేకంగా రూ.10 కోట్లు కేటాయించిందని విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏదీ లేదని, అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని పేర్కొన్నారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సందర్భంగా సభ్యురాలు లోకం నాగ మాధవి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'పామాయిల్ తోటల్లో కోత కోసే సమయంలోనూ విద్యుత్తు ప్రమాదాలు జరుగుతున్నాయి. రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి' అని స్పష్టం చేశారు.

ఇంటింటికీ వైద్యం మేమూ అందించాం

- వైకాపా నేత బొత్స సత్యనారాయణ

ఈనాడు, అమరావతి: వైకాపా హయాంలో తాము ఇంటింటికీ వైద్యం అందించామని.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తున్నదీ అదే తప్ప కొత్తదేమీ కాదని శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ వ్యాఖ్యానించారు. మండలి సమావేశం అనంతరం మంగళవారం ఆయన మీడియా పాయింట్‌లో మాట్లాడారు. రాష్ట్రంలో 71 లక్షల మందికి వైద్య పరీక్షలు చేశామని, సంజీవని కార్యక్రమాన్ని సమగ్ర ఆరోగ్య పేదికగా తీర్చిదిద్దుతున్నామని బిల్‌గేట్స్ పర్యటనలో సీఎం చంద్రబాబు ఆన్న మాటలపై ఆయన ఇలా వ్యాఖ్యానించారు. 'అసెంబ్లీలో ముఖ గుర్తింపు హాజరు పెట్టిన ప్రభుత్వం. మండలిలో ఎందుకు పెట్టలేదు? హాజరు కానివారిపై రాజ్యాంగబద్ధంగా ఏ నిర్ణయం తీసుకోవాలనుకుంటే తీసుకోమనండి'.. అని బొత్స వ్యాఖ్యానించారు. తిరుమల లడ్డూపై కూటమి నేతలు చేస్తున్న కుట్రలపై వాయిదా తీర్మానం కోరితే సమయం ఇవ్వకపోవడం సరికాదని ఎమ్మెల్సీ కల్యాణతారెడ్డి అన్నారు. వేరుశనగ పంట కోతలు పూర్తయి 25 రోజులవుతున్నా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదని ఎమ్మెల్సీ పి. రామసుబ్బారెడ్డి అన్నారు. నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి హామీలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ విమర్శించారు.

అసెంబ్లీ బయట మీడియా పాయింట్‌లో మాట్లాడుతున్న బొత్స సత్యనారాయణ

ఒంటరి మహిళ.. ఆమె కుమార్తెపై లైంగిక వేధింపులు

- రూ.లక్షల్లో సొమ్ము తీసుకుని తిరిగి చెల్లించకుండా బెదిరింపులు
- దళితులంటూ కులం పేరుతో అసభ్య దూషణలు
- బాధితురాలి నగ్నచిత్రాల్ని, దృశ్యాల్ని ఇతరులకు పంపిస్తూ చిత్రవధ
- అసెంబ్లీలో ఏఎస్‌ఓ మునిరాజాపై బాధితురాలి ఫిర్యాదు
- అరెస్టు చేసిన విజయవాడ పోలీసులు.. 14 రోజుల రిమాండ్

ఈనాడు, అమరావతి: అతనో గ్రూప్-2 ఉద్యోగి. రాష్ట్ర అసెంబ్లీలో ఏఎస్‌ఓగా పనిచేస్తున్నాడు. పేరు బీకేవెన్ మునిరాజా. దళితుడైన భర్తను కోల్పోయి ఇద్దరు పిల్లలతో ఉంటున్న ఒంటరి మహిళపైన, మైనర్ అయిన ఆమె కుమార్తెపైనా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. ఆమె నుంచి పలు విడతల్లో రూ. లక్షల్లో సొమ్ము తీసుకుని తిరిగి చెల్లించకుండా బెదిరిస్తున్నాడు. కులం పేరుతో, అసభ్య దూషణలకు పాల్పడుతున్నాడు. ఆ మహిళ నగ్నచిత్రాల్ని, దృశ్యాల్ని పలువురికి పంపిస్తూ ఆమెను చిత్రవధకు గురిచేస్తున్నాడు. రెండున్నరేళ్లుగా కొనసాగుతున్న ఈ వేధింపులపై బాధితురాలు గతంలో ఒకసారి పోలీసులను ఆశ్రయించగా మునిరాజాపై కేసు నమోదైంది. అయినా అతడి ప్రవర్తన మారలేదు సరికదా.. వేధింపులు మరింత పెరిగాయని, అవి తాళలేకపోతున్నామని బాధిత మహిళ తాజాగా మరోసారి ఫిర్యాదు చేయగా.. మునిరాజాను విజయవాడ పోలీసులు అరెస్టుచేసి కోర్టులో హాజరుపరిచారు. న్యాయాధికారి అతడికి 14 రోజుల రిమాండ్ విధించారు. మునిరాజాకు గతంలోనూ నేరచరిత్ర ఉంది. అతడిపై విజయవాడలోని నున్న పోలీసుస్టేషన్ పరిధిలో ఒక కేసు, చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం పోలీసుస్టేషన్‌లో నాలుగు కేసులు ఉన్నాయి. డిప్యుటేషన్‌పై తూనికలు-కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన మునిరాజా ఆ హోదాలో బాధిత మహిళను పరిచయం చేసుకుని.. తర్వాత ఆమెపై వేధింపులకు పాల్పడ్డాడని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. ఈ వివరాల్ని రిమాండ్ రిపోర్టులో ప్రస్తావించారు. పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల పేర్లు చెప్పుకొని ఇతను బెదిరింపులకు పాల్పడుతున్నాడనే ఆరోపణలున్నాయి. ఇతను ఖాకీ యూనిఫాం ధరించి ఆ ముసుగులో దందాలకు పాల్పడటమే కాకుండా, తనను వేధించాడని బాధిత మహిళ ఫిర్యాదులో ప్రస్తావించారు. మునిరాజా ఫ్లిప్‌ఓన్‌లోని పలు సెక్షన్లతో పాటు పోక్సో చట్టం కింద కేసు నమోదైంది. రిమాండ్ రిపోర్టు, బాధితురాలి ఫిర్యాదులోని ముఖ్యాంశాలు ఇవీ..

అరెస్టయిన నిందితుడు మునిరాజా

డబ్బులు తీసుకుని.. ఆపై లైంగిక వేధింపులు

2018లో గ్రూప్-2కు ఎంపికైన బీకేవెన్ మునిరాజా.. అసెంబ్లీ కార్యాలయంలో ఏఎస్‌వోగా విధుల్లో చేరాడు. తర్వాత రెండేళ్ల పాటు డిప్యుటేషన్‌పై తూనికలు, కొలతల శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా విజయవాడ-1 కార్యాలయానికి వచ్చాడు. ఆ సమయంలో 2023 జూన్ 11న విధుల్లో భాగంగా నున్న స్టేషన్ పరిధిలోని ప్రాంతానికి వెళ్లాడు. అక్కడ బాధితురాలి వద్దకు వెళ్లి, పరిచయం చేసుకున్నాడు. తరచూ ఆమె ఇంటికి వెళ్లేవాడు. ఆమె భర్త 2022లో అనారోగ్యంతో చనిపోయాడు. తన కుమార్తె లాంటిదానివని ఆమెను నమ్మించాడు. తర్వాత ఆమెకు కారుణ్య నియామకంలో ఉద్యోగం వచ్చింది. హృద్రోగ సమస్యతో నిందితుడు ఆసుపత్రిలో చేరాడు. వైద్యం నిమిత్తం, ఇతర అవసరాలకు అని విడతల వారీగా మొత్తం రూ.27 లక్షలు ఫిర్యాది నుంచి తీసుకున్నాడు.

■ తీసుకున్న డబ్బులు ఇవ్వకపోగా ఆమెకు వేధింపులు ఇంకా ఎక్కువయ్యాయి. ఇంట్లోవారిని ఒప్పించి పెళ్లి చేసుకుంటానని, అంగీకరించాలని చెంటపడి వేధించడం ప్రారంభించాడు. అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగికదాడికి పాల్పడేవాడు. పలుసార్లు ఆమె డయల్ 100కు ఫోన్ చేసి ఫిర్యాదు చేసేది. పోలీసులు ఇంటికి వచ్చే సరికి మునిరాజా జారుకునేవాడు. ఆమెకు తెలియకుండా తీసిన నగ్న వీడియోలు, ఫొటోలను ఆమె సహోద్యోగులకు పంపేవాడు. తన కోరిక తీర్చకపోతే కుటుంబాన్ని నామరూపాల్లేకుండా చేస్తానని బెదిరించేవాడు. ఆమె ప

its a eenadu in
ఈనాడు
15 సాంకేతికం
బుధవారం ఫిబ్రవరి 18, 2026

ఫేస్‌బుక్‌లో కొత్త ఏఐ ఫీచర్లు

ఫేస్‌బుక్ సరికొత్త ఏఐ ఫీచర్లతో ముస్తాబవుతోంది. ఇతర సామాజిక మాధ్యమాల నుంచి పోటీ ఎదురవుతున్న తరుణంలో ఫేస్‌బుక్‌ను మరింత సృజనాత్మకంగా, కమనీయంగా కనిపించేలా చేయటం వీటి ఉద్దేశం

ప్రొఫైల్ పిక్చర్ల యానిమేషన్

ఫొటోలను చిన్న యానిమేషన్ క్లిప్‌గా మార్చుకోవటానికి వీలు కల్పించే ఫీచర్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. వీడియోను అప్‌లోడ్ చేయటానికి బదులు దీని ద్వారా యూజర్లు మామూలు ఇమేజ్‌కే కదిలే ఎఫెక్ట్స్‌ను జోడించుకోవచ్చు. నాచురల్, పార్టీ హ్యాట్, కాన్ఫెట్టీ, వేవ్, హార్ట్ వంటి రకరకాల యానిమేషన్ శైలులు అందుబాటులో ఉంటాయి. ముందుండు మరిన్ని స్టైళ్లనూ జత చేయనున్నారు. కెమెరా వైపు చూస్తున్న, ముఖం పూర్తిగా కనిపించే వ్యక్తుల ఫొటోలతో మంచి యానిమేషన్ సృష్టించుకోవచ్చని మెటా చెబుతోంది.

✦ స్టోరీస్, మెమరీస్‌లో షేర్ చేసుకున్న పాత ఫొటోలకూ ఏఐ సాయంతో మార్పులు చేసుకోవచ్చు. కొత్త రీస్టైల్ బటన్ మీద తాకితే చాలు. యూజర్లు ట్రైప్ చేసి కూడా తమకు ఇష్టమైన మార్పులు చేసుకోవచ్చు. ప్రిసెట్ డిజైన్ థీమ్‌లనైనా ఎంచుకోవచ్చు

టెక్స్ట్ పోస్టులకు యానిమేటెడ్ బ్యాక్‌గ్రౌండ్స్

టెక్స్ట్ మాత్రమే గల పోస్టులకూ బ్యాక్‌గ్రౌండ్ డిజైన్ ఆమర్చుకోవచ్చు. పోస్టును రాస్తున్నప్పుడు యూజర్ వెనకాల కనిపించే బ్యాక్‌గ్రౌండ్ మీద ఏ గుర్తును తాకితే డిజైన్ల మెనూ కనిపిస్తుంది. ఇందులో స్టాటిక్, యానిమేటెడ్ ఆప్షన్లు రెండూ ఉంటాయి. ఫీడ్‌లో మరింత స్పష్టంగా పోస్టులు కనువిందు చేసేలా చూడటమే దీని ఉద్దేశం. ఇమేజ్‌లు, వీడియోల పోస్టులు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంటాయి కదా. ఇప్పుడు ఈ బ్యాక్‌గ్రౌండ్ డిజైన్లతో టెక్స్ట్ పోస్టులనూ ఆకర్షణీయంగా కనిపించేలా చేయొచ్చు

బ్రౌజింగ్ సురక్షితంగా..

ఫోన్‌లో బ్రౌజింగ్ చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. బ్రౌజర్ సెటింగ్స్‌లో కొన్ని మార్పులు చేసుకుంటే ప్రమాదాల బారినపడకుండా చూసుకోవచ్చు. ఏదైనా డౌన్‌లోడ్ చేస్తున్నప్పుడో, బ్యాంక్ ఖాతా తెరచినప్పుడో ముప్పులకు దారితీసే అవకాశముంటే ఇవి హెచ్చరిక రూపంలో అప్రమత్తం చేస్తాయి.



✦ క్రోమ్‌లో- బ్రౌజర్ ఓపెన్ చేసి పైన కుడిమూలన గల మూడు చుక్కల మీద తాకి, డ్రాప్ డౌన్ మెనూలో సెటింగ్స్ మీద క్లిక్ చేయాలి. ఎడమ వైపు జాబితాలో ప్రైవసీ అండ్ సెక్యూరిటీ మీద తాకి, సెక్యూరిటీ విభాగంలో సేఫ్ బ్రౌజింగ్ దిగువన ఉండే ఎన్‌హ్యాన్స్‌డ్ ప్రొటెక్షన్ బటన్‌ను ఆన్ చేసుకోవాలి

✦ ఐఫోన్‌లో- సెటింగ్స్ ద్వారా యాప్స్‌లోకి వెళ్లి సఫారీ మీద తాకాలి. తర్వాత ఫ్రాడ్యులెంట్ వెబ్‌సైట్ వార్నింగ్ బటన్‌ను ఆన్ చేసుకోవాలి

కంప్యూటర్‌లో ఎన్నో ఫైళ్లు, ఇమేజ్‌లు, వీడియోలు స్టోర్ చేస్తుంటాం. అవసరమైనప్పుడు అవి కనిపించకపోతే కలిగే బాధ అంతా ఇంతా కాదు. గుండె పగిలినంత పనవుతుంది. కొన్నిసార్లు పొరపాటున కూడా ఫైళ్లను డిలిట్ చేస్తుంటాం. అదృష్టవశాత్తూ ఇలాంటి వాటిని తిరిగి పొందే అవకాశముంది. ఇందుకోసం తోడ్పడే చిట్కాలు ఇవిగో..

రీసైకిల్ బిన్ పని తీరు ఇలా

ప్రతి విండోస్ కంప్యూటర్ తెర మీద రీసైకిల్ బిన్ తప్పనిసరిగా ఉంటుంది. డిలిట్ అయిన ఫైళ్లన్నీ ఇందులోకే చేరతాయి. ఇది తాత్కాలిక, రికవర్ చేసుకోదగిన స్టోరేజీగా ఉపయోగపడుతుంది. ఎంప్టీ రీసైకిల్ చేసేంతవరకూ దీనిలోని ఫైళ్లు అలాగే ఉంటాయి. అందువల్ల కనిపించకుండా పోయిన ఫైళ్ల కోసం ముందుగా దీన్ని చెక్ చేయటం మంచిది. బిన్‌ను ఓపెన్ చేసి క్విక్ సెర్చ్‌లో ఫైల్ పేరుతో వెతికితే వెంటనే కనిపిస్తుంది. పేరు మరచిపోతే వరుసగా ఫైళ్లను వెతుక్కుంటూ రావాలి. ఫైలు మీద రైట్ క్లిక్ చేసి రిస్టోర్ ఆప్షన్‌ను ఎంచుకుంటే అంతకుముందున్న చోటుకు పచ్చి చేరుతుంది

● పొరపాటున ఫైల్ డిలిట్ కాకుండా ముందుగానే జాగ్రత్త పడే సదుపాయమూ ఉంది. ఇందుకోసం డెస్క్‌టాప్‌పై రీసైకిల్ బిన్ గుర్తు మీద రైట్ క్లిక్ చేసి, ప్రాపర్టీస్ మీద క్లిక్ చేయాలి. తర్వాత డిస్‌ప్లే డిలిట్ కన్ఫర్మేషన్ డైలాగ్ ఆప్షన్‌లో టిక్ పెట్టుకోవాలి. అప్పుడు ఏదైనా ఫైల్ డిలిట్ కావటానికి ముందు అది డిలిట్ కావాలో, వద్దో ధ్రువీకరించే బాక్స్ పాపప్ అవుతుంది

మ్యాక్‌ఓఎస్‌లో- విండోస్‌లో రీసైకిల్ బిన్ మాదిరిగా మ్యాక్ పరికరాల్లో ట్రాష్ క్యాన్ ఉంటుంది. దీన్ని ఓపెన్ చేసి, ఫైలును గుర్తించి క్లిక్ చేస్తే రిస్టోర్ అవుతుంది. ఫైలును డ్రాగ్ చేసి ఇష్టమైన చోట స్టోర్ చేసుకోవచ్చు కూడా

ఫైల్ హిస్టరీ బ్యాకప్

విండోస్ 8.1, 10, 11 పరికరాల్లో ఫైల్ హిస్టరీ బ్యాకప్ ఫీచర్ ఉంది. దీని పని మీ డాక్యుమెంట్స్, మ్యూజిక్, పిక్చర్స్, వీడియోలు, డెస్క్‌టాప్ ఫోల్డర్ల ఫైళ్ల వర్షన్లను ఎక్స్‌టర్నల్ డ్రైవ్ లేదా నెట్‌వర్క్ లొకేషన్‌లో బ్యాకప్ చేయటం. ఇది డిలిట్, డ్యామేజ్డ్, మోడిఫైడ్ ఫైళ్లను తిరిగి పొందటానికి తోడ్పడుతుంది. రీసైకిల్ బిన్‌ను ఎంప్టీ చేసినట్టయితే తదుపరి ఆప్షన్ ఇదే. అయితే ఇది డిఫాల్ట్‌గా సెటప్ అయ్యి ఉండదు. మీరే సెట్ చేసుకోవాలి. కంప్యూటర్‌కు ఎక్స్‌టర్నల్ డ్రైవ్‌ను కనెక్ట్ చేసి కంట్రోల్ ప్యానెల్ ఓపెన్ చేయాలి. తర్వాత సిస్టమ్ అండ్ సెక్యూరిటీలోకి వెళ్లి, ఫైల్ హిస్టరీ మీద క్లిక్ చేసి టర్న్ ఆన్ చేసుకోవాలి. దీంతో ఫైళ్లు ఆటోమేటిగ్గా బ్యాకప్ అవుతాయి. అడ్వాన్స్‌డ్ సెటింగ్స్ ద్వారా ఎంతకాలం బ్యాకప్ కావాలి? ఏయే ఫోల్డర్లు బ్యాకప్ కావాలి? అనేవీ నిర్ణయించుకోవచ్చు. ఏదైనా ఫైల్ డిలిట్ అయితే దీని ద్వారా రిస్టోర్ చేసుకోవచ్చు.



● విండోస్ సెర్చ్ బార్‌లోకి వెళ్లి రిస్టోర్ యువర్ ఫైల్స్ విత్ ఫైల్ హిస్టరీ అని టైప్ చేయాలి

● తిరిగి పొందాలనుకునే ఫైల్‌ను గుర్తించాలి. అక్కడ ఒకటి కన్నా ఎక్కువ వర్షన్లు ఉండొచ్చు. అవసరమైన ఫైలు వర్షన్ మీద క్లిక్ చేసి, రిస్టోర్ చేసుకోవాలి. దాన్ని ఒరిజినల్ ఫోల్డర్‌లో ఉంచుకోవచ్చు లేదా డ్రాగ్ చేసి కొత్త లొకేషన్‌లో పెట్టుకోవచ్చు.

మ్యాక్‌ఓఎస్‌లో- ఎక్స్‌టర్నల్ స్టోరేజీ డివైస్ కోసం మ్యాక్‌ఓఎస్‌లో బిల్టిన్‌గా టైమ్ మెషిన్ అప్లికేషన్ ఉంటుంది. ఆటోమేటిక్ బ్యాకప్ ప్రక్రియ కోసం యూజర్లు దీన్ని ముందుగానే సెట్ చేసుకోవాలి. గంటలు, రోజులు, వారాల వారీగా ఫైళ్లను బ్యాకప్ చేసుకోవచ్చు. అయితే స్టోరేజ్ డివైస్ నిండిపోతే పాత ఫైళ్లు డిలిట్ అవుతాయని గుర్తుంచుకోవాలి. రిస్టోర్ ఇలా.

● టైమ్ మెషిన్‌తో సెట్ చేసుకున్న స్టోరేజ్ పరికరాన్ని కనెక్ట్ చేయాలి

● యాపిల్ మెనూలోకి వెళ్లి, సిస్టమ్ ప్రిఫరెన్సెస్ మీద క్లిక్ చేయాలి. తర్వాత టైమ్ మెషిన్‌ను క్లిక్ చేయాలి

● కనిపించకుండా పోయిన ఫైలును గుర్తించి, రిస్టోర్ మీద క్లిక్ చేయాలి. అప్పుడది ఒరిజినల్ లొకేషన్‌లోకి వస్తుంది.

ఫైల్ పోతే.. ఎంత బాధుంటుందో!

విండోస్ ఫైల్ రికవరీ

మరో అవకాశం విండోస్ ఫైల్ రికవరీ యాప్. ఇది మైక్రోసాఫ్ట్ స్టోర్‌లో ఉచితంగానే అందుబాటులో ఉంటుంది. హార్డ్ డ్రైవ్‌లు, ఎస్ఎస్‌డీలు, యూఎస్‌బీ డ్రైవ్‌లు, మెమరీ కార్డుల వంటి వాటి నుంచి శాశ్వతంగా డిలిట్ అయిన ఫైళ్లను తిరిగి పొందటానికి తోడ్పడుతుంది. విండోస్ 10, ఆ తర్వాత పరికరాల్లో పనిచేస్తుంది. ఇందులో రెగ్యులర్, ఎక్స్‌టెన్సివ్ అని రెండు మోడ్స్ ఉంటాయి. ఇటీవలి కాలంలో డిలిట్ అయిన ఫైళ్ల కోసం రెగ్యులర్ మోడ్ బాగా ఉపయోగపడుతుంది. చాలాకాలం క్రితం డిలిట్ అయిన వాటికోసమైతే ఎక్స్‌టెన్సివ్ మోడ్ ఉపయుక్తం. కాకపోతే విండోస్ ఫైల్ రికవరీ వాడకం మామూలు వారికి కాస్త కష్టమైన పనే. విన్ఎఫ్ఆర్ కమాండ్ సాయంతో స్టోరేజీ డ్రైవ్‌ను ఎంచుకొని రిస్టోర్ చేసుకోవచ్చు. (ఉదా: winfr C: E: /n \Users\Username\Documents\ )

మ్యాక్‌ఓఎస్‌లో- విండోస్‌లో మాదిరిగానే మ్యాక్ పరికరాల్లో రికవరీ సాఫ్ట్‌వేర్‌ను వాడుకోవటం కాస్త కష్టమైన పనే. ఇందుకోసం డిస్క్ డ్రిల్, స్టెల్లర్ డేటా రికవరీ, ఆర్-స్టూడియో, ఫొటోరెక్ అండ్ టెస్ట్‌డిస్క్ వంటి సాఫ్ట్‌వేర్లు అందుబాటులో ఉన్నాయి.

మరికొన్ని సాఫ్ట్‌వేర్లు

● **వైస్ డేటా రికవరీ:** ఇది చాలా త్వరగా ఇన్‌స్టాల్ కావటమే కాకుండా, వేగంగా స్కాన్ చేస్తుంది. అయితే కొన్నిసార్లు ఇది గుర్తించిన ఫైళ్లను రికవర్ చేసుకోవటం కుదరకపోవచ్చు. అయినప్పటికీ కీలకమైన డేటాను ఉచితంగా తిరిగి పొందటానికిది బాగా ఉపయోగపడుతుంది. ఇన్‌స్టాల్ చేసుకునేటప్పుడు అదనపు ప్రోగ్రామ్‌లు డౌన్‌లోడ్ కాకుండా బాక్సులను అన్‌చెక్ చేసుకోవటం మంచిది

● **అన్‌డిలిట్‌మైఫైల్స్ ప్రొ:** డిలిట్ అయిన ఫైళ్లను గుర్తించటానికి, రికవర్ చేసుకోవటానికిది తేలికైన మార్గం. దీనిలో ఫైల్ రెస్క్యూ విజార్డ్, మీడియా రికవరీ, డిలిటెడ్ ఫైల్ సెర్చ్ వంటి ఫీచర్లన్నీ ఉన్నాయి. ఏదైనా ఫైలును తిరిగి పొందటానికి వీల్లేకుండా శాశ్వతంగా డిలిట్ చేయాలనుకుంటే ఫైల్స్ షైపర్ ఫీచర్ సాయం చేస్తుంది. ఈమెయిళ్లను రికవర్ చేసుకోవటానికి మెయిల్ రెస్క్యూ ఉపయోగపడుతుంది. ఇది పూర్తిగా ఉచితం

● **రెక్యువా:** ఇదో ఉచిత డేటా రికవరీ సాఫ్ట్‌వేర్. సీసీక్లీనర్ రూపొందించిన ఇది చాలా ఆదరణ పొందింది. కంప్యూటర్ల నుంచే కాదు., సీడీలు, పెన్‌డ్రైవ్‌లు, డీవీడీలు, మెమరీ కార్డుల వంటి ఎక్స్‌టర్నల్ స్టోరేజ్ సాధనాల నుంచీ డేటాను తిరిగి సంగ్రహించగలదు.

● **ఈజీఅజీ డేటా రికవరీ విజార్డ్:** అత్యంత విశ్వసనీయ టూల్స్‌లో ఇదొకటి. కాకపోతే గరిష్ఠంగా 512ఎంబీ డేటాను మాత్రమే ఉచితంగా రికవర్ చేస్తుంది. ఎక్కువ డేటా తీసుకోవాలంటే అప్‌గ్రేడ్ చేసుకోవాల్సి ఉంటుంది.

● **ఓరియన్:** ఈ ఫైల్ రికవరీ సాఫ్ట్‌వేర్‌లో డేటా డిస్ట్రక్షన్ ప్రోగ్రామ్ కూడా ఉంటుంది. దీంతో యూజర్లు మున్ముందు స్కాన్ చేసినా దొరకని విధంగా ఫైళ్లను చిత్తుగా మార్చుకోవచ్చు

● **డిస్క్ డ్రిల్:** ఇంటర్నల్, ఎక్స్‌టర్నల్ డ్రైవ్స్‌లో ఫైళ్ల రికవరీకి తోడ్పడుతుంది. ప్రివ్యూ ఫంక్షన్, పాజ్, రిజ్యూమ్ రికవరీ/స్కాన్, బ్యాకప్ డ్రైవ్స్ ఫిల్టర్ ఫైల్స్, స్కాన్ రిజల్ట్స్ వంటి ఎన్నో ఫీచర్లుంటాయి

ఎత్తు పెరిగే రోబో

చైనా పరిశోధకులు ఓ విచిత్రమైన హ్యూమనాయిడ్ రోబోను తయారుచేశారు. దీని పేరు గ్రోహెచ్‌ఆర్. ఇది తన రూపం మార్చుకోగలదు, ఎగరగలదు. నీటిలో ఈదటమే కాదు, నీటి మీద నడవగలదు కూడా. మనుషుల ఎముకల గుణాలను స్ఫూర్తిగా తీసుకొని దీన్ని రూపొందించారు. ఇది తన ఆకారాన్ని 315 శాతం వరకూ పెంచుకుంటుంది. అవసరమైతే ముడుచుకొని, ఇరుకుగా ఉన్న చోట్ల నుంచీ సాగుతుంది. కేవలం 4.5 కిలోల బరువుండే ఇది తన ఎత్తును మూడు రెట్ల వరకూ పెంచుకోగలదు. చక్రాల సాయంతో వేగంగా కదులుతుంది. బలం, దృఢత్వం, మన్నిక సైతం ఎక్కువే. పిల్లలు పెద్దగా అవుతున్నకొద్దీ ఎముకలు పెరుగుతాయి, దృఢంగా ఉండటమే కాకుండా ఏదైనా తాకినా తట్టుకుంటాయి, సూక్ష్మరంధ్రాలతో కూడి ఉండటం వల్ల బరువూ తక్కువే. వీటిని దృష్టిలో పెట్టుకునే కొత్త రోబోను సృష్టించాడు. ఎత్తు పెరిగే లింకులను జతచేసి దృఢంగా, సాఫీగా కదిలేలా, పలు రకాల పనులు చేసేలా తీర్చిదిద్దారు. విస్తరించగల మృదువైన గదులు, తీగలు, దృఢమైన అడాప్టర్ల వంటి పరికరాలతో మన్నికగా ఉండేలా తయారుచేశారు. అందువల్ల దృఢంగా ఉండటంతో పాటు అవసరమైనప్పుడు రూపం మార్చుకోవటానికి వీలవుతుంది.

ఏఐ ఆఆఇఈ

ప్రపంచమంతా కృత్రిమ మేధ (ఏఐ) కోసం పోటీ పడుతోంది. ఎన్నెన్నో వినూత్న టూల్స్ వెలుగు చూస్తున్నాయి. ఇవి అత్యున్నత పరిశోధనలకే పరిమితం కావటం లేదు. దైనందిన జీవితంలో భాగంగానూ మారుతున్నాయి. చాట్‌జీపీటీ, జెమిని, పర్‌ప్లెక్సిటీ, క్లాడ్ వంటి ఏఐ బాట్లు చదువులకు సహకరించటం దగ్గరి నుంచి సూచనలు, సలహాలు ఇవ్వటం వరకూ ఎన్నెన్నో పనులు చేసిపెడుతున్నాయి. బాధ్యతాయుత, నైతిక ఏఐని ప్రోత్సహించటం, ప్రపంచ భాగస్వామ్యాన్ని బలోపేతం చేయటం, ఆర్థిక ప్రాధాన్య రంగాల్లో ఏఐ వాడకాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఇప్పుడు దిల్లీలో ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026 కూడా నడుస్తోంది. అయితే ఇంత విస్తృతంగా సంచలనం సృష్టిస్తున్నప్పటికీ చాలామందికి ఇంకా ఏఐ ఓనమాలు సరిగా తెలియవు. దీనికి పునాదిగా నిలుస్తున్న పదజాలం అర్థమే కావటం లేదు. అందుకే దీనిపై ఓ కన్నేద్దాం.

అల్గారిథం

సమస్యను పరిష్కరించటానికి లేదా కంప్యూటేషన్ నిర్వహించటానికి తోడ్పడే ప్రక్రియ. హార్డ్‌వేర్‌లో గానీ సాఫ్ట్‌వేర్‌లో గానీ అంచెలంచెలుగా ఆయా పనులు చేయటానికి అల్గారిథమ్స్ కచ్చితమైన సూచనల జాబితాగా పనిచేస్తాయి. ఇవి సాధారణంగా ప్రత్యేకమైన గణనను వర్తించే ఇన్‌పుట్, సూచనలతో పని మొదలెడతాయి. గణన పూర్తయ్యాక అవుట్‌పుట్‌ను అందిస్తాయి. సమాచార, సాంకేతిక రంగంలోని అన్ని విభాగాల్లోనూ వీటిని విస్తృతంగా వాడుకుంటున్నారు. ఆటోమేటెడ్ వ్యవస్థల్లోనూ ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయి. సోషల్ మీడియా యాప్స్‌లో యూజర్ రికమండేషన్ వంటి మరింత సంక్లిష్టమైన పనులకు లేదా అంకెల సముదాయాలను విభజించటానికి అల్గారిథమ్‌లు దోహదం చేస్తాయి

న్యూరల్ నెట్‌వర్క్

మనిషి మెదడులాగా నిర్ణయాలు తీసుకోవటం దీని ప్రత్యేకత. మన మెదడులోని నాడీ కణాలను అనుకరిస్తూ ఆయా దృగ్విషయాలను గుర్తిస్తుంది. అంశాలను బేరీజు వేసుకొని, నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రతి న్యూరల్ నెట్‌వర్క్‌లోనూ నోడ్స్ (కృత్రిమ నాడీ కణాలు) పొరలుంటాయి. ఒక ఇన్‌పుట్ పొర (ఒకటి లేదా ఎక్కువ అదృశ్య పొరలు), ఒక అవుట్‌పుట్ పొర ఉంటాయి. ప్రతీ నోడ్ మరో దాంతో అనుసంధానమవుతుంది. ఒక నోడ్ అవుట్‌పుట్ పరిమితి మించితే తర్వాతి పొరకు డేటా అందుతుంది. శిక్షణకు ఉపయోగించే డేటా మీదే న్యూరల్ నెట్‌వర్క్స్ ఆధారపడతాయి. దీంతోనే క్రమంగా కచ్చితత్వాన్ని మెరుగుపరచుకుంటాయి. అత్యంత వేగంగా సమాచారాన్ని వర్గీకరించటం, క్లోడీకరించటానికి తోడ్పడతాయి. మనుషులతో పోలిస్తే చాలా త్వరగా స్పీచ్, ఇమేజ్‌లను గుర్తిస్తాయి. న్యూరల్ నెట్‌వర్క్స్‌ను కొన్నిసార్లు ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్స్ (ఏఎన్ఎన్స్) అనీ పిలుచుకుంటారు. డీప్ లెర్నింగ్ మోడళ్లకు ఇదే గుండెకాయ.

మెషిన్ లెర్నింగ్

కంప్యూటర్ వ్యవస్థలు మనుషులు నేర్చుకునే తీరును అనుకరిస్తున్నాయంటే అంతా మెషిన్ లెర్నింగ్ చలవే. మనుషులు ఎలాంటి సూచనలు ఇవ్వకపోయినా కృత్రిమ మేధ తనంత తాను పనిచేయటానికిది తోడ్పడుతుంది. డేటా సాయంతో కంప్యూటర్లకు శిక్షణ ఇవ్వటం దీనిలోని కీలకాంశం. అంక గణితం, సాంఖ్యక శాస్త్రం, తప్పుల సవరణను మేళవించటం ద్వారా మెషిన్ లెర్నింగ్ వ్యవస్థలు భారీ డేటా సముదాయాల్లో సంబంధాలను, తీరుతెన్నులను గుర్తిస్తాయి. కొత్త సమాచారం మీద ఒక నిర్ణయానికి వస్తాయి. వీటికి ఎంత ఎక్కువ డేటాను అందిస్తే అంత ఎక్కువగా తర్ఫీదు పొందుతాయి. కొత్త లక్ష్యాలను పూర్తి చేయటాన్ని మరింతగా నేర్చుకుంటాయి. అదీ తమంత తాముగానే

డీప్ లెర్నింగ్

మెషిన్ లెర్నింగ్‌లో ఒక భాగమైన ఇది వివిధ పొరలతో కూడిన డీప్ న్యూరల్ నెట్‌వర్క్స్ సాయంతో పనిచేస్తుంది. మనిషి మెదడు మాదిరిగా సంక్లిష్టమైన నిర్ణయాలను సిమ్యులేట్ చేస్తుంది. మెషిన్ లెర్నింగ్‌కూ డీప్ లెర్నింగ్‌కూ మధ్య ముఖ్యమైన తేడా న్యూరల్ నెట్‌వర్క్ నిర్మాణమే. సంప్రదాయ మెషిన్ లెర్నింగ్ మోడళ్లు ఒకట్రెండు కంప్యూటేషనల్ పొరలతో కూడిన మామూలు న్యూరల్ నెట్‌వర్క్స్‌ను వాడుకుంటాయి. అదే డీప్ లెర్నింగ్ మూడు, అంతకన్నా ఎక్కువ పొరలను.. ఆ మాటకొస్తే వందలాది, వేలాది పొరలతో మోడళ్లకు శిక్షణ ఇస్తుంది. దీనికి బయటి నుంచి పర్యవేక్షణ అవసరం లేదు. ముడి, గజిబిజి డేటా నుంచి స్వభావాలను, లక్షణాలను, సంబంధాలను వెలికి తీసి కచ్చితమైన అవుట్‌పుట్ అందిస్తుంది. అవుట్‌పుట్‌ను విశ్లేషించుకొని, మెరుగుపరచుకుంటుంది కూడా. డిజిటల్ అసిస్టెంట్లు, వాయిస్ ఎనేబుల్డ్ టీవీ రిమోట్లు, స్వయంచాలిత వాహనాలు, జనరేటివ్ ఏఐ వంటి వాటికిది ఎంతగానో ఉపయోగపడుతోంది.

నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్

మనం మాట్లాడే మాటలను అర్థం చేసుకొని, అంతే సహజంగా స్పందించటం న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ (ఎన్ఎల్‌పీ) ప్రత్యేకత. సిరి, అలెక్సా వంటి స్పీచ్ రికగ్నిషన్ వ్యవస్థలు మనం చెప్పేది అర్థం చేసుకోవటానికి తోడ్పడేది ఇదే. భాషలను, కంప్యూటర్ సైన్స్‌ను మేళవించి కంప్యూటర్ ప్రాసెస్ కావటానికిది తోడ్పడుతుంది. మాటలను అర్థం చేసుకొని, మనుషుల భాషను సృష్టిస్తుంది. ఇలా భాషల అనువాదం, సెంటిమెంట్ అనాలిసిస్, ప్రత్యక్ష సంభాషణకు వీలు కల్పిస్తుంది

ఇంటెలిజెన్స్

ఆశ్చర్యంగా అనిపించినా మనుషుల మాదిరిగానే కృత్రిమ మేధ కూడా భ్రాంతులకు (హ్యాలుసినేషన్స్) లోనవుతుంది. అంటే చాట్‌బాట్ల వంటి ఏఐ మోడళ్లు పూర్తిగా కల్పిత సమాచారాన్ని అవుట్‌పుట్‌గా ఇవ్వటం అన్నమాట. ఇచ్చిన అవుట్‌పుట్ వాస్తవంగా సరైనదే అయినా అడిగిన ప్రశ్నకు సమంజసమైంది కానప్పుడూ భ్రాంతిగానే భావిస్తుంటారు. అంతర్జాలం నుంచి సేకరించిన భారీ డిజిటల్ టెక్స్ట్ సాయంతో ఎల్ఎల్ఎమ్స్‌కు శిక్షణ ఇస్తారు. అందువల్ల టెక్స్ట్‌లోని ధోరణులు, సంబంధాలను గుర్తించి.. తర్వాత వచ్చే టెక్స్ట్ క్రమాన్ని అంచనా వేస్తాయి. ప్రాంప్ట్ (ఇన్‌పుట్)కు అనుగుణమైన జవాబులిస్తాయి. అయితే అవి నిజమో, కాదో వాటికే తెలియదు. అవుట్‌పుట్‌ను తనిఖీ చేసుకోవు. తప్పుడు టెక్స్ట్‌తో శిక్షణ ఇస్తే అవుట్‌పుట్ కూడా తప్పుగానే వస్తుంది. ఇదే భ్రాంతికి దారితీస్తుంది. సరైన టెక్స్ట్‌తో శిక్షణ ఇచ్చినా పొరపాట్లు జరగొచ్చు.

ఆండ్రాయిడ్ 17 బీటా అప్‌డేట్

ఆండ్రాయిడ్ 17 బీటా అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతానికిది పిక్సెల్ స్మార్ట్‌ఫోన్లు, ట్యాబ్లెట్లకు మాత్రమే పరిమితమైంది. యూజర్లు తమ గూగుల్ ఖాతాతో లింక్ అయిన అధికారిక ఆండ్రాయిడ్ బీటా ప్రోగ్రామ్‌లో ఎన్‌రోల్ చేసుకున్న తర్వాత దీన్ని పొందొచ్చు. అయితే ఈ బీటా వర్షన్‌ను ప్రధాన పరికరంలో ఇన్‌స్టాల్ చేసుకోవద్దని, తొలి వర్షన్‌లో బగ్స్ ఉండొచ్చని గూగుల్ సూచించింది. ప్రాథమిక పరిశీలనలో పెద్దగా మార్పులు లేనట్టు కనిపించినా పిక్సెల్ లాంచర్‌కు రెండు చిన్న యూఐ మార్పులు జరిగాయి. లార్జ్ స్క్రీన్ అనుభూతిని మెరుగుపరచటం, సామర్థ్యాన్ని ఇనుమడించటం వంటి భారీ మార్పులపైనే ప్రధానంగా దృష్టి సారించారు. ఆండ్రాయిడ్ 16లో నెర్డ్ బార్‌కు రంగుల బార్డర్ మందంగా ఉంటే.. 17లో నాజూకు డిజైన్ అద్దింది. వెలుపల కాకుండా షార్ట్‌కట్‌ను నెర్డ్ బార్‌లోనే ఉండేలా చేయటం మరో ప్రత్యేకత

(c) eenadu

ఈనాడు సినిమా

గ్రామీణ కథ 'సెయాన్'

'సెయాన్' సినిమాతో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కథానాయకుడు శివ కార్తికేయన్. 'అమరన్' విజయం తర్వాత ఆయన.. కమల్‌హాసన్ సొంత నిర్మాణ సంస్థలో చేస్తున్న రెండో చిత్రమిది. శివకుమార్ మురుగేశన్ తెరకెక్కిస్తున్నారు టర్మరిక్ మీడియా దీంట్లో నిర్మాణ భాగస్వామిగా ఉంది. ఈ చిత్ర ప్రత్యేక వీడియోను మంగళవారం విడుదల చేశారు. జాతర నేపథ్యంలో సాగే ఈ మూడున్నర నిమిషాల వీడియోలో మురుగన్ స్వామిని ఆవాహన చేసుకున్న వ్యక్తిగా శివ కార్తికేయన్ కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించింది. "ఇది గ్రామీణ నేపథ్యంలో సాగే సినిమా. కుటుంబ ప్రేక్షకుల్ని అలరించే భావోద్వేగాలు, మాస్ యాక్షన్ వినోదాన్ని మిళితం చేసుకుని ఉంటుంది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమా అక్టోబరులో థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు

బాలీవుడ్ వైపు తొలి అడుగు?

గతేడాది 'మదరాసి', 'కాంతార 2' లాంటి చిత్రాలతో మంచి విజయాన్ని అందుకుంది కథానాయిక రుక్మిణీ వసంత్. చిత్రపరిశ్రమకు వచ్చిన తక్కువ రోజుల్లోనే భాషతో సంబంధం లేకుండా అవకాశాల్ని అందుకుంటోన్న ఈ భామ.. బాలీవుడ్‌లో తన తొలి చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. 'కిల్' ఫేమ్ నిఖిల్ నగేశ్ భట్ దర్శకత్వంలో హిందీ హీరో కార్తిక్ ఆర్యన్ ఓ చిత్రంలో నటిస్తున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో కథానాయికగా రుక్మిణీని ఎంపిక చేసినట్లు సమాచారం. స్క్రిప్ట్ ఇంకా ప్రారంభ దశలోనే ఉందని, త్వరలో నటీనటుల వివరాలతో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశాలున్నాయని బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. టీ సిరీస్ నిర్మాణంలో రాబోతున్న ఈ సినిమాతో రుక్మిణీ, కార్తిక్‌ల జోడీ మెరుపులు ఎలా ఉంటాయో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ప్రస్తుతం రుక్మిణీ ఖాతాలో 'టాక్సిక్'తో పాటు పలు చిత్రాలున్నాయి.

రుక్మిణీ వసంత్

వెబ్‌సిరీస్ కోసం!

'క', 'కె-ర్యాంప్' విజయాలతో జోరు మీదున్నారు యువ హీరో కిరణ్ అబ్బవరం. ఇప్పుడాయన ఓటీటీలోకి తొలి అడుగు వేసేందుకు సిద్ధమవుతున్నారు. 'డియర్ కామ్రేడ్' ఫేమ్ భరత్ కమ్ము దర్శకత్వంలో ముస్తాబు కానున్న ఆ ఓటీటీ ప్రాజెక్ట్ మార్చి నుంచి చిత్రీకరణ ప్రారంభించుకోనుందని సమాచారం. ఇదొక విభిన్నమైన పొలిటికల్ డ్రామా సిరీస్‌గా ఉండనుందని.. వచ్చే ఏడాది ఓ ప్రముఖ ఓటీటీ వేదికగా ప్రేక్షకుల ముందుకు రానుందని తెలిసింది. ఇక సినిమాల విషయానికొస్తే కిరణ్ ప్రస్తుతం 'చెన్నై లవ్ స్టోరీ'తో అలరించేందుకు సిద్ధమవుతున్నారు

కిరణ్ అబ్బవరం

ఇండో-హాలీవుడ్ చిత్రం

ప్రియమణి

తెరపై వైవిధ్యమైన పాత్రలతో భావోద్వేగాలను పంచడంతోపాటు యాక్షన్ సన్నివేశాలతోనూ అదరగొడుతుంది నటి ప్రియమణి. ఇప్పుడామె ఖాతాలో ఓ హాలీవుడ్ నిర్మాణసంస్థ రూపొందించనున్న కొత్త ప్రాజెక్ట్ చేరింది. ఈ సినిమాలో ప్రియమణి, బాలీవుడ్ నటుడు మోహిత్ రైనా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి హర్ష్ మహదేశ్వర్ దర్శకత్వం వహించనున్నారు. అమెరికాకు చెందిన రెడ్‌డైసన్ ప్రొడక్షన్స్, ముంబయిలోని ఆజూర్ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ విషయాన్ని అధికారికంగా నిర్మాణసంస్థలు ఇన్‌స్టాలో ప్రకటించాయి. భారతీయ, అమెరికన్ కథలు ఒకే గ్రాండ్ కాన్వాస్‌పై కలిసి రావడం కొత్త అధ్యాయాన్ని తెలియజేస్తుంది. హాలీవుడ్ బ్లాక్‌బస్టర్‌ల నుంచి అగ్రశ్రేణి సిబ్బందితో ఈ సినిమాని శక్తిమంతమైన కథగా రూపొందించనున్నామనే వ్యాఖ్యల్ని జోడించాయి. ఇండో-హాలీవుడ్ ఫీచర్ ఫిల్మ్‌గా తెరకెక్కనున్న ఈ సినిమా వలస కుటుంబ భావోద్వేగాలను, వారి సంప్రదాయ ఆలోచనలను మించి సాగే సాంస్కృతిక ప్రయాణాన్ని ఆవిష్కరించే వాస్తవిక కథ ఆధారంగా రూపొందించనున్నారని చిత్రవర్గాలు తెలిపాయి. ఈ సినిమా చిత్రీకరణ ఏప్రిల్ నుంచి ప్రారంభం కానున్నట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం.

"మంచి వినోదంతో పాటు బలమైన భావోద్వేగాలతో నిండిన సినిమా 'హే బల్ వంత్'' అన్నారు హీరో సుహాస్. ఇది తన కెరీర్‌లోనే చాలా వేగంగా పూర్తి చేసిన చిత్రమని.. దీనితో తాను ఎదురు చూస్తున్న విజయం అందుకుంటాననే నమ్మక ముందని ధీమా వ్యక్తం చేశారు. ఆయన.. శివానీ నాగారం జంటగా నటించిన ఈ సినిమాని గోపీ అచ్చర తెరకక్కించిన సంగతి తెలిసిందే. ఇది ఈనెల 20న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు సుహాస్.

ఆ పాటలు వాడొద్దు

● ఇళయరాజాకు దిల్లీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు



ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజాకు న్యాయస్థానంలో చుక్కెదురైంది. సరిగమ సంగీత సంస్థ, ఆయనపై కోర్టులో వివాదం నడుస్తోంది. ఈ కేసుకు సంబంధించి దిల్లీ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఇళయరాజాపై దిల్లీ హైకోర్టులో 'సరిగమ' కేసు వేసింది. 1976 నుంచి 2001 వరకు ఇళయరాజా సంగీతం అందించిన 134 సినిమాల సంగీత హక్కులను ఆయా నిర్మాతల నుంచి సరిగమ ప్రత్యేకంగా లైసెన్సు పొందినట్లు తెలిపింది. కానీ ఇళయరాజా ఆ పాటలను వాడుకోవడానికి కొన్ని మ్యూజిక్ ప్లాట్‌ఫామ్‌లకు అనుమతిచ్చారని, ఇది చట్ట విరుద్ధమని సరిగమ తరపున వాదనలు వినిపించారు. 1957 కాపీరైట్ చట్టం ప్రకారం సినిమాకి రూపొందించే సంగీతానికి నిర్మాతే మొదటి యజమాని అని, ఆ ప్రతిపాదికన నిర్మాతల నుంచి తాము లైసెన్సు తీసుకున్నామని చెప్పారు. సరిగమ తరపు వాదనలు విన్న న్యాయస్థానం తుది తీర్పు వచ్చేవరకూ ఆ 134 సినిమాల్లోని సంగీతం, పాటలను ఉపయోగించడం కుదరదంటూ ఇళయరాజాకు మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.

– న్యూస్‌టుడే, ప్యారిస్

ఇళయరాజా

కన్నీళ్లు పెట్టించే క్లైమాక్స్



విజయ్ ఆంటోని, లక్ష్మి ప్రసన్న, దనూష, అజయ్

"బూకీని జెన్యూన్ స్టోరీ అనుకోవద్దన్నారు హీరో విజయ్ ఆంటోని. ఇది అన్ని వర్గాల ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యేలాగే ఉంటుందని తెలిపారు. అజయ్ ధీశన్ దనూష జంటగా నటించిన ఈ చిత్రాన్ని గజేశ్ చంద్ర తెరకెక్కించారు. మంచు లక్ష్మీ ప్రసన్న ముఖ్య పాత్ర పోషించారు. దీంట్లో విజయ్ కీలక పాత్రలో నటించడమే కాక రామాంజనేయులు జవ్వాజితో కలిసి స్వయంగా నిర్మించారు. సంగీత దర్శకుడిగా, ఎడిటర్‌గానూ వ్యవహరించారు. ఈ సినిమా ఈ నెల 20న తెలుగు ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో ట్రైలర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో, నిర్మాత విజయ్ ఆంటోని మాట్లాడుతూ "అజయ్ నాతో కలిసి 'మార్గన్'లో నటించారు. దాన్ని అందరూ ఆదరించినట్లుగానే ఈ 'బూకీ'ని హిట్ చేస్తారని ఆశిస్తున్నా. ఈ చిత్ర క్లైమాక్స్ చూస్తున్నప్పుడు కన్నీళ్లు ఆగలేదు. నాకు తెలుగు రాకున్నా ఇక్కడి వాళ్లు ఆదరిస్తున్నారు. కానీ అజయ్ తెలుగు వాడే. వాళ్ల నాన్నది తిరుపతి" అన్నారు. "ఇది యూనివర్సల్ స్టోరీ. ఈ చిత్రాన్ని కొరియన్‌లో చూసినా అర్థమవుతుంది. నా ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ చూసి ఇందులోని సైకియాట్రిస్ట్ పాత్ర కోసం నన్ను ఎంపిక చేశారు. అది తెలిశాక రీల్స్‌లో నేను మరింత యాక్టివ్ అయ్యా" అన్నారు. నటి మంచు లక్ష్మి ఈ కార్యక్రమంలో అజయ్, గజేశ్ చంద్ర, దనూష తదితరులు పాల్గొన్నారు.

అదే బాధగా అనిపిస్తుంది



సుహాస్

"వరుస పరాజయాల తర్వాత అందరూ కాస్త ఆలోచించి చేయమని సలహాలిచ్చారు. అందుకే నేను కాస్త గ్యాప్ తీసుకుని మంచి సినిమా ఇవ్వాలనే లక్ష్యంతో 'హే బల్‌వంత్'ను ఓకే చేశా. ఈ కథ విన్న వెంటనే దీంట్లోని కామెడీ, ఎమోషన్‌కు బాగా కనెక్ట్ అయిపోయా. చిన్నప్పటి నుంచి బిజినెస్ చేయాలని ఆలోచించే కుర్రాడి కథ ఇది. ఈ క్రమంలోనే తండ్రి బిజినెస్ టేకప్ చేయాలనుకున్నప్పుడు తనకి ఎదురైన పరిణామాలేంటి? అనేది చాలా వినోదాత్మకంగా ఉంటుంది. దీంట్లో నా పాత్ర కూడా చాలా ఫన్నీగా ఉంటుంది. ఈ సినిమాలో నా పాత్ర చూశాక మా ఆవిడ ఇలాంటి సినిమాలే చేయమని కోరింది".

❑ "నటుడిగా ప్రతి సినిమాకీ వందశాతం కష్టపడుతుంటా. కానీ, కొన్నిసార్లు విజయం కోసం ఎదురుచూడటమే బాధగా అనిపిస్తుంది. కానీ, ఫలితమే వెంటనే తదుపరి చిత్రానికి సిద్ధమైపోతుంటా. ఈ సినిమా మేము అనుకున్న దాని కన్నా వందరెట్లు బాగా వచ్చింది. దీనిపై మా అందరికీ చాలా నమ్మకముంది. తప్పకుండా పెద్ద విజయం రాసుందని అర్థమవుతోంది. ఇన్నేళ్ల నా సినీ ప్రయాణం పట్ల పూర్తి సంతృప్తిగానే ఉన్నా.

❑ "ప్రస్తుతం నేను 'మండాడి' అనే తమిళ సినిమాలో ప్రతినాయక పాత్ర పోషిస్తున్నా. ఆ చిత్రం విడుదల అయ్యాక నేను తమిళంలో మరింత బిజీ అయ్యే అవకాశముంది. 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' సినిమా చూసి నన్ను ఆ చిత్రానికి ఎంచుకున్నారు. అందులో నా పాత్ర దాని లుక్ చాలా విభిన్నంగా ఉంటాయి. తమిళంలోనే కార్తీక్ సుబ్బరాజు బ్యానర్‌లో ఓ సినిమా చేయనున్నా. దానికి ఆయనే స్వయంగా కథ అందిస్తున్నారు. తన ఆఫీసేయేడీ ఆ చిత్రానికి దర్శకుడు. తెలుగులో కొన్ని కథలు వింటున్నా".

అల్లు అర్జున్‌కి కావేరి క్షమాపణలు

కథానాయకుడు అల్లు అర్జున్‌కు బ్రాండ్ స్ట్రాటజిస్ట్ కావేరి బరూవా క్షమాపణలు చెప్పారు. ఆయన్ని కలవాలంటే 42 నిబంధనలు పాటించాలంటూ ఇటీవల ఓ పాడ్ కాస్ట్‌లో చేసిన వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకుంటున్నట్లు సామాజిక మాధ్యమాల్లో ఓ పోస్ట్ పెట్టారు. "ఆ రోజు పాడ్‌కాస్ట్‌లో అల్లు అర్జున్‌పై నేను చేసిన వ్యాఖ్యలు సరికావు. అవేవీ వాస్తవం కాదు. ఆయనకు సంబంధించి '42 నిబంధనల' పత్రమేమీ లేదు. నేనలా మాట్లాడటం వల్ల సదరు కథానాయకుడి గౌరవ, ప్రతిష్ఠకు భంగం వాటిల్లినట్లు తెలిసింది. అందుకే నా వ్యాఖ్యల్ని వెనక్కి తీసుకుంటున్నా. నా వల్ల కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నా" అని కావేరి ప్రకటించారు.

ఆదరణ ఆనందాన్నిస్తోంది

శ్రేయాసి, సామిత్

"నిలవే' మాకు 'బాహుబలి' లాంటి చిత్రమ"న్నారు హీరో సామిత్ పోలాడి. మూడేళ్ల పాటు ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొని తెరపైకి వచ్చిన ఈ సినిమాకి ప్రేక్షకుల నుంచి దక్కుతున్న ఆదరణ ఆనందాన్నిస్తోందని తెలిపారు. ఆయన శ్రేయాసి సేన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సాయి కే వెన్నంతో కలిసి తెరకెక్కించారు సామిత్. రాజ్ అల్లాడ, గిరిధర్ రావు పోలాడి, సాయి నిర్మించారు. ఇది ఇటీవల విడుదలైన నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్‌ని ఏర్పాటు చేశారు. దర్శకుడు వి సముద్ర, జెమినీ సురేశ్ అతిథులుగా హాజరయ్యారు. "మన ఆలోచనలు స్వచ్ఛంగా ఉంటే అన్నీ సవ్యంగానే జరుగుతాయని ఈ చిత్రంతో తెలుసుకున్నా" అన్నారు దర్శకుడు సాయి కే వెన్నం.

నీ జీవితాన్ని నాశనం చేస్తాడు.. అర్థం చేసుకో!

'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'

ప్రేమ మాయలో పడి కొందరు అమ్మాయిలు కన్నవాళ్లను ఎదిరించి తమ ప్రియుడితోనే జీవితం అనుకుని దూరమవుతుంటారు. కానీ రోజులు గడుస్తున్న కొద్ది ఆ ప్రేమే ఓ పెద్ద మోసమని తెలుసుకున్నాక దిక్కుతోచని పరిస్థితుల మధ్య ఎవరికి చెప్పుకోలేని హింసని భరిస్తుంటారు. అలాంటి నిజజీవిత కథాంశంతోనే తెరకెక్కిన చిత్రమే 'ది కేరళ స్టోరీ 2: గోస్ బియాండ్'. విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'ది కేరళ స్టోర్'కి సీక్వెల్‌గా రూపొందింది. ఈ సినిమాకి కామాఖ్యా నారాయణ్ సింగ్ దర్శకత్వం వహించగా విపుల్ అమృత్‌లాల్ షా నిర్మించారు. ఉల్కా గుప్తా, అదితి భాటియా, ఐశ్వర్య ఓజా నటించారు. ఈ సినిమా ఫిబ్రవరి 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలోనే చిత్రబృందం మంగళవారం ట్రైలర్‌ను విడుదల చేసింది. అతను నీ జీవితాన్ని నాశనం చేస్తాడు. దయచేసి అర్థం చేసుకో' లాంటి సంభాషణలు ఆకట్టుకునేలా ఉన్నాయి. ఈ సినిమాకి నిర్మాణపరంగా ఇబ్బందులు ఎదురవుతుండడంతో చిత్రబృందం కరీంనగర భద్రతలు తీసుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై నిర్మాత "ఇది చాలా సున్నితమైన అంశాలతో రూపొందిన సినిమా. మొదటి చిత్రానికి ఎదిరింపులు వచ్చాయి. కానీ, ఇప్పుడు ఎలాంటి ఆటంకాలు లేకుండా సజావుగా సాగుతుందని అనుకుంటున్నాం. చిత్రీకరణ సమయంలో నటీనటులకు ఎలాంటి ఇబ్బందులు తలత్తకుండా చూసుకోవడానికి సెట్ భద్రతని పెంచామ"ని తెలిపారు.

జోడీ కుదిరేనా!

గత దాది 'జాక్', 'తెలుసు కదా' చిత్రాలతో ప్రేక్షకుల్ని పలకరించారు కథానాయకుడు సిద్ధు జొన్నలగడ్డ. ఇప్పుడు మరో కొత్త సినిమాని పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సాయి త్రినివాస ఆత్రేయ షేమ్ స్వరూప్ ఆర్ ఎస్‌జే దర్శకత్వం వహించనున్న ఆ చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించనున్నారు. ఇప్పుడీ సినిమా కోసం కథానాయికగా భాగ్యశ్రీ బోర్సే పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఆమె ఇప్పటికే సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌లో 'కింగ్‌డమ్'లో నటించగా ప్రస్తుతం అఖిల్‌తో 'లెనిన్'లోనూ ఆడిపాడుతోంది. ఇప్పుడీ ప్రాజెక్ట్ కూడా కుదిరిందంటే సితారలో తనకిది హ్యాట్రిక్ చిత్రమవుతుంది. అతి త్వరలోనే దీనిపై స్పష్టత రానుంది.

ఆసుపత్రిలో చేరిన సినీ రచయిత సలీంఖాన్

ప్రముఖ హిందీ సినీ రచయిత, నటుడు, సల్మాన్ ఖాన్ తండ్రి సలీం ఖాన్(90) అనారోగ్య పరిస్థితుల కారణంగా మంగళవారం ముంబయిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేరారు. జావేద్ అక్తర్‌తో కలిసి ఆయన రచన చేసిన 'షోలే', 'దీవార్', 'డాన్' చిత్రాలు భారతీయ చిత్రసీమలో నిలిచిపోయాయి. ఇందౌర్‌లోని ఓ సంపన్న కుటుంబానికి చెందిన ఆయన చిత్రపరిశ్రమలో స్టార్‌గా ఎదగాలనే లక్ష్యంతో ముంబయిలో అడుగుపెట్టారు. కానీ దశాబ్ద కాలంపాటు కష్టపడినా చిన్న పాత్రలకే పరిమితం కావడంతో.. ఇండస్ట్రీలోనే ఇతర మార్గాలను ఎంచుకున్నారు. ఆ తర్వాత రచయిత జావేద్ అక్తర్‌ని కలిశారు. ఆయనతో కలిసి స్క్రీన్ రచయితగా పనిచేశారు. త్రిశూల్, జంజీర్, సీతా ఔర్ గీత' తదితర చిత్రాలకు ఆయన జావేద్‌తో కలిసి పనిచేసి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. సలీం అనారోగ్యం నేపథ్యంలో ఆయన తనయుడు సల్మాన్ ఖాన్ సహా కుటుంబమంతా ఆసుపత్రిలోనే ఉన్నట్లు సమాచారం. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిసింది.

అలియాకు బాఫ్టా గౌరవం



ప్రముఖ బాలీవుడ్ కథానాయిక అలియా భట్‌కు మరోసారి అంతర్జాతీయ గౌరవం దక్కింది. బాఫ్టా(బ్రిటిష్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఆర్ట్స్) 79వ ఎడిషన్ పురస్కారాలను అందించే ప్రెజెంటర్ల జాబితాను ప్రకటించింది. అందులో మన దేశం నుంచి బాలీవుడ్ కథానాయిక అలియా భట్ పాల్గొననున్నారు. గతంలో ప్రియాంక చోప్రా, దీపికా పదుకొణెలకు ఈ గౌరవం దక్కింది. ఈ వేడుక లండన్‌లోని రాయల్ ఫెస్టివల్ హాల్‌లో ఫిబ్రవరి 22న జరగనుంది. బాఫ్టా అవార్డుల నామినేషన్‌లలో బెస్ట్ చిల్డ్రన్ అండ్ ఫ్యామిలీ విభాగం నుంచి మణిపురి చిత్రం 'బూంగ్' నామినేట్ అయింది. తల్లిని బహుమతితో ఆశ్చర్యపరచాలని ప్రయత్నించే బూంగ్ అనే బాలుడి కథాంశంతో తెరకెక్కిందీ చిత్రం. దీంతో దర్శకురాలు లక్ష్మీ ప్రియా దేవి కూడా ఈ వేడుకకి హాజరవుతారని సమాచారం. ఈ సినిమాని ఫర్హాన్ అక్తర్, రితేష్ సిధ్వాని తదితరులు సంయుక్తంగా నిర్మించారు.

మరకతమణి 2కి శ్రీకారం

ప్రియా భవానీ, ఆది పినిశెట్టి, నిక్కీ గల్రానీ

ఆది పినిశెట్టి నుంచి వచ్చిన ఫాంటసీ కామెడీ థ్రిల్లర్ 'మరకతమణి' 2017లో విడుదలై ప్రేక్షకుల్ని అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ సినిమాకి కొనసాగింపుగా 'మరకతమణి 2'ని పట్టాలెక్కించారు ఆది. ఆర్కే శరవణ్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని సుధన్ సుందరం, మనీష్ సింఘాల్, దుర్గారం చౌదరి, దేవ్ - కేవీ దురై నిర్మిస్తున్నారు. ప్రియా భవానీ శంకర్ కథానాయిక. సత్యరాజ్, నిక్కీ గల్రానీ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమా ఇటీవలే చెన్నైలో పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ముహూర్తపు సన్నివేశానికి కార్తి క్లాప్ కొట్టగా, ఆర్య, వెంకట్ ప్రభు కెమెరా స్విచ్చాన్ చేశారు. "ఈ సీక్వెల్ తొలి భాగానికి మించిన వినోదం, మ్యాజిక్, థ్రిల్లింగ్ అనుభూతిని అందించనుంది ని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: ధిబు నినాన్ థామస్, ఛాయాగ్రహణం: పీవీ శంకర్.

(c) eenadu

ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

డాక్టర్ రెడ్డీస్ సహ-ఛైర్మన్, ఎండీ జీవీ ప్రసాద్

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచ దేశాలకు జనరిక్ ఔషధాల సరఫరాలో అగ్రగామిగా ఉన్న భారత్, 2030 నాటికి బయోలాజిక్స్, బయోసిమిలర్స్ విభాగాల్లో భారీ మార్పులు చూడబోతోందని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ సహ-ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ జీవీ ప్రసాద్ అన్నారు. బయో-ఆసియా 2026 సదస్సులో భాగంగా 'ఫ్యూచర్ ఆఫ్ ఫార్మా, బయోటెక్' అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ స్థాయి కంపెనీలు ఇప్పుడు భారత్‌ను తమ ప్రధాన తయారీ కేంద్రంగానే కాకుండా, పరిశోధన-అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) కోసమూ చూస్తున్నాయని అన్నారు. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు, కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్, మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ల ద్వారా భారత కంపెనీలు ప్రపంచ వ్యాప్తంగా కీలకపాత్ర పోషిస్తాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ దశలో వివిధ కంపెనీల మధ్య అర్థవంతమైన భాగస్వామ్యాలు అవసరమని సూచించారు. మనం జనరిక్ రంగంలో బలంగా ఉంటూనే, వ్యూహాత్మక పెట్టుబడుల ద్వారా ఆవిష్కరణలపైనా దృష్టి పెట్టాలని సూచించారు. ఫైనాతరహాలో వేగంగా ఉత్పత్తిని పెంచాలన్నారు

ధరల ఒత్తిడి ఉన్నా..: జనరిక్ ఔషధ కంపెనీలన్నింటికీ అమెరికా మార్కెట్ కీలకంగా కొనసాగుతోందని జీవీ ప్రసాద్ పేర్కొన్నారు. అక్కడ పోటీ అధికంగా ఉంటున్నాయని, విలువ పరంగానూ ఇది పెరగాలని బయోకాన్ బయోలాజిక్స్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ శ్రీహాస్ తంటే అన్నారు. ఒక ఔషధ ఆవిష్కరణకు వందల కోట్ల డాలర్ల నిధులు, 10-12 ఏళ్ల సమయం పడుతుందని, కృత్రిమ మేధ సాంకేతికతతో అయిదేళ్లలోనే కొత్త ఆవిష్కరణ వచ్చే అవకాశాలను కాదనలేమని తెలిపారు.

ఔషధ తయారీలో 'ఏఐ' శకం

బయో ఆసియా సదస్సులో వక్తలు

ఈనాడు, హైదరాబాద్: ప్రపంచ ఔషధ రంగం కూడా కృత్రిమ మేధ (ఏఐ)ను వినియోగించుకునేందుకు వేగంగా అడుగులు వేస్తోంది. మందుల ఆవిష్కరణ మొదలు, వాటి తయారీ వరకు ప్రతి దశలోనూ ఏఐ విప్లవాత్మక మార్పులు తీసుకొస్తోందని పరిశ్రమ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. హైదరాబాద్ వేదికగా జరుగుతున్న బయో-ఆసియా 2026లో 'సీఆర్‌డీఎంఓ 2.0: ఏఐ యాజ్ ఏ ఫోర్త్ మల్టిప్లయర్ ఎక్రాస్ ద వ్యాల్యూ చెయిన్' అనే అంశంపై నిర్వహించిన ఉన్నతస్థాయి సదస్సులో పలువురు వక్తలు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఇలా..

అవకాశాలు పెరుగుతాయి: ప్రస్తుత వైద్య విధానం.. వ్యాధి వచ్చాక నయం చేయడంపై దృష్టి సారిస్తోంది. ఏఐ రాకతో, వ్యాధి రాకుండా అడ్డుకునే 'నిరోధం' వైపు మళ్లుతోంది. ఔషధాల తయారీలో ఏఐ వినియోగం వల్ల.. ఏడాదిలో ఆవిష్కరణలు 50 నుంచి 100కు పెరుగుతాయి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. తక్కువ ఖర్చుతో, వేగంగా రోగులకు ఔషధాలను అందుబాటులోకి తేవచ్చు. సీడీఎంఓ రంగానికి ఏఐ అదనపు ప్రయోజనాలను అందిస్తుంది

– సత్యనారాయణ చావ, సీఈఓ, లారస్ ల్యాబ్స్

ఉత్పాదకతపై దృష్టి: బయోటెక్, ఫార్మా తయారీలో ఉత్పాదకతను గణనీయంగా పెంచే సత్తా ఏఐకి ఉంది. కొత్త సాంకేతికతలు వచ్చినప్పుడు ప్రజలను, ఉద్యోగులను సిద్ధం చేయడం అవసరం. ఏఐ స్వీకరణ విషయంలోనూ ఇదే వ్యూహంతో ముందుకెళ్లాలి

– మన్ని కంటిపూడి, ఎండీ, సీఈఓ ఆరాజెన్ లైఫ్‌సైన్సెస్

ఫైనాకు దీటుగా: ఫైనా వంటి దేశాల నుంచి ఎదురవుతున్న పోటీ తట్టుకోవడానికి భారతీయ సీడీఎంఓలు ఏఐని అందిపుచ్చుకోవాలి. గతంలో ఒక ఉత్పత్తి ఫలితాలను విశ్లేషించేందుకు అయిదేళ్లకు పైగానే పట్టేది. ఇప్పుడు ఏఐ డేటా విశ్లేషణ పల్ల ఉత్పత్తిలో ఏదైనా లోపాలు ఉంటే, ముందే పసిగట్టొచ్చు

– కృష్ణ కనుమూరి, ఎండీ, సీఈఓ, సాయి లైఫ్‌సైన్సెస్

"కోడింగ్ ఇక కొలువు కాదు

సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ రూపాన్ని ఏఐ మార్చేస్తోంది. కోడింగ్ రాయడం ఇక టెక్ ప్రొఫెషనల్స్‌కు కీలకంగా (కోర్) ఉండబోదు. ఇంటర్నెట్ 100 కోట్ల మందికి చేరువకావడానికి 10 ఏళ్లకు పైగా పడితే, స్మార్ట్‌ఫోన్ల ద్వారా అయిదేళ్లే పట్టింది. ఇదేవిధంగా ఏఐని అందిపుచ్చుకోవడానికి కొన్ని సంవత్సరాలు సరిపోతాయి. ఏఐ సామర్థ్యాలకు, ఎంటర్‌ప్రైజ్ అమలుకు మధ్య ఉన్న అంతరాన్ని పూడ్చాలి. నైపుణ్యాలను వేగంగా అందిపుచ్చుకోవాలి. ఇందుకు యాజమాన్యాల ధోరణి మారాలి. సాంకేతిక అప్పులను తగ్గించుకోవాలి

– ఇన్ఫోసిస్ ఇన్వెస్టర్ డే'లో నందన్ నీలేకని

ఏఐ రెడీ డేటా సెంటర్లపై రూ.9 లక్షల కోట్ల పెట్టుబడులు

అదానీ గ్రూప్ ప్రకటన

పునరుత్పాదక ఇంధన ఆధారిత, భారీ స్థాయి ఏఐ (కృత్రిమమేధ) రెడీ డేటా సెంటర్ల అభివృద్ధి నిమిత్తం 2035 కల్లా 100 బి. డాలర్ల (సుమారు రూ.9 లక్షల కోట్ల) పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ గ్రూప్ ప్రకటించింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఏకీకృత ఇంధన-కంప్యూట్ వసతుల్లో ఒకదానిని నిర్మించే లక్ష్యంతో ఈ అడుగులు వేస్తున్నట్లు ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో గ్రూప్ తెలిపింది. ఈ పెట్టుబడుల వల్ల సర్వర్ తయారీ, క్లౌడ్ ప్లాట్‌ఫామ్స్, అనుబంధ పరిశ్రమలకు అదనంగా 150 బి. డాలర్ల (సుమారు రూ.13.50 లక్షల కోట్ల) పెట్టుబడులు వస్తాయని, దీని వల్ల భారత్‌లో మొత్తం మీద 250 బి. డాలర్ల (సుమారు రూ.22.50 లక్షల కోట్ల) ఏఐ మౌలిక వసతుల వ్యవస్థ ఏర్పాటవుతుందని అదానీ ఎంటర్‌ప్రైజెస్ పేర్కొంది.

మేధో విప్లవంలోకి ప్రపంచం.. గౌతమ్ అదానీ: 'అదానీ గ్రూప్‌లో డేటా సెంటర్లకు పునాది వేస్తున్నాం. హరిత ఇంధనాన్ని సైతం 5 లేయర్ల ఏఐ స్టాక్‌పై విస్తరిస్తున్నాం. ఈ ఏఐ యుగంలో భారత్ కేవలం వినియోగదారుగా కాదు.. మేధో ఎగుమతిదారు, సృష్టికర్త, నిర్మాతగా మారనుంది'ని గౌతమ్ అదానీ అంచనా వేశారు.

- అదానీకనెక్స్‌కు చెందిన 2 గిగావాట్ జాతీయ డేటా సెంటర్ పోర్ట్‌ఫోలియోను 5 గిగావాట్ లక్ష్యంతో విస్తరిస్తున్నారు.
- గూగుల్‌తో కలిసి దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను విశాఖపట్నంలో అదానీ గ్రూప్ నిర్మిస్తోంది. హైదరాబాద్, పుణెలలో ఇదే తరహాలో మైక్రోసాఫ్ట్‌తో కలిసి ఏర్పాటు చేస్తోంది

ఆంథ్రోపిక్‌తో ఇన్ఫీ భాగస్వామ్యం

అమెరికా ఏఐ కంపెనీ ఆంథ్రోపిక్‌తో ఇన్ఫోసిస్ జట్టుకట్టింది. టెలికాం, ఆర్థిక సేవలు, తయారీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ వంటి పలు రంగాల్లోని కంపెనీలకు అధునాతన ఎంటర్‌ప్రైజ్ ఏఐ సొల్యూషన్లను అందించే నిమిత్తం ఈ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్లు ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో ఇన్ఫోసిస్ పేర్కొంది.

- 2030 కల్లా 300-400 బి. డాలర్ల (రూ.27-36 లక్షల కోట్ల విలువైన) ఏఐ సేవల అవకాశాలను అందిపుచ్చుకోవడం కోసం ఏఐ ఫస్ట్ వేల్యూ ఫ్రేమ్‌వర్క్‌ను ఇన్ఫోసిస్ మంగళవారం ఆవిష్కరించింది.

ఓపెన్‌ఏఐతో ఎటర్నల్ భాగస్వామ్యం

ఓపెన్‌ఏఐ తో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని విస్తరించినట్లు ఎటర్నల్ ప్రకటించింది. ఎటర్నల్ యాప్‌లైన జొమాటో, బ్లింకిట్, డిస్ట్రిక్ట్, హైపర్‌ప్యూర్‌తో పాటు భాగస్వామ్య ప్లాట్‌ఫామ్‌లు, అంతర్గత వ్యవస్థల్లో ఏఐ సామర్థ్యాలు వినియోగిస్తామంది.

- 21వ శతాబ్దంలో భారత దేశ పరివర్తన సిలికాన్ చిప్స్ లేదా సాఫ్ట్‌వేర్‌తో ప్రారంభం కాదని, అనుసంధానతను ప్రాథమికంగా చేసుకున్న క్షణంతోనే మొదలవుతుందని టెలికాం శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు. కేవలం 'డిజిటల్ భారత్'గా భారత ప్రయాణం ఆగదని, 'ఇంటెలిజెంట్ భారత్' దిశగా కొనసాగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

నౌకా సరకు నిర్వహణలో రూ.20,000 కోట్ల అదా!

నౌకాశ్రయాల్లో సరకు రవాణా నిర్వహణ ప్రక్రియలో ఏఐని ఉపయోగిస్తే, రూ.20,000 కోట్ల వరకు అదా చేసుకోవచ్చని ప్రధాన మంత్రి ఆర్థిక సలహా మండలి (ఈఏసీ-పీఎం) సభ్యుడు గౌరవ్ వల్లభ్ అభిప్రాయపడ్డారు. ఏటా నిర్వహణ వ్యయాల దృష్ట్యా రూ.15,000 కోట్ల వరకు అదా చేయొచ్చని అన్నారు.

న్యూరోడీఎక్స్ నుంచి ఏఐ బ్రెయిన్ మోడల్

మానవ మెదడులో విద్యుత్ కార్యకలాపాలను డీకోడ్ చేయడానికి 400 మిలియన్ పారామీటర్ల ఏఐ బ్రెయిన్ లాంగ్వేజ్ మోడల్ 'మానస్ 1'ను అభివృద్ధి చేసినట్లు డీప్‌టెక్ సంస్థ న్యూరోడీఎక్స్ తెలిపింది. మెదడు సంబంధిత వ్యాధులను ముందస్తుగా గుర్తించి, మరింత కచ్చితమైన చికిత్స అందించడం ద్వారా డయాగ్నొస్టిక్స్‌లో, ముఖ్యంగా న్యూరోసైన్స్‌లో గణనీయ మార్పులను ఈ మోడల్ తీసుకువస్తుందని న్యూరోడీఎక్స్ ఏఐ శాస్త్రవేత్తకుమ సిద్ధార్థ్ పన్వర్ పేర్కొన్నారు

మహిళలు 30 శాతమే

ప్రపంచవ్యాప్తంగా ఏఐ నిపుణుల్లో మహిళలు 30% మందే ఉన్నారని, ఏఐ పరిశోధనా కొలువుల్లో 16% మందే ఉన్నట్లు ఐక్యరాజ్యసమితి ఉమెన్ రీజనల్ డైరెక్టర్ (ఆసియా పసిఫిక్) క్రిస్టీన్ అరబ్ తెలిపారు. ఆరోగ్యం, ఆర్థికం, వాతావరణ పరిస్థితులు, భద్రతలో మహిళల అవసరాలను ప్రతిబింబించేలా కృత్రిమ మేధ టూల్స్‌ను నిర్మించడంలో మహిళా భాగస్వామ్యం అధికంగా ఉండాలని పిలుపునిచ్చారు

భారత కంపెనీలకు భారీ అవకాశాలు: నాస్‌కామ్

అంతర్జాతీయంగా ఏఐ వేగంగా వృద్ధి చెందుతున్నందున, భారత కంపెనీలకు గణనీయ అవకాశాలు లభించనున్నాయని., వారి వ్యాపారాలపై ఏఐ ప్రతికూల ప్రభావం చూపదని నాస్‌కామ్ ఏఐ విభాగాధిపతి అంకిత్ బోస్ పేర్కొన్నారు

సిబ్బందికి నైపుణ్యాలు నేర్పండి: అశ్వినీ వైష్ణవ్

ఐటీ కంపెనీలు తమ ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపరచాలని కేంద్ర ఐటీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ సూచించారు. ప్రస్తుత ఉద్యోగుల్లో నైపుణ్యాలను పెంచే దిశగా పరిశ్రమ, యూనివర్సిటీలతో కలిసి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. భారతీయ అంకురాల్లో 17 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.58 లక్షల కోట్ల) పెట్టుబడులు పెట్టడానికి వెంచర్ క్యాపిటలిస్టులు ముందుకు వచ్చారని పేర్కొన్నారు. వచ్చే 1-2 ఏళ్లలో ఏఐ మౌలిక వసతుల్లోకి 200 బి. డాలర్ల (రూ.18 లక్షల కోట్ల)కు పైగా పెట్టుబడులు రానున్నట్లు మంత్రి తెలిపారు.

ఏఐ సమిట్.. నియామకాల వేదిక!

నిపుణుల కోసం రిలయన్స్, అదానీ గ్రూప్‌ల అన్వేషణ

దేశీయ అగ్రగామి కార్పొరేట్ సంస్థలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూపు.. దిల్లీలో జరుగుతున్న ఏఐ సమిట్‌ను నిపుణుల నియామకాలకు ఒక వేదికగా వాడుకుంటున్నాయి. దేశీయ ఏఐ రంగంలో అంతర్జాతీయ సంస్థల పెట్టుబడులు వేగవంతం అవుతున్నాయి. ఏఐ టూల్స్, అప్లికేషన్ల అభివృద్ధిలో పోటీ లీవ్రమవుతున్నందున..తగిన నైపుణ్యాలున్న యువ ఇంజినీర్లను నియమించుకోవడంపై ఈ సంస్థలు దృష్టి సారించాయి

అభ్యర్థుల నుంచి దరఖాస్తులు అధికంగా వస్తుండటంతో, అర్హులను అన్వేషించేందుకు ఇది సరైన వేదిక అని అదానీ కనెక్స్ ప్రైవేట్ లిమిటెడ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ ప్రియాంషి బావిషి తెలిపారు. 'పరిశ్రమ అభివృద్ధి చెందుతున్నందున, ఈ రంగంలో అర్హులకు అద్భుత అవకాశాలు ఉంటాయ'ని అన్నారు. టెక్ గ్రాడ్యుయేట్లు తమ రెజ్యూమె సమర్పించేందుకు ఈ సమిట్‌ను ఒక అవకాశంగా వాడుకుంటున్నారు ఏఐ ఇంజినీర్, డేటా సైంటిస్ట్, క్లౌడ్ డెవలపర్ లాంటి ఉద్యోగాలకు అధిక గిరాకీ కనిపిస్తోంది. ఈ సమిట్‌లో అధిక నియామకాలు చేపట్టడమే తమ లక్ష్యమని రిలయన్స్ జియో పేర్కొంది. తద్వారా మారుమూల ప్రాంతాల్లోనూ వేగవంతమైన, అందుబాటు ధరలో ఆరోగ్య సంరక్షణ సేవలు అందించొచ్చని పేర్కొంది.

స్మార్ట్‌మిర్రర్: ఏఐ ఆధారిత డయాగ్నొస్టిక్ పరికరమైన 'స్మార్ట్ మిర్రర్' ముందు నిలుచుంటే.. కళ్లు, చర్మం, ఇతర సంకేతాల ఆధారంగా రీడింగ్స్ వస్తాయి. 'వాయిస్ ఏఐ డాక్టర్'తో రోగులు మాట్లాడొచ్చు. పలు భారతీయ భాషల్లో ఈ సేవలను అందించడం దీని ప్రత్యేకత. పోర్టబుల్ ఎక్స్‌రే, పోర్టబుల్ ఈసీజీలను ఇందులో అమర్చే వెసులుబాటు ఉంది.

జియో ఆరోగ్య ఏఐతో నిమిషాల్లోనే పరిశీలన

దిల్లీ: ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కోసం ఏఐ ఆధారిత క్లినిక్ మోడల్‌ను ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో జియో ఆరోగ్య ఏఐ ఆవిష్కరించింది. ఈ ఏఐ ఆధారిత వ్యవస్థ రోగి కీలక ఆరోగ్య అంశాలను నిమిషాల్లోనే విశ్లేషిస్తుంది. వాటి ఆధారంగా స్పెషలిస్టులనూ సూచిస్తుంది. దేశంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల(పీహెచ్‌సీ)ను, ఏఐ ఆధారిత క్లినిక్‌గా మార్చడమే కంపెనీ లక్ష్యమని రిలయన్స్ జియో పేర్కొంది. తద్వారా మారుమూల ప్రాంతాల్లోనూ వేగవంతమైన, అందుబాటు ధరలో ఆరోగ్య సంరక్షణ సేవలు అందించొచ్చని పేర్కొంది.

18న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్)

(100 కేజీల బస్తాలలో) — కోడి గుడ్లు

హైదరాబాద్	520	తూ/ప గోదావరి	515
పరంగల్	522	విశాఖపట్నం	515
విజయవాడ	525	చిత్తూరు	593

ఒక ఛార్జింగ్‌తో 543 కి.మీ. ప్రయాణం

- మారుతీ ఇ విటారా బీఈవీ
- బాస్ ఓనర్‌షిప్ ప్లాన్ ధర రూ.10.99 లక్షలు

మారుతీ సుజుకీ ఇండియా తన తొలి బ్యాటరీ విద్యుత్ వాహనం (బీఈవీ) ఇ విటారాను దేశీయంగా విడుదల చేసింది. బ్యాటరీ యాజ్ ఎ సర్వీస్ (బాస్) పథకం కింద ఇ విటారా బీఈవీలను రూ.10.99 లక్షల పరిచయ ధరకు విక్రయించబోతోంది. బ్యాటరీని అద్దెకు తీసుకోవాలనుకుంటే, కిలోమీటరుకు రూ.3.99 అవుతుంది. 61, 49 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్‌లతో ఇ-విటారాలు లభ్యమవుతాయి. ఒకసారి ఛార్జింగ్ చేస్తే గరిష్ఠంగా 543 కి.మీ వరకు ప్రయాణించేందుకు వీలుంటుంది. ఇంటి వద్ద ఛార్జింగ్ కోసం 7.4 కిలోవాట్ ఏసీ వాల్ బాక్స్ హోమ్ ఛార్జర్‌తో పాటు రూ.50,000 విలువైన ఇన్‌స్టలేషన్ ప్రక్రియ ఉచితమని తెలిపింది. నెక్సా విక్రయశాలలు, నెక్సా వెబ్‌సైట్‌లో రూ 21,000 చెల్లించి ఈ వాహనాలను బుక్ చేసుకోవచ్చు.

- ఇ-విటారా వాహనానికి మూడేళ్లు, బ్యాటరీకి 8 ఏళ్ల వారంటీ లభిస్తోంది, అదనంగా కొంత మొత్తం చెల్లిస్తే వాహన వారంటీని 5 ఏళ్లకు పొడిగించుకోవచ్చు. 120 లిథియమ్ అయాన్ ఆధారిత సెల్స్‌తో అధిక సామర్థ్యమున్న బ్యాటరీ ఈ వాహనంలో ఉంది. అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్ (అడాస్ లెవల్ 2), అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీప్ అసిస్ట్, అడాప్టివ్ హై బీమ్ సిస్టమ్, బ్లైండ్ స్పాట్ మానిటరింగ్ వంటి నడుపాయాలు ఈ కారులో ఉన్నాయి.

భెల్‌కు సెయిల్ నుంచి రూ.1500 కోట్ల ఆర్డరు

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా (సెయిల్) నుంచి తమకు రూ 1200-1500 కోట్ల విలువైన విద్యుత్తు ప్లాంటు ప్రాజెక్టు లభించినట్లు ప్రభుత్వరంగ ఇంజినీరింగ్ సంస్థ భెల్ మంగళవారం తెలిపింది. పశ్చిమబెంగాల్‌లోని బర్న్‌పూర్‌లో ఉన్న సెయిల్ స్టీల్‌ప్లాంటును విస్తరిస్తున్నారు. 4.08 మిలియన్ టన్నుల ముడిఉక్కు ఉత్పత్తి ప్లాంటులో భాగంగా క్యాప్టివ్ పవర్ ప్లాంటు నిర్మించనున్నారు. ఈ విద్యుత్తు ప్లాంటు పనులు భెల్‌కు లభించాయి. రూ 1200-1500 కోట్ల విలువైన ఈ ప్రాజెక్టును 39 నెలల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది.

ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా మస్క్!

అతి త్వరలోనే సాకారం

విద్యుత్తు కార్ల సంస్థ టెస్లా, అంతరిక్ష సేవల సంస్థ స్పేస్ ఎక్స్ అధిపతి అమెరికా అపర కుబేరుడు ఎలాన్ మస్క్ (54), ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్ (లక్ష కోట్ల డాలర్లు-రూ.90 లక్షల కోట్లు కలిగిన వ్యక్తి)గా అవతరించనున్నారు. ప్రస్తుతం ఆయన నికర విలువ 850 బిలియన్ డాలర్లు (సుమారు రూ.76.50 లక్షల కోట్లు)గా ఉంది. ప్రపంచ కుబేరుల్లో మస్క్ అగ్రగామిగా ఉన్నారు. ఫోర్బ్స్ అంచనాల ప్రకారం.. తన కృత్రిమమేధ (ఏఐ) సంస్థ ఎక్స్ ఏఐ హోల్డింగ్స్‌లోకి వచ్చిన తాజా పెట్టుబడుల ఫలితంగా మస్క్ సంపద విలువ మరింత పెరిగింది. ఎక్స్‌ఏఐ హోల్డింగ్స్ విలువను 250 బిలియన్ డాలర్లు (సుమారు రూ 22.50 లక్షల కోట్లు)గా పరిగణించి, ఈ సంస్థలో ప్రైవేటు పెట్టుబడిదారులు 20 బి.డా (సుమారు రూ 1.80 లక్షల కోట్లు) పెట్టుబడులు పెట్టారు గతేడాది తన సామాజిక మాధ్యమ ప్లాట్‌ఫామ్ ఎక్స్ - ఏఐ అంకుర మైన ఎక్స్‌ఏఐ హోల్డింగ్స్‌ను విలీనం చేసినప్పుడు, సంయుక్త సంస్థ విలువ 113 బి.డా మాత్రమే. సంయుక్త సంస్థలో మస్క్‌కు 49% వాటా ఉంది. తాజా ప్రైవేటు పెట్టుబడుల నేపథ్యంలో, మస్క్ సంపద విలువ 62 బి.డా. అధికమైంది. మొత్తం ఆయన సంపద విలువ 850 బి.డా.కు చేరింది. గతంలో వ్యక్తిగత సంపద విలువ 700 బి.డా. మించిన తొలివ్యక్తిగానూ మస్క్ చరిత్ర సృష్టించారు

- ప్రపంచ కుబేరుల్లో రెండోస్థానంలో ఉన్న లారీ పేజ్ (గూగుల్) 251 బి.డా., మూడోస్థానంలో ఉన్న సెర్గె బ్రిన్ (గూగుల్) 231 బి.డా., నాలుగో స్థానంలో ఉన్న మార్క్ జుకర్ బర్గ్ 219 బి.డా సంయుక్త విలువ (701 బి.డా) కంటే మస్క్ సంపద విలువే అధికం కావడం గమనార్హం
- స్పేస్‌ఎక్స్ విలువను 1.5 లక్షల కోట్ల డాలర్లు (సుమారు రూ.135 లక్షల కోట్లు)గా పరిగణిస్తూ, ఈ ఏడాది జూన్‌లో పబ్లిక్ ఇష్యూకు వచ్చేందుకు మస్క్ సన్నాహాలు చేస్తున్నారు. ఈ ఇష్యూ ద్వారా 50 బి.డా. (రూ.4.50 లక్షల కోట్లు) సమీకరించొచ్చన్నది అంచనా. ఈ సంస్థలో మస్క్‌కు 42% వాటా ఉంది. ఇష్యూ పూర్తయితే, మస్క్ సంపద విలువ మరింత అధికం కానుంది

ఈడీ విచారణకు టీనా అంబానీ గైర్హాజరు

ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణకు రిలయన్స్ గ్రూపు ఛైర్మన్ అనిల్ అంబానీ భార్య టీనా అంబానీ మళ్లీ గైర్హాజరు అయ్యారు. మనీలాండరింగ్ కేసులో విచారణ నిమిత్తం ఆమెకు ఈడీ ఇప్పటివరకు రెండు సార్లు సమన్లు జారీ చేసింది. తొలి సమన్ల ప్రకారం ఈనెల 10న ఆమె ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉన్నా, రాలేదు. దీంతో 17న హాజరు కావాలంటూ మళ్లీ నోటీసులు పంపారు. రెండోసారీ ఆమె రాలేదని అధికారులు తెలిపారు. మన్‌హటన్‌లో విలాసవంత భవనం కొనుగోలుకు సంబంధించిన విషయంలో విచారించేందుకే టీనా అంబానీకి ఈ సమన్లు జారీ చేసినట్లు తెలుస్తోంది.

బంగారు రుణాలకు ప్రత్యేక శాఖలు

ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్

ఈనాడు, హైదరాబాద్: బంగారం ధర పెరిగి, ఆభరణాల తనఖా రుణాలకు గిరాకీ పెరుగుతున్నందున, ప్రత్యేకంగా 'గోల్డ్ లోన్' శాఖలు ప్రారంభిస్తున్నట్లు ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ వెల్లడించింది. గుజరాత్‌లోని జామ్‌నగర్, జునాగఢ్‌లలో ఈ విభాగంలో ప్రత్యేక శాఖలు నెలకొల్పినట్లు పేర్కొంది. మార్చి చివరికల్లా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రలలో 9 ప్రత్యేక పసిడి రుణ శాఖలు ఏర్పాటు చేస్తామని ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, డిప్యూటీ సీఈఓ ఉత్తమ్ తిబ్రేవాల్ వివరించారు.

మరింత తగ్గిన బంగారం, వెండి ధరలు

ఈనాడు వాణిజ్య విభాగం: అంతర్జాతీయ విపణిలో బంగారం, వెండి ధరలు మంగళవారం మరింత తగ్గాయి. భారత కాలమానం ప్రకారం రాత్రి 11.55 గంటలకు ఔన్సు (31.10 గ్రాములు) బంగారం ధర 111 డాలర్లు తగ్గి, 4882 డాలర్లకు, ఔన్సు వెండి ధర 3 డాలర్లు పతనమై 78 డాలర్లకు దిగివచ్చాయి. ఫలితంగా హైదరాబాద్ బులియన్ విపణిలో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.1,55,600, కిలో వెండి ధర రూ 2,40,600 వద్ద స్థిరపడ్డాయి

2 జాతీయ రహదారుల నగదీకరణ ద్వారా రూ.6221 కోట్లు

దిల్లీ: ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రలో 310.35 కిలోమీటర్ల పొడవైన రెండు జాతీయ రహదారుల ఆస్తుల నగదీకరణకు నేషనల్ హైవేస్ ఇన్‌ఫ్రా ట్రస్ట్ (ఎన్‌హెచ్ఐటీ) చేసిన రూ.6221 కోట్ల ఆఫర్‌ను జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) అంగీకరించింది. ఇందులో మహారాష్ట్రలో 58వ నంబరు జాతీయ రహదారిలో 255.97 కి.మీ., ఆంధ్రప్రదేశ్‌లోని 16వ నంబరు జాతీయ రహదారిలో 54.38 కి.మీ. (గుండుగొలను-చిన ఆవుటపల్లి) రాష్ట్రాల్లో ఇవి ఉన్నాయని అధికారిక ప్రకటన తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో నగదీకరించిన జాతీయ రహదారుల ఆస్తుల విలువ రూ 28,077 కోట్లు.

రూ.600 కోట్లతో నాగ్‌పుర్‌లో కేర్ ఆసుపత్రి

హైదరాబాద్: రూ.600 కోట్ల పెట్టుబడితో నాగ్‌పుర్‌లో 350 పడకల కేర్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మితం కానుంది. బ్లాక్‌స్టోన్ పెట్టుబడులున్న క్వాలిటీ కేర్ ఇండియా (క్యూసీఐఎల్)లో భాగమే కేర్ హాస్పిటల్స్. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, కేర్ హాస్పిటల్స్ సీఈఓ పవన్ కుమార్ సమక్షంలో నాగ్‌పుర్‌లో ఆసుపత్రి నిర్మాణానికి మహా మెట్రో, క్యూసీఐఎల్ మధ్య ఒప్పందం కుదిరింది. హృద్రోగ, క్యాన్సర్, గ్యాస్ట్రోఎంటరాలజీ, ట్రామాకేర్, నరాల సంబంధిత వ్యాధుల చికిత్సకు అధునాతన కేంద్రాలు ఈ ఆసుపత్రిలో ఏర్పాటవుతాయి

శ్వాసకోశ సమస్యలకు జైడస్ 'పీపెయిర్'

సీఓపీడీ, ఆస్తమా, బ్రాంకేక్టెసిస్ రోగులకు శ్వాసను మెరుగుపరచేందుకు, కండజషన్‌ను తగ్గించేందుకు ఒక పరికరాన్ని ఆవిష్కరించినట్లు జైడస్ లైఫ్‌సైన్సెస్ పేర్కొంది. దేశంలోనే తొలి అందుబాటు ధర ఆసిలేటింగ్ పాజిటివ్ ఎక్స్‌పిరేటరీ ప్రెజర్(ఓపెప్) డివైజ్‌ను 'పీపెయిర్' పేరిట తీసుకొస్తున్నట్లు సంస్థ తెలిపింది. మనదేశంలో దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులతో 90 లక్షల మందికి పైగా ఇబ్బంది పడుతున్నారని వివరించింది. శ్వాస పీల్చుకునే సమయంలో ప్రెజర్, వైబ్రేషన్స్ సృష్టించడం ద్వారా మ్యూకస్‌ను ఈ పరికరం క్లియర్ చేస్తుందని కంపెనీ తెలిపింది.

ఎక్సోట్రైల్‌తో పిక్సెల్ జట్టు

దిల్లీ: ఫ్రాన్స్‌కు చెందిన ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ సంస్థ ఎక్సోట్రైల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు స్పేస్-టెక్ అంకుర సంస్థ పిక్సెల్ స్పేస్ వెల్లడించింది. ఈ ఒప్పందం ప్రకారం, పిక్సెల్ అధునాతన ఉపగ్రహాలను కక్ష్యలోకి తీసుకెళ్లడానికి ఎక్సోట్రైల్ సహకరిస్తుంది. పిక్సెల్ ఉపగ్రహ ప్రయోగాల్లో ఎక్సోట్రైల్ స్పేస్‌వేర్ ఎలక్ట్రిక్ ప్రొపల్షన్ వ్యవస్థలను వినియోగిస్తారు. 2027 వరకు వీటిని ఎక్సోట్రైల్ అందించనుంది. ఎర్త్ అబ్జర్వేషన్ కాన్‌స్టెలేషన్ విస్తరణ, అంతరిక్ష మౌలిక సదుపాయాలకు ఈ వ్యవస్థలు మద్దతు ఇవ్వనున్నా

భారత్ సాయం మాకు అత్యంత కీలకం

● ఐరాస చీఫ్ గుటెరెస్ స్పష్టీకరణ

ఐరాస: అంతర్జాతీయ సమాజ అభ్యున్నతి కోసం శాశ్వత ప్రాతిపదికన భారత్ అందిస్తున్న సాయం తమకెంతో కీలకమని ఐక్యరాజ్య సమితి (ఐరాస) ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ స్పష్టం చేశారు. ప్రపంచంలో ఇప్పుడు భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్రను పోషించే అత్యంత సానుకూల ధోరణి నడుస్తోందని తెలిపారు. దక్షిణార్ధ గోళ దేశాల పరిధిలో తొలిసారిగా భారత్ నిర్వహిస్తున్న ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026లో పాల్గొనేందుకు అమెరికాలోని న్యూయార్క్ నుంచి బయలుదేరే ముందు ఆయన పీటీఐకి ఇంటర్వ్యూ ఇచ్చారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాల్లో ఐరాస నిర్వహిస్తున్న పీస్ కీపింగ్ మిషన్లలో అత్యధికంగా 5వేల మంది భారత భద్రతా సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఇందుకోసం భారత్‌కు ఐరాస సదా రుణపడి ఉంటుందని చెప్పారు. 2007లో లైబీరియాలో పీస్ కీపింగ్ మిషన్ కోసం పూర్తిగా మహిళలతో కూడిన తొలి పోలీస్ యూనిట్‌ను అందించిన ఘనత భారత్‌కే దక్కుతుందని తెలిపారు. జీ20 సదస్సును భారత్ నిర్వహించిన సమయంలోనే పలు విప్లవాత్మక నిర్ణయాలను తీసుకున్నారని గుర్తు చేశారు

ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత్ చేయూత

'ఒక బాధ్యతాయుత ప్రజాస్వామిక దేశంగా, ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్య పరిరక్షణకు భారత్ చేయూత అందిస్తోంది. భారత్ లాంటి అభివృద్ధి చెందుతున్న దేశాలే ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మెజారిటీ వాటాను కలిగి ఉన్నాయి. ప్రత్యేకించి అంతర్జాతీయ మార్కెట్‌లో అత్యధిక వాటాను భారత ఆర్థిక వ్యవస్థే కలిగి ఉంది' అని గుటెరస్ వ్యాఖ్యానించారు

భద్రతా మండలి వైఫల్యంవల్లే ఐరాసపై విమర్శలు

'ప్రపంచ వ్యాప్తంగా ఇప్పుడు సంక్షోభాలు, అన్యాయాలు, అసమానతలు, పేదరికం, ఆకలి పెరుగుతున్నాయి. చాలా దేశాల్లో ఉగ్రవాద భూతం వేళ్లూనుకుంటోంది. ఈ నేపథ్యంలో యావత్ ప్రపంచం ఐక్యరాజ్యసమితివైపు చూస్తోంది. అయితే ఐరాస అంటే కేవలం భద్రతా మండలి ఒక్కటే కాదు. 193 దేశాలకు ప్రాతినిధ్యం ఉంది. వీటికి సమానమైన ప్రాధాన్యం ఉంటుంది. కానీ.. భద్రతా మండలి కొన్ని దేశాలకే పరిమితం అయినందువల్లే ప్రపంచ శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అది సరైన నిర్ణయాలను తీసుకోలేకపోతోంది. కేవలం భద్రతా మండలి వైఫల్యం కారణంగానే ఐరాస విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తోంది' అని ఆంటోనియో వ్యాఖ్యానించారు

భారత రాష్ట్రపతి, ప్రధానితో భేటీ

దిల్లీ వేదికగా జరుగుతున్న 'ఏఐ ఇంపాక్ట్ సమిట్-2026' వస్తున్న గుటెరస్.. రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీలతో భేటీ కానున్నారు. సదస్సులో పాల్గొనే అంతర్జాతీయ టెక్ కంపెనీల ప్రముఖులతోనూ ఆయన సమావేశమవుతారు. ఐరాస ఏర్పాటు చేసిన 'ఇంటర్నేషనల్ సైంటిఫిక్ ప్యానల్ ఆన్ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్' సభ్యులతో దిల్లీలో సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తారు. ఈ ఐరాస విభాగంలో ఉన్న 40 మంది టెక్ నిపుణుల్లో ఐఐటీ మద్రాస్‌కు చెందిన బాలరామన్ రవీంద్రన్‌కు చోటు లభించింది.

స్వదేశీ స్మార్ట్ కళ్లద్దాలపై క్రేజ్

● ప్రధాని ధరించాక మరింత ప్రచారం

ఈటీవీ భారత్: దిల్లీలోని భారత్ మండపంలో జరుగుతున్న ఇండియా- ఏఐ ఇంపాక్ట్ సదస్సులో స్మార్ట్ కళ్ల జోడు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ప్రధాని మోదీ ధరించాక దీని గురించి తెలుసుకునేందుకు క్యూ కట్టే జనం సంఖ్య భారీగా పెరిగిపోయింది. సదస్సును సోమవారం సాయంత్రం ప్రధాని ప్రారంభించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐ ఉత్పత్తుల స్టాల్స్‌ను సందర్శించారు. ఈ క్రమంలోనే బెంగళూరుకు చెందిన ప్రముఖ స్టార్టప్ 'సర్వం ఏఐ'కి చెందిన స్టాల్‌లోని ఉత్పత్తులను పరిశీలించారు. అక్కడి 'సర్వం కేజ్' ఏఐ కళ్లజోడును ధరించారు. ఈ వీడియోను ఆ కంపెనీ సహ వ్యవస్థాపకుడు ప్రత్యూష్ కుమార్ వీడియో తీసి ఎక్స్‌లో పోస్టు చేశారు.

సర్వం అంటే మొత్తం అని అర్థం. కేజ్ అంటే జపనీస్ భాషలో గాలి అని అర్థం. గాలి అనేది మన కంటికి కనిపించకున్నా, దానికి శక్తి ఉంటుంది. అలాగే మన కంటికి కనిపించని ఏఐ టెక్నాలజీ ఈ కళ్లద్దాల్లో దాగి ఉంటుంది. ఈ ఏఐ స్మార్ట్ కళ్లద్దాలను తొలిసారిగా ప్రధాని మోదీయే పరీక్షించారని కంపెనీ వెల్లడించింది. వీటి డిజైనింగ్, తయారీ, ఏఐ ఫీచర్ల పొందిక వంటి పనులన్నీ భారత్‌లోనే చేస్తున్నామని తెలిపింది. ఈ ఏడాది మే నెల కల్లా వీటిని భారత మార్కెట్‌లోకి విడుదల చేస్తామని పేర్కొంది.

- సర్వం కేజ్ కళ్లద్దాలు చూడగలవు.. వినగలవు. అర్థం చేసుకోగలవు.. ఫరిసరాల పరిస్థితులు, వాతావరణంపై అవగాహనకు రాగలవు.
- ఈ కళ్లజోడు చుట్టూ ఉన్న పరిసరాలను లైవ్‌లో చూడగలదు. ఇందుకోసం దానిలో అధునాతన కెమెరాలు అమర్చి ఉంటాయి
- ఇతరులు మాట్లాడితే విని ప్రాసెస్ చేసి యూజర్‌కు అందించేందుకు ఈ కళ్లజోడులో మైక్రో ఫోన్లు ఉంటాయి.

గేట్స్ హాజరుపై సందిగ్ధం!

దిల్లీ: ఏఐ సమిట్‌కు బిల్ గేట్స్ హాజరవుతారా లేదా అన్న దానిపై సందిగ్ధం నెలకొంది. ఆయన హాజరుకాబోవడం లేదని తొలుత ప్రభుత్వ వర్గాలు ప్రకటించాయి. కానీ ఆ వెంటనే ఆయన హాజరవుతారని గేట్స్ ఫౌండేషన్ అధికార ప్రతినిధి వెల్లడించారు. మంగళవారం ఉదయం హాజరయ్యే కీలక వ్యక్తుల జాబితాలో ఆయన పేరు కనిపించలేదు. ఆయన హాజరుకావడం లేదని ప్రభుత్వ వర్గాలు తెలిపాయిగానీ కారణాన్ని వెల్లడించలేదు. దీనిపై గేట్స్ ఫౌండేషన్‌ను సంప్రదించగా.. ఆయన వస్తారని, కీలకోపన్యాసం చేస్తారని వెల్లడించింది. ఆయన ఈ నెల 19వ తేదీన ప్రసంగించాల్సి ఉంది. ఆ రోజున ఆయన ఉదయం 11.50 గంటలకు 12 నిమిషాలపాటు మాట్లాడాల్సి ఉంది. గేట్స్ హాజరుపై మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పందించలేదు. ఎన్‌విడియా సీఈవో జెన్‌సెన్ హువాంగ్ రాకపోవడానికి కారణాన్ని మాత్రం వెల్లడించారు. ఎప్‌స్టీన్ ఫైళ్లలో గేట్స్ పేరు ఉండటంవల్లే ఆయన సమిట్‌కు దూరంగా ఉండాలని నిర్ణయించుకుని ఉండవచ్చని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి

సౌదీలో దర్శనమిచ్చిన రంజాన్ నెలవంక

దుబాయ్: సౌదీ అరేబియాతో సహా పలు గల్ఫ్ దేశాల్లో రంజాన్ నెలవంక దర్శనమిచ్చింది. దీంతో ఉపవాసాలు, భక్తిశ్రద్ధలకు ప్రత్యేకమైన పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైనట్లయింది. నెలవంక కనిపించిన సమాచారాన్ని మొదట సౌదీ అరేబియా ప్రకటించింది. రంజాన్ మాస ప్రారంభాన్ని తెలిపే చంద్ర దర్శనం కోసం సౌదీ ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటుచేసింది. ఈ కమిటీ ప్రకటననే భారతీయ ముస్లింలు ప్రామాణికంగా భావిస్తారు. "చంద్రవంక సౌదీ అరేబియాలో దర్శనమిచ్చింది. దీంతో బుధవారం పవిత్ర రంజాన్ మాసపు తొలి దినం అవుతుంది" అని సౌదీ కమిటీ తన సోషల్ మీడియా ప్రకటనలో పేర్కొంది. యూఏఈకి చెందిన కమిటీ కూడా ఇదే విషయాన్ని ధ్రువీకరించింది. ఒమన్, తుర్కియే వంటి దేశాల్లో చంద్రుడు కనిపించని కారణంగా ఆ దేశాల్లో గురువారం నుంచి రంజాన్ మాసం మొదలవుతుంది.

గుజరాత్ తీరంలో 200 కిలోల రసాయన పదార్థం స్వాధీనం

అహ్మదాబాద్: గుజరాత్ తీరంలో అక్రమంగా తరలిస్తున్న 200 కిలోలకుపైగా రసాయన పదార్థాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ యాంటీ టెర్రరిస్టు స్క్వాడ్ (ఏటీఎస్), ఇండియన్ కోస్ట్ గార్డు సంయుక్తంగా నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో ఇద్దరు ఇరానీయులను అరెస్టు చేశారు. పోర్‌బందర్ తీరానికి సుమారు 140 మైళ్ల దూరంలో అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న స్పీడ్‌బోట్‌ను అడ్డుకుని తనిఖీ చేయగా 200 కిలోలకు పైగా రసాయన పదార్థం ఉన్న 203 ప్యాకెట్లు లభించాయి. నిందితులను అబ్దుల్ మజీద్, అబ్దుల్ సత్తార్‌లుగా గుర్తించారు.

పాక్‌కు గూఢచర్యం ఆరోపణలతో మహిళ అరెస్టు

మేరఠ్: పాకిస్తాన్ ఐఎస్ఐ కోసం గూఢచర్యం చేస్తూ, అధికారిక పౌరసత్వం లేకుండా దేశంలో నివసిస్తున్నారనే ఆరోపణలతో ఓ మహిళను అరెస్టు చేసి, ఆమె కుమార్తెపై కేసు నమోదు చేసిన ఘటన ఉత్తరప్రదేశ్‌లో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేరఠ్‌లోని జలీకాలీ ఉన్న నాదిర్ అలీ భవనంలో నివసిస్తున్న సబా ఫర్హత్ అనే మహిళ 1988లో పాక్‌కు వెళ్లి, అక్కడి జాతీయుడు ఫర్హత్ మహమూద్‌ను వివాహం చేసుకున్నారు. 1998లో పాక్‌లో జన్మించిన తన కుమార్తె ఐమాన్ ఫర్హత్‌ను అక్కడి పాస్‌పోర్టుపై భారత్‌కు తీసుకొచ్చారు. ఇక్కడి పాఠశాలలో చేర్పించినా, ఐమాన్‌కు భారత పౌరసత్వం లభించలేదు. కుమార్తె పాస్‌పోర్టు కోసం సబా నకిలీ పత్రాలను తయారుచేసి, తన పేరుతో రెండు వేర్వేరు గుర్తింపు పత్రాలను సంపాదించారు. వీరిద్దరూ పాక్ ఐఎస్ఐకు గూఢచర్యం చేస్తున్నారని, దేశ రహస్య సమాచారాన్ని సేకరిస్తున్నారని దిల్లీ గేట్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన రుక్సానా ఆరోపించారు. రుక్సానా ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు సబా ఫర్హత్‌ను అరెస్టు చేసి, మంగళవారం కోర్టులో హాజరు పరిచారు

పిల్లలపై లైంగిక వేధింపులు.. అమెరికాలో భారతీయుడి అరెస్టు

ఇంటర్నెట్ డెస్క్: అమెరికాలో పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఓ భారతీయుడిని అరెస్టుచేసినట్లు అక్కడి ఇమిగ్రేషన్ అధికారులు తెలిపారు. నిందితుడిని ఓడెల యశస్వీ కొత్తపల్లిగా గుర్తించారు. నిందితుడు సరైన పత్రాలు లేకుండా, అక్రమంగా తమ దేశంలోకి ప్రవేశించినట్లు వెల్లడించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. దీని ప్రకారం.. న్యూజెర్సీలో 13 ఏళ్ల లోపు చిన్నారులను యశస్వీ లైంగికంగా వేధించినట్లు అభియోగాలు నమోదయ్యాయి.

అసక్తికరమైన ఏఐ ప్రాజెక్టులు ప్రదర్శించిన ఎల్‌పీయూ

జలంధర్: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన ఇండియా-ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పోలో లవ్లీ ప్రొఫెషనల్ విశ్వవిద్యాలయం (ఎల్‌పీయూ) ప్రాజెక్టులు అందరి మన్ననలు పొందాయని వర్సిటీ ఒక ప్రకటనలో తెలిపింది. ఎల్‌పీయూ విద్యార్థులు, పరిశోధకులు రూపొందించిన కృత్రిమ మేధ సంబంధమైన 15 ప్రాజెక్టుల్ని ఈ ఎక్స్‌పోలో ప్రదర్శిస్తున్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, రోబోటిక్స్ వంటి కీలక రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులు ఇందులో ఉన్నాయి. ద అష్టికబుల్, జినోమా స్పేస్, ఎగ్జానర్, మ్యాక్‌టీస్ అనే పేర్లతో విద్యార్థులు అభివృద్ధి పరచిన వివిధ ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. వైద్యం, సుఖ జీవనాలను గురించిన కొన్ని ప్రాజెక్టుల్ని ప్రదర్శించారు

కాంగ్రెస్ మనుగడకు మూలం అసమ్మతే

● మణిశంకర్ అయ్యర్

దిల్లీ: అసమ్మతిని సహించలేని పరిస్థితిలో కాంగ్రెస్ ఉంటే అది ఆ పార్టీ వినాశనానికే దారి తీస్తుందని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మణిశంకర్ అయ్యర్ అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ లౌకిక దేశంగా ఉంటేనే భారత్ మనుగడ సాగించగలదని 1989లో పార్లమెంటులో అన్నారని, ఆ మాటలు రాహుల్ గాంధీ మళ్లీ చెప్పగలరా అని సవాలు విసిరారు. 'అసమ్మతి కారణంగా కాంగ్రెస్ మనుగడ సాగిస్తోంది. అనేక అభిప్రాయాల సమాగమం కాబట్టే కాంగ్రెస్ వృద్ధి చెందగలుగుతోంది. దేవుడు ఒక్కడే ఆయనను చేరడానికి మార్గాలెన్నో అన్న వేద వాక్యకు కాంగ్రెస్ ప్రతీక. కాంగ్రెస్ ఒక్కటేగానీ దాన్ని చేరే మార్గాలనేకం. ఈ విషయాన్ని ప్రస్తుత నాయకత్వం మరిచినట్లుంది' అని ఆయన పేర్కొన్నారు. అసమ్మతే తమకు బలమని, అది ప్రజాస్వామ్యానికి పునాదని ఆయన తన యూట్యూబ్ ఛానల్ కోసం రూపొందించిన 23 నిమిషాల వీడియోలో పేర్కొన్నారు. 'అసమ్మతి ఉందన్న కారణంగా ఇందిరా గాంధీ కాంగ్రెస్ పార్టీని చీల్చి ఎమర్జెన్సీ ప్రకటించారు ప్రధానిగా కొనసాగేందుకు అదొక్కటే మార్గమని ఆమె భావించారు. దాని పర్యవసానంగా ఏం జరిగిందో అందరికీ తెలిసిందే. ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమి పాలైంది. ఇందిరా గాంధీ స్వయంగా రాయ్‌బరేలీ నియోజకవర్గంలో ఓడిపోయారు. ఆమె కుమారుడు సంజయ్ గాంధీ అమేఠీలో ఓటమి చవి చూశారు' అని మణిశంకర్ అయ్యర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నాయకత్వంతో తన సంబంధాలు దిగజారుతున్న దశలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేరళ శాసనసభ ఎన్నికల్లో ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలోని సీపీఎం విజయం సాధిస్తుందని ప్రకటించడం ద్వారా ఆయన గత ఆదివారం సంచలనం రేపారు

చదరపు మీటరు ఉష్ణమండల అడవితో ఏటా 240 లీటర్ల వర్షపాతం

దిల్లీ: ఉష్ణమండల ప్రాంతాల్లో ప్రతి చదరపు మీటరు అడవి వల్ల ఏటా దాదాపు 240 లీటర్ల వర్షపు నీరు లభ్యమవుతోందని తాజా అధ్యయనం పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా సీటికొరత, వాతావరణ సంబంధ ఒత్తిళ్లు పెరుగుతున్న తరుణంలో ఉష్ణమండల ప్రాంత అడవులను కాపాడుకోవాల్సిన ఆవశ్యకతను ఇది చాటుతోందని తెలిపింది. బ్రిటన్‌లోని లీడ్స్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేశారు.

ఎవాపోట్రాన్స్‌పిరేషన్ అనే ప్రక్రియ ద్వారా.. ఒక ప్రాంతం, ఖండంలోని వర్షపాత వ్యవస్థను ఉష్ణమండల అడవులు పరిరక్షిస్తుంటాయి. ఈ విధానంలో సౌరశక్తి.. ఆకుల్లోని తేమను వాతావరణంలోకి విడుదల చేస్తుంది. దీనివల్ల కురిసే వర్షం.. సమీప ప్రాంతాల్లో వ్యవసాయం, సీటి సరఫరా, విద్యుదుత్పత్తికి కీలకం. అడవుల వల్ల కలిగే వర్షపాత పరిమాణంపై చాలాకాలంగా అనిశ్చితి నెలకొంది. ఈ నేపథ్యంలో ఉపగ్రహ పరిశీలనలు, వాతావరణ మోడళ్ల ఆధారంగా శాస్త్రవేత్తలు తాజా అంచనాకు వచ్చారు. ఒక్క అమెజాన్ అడవులే ఏటా 2వేల కోట్ల డాలర్ల విలువైన వర్షపాతాన్ని అందిస్తున్నాయి. ఉష్ణమండల ప్రాంత అడవుల వల్ల కలిగే ఆర్థిక ప్రయోజనాలను ఇది కళ్లకు కడుతోందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయంగా ఎన్ని చర్యలు చేపడుతున్నప్పటికీ ఈ తరహా అడవుల నరికివేత పెరుగుతోంది. గత కొన్ని దశాబ్దాల్లో అమెజాన్‌లో 8 కోట్ల హెక్టార్ల ఆటవీ విస్తీర్ణం తగ్గిపోయింది. దీంతో వర్షపాతంపరంగా కలిగే ప్రయోజనాలు ఏటా 500 కోట్ల డాలర్ల మేర తరిగిపోతున్నాయని శాస్త్రవేత్తలు అంచనావేస్తున్నారు. ప్రధానంగా ఆహారోత్పత్తి, జలవిద్యుత్, సీటి భద్రతపై ప్రభావం ఎక్కువగా పడుతున్నాయని వివరించారు.

అదో తుగ్లకీయ కమిషన్

● ఎన్నికల సంఘంపై మమత ఆరోపణ

కోల్‌కతా: ఎన్నికల సంఘం "తుగ్లకీయ కమిషన్"లా వ్యవహరిస్తోందని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం ఆరోపించారు బాజపా ఆదేశానుసారం ఓటరు జాబితాల్లో మార్పు చేర్పులు చేస్తోందని విమర్శించారు. ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకొని ప్రజల్ని ఇబ్బందుల పాలుచేసిన దిల్లీ చక్రవర్తి సుల్తాన్ మహమ్మద్ బిన్ తుగ్లక్‌లా, జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్‌లా వ్యవహరిస్తూ కమిషన్ బెంగాల్ ఓటర్లను యాతనలకు గురిచేసిందని ముఖ్యమంత్రి విలేకరుల సమావేశంలో అన్నారు. ఈసీ నిబంధనల్ని ఉల్లంఘిస్తోంది, సుప్రీంకోర్టు ఆదేశాలను బేఖాతరు చేస్తోందని, అది సృష్టించిన అయోమయం కారణంగా మరణాలు కూడా సంభవించాయి అని మమత పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఓటరు నిర్ధారణకు ఆమోదిస్తున్న డాక్యుమెంట్లను పశ్చిమ బెంగాల్‌లో ఆమోదించడం లేదని ఆమె తెలిపారు బెంగాల్ భారతదేశంలో భాగం కాదా అని ప్రశ్నించారు. సర్ కారణంగా తలెత్తిన మానసికాందోళన, పని ఒత్తిడి బెంగాల్‌లో 160 మరణాలకు కారణమైందన్నారు.

నాగ్‌పుర్‌లో 158 అడుగుల హనుమాన్ విగ్రహం

ప్రపంచ రికార్డు లక్ష్యంగా..



ఈటీవీ భారత్: మహారాష్ట్రలోని నాగ్‌పుర్ సమీప కొరాడీలో గల మహాలక్ష్మి జగదాంబ సంస్థాన్ దేశంలోకెల్లా అతి పొడవైన హనుమంతుని విగ్రహం ఏర్పాటు చేస్తోంది. 158 అడుగుల ఈ విగ్రహం కింద ఉన్న పీఠంతో కలిపి మొత్తం 163 అడుగుల ఎత్తుతో ఆలరించనుంది. ప్రస్తుతానికి దేశంలో పొడవైన హనుమాన్ విగ్రహం హిమాచల్ ప్రదేశ్‌లోని సోలన్‌లో ఉంది. దీని కంటే ఎత్తుగా నాగ్‌పుర్ వద్ద చేపట్టిన నిర్మాణంలో లేజర్ ప్రొజెక్షన్ మ్యాపింగ్, నీటి కింద లైటింగ్, సీతాకోకచిలుకల తోట, నైపుణ్యాభివృద్ధి కేంద్రం వంటి అదనపు హంగులతో పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు. 500 మంది పిల్లల వసతిగృహాన్ని కూడా ఇక్కడే నిర్మిస్తున్నారు. ఎత్తయిన విగ్రహంగా ప్రపంచ రికార్డు సాధనే లక్ష్యంగా ఈ నిర్మాణం కొనసాగుతోంది. "60 శాతం పని పూర్తయింది. మరో మూడు నెలల్లో విగ్రహం సిద్ధమవుతుంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభిస్తాం" అని నాగ్‌పుర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చంద్రశేఖర్ బావన్‌కులే తెలిపారు. 281 టన్నుల బరువు ఉండే ఈ విగ్రహ నిర్మాణానికి 178 క్యూబిక్ మీటర్ల కాంక్రీటు, 140 టన్నుల ఇనుము ఉపయోగిస్తున్నారు. విగ్రహం సరస్సు మధ్యలో ఉన్నందున పర్యాటకుల కోసం పడవలు ఏర్పాటు చేయనున్నారు.

సామాజిక మాధ్యమాలపై వయసుల వారీ పరిమితులు?

ఇంటర్నెట్ డెస్క్: సామాజిక మాధ్యమాల వినియోగంపై వయసుల వారీ పరిమితులు విధించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇందులో భాగంగా ఆయా టెక్ కంపెనీలతో (సామాజిక మాధ్యమాలు) చర్చలు జరుపుతోంది. సోషల్ మీడియా వినియోగంవల్ల కలిగే దుష్పరిణామాల దృష్ట్యా ఫ్రాన్స్, ఆస్ట్రేలియా..తదితర దేశాలు నిషేధం విధించాయి. ఈ నేపథ్యంలో భారత్ ఆ దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ విషయాన్ని ధ్రువీకరించారు

వీసా హక్కు కాదు : అమెరికా

ఇంటర్నెట్ డెస్క్: కఠిన వీసా విధానాలపై అమెరికా విదేశాంగ శాఖ మరోసారి స్పందించింది. వీసా అనేది హక్కు కాదని, విదేశీ పర్యాటకులు దేశ వ్యతిరేక చర్యలకు పాల్పడితే దాన్ని రద్దు చేస్తామని హెచ్చరించింది. విద్యార్థులు, పర్యాటకులు, పాత్రికేయులు సహా అన్ని వర్గాల వారికి ఈ విధానం వర్తిస్తుందని స్పష్టం చేసింది. గడిచిన ఏడాదిలో అనేక వీసాలను రద్దుచేసినట్లు పేర్కొంది

హరిత హైడ్రోజన్ దిశగా ముందడుగు

● చౌకైన పదార్థాన్ని అభివృద్ధి చేసిన ధన్‌బాద్ ఐఐటీ

ఈటీవీ భారత్: హరిత హైడ్రోజన్ రంగంలో ధన్‌బాద్ ఐఐటీ పరిశోధకులు కీలక ముందడుగు వేశారు ఈ వాయువు ఉత్పత్తి కోసం వారు చౌకైన, సమర్థ ఎలక్ట్రోడ్‌ను అభివృద్ధి చేశారు. ఇది గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. సామాన్యులకు, పరిశ్రమలకు ఈ వాయువు అందుబాటులోకి వస్తుంది. షేక్ రియాజుద్దీన్ నేతృత్వంలోని ధన్‌బాద్ ఐఐటీ పరిశోధకుల బృందం ఏడాదిన్నర పాటు పరిశోధన చేసి కొత్త పదార్థాన్ని అభివృద్ధి చేసింది. ఇందుకోసం చౌకైన, సులువుగా లభ్యమయ్యే మోలిబ్డినం, వనాడియం, సల్ఫర్, కార్బన్ వంటి పదార్థాలతో ఒక కొత్త ఉత్ప్రేరకాన్ని తయారుచేశారు. ఇది నీటిని హైడ్రోజన్‌గా, ఆక్సిజన్‌గా విడగొట్టే ప్రక్రియను వేగవంతం చేస్తుంది. తక్కువ శక్తిని ఉపయోగించుకొని మెరుగైన ఫలితాలను అందిస్తుంది. ప్రస్తుతం హైడ్రోజన్ ఉత్పత్తి కోసం ప్లాటినం, పలాడియం, రుథేనియం వంటి ఖరీదైన పదార్థాలపై ఆధారపడాల్సి వస్తోంది. ప్రస్తుతం గ్రీన్ హైడ్రోజన్ ధర లీటరుకు రూ.500పైనే ఉంది. తాము రూపొందించిన కొత్త పదార్థంతో దాన్ని రూ.50 కన్నా తక్కువకు తీసుకురావొచ్చని రియాజుద్దీన్ పేర్కొన్నారు

కేంద్ర మంత్రి పురీ రాజీనామా చేయాలి: కాంగ్రెస్

దిల్లీ: జెప్రీ ఎప్‌స్టీన్ ఫైళ్ల వ్యవహారంపై కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురీ వరుసబెట్టి అబద్ధాలాడుతున్నారని, ఆయన వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండు చేసింది. ఆయన 2014-2017 మధ్య ఎప్‌స్టీన్‌తో 14సార్లు సమావేశమయ్యారని, ఉభయుల మధ్య ఈమెయిల్‌లో 62 సందేశాలు నడిచాయని కాంగ్రెస్ ప్రచార విభాగాధిపతి పవన్ ఖేడా మంగళవారం తెలిపారు. పురీ 32 ఈమెయిల్ సందేశాలు పంపితే, ఎప్‌స్టీన్ 30 సార్లు జవాబిచ్చారని వెల్లడించారు. 2014 జూన్‌లో పురీ ఏ హోదాలో ఎప్‌స్టీన్‌ను కలిశారో చెప్పాలని ఖేడా డిమాండు చేశారు. అప్పట్లో సాధారణ పౌరుడైన పురీ భారత ప్రభుత్వ విధానాల గురించి ఎప్‌స్టీన్‌తో ఎలా చర్చించారని నిలదీశారు. పురీ మొదట రాజీనామా చేసి సంజాయిషీ ఇవ్వాలని డిమాండు చేశారు. కాంగ్రెస్ నేతలు, రాహుల్ గాంధీ తనపై అకారణంగా నిందలు మోపుతున్నారని పురీ విమర్శించారు. తాను కొన్నిసార్లు ఎప్‌స్టీన్‌ను కలుసుకున్న మాట నిజమేగానీ, ఎప్‌స్టీన్ సెక్స్ నేరాలతో తన భేటీలకు ఏమీ సంబంధం లేదని స్పష్టం చేశారు

విన్యాసాలకు హర్మూజ్ జలసంధి తాత్కాలిక మూసివేత

● అమెరికాతో చర్చల తర్వాత ఇరాన్ ప్రకటన

జెనీవా: అణ్వ ప్రయోగాలతో కూడిన సైనిక విన్యాసాలు జరగకుండా హర్మూజ్ జలసంధిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. వివాదాస్పద అణు కార్యక్రమంపై జెనీవాలో అమెరికాతో మరో విడత పరోక్ష చర్చల తర్వాత ఈ ప్రకటన చేసింది. కీలకమైన అంతర్జాతీయ జలమార్గం మూసివేత పై ఇరాన్ నుంచి ఇలాంటి ప్రకటన రావడం ఇదే తొలిసారి. ప్రపంచ చమురు రవాణాలో 20% ఈ మార్గం ద్వారానే జరుగుతుంది. జెనీవాలోని ఒమన్ రాయబారి నివాసంలో తాజా చర్చలు చోటుచేసుకున్నాయి. ఉభయ పక్షాలూ విడివిడిగా మధ్యవర్తులతో మాట్లాడారు. ఒకపక్క చర్చలు జరుగుతుండగా హర్మూజ్ జలసంధివైపు క్షిపణుల విన్యాసాన్ని ఇరాన్ చేపట్టింది. మూడుగంటలు కొనసాగిన తర్వాత చర్చలు ముగిశాయి.



ముంబయిలోని లోక్‌భవన్‌లో ద్వైపాక్షిక చర్చల్లో పాల్గొనేందుకు కారులో వెళ్తున్న ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ప్రధాని మోదీ

రిటైర్డ్ మేజర్ విక్రాంత్ జైట్లీ విడుదల ప్రయత్నాలకు మరింత గడువు

దిల్లీ: యూఏఈ ప్రభుత్వ నిర్బంధంలో ఉన్న మేజర్ విక్రాంత్ జైట్లీని (రిటైర్డ్) విడిపించేందుకు దౌత్య మార్గాలద్వారా ప్రయత్నాలు సాగించడంతో పాటు ఆ దేశ అధికారుల సహకారం పొందేందుకు కేంద్ర ప్రభుత్వానికి, అబుదాబీలోని భారత దౌత్య కార్యాలయానికి మరికొంత సమయాన్ని దిల్లీ హైకోర్టు మంజూరు చేసింది. యూఏఈ అధికారులతో సంప్రదింపులు జరిపేందుకు 3 నుంచి 4 వారాల గడువు ఇవ్వాలని కోర్టును కేంద్ర ప్రభుత్వ న్యాయవాది కోరారు. 'న్యాయవాది చేసిన ప్రార్థన సహేతుకంగా ఉంది. అందువల్ల విచారణను వాయిదా వేస్తున్నాం' అని కోర్టు స్పష్టం చేసింది. నటి సెలీనా జైట్లీ సోదరుడు 2024 సెప్టెంబరు నుంచి యూఏఈ నిర్బంధంలో ఉన్నారు. ఆయనను అక్రమంగా అపహరించుకుపోయి నిర్బంధంలో ఉంచారని నటి ఆరోపిస్తున్నారు. మరోవైపు ఈ కేసులో తనను కక్షిదారును చేయాలని విక్రాంత్ జైట్లీ భార్య కోర్టుకు విజ్ఞప్తి చేశారు. తద్వారా తన మరదలు తనపై చేసే ఆరోపణలకు సమాధానం చెప్పే వీలు కల్పించాలని కోరారు. ఈ అంశాన్ని కుటుంబ వివాదంగా మార్చాలని తాను కోరుకోవడం లేదని పేర్కొంటూ కోర్టు తదుపరి విచారణను మార్చికి వాయిదా వేసింది.

వనవటు దేశమా.. అలాంటిదేదీ లేదే!: సుప్రీం

దిల్లీ: వనవటు అనే దేశమేదీ లేదే అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ఒక చీటింగ్ కేసులో కలకత్తా హైకోర్టు తనకు బెయిలు నిరాకరించడాన్ని సవాలు చేస్

దరఖాస్తు చేశారా ?

- హెచ్‌సీఎల్‌లో ఎలక్ట్రీషియన్ ఖాళీలు
చివరి తేదీ: 25.02.2026

- ఎన్‌టీపీసీలో ఇంజినీరింగ్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులు (515)
చివరి తేదీ: 25.02.2026

జనరల్ నాలెడ్జ్

◆ సెవెన్ సిస్టర్స్ జలపాతంగా పేరుగాంచిన నోహ్‌సంగితి యాంగ్ జలపాతం ఏ ఈశాన్య రాష్ట్రంలో ఉంది? (చిరపుంజి సమీపంలోని ఎత్తైన కొండ పై నుంచి నీరు ఏడు చేర్చేరు ప్రవాహాలుగా జాలువారుతుండటంతో దీనికి ఆ పేరు వచ్చింది.) జ: మేఘాలయ

మాదిరి ప్రశ్నలు

◆ లిబరేటర్ ఆఫ్ ద ఇండియన్ ప్రెస్ (భారత పత్రికా విముక్తికర్త) అని ఎవరిని పిలుస్తారు?(1835లో ఈయన గవర్నర్ జనరల్‌గా ఉన్న సమయంలో 1823లో ఆర్డినెన్స్ ద్వారా పత్రికలపై ఆంక్షలను రద్దు చేశారు. అనంతరం వార్తా పత్రికలకు మరింత స్వేచ్ఛ ఇచ్చే 1835 ప్రెస్ చట్టాన్ని ప్రవేశపెట్టడం ద్వారా లిబరేటర్ ఆఫ్ ద ఇండియన్ ప్రెస్‌గా పేరుగాంచారు.) జ: సర్ చార్లెస్ మెట్‌కాల్ఫ్

◆ కింగ్ ఆఫ్ ది పల్సెస్ (పప్పు ధాన్యాల రాజు) అని ఏ పంటను పిలుస్తారు?
జ: శెనగ (ఎక్కువ ప్రోటీన్ కంటెంట్, విస్తృత సాగు, ఆరోగ్య ప్రయోజనాలు, నేల సారాన్ని మెరుగుపరిచే సామర్థ్యం, రోజువారీ ఆహారంలో, భారతీయ వ్యవసాయంలో కీలకపాత్ర పోషించడంతో శెనగకు ఈ పేరు వచ్చింది)

◆ ఫ్రూట్ ఆఫ్ ప్యారడైజ్ (స్వర్గ ఫలం)గా పేరుగాంచిన పండు ఏది? (గ్రీక్, రోమన్, పర్షియన్, మధ్యప్రాచ్యంలో దీనిని ఈ పేరుతో పిలుస్తారు. ఈ పండు శాస్త్రీయ నామం పునికా గ్రానటం) జ: దానిమ్మ

మరింత సమాచారం

ఈనాడు ప్రతిభ

బుధవారం, ఫిబ్రవరి 18, 2026

19 • https://pratibha.eenadu.net • https://eenadupratibha.net

విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

కాలం-దూరం

దూరం = కాలం × వేగం

కాలం = $\frac{\text{దూరం}}{\text{వేగం}}$; వేగం = $\frac{\text{దూరం}}{\text{కాలం}}$

వేగం రెండు రకాలు

1) కి.మీ./గం. 2) మీ./సె.

★ కి.మీ./గం. వేగాన్ని మీ./సె. లోకి మార్చాలంటే

$\frac{5}{18}\left(\frac{1000 \text{ మీ.}}{60 \times 60 \text{ సె.}}\right)$ తో గుణించాలి.

★ మీ./సె. వేగాన్ని కి.మీ./గం. లోకి మార్చాలంటే

$\frac{18}{5}$ తో గుణించాలి.

సగటు వేగం:

1) రెండు సమాన భాగాలు ఉంటే = $\frac{2xy}{x+y}$

2) మూడు సమాన భాగాలు ఉంటే = $\frac{3xyz}{xy+yz+zx}$

వేగాలు: 1) ఇద్దరు వ్యక్తులు లేదా రెండు వాహనాలు వ్యతిరేక దిశలో ప్రయాణిస్తే, వాటి వేగాలను కలపాలి.

2) ఇద్దరు వ్యక్తులు లేదా రెండు వాహనాలు ఒకే దిశలో ప్రయాణిస్తే, వాటి వేగాలను తీసివేయాలి.

సగం దూరం తర్వాత వేగం పెంచితే..!

గణితంలో అత్యంత ఆసక్తికరమైన, అందరి జీవితాలతో ముడిపడిన అంశాలు కాలం, దూరం, వేగం. ఒక ప్రయాణికుడు గమ్యస్థానాన్ని చేరుకోవాలన్నా, రైలు పట్టాలపై పరుగులు తీయాలన్నా, క్రీడాకారుడు పరుగుపందెంలో గెలవాలన్నా కాలం, దూరం, వేగం మధ్య ఉండే సంబంధమే కీలకం. వేగాలను కిలో మీటర్ల నుంచి మీటర్లలోకి మార్చడం, ఎదురెదురుగా వచ్చే వాహనాల సాపేక్ష వేగాలను లెక్కించడం, ప్రయాణ కాలంలో మార్పులను అనుసరించి దూరాన్ని అంచనా వేయడం తదితర అంశాలను అభ్యర్థులు తెలుసుకోవాలి. సంబంధిత సూత్రాలను కంఠస్థం చేయడమే కాకుండా, ప్రతి లెక్కలోని తర్కాన్ని అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలి. విభిన్నమైన ప్రశ్నలను నిరంతరం సాధన చేయాలి.

(1) ఒక వ్యక్తి కారులో 6 గంటలు ప్రయాణించాడు. అందులో సగం దూరాన్ని గంటకు 10 కి.మీ. మిగిలిన సగం దూరాన్ని గంటకు 20 కి.మీ. వేగంతో ప్రయాణించాడు. అయితే అతడు ప్రయాణించిన మొత్తం దూరం ఎంత?

1) 60 కి.మీ. 2) 70 కి.మీ. 3) 80 కి.మీ. 4) 90 కి.మీ.

సాధన: ప్రయాణించిన దూరం x కి.మీ. అనుకుంటే దత్తాంశం ప్రకారం

$\frac{x}{2}$	$\frac{x}{2}$
10	20

మాదిరి ప్రశ్నలు

కాలం = $\frac{\text{దూరం}}{\text{వేగం}} \Rightarrow 6 = \frac{\frac{x}{2}}{10} + \frac{\frac{x}{2}}{20} \Rightarrow 6 = \frac{x}{20} + \frac{x}{40}$

$6 = \frac{2x+x}{40} \Rightarrow 3x = 6 \times 40 \Rightarrow x = \frac{6 \times 40}{3} \Rightarrow x = 80$ కి.మీ.

సంక్షిప్త పద్ధతి: $\frac{2 \times 10 \times 20}{10+20} \times 6 = \frac{2 \times 10 \times 20}{30} \times 6 = 80$ కి.మీ. జ: 3

(2) రవి కొంత దూరాన్ని 1 గం., 24 ని. ప్రయాణించాడు. అందులో $\frac{2}{3}$ వ వంతు దూరాన్ని గంటకు 4 కి.మీ. వేగంతో, మిగిలిన దూరాన్ని గంటకు 5 కి.మీ. వేగంతో ప్రయాణిస్తే అతడు ప్రయాణించిన దూరం ఎంత?

1) 6 కి.మీ. 2) 4 కి.మీ. 3) 8 కి.మీ. 4) 10 కి.మీ.

సాధన: ప్రయాణించిన దూరం x కి.మీ. అనుకుంటే దత్తాంశం ప్రకారం

$\frac{2}{3}x$	$\frac{1}{3}x$
4	5

కాలం = $\frac{\text{దూరం}}{\text{వేగం}}$

$84 = \frac{\frac{2}{3}x}{4} + \frac{\frac{1}{3}x}{5}$

$84 = \frac{2x}{12} + \frac{x}{15}$

$\frac{84}{60} = \frac{10x+4x}{60} \Rightarrow \frac{84}{60} \times 60 = 14x$

$x = \frac{84}{14} \Rightarrow x = 6$ కి.మీ.

సంక్షిప్త పద్ధతి: $\frac{3 \times 4 \times 4 \times 5}{16+20+20} \times 84$

$= \frac{3 \times 4 \times 4 \times 5}{56} = \frac{84}{16} = 6$ కి.మీ.

జ: 1

(3) ఒక వ్యక్తి 3 గంటల్లో కొంత దూరం ప్రయాణించాడు. అందులో $\frac{2}{5}$ వ వంతు దూరాన్ని గంటకు 5 కి.మీ.వేగంతో మిగిలిన దూరాన్ని గం. 15 కి.మీ. వేగంతో ప్రయాణిస్తే అతడు ప్రయాణించిన మొత్తం దూరం ఎంత?

1) 15 కి.మీ.
2) 25 కి.మీ.
3) 35 కి.మీ.
4) 45 కి.మీ.

సాధన: ప్రయాణించిన దూరం x కి.మీ. అనుకుంటే దత్తాంశం ప్రకారం

$\frac{2}{3}x$	$\frac{3}{5}x$
5	15

కాలం = $\frac{\text{దూరం}}{\text{వేగం}} = 3 = \frac{\frac{2}{5}x}{5} + \frac{\frac{3}{5}x}{15}$

$= 3x = 3 \times 25 \Rightarrow x = 25$ కి.మీ.

సంక్షిప్త పద్ధతి:

$5 : 15 \Rightarrow 5 \times (1:3)$

$= 5\left(\frac{1 \times 1 \times 3 \times 3 \times 3}{27+27+9+9+9}\right) \times 3 \times 5$

$= 5\left(\frac{3 \times 3 \times 3}{81}\right)(3) \times 5$

$= 25$ కి.మీ.

జ: 2

జనరల్ స్టడీస్ అరిథ్‌మెటిక్

(4) ఒక వ్యక్తి విజయవాడ నుంచి ఉదయం 6 గం.కి బయలుదేరి ఉదయం 10 గం.కి కాకినాడ చేరాడు. మరొక వ్యక్తి కాకినాడ నుంచి ఉదయం 6గం.కి బయలుదేరి మధ్యాహ్నం 12గం.కు విజయవాడ చేరాడు. అయితే వారిద్దరూ కలుసుకున్నప్పుడు సమయం?

1) ఉ. 8 : 24 2) ఉ. 8 : 14
3) ఉ. 9 : 24 4) ఉ. 9 : 14

సాధన: ఉదయం 6 — 4 — 6 — ఉదయం 10

మధ్యాహ్నం 12 — ఉదయం 6

4, 6 కసాగు = 12

వేగం = $\frac{12}{6} = 2$ కి.మీ./గం. ; వేగం = $\frac{12}{4} = 3$ కి.మీ./గం.

కాలం = $\frac{\text{దూరం}}{\text{వేగం}} = \frac{12}{2+3} = \frac{12}{5} = 2$ గం. 24 ని.

అప్పుడు సమయం = 6 + 2 గం. 24 ని. = ఉ. 8 : 24

సంక్షిప్త పద్ధతి: $\frac{4 \times 6}{4+6} = \frac{24}{10} = 2 \times \frac{4}{10}$

$= 2\frac{4}{5}$ గం. = 2 గం. 24 ని. జ: 1

(5) దీప కొంత దూరాన్ని గంటకు 50 కి.మీ. వేగంతో ప్రయాణిస్తే 8 గంటల్లో చేరుతుంది. అంత దూరాన్ని హేమ 5 గంటల్లో చేరుతుంది. దీప తన వేగాన్ని 10 కి.మీ. పెంచితే హేమ కూడా తన వేగాన్ని గంటకు 20 కి.మీ. పెంచింది. అయితే వారి కాలాల మధ్య తేడా ఎంత?

1) 2 గం. 40 ని. 2) 3 గం. 40 ని.
3) 2 గం. 20 ని. 4) 2 గం. 30 ని.

సాధన: దీప ప్రయాణించిన దూరం = 50 × 8 = 400 కి.మీ.

హేమ వేగం = $\frac{400}{5} = 80$ కి.మీ./గం.

దీప ప్రస్తుత వేగం = 50 + 10 = 60

హేమ ప్రస్తుత వేగం = 80 + 20 = 100

కాలాల మధ్య తేడా

$t_2 - t_1 = \frac{400}{60} - \frac{400}{100} = \frac{200-120}{30} = \frac{80}{30} = 2$ గం. 40 ని.

సంక్షిప్త పద్ధతి: $\frac{60 \times 100}{100-60} \times (t_2 - t_1) = 400$

$t_2 - t_1 = 400 \times \frac{40}{60 \times 100}$

$= \frac{16}{6} = 2$ గం. 40 ని.

జ: 1

రచయిత: బుజ్జుల విష్ణువర్ధన్ రెడ్డి

జూనియర్ ఇంటర్ భౌతికశాస్త్రం

పని, శక్తి, సామర్థ్యం

1. ఒక బలం పనిచేయని పరిస్థితులు పేర్కొనండి.

జ: 1) బలం లేదా స్థానభ్రంశం సున్నా అయినప్పుడు.
2) బలం, స్థానభ్రంశం లంబంగా ఉన్నప్పుడు.

2. పని, శక్తి, సామర్థ్యాన్ని నిర్వచించండి. వాటి S.I. యూనిట్లను పేర్కొనండి. **2 మార్కులు**

జ: పని: బాహ్యబల ప్రభావంతో ఒక వస్తువులో కలిగిన స్థానభ్రంశాన్నే పని అంటారు.
పని (w) = (Fcosθ)d = F.d (S.I. ప్రమాణం జౌల్స్)
శక్తి: పనిచేయడానికి ఉన్న సామర్థ్యాన్నే శక్తి అంటారు.
S.I. ప్రమాణం జౌల్స్
సామర్థ్యం: పని జరిగే రేటునే సామర్థ్యం అంటారు.
సామర్థ్యం = $\frac{W}{t}$, S.I. ప్రమాణం వాట్ (w)

3. ఒక వస్తువు యొక్క గతిశక్తి, ద్రవ్యవేగానికి మధ్య సంబంధాన్ని పేర్కొనండి.

జ: గతిశక్తి $KE = \frac{1}{2}mv^2$, ద్రవ్యవేగం $p = mv$

$KE = \frac{1}{2}mv^2 \Rightarrow KE = \frac{1}{2}mv^2 \, m/m$

$\Rightarrow KE = \frac{1}{2}m^2v^2/m$

$\Rightarrow KE = \frac{P^2}{2m}$

ఫైనల్ పరీక్షలు - 2026
ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

4. కిందివాటిలో బలం వల్ల చేసిన పనికి సంకేతాన్ని పేర్కొనండి.
ఎ) బకెట్‌కు కట్టిన తాడు ద్వారా బావి నుంచి బకెట్‌ను పైకి లేపడంలో ఒక వ్యక్తి చేసిన పని.
బి) పై సందర్భంలో గురుత్వాకర్షణ శక్తి ద్వారా జరిగే పని.

జ: ఎ) ఈ సందర్భంలో బలం, స్థానభ్రంశం ఒకే దిశలో ఉంటాయి. $\theta = 0$
చేసిన పని ధనాత్మకం $w = F\cos\theta = w = FS$
బి) ఈ సందర్భంలో బలం, స్థానభ్రంశం వ్యతిరేక దిశలో ఉంటాయి. $\theta = 180^\circ$
చేసిన పని రుణాత్మకం $w = FS\cos 180^\circ \; w = FS$.

కణాల వ్యవస్థలు, భ్రమణ గమనం **2 మార్కులు**

1. ఏ వ్యవస్థకు అయినా దాని ద్రవ్యరాశి కేంద్రం వద్ద ద్రవ్యరాశి తప్పక ఉండాల్సిన అవసరం ఉందా?

జ: ద్రవ్యరాశి కేంద్రం వద్ద ద్రవ్యరాశి ఉండాల్సిన అవసరం లేదు.
ఉదా: బోలు గోళం కేంద్రం వద్ద ద్రవ్యరాశి ఉండదు.

2. సైకిల్ చక్రాలకు కమ్మీలు ఎందుకు అమర్చుతారు?

ముఖ్యమైన ప్రశ్నలు-జవాబులు

జ: సైకిల్ చక్రాలకు కమ్మీలు కలిపితే, చక్రం ద్రవ్యరాశి రిమ్ వెంట ఎక్కువగా ఉండి, జడత్వ భ్రామకాన్ని పెంచుతుంది. ఫలితంగా సైకిల్ ఏకరీతి చలనాన్ని కలిగి ఉంటుంది.

రచయిత: అల్లు రాంబాబు

అక్కడే అప్పటి నాగటిచాళ్ల ఆనవాళ్లు!

ప్రపంచవ్యాప్తంగా నదీలోయ ప్రాంతాల్లో వేల సంవత్సరాల క్రితం వెలసిన తొలి నాగరికతలు అనేక అంశాల్లో ఆధునిక సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. నాటి వ్యవసాయం, లిపి, అధ్యాత్మికత, ప్రణాళికాబద్ధమైన ఇళ్ల నిర్మాణం తదితరాలెన్నో నేటి సమాజ నిర్మాణం, పరిపాలనా వ్యవస్థలకు పునాదులుగా నిలిచాయి. మానవ పరిణామక్రమాన్ని, మూలాలను అర్థం చేసుకోడానికి ఉపకరిస్తున్న మెసపటోమియా, ఈజిప్ట్, సింధూ-హరప్పా, చైనా నాగరికతల ప్రధాన లక్షణాలు, అవి వర్ధిల్లిన ప్రాంతాలు, అప్పటి సామాజిక జీవన విధానాల గురించి పోటీ పరీక్షార్థులు తెలుసుకోవాలి. భారత ఉపఖండంలో వాయవ్య ప్రాంతంలో విలసిల్లిన సింధూ నాగరికత ప్రత్యేకతలు, ముఖ్య నగరాలు, తవ్వకాల్లో బయటపడిన కట్టడాలు, వెలుగు చూసిన ఆధారాలను గుర్తుంచుకోవాలి.

కాలీభంగన్‌లో నాగటి చాళ్లు

ప్రాచీన నాగరికత - సంస్కృతులు

1. పూర్వచరిత్రను ఆంగ్లంలో ఏమంటారు?
1) పాస్ట్ హిస్టరీ 2) న్యూ హిస్టరీ
3) ప్రీ హిస్టరీ 4) మిడివల్ హిస్టరీ

2. C-14 పద్ధతి గురించి పరిగణించండి.
1) రేడియో కార్బన్ డేటింగ్ అంటారు.
2) సేంద్రియ పదార్థాల ద్వారా వయసు నిర్ణయించడం.
3) చికాగో విశ్వవిద్యాలయం వారు అభివృద్ధి చేశారు.
4) పైవన్నీ సరైనవి

3. హరప్పా నాగరికతను ఎలా పరిగణిస్తారు?
1) ఇనుప యుగం 2) కాంస్య యుగం
3) రాతి యుగం 4) పైవన్నీ

4. మెగాలిథిక్ అంటే?

1) చిన్న రాయి
2) పెద్ద రాయితో కట్టిన సమాధి
3) ఇనుముతో తయారు చేసిన సమాధి
4) మట్టి సమాధి

5. మెగాలిథిక్‌లు కింది ఏ ప్రదేశంలో ఉంటాయి?
1) హల్లూరు 2) కర్నూలు
3) ఆదిచనల్లూర్ 4) పైవన్నీ

6. హరప్పా నాగరికతను కనుగొన్న సంవత్సరం?
1) 1921 2) 1924 3) 1925 4) 1930

7. కింది వాక్యాల్లో సరైనవి?
ఎ) హరప్పా పూర్వ సంస్కృతులు బెలుచిస్తాన్, దిగువ సింధూ ప్రాంతంలో ఉంటాయి.
బి) బెలుచిస్తాన్ దిగువ ప్రాంతంలో రాతితో, ఎగువన మట్టితో నిర్మాణాలు చేశారు.
సి) హరప్పా పూర్వ సంస్కృతిలో రాగి పరికరాలు వాడారు.
డి) మక్రాన్ తీరంలో చనిపోయిన వారిని దహనం చేసేవారు.
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, డి

8. హరప్పా నాగరికత దశల్లో సరికానిది?
1) తొలి హరప్పా దశ క్రీ.పూ. 4000-2600
2) హరప్పా ఉజ్వల దశ క్రీ.పూ. 2600-1900
3) హరప్పా తుది దశ క్రీ.పూ. 1900-1750
4) పైవన్నీ సరైనవి

9. కిందివాటిలో సరికానిది.

1) సింధూ లోయలో మొదటిగా కనుగొన్న ప్రదేశం హరప్పా.
2) సింధూ నాగరికత తొలి పట్టణ నాగరికత.
3) సింధూ నాగరికత మెసపటోమియా, ఈజిప్ట్ నాగరికతలకు సమకాలీనమైంది.
4) సింధూ నాగరికత చైనా నాగరికతకు సమకాలీనమైంది.

10. సింధూ నాగరికత సరిపడ్డులు.
ఎ) ఉత్తరం - పంజాబ్‌లోని రూపర్
బి) దక్షిణం - గుజరాత్‌లోని భగత్రావ్
సి) పశ్చిమం - పాకిస్తాన్, ఇరాన్ సరిహద్దులోని సుట్కజెందూర్
డి) తూర్పు - ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఆలంఘీర్‌పుర్
1) ఎ, బి, డి 2) ఎ, డి
3) ఎ, బి, సి, డి 4) ఎ, బి, సి

11. సింధూ నాగరికత సరిపడ్డులను ఇటీవల కాలంలో ఎక్కడ గుర్తించారు?
ఎ) జమ్ము- కశ్మీర్‌లోని - మండ
బి) మహారాష్ట్రలోని - దైమాబాద్
1) ఎ, బి సరికావు 2) ఎ, బి సరైనవి
3) ఎ సరైంది, బి సరికాదు 4) ఎ సరికాదు, బి సరైంది

12. కింది వాక్యాల్లో సింధూ నాగరికతకు సంబంధించి సరికానిది?
1) సాధారణంగా కనిపించిన గుర్తు - స్వస్తిక్
2) ప్రజలు ప్రధానంగా పూజించిన చెట్టు - జమ్మి
3) ప్రజల ప్రధాన దేవుడు - పశుపతి
4) ప్రధాన దేవత - అమ్మతల్లి

13. సింధూ నాగరికత ప్రజల లిపి?

1) క్యూనిఫారమ్
2) హారియోగ్లైపిక్
3) బొమ్మల లిపి
4) పైవన్నీ

14. 26 చిహ్నాలతో కూడిన ముద్రిక లభించిన ప్రాంతం?
1) ధోలవీరా 2) కాలీభంగన్ 3) లోథాల్ 4) హరప్పా

15. సింధూ ప్రజల వర్తకానికి సంబంధించిన అంశాలను గుర్తించండి.
ఎ) లోథాల్ అనే రేవు పట్టణం ద్వారా విదేశీ వ్యాపారం నిర్వహించారు.
బి) రాగిని రాజస్థాన్ నుంచి పొందేవారు.

భారతదేశ చరిత్ర

సి) ప్రధాన ఎగుమతులు ఆహార ధాన్యాలు, టెర్రాకోట (కాల్చిన మట్టి) వస్తువులు.
డి) భూమార్గం ద్వారా విదేశీ వ్యాపారం చేసేవారు.
1) ఎ, బి, సి సరైనవి; డి సరికాదు
2) ఎ, బి, సి, డి సరైనవి
3) ఎ, డి సరైనవి; బి, సి సరికావు
4) ఎ, డి, సి సరైనవి; బి సరికాదు

16. సింధూ నాగరికత ప్రజల విశ్వాసాలపై పరిశోధన చేసిన ప్రముఖుడు?

సర్ జాన్ మార్షల్

1) ఆర్‌డీ బెనర్జీ
2) మార్టిమర్ వీలర్
3) సర్ జాన్ మార్షల్
4) దయారాం సాహ్ని

17. సింధూ నాగరికత అత్యున్నతంగా వర్ధిల్లిన కాలం?
1) క్రీ.పూ. 4600 - క్రీ.పూ. 1000
2) క్రీ.పూ. 2600 - క్రీ.పూ. 1900
3) క్రీ.పూ. 3300 - క్రీ.పూ. 1000
4) క్రీ.పూ. 3300 - క్రీ.పూ. 600

18. సింధూ నాగరికత పతనానికి సంబంధించి కింది వాక్యాలను పరిశీలించండి.
ఎ) గార్డన్ చైల్డ్ - విదేశీయులు దాడి చేయడం.
బి) లాంట్రిక్ - నదులు ప్రవాహ దిశను మార్చుకోవడం.
1) ఎ సరైంది, బి సరికాదు
2) ఎ, బి సరైనవి
3) ఎ, బి సరికావు
4) బి సరైంది, ఎ సరికాదు

19. కింది వాక్యాలను పరిశీలించి సరికానిది గుర్తించండి.
1) సింధూ నాగరికతలో మర్మాంగాలను పూజించే విధానం ఉండేది.
2) నాటి ప్రధాన ఆహార పంటలు గోధుమ, బార్లీ.
3) ప్రకృతి దేవతారాధన ఉండేది.
4) నాటి ప్రజలు ఏ రకమైన ముద్రికలు వాడలేదు.

20. హరప్పాకి సంబంధించి సరైన సమాధానం గుర్తించండి.
ఎ) ఈ ప్రాంతాన్ని 1921లో గుర్తించారు.
బి) తవ్వకాలు జరిపినవారు - దయారాం సాహ్ని.

దయారాం సాహ్ని

సి) ఈ ప్రాంతంలో ఆరు ధాన్యాగారాలు ఉన్నాయి.
డి) ఈ నగరం రావి నది ఒడ్డున ఉంది.
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
3) బి, డి 4) ఎ, బి, డి

21. కాలీభంగన్ అంటే?
1) నల్లటి రాయి 2) నల్లటి మట్టి
3) నల్లటి గాజులు 4) పైవన్నీ

22. సింధూ నాగరికతకు సంబంధించి భూమిని దున్నిన ఆనవాళ్లు (నాగటి చాళ్లు) బయటపడిన ప్రాంతం?
1) చన్హుదారో 2) హరప్పా 3) లోథాల్ 4) కాలీభంగన్

23. సింధూ నాగరికతలో లోథాల్‌కు సంబంధించిన అంశాలను పరిగణించండి.
ఎ) దీన్ని వైడీ శర్మ కనుగొన్నారు.
బి) వరిని పండించిన ఆనవాళ్లు ఉన్నాయి.
సి) ఈ ప్రాంతం గుజరాత్‌లో ఉంది.
డి) పడవ చిహ్నాలతో ముద్రికలు ఉన్నాయి.
1) ఎ, బి, సి, డి 2) బి, సి
3) బి, సి, డి 4) ఎ, బి, డి

24. ధోలవీరా ప్రాంతపు అవశేషాలను బయటకు తీసినవారు?
1) జేపీ జోషి 2) ఆర్ఎస్ బిస్ట్
3) వైడీ శర్మ 4) 1, 2

25. కిందివాటిలో భిన్నమైనవారిని గుర్తించండి.
1) దయారాం సాహ్ని 2) సర్ జాన్ మార్షల్
3) కర్జన్ 4) మార్టిమర్ వీలర్

26. కింది వాక్యాలను పరిగణించండి.

మొహంజొదారో

ఎ) మృతుల దిబ్బగా పేరొందిన మొహంజొదారో, హరప్పా సింధూ నాగరికత నాటి ప్రధాన నగరాలు.
బి) సింధూ నాగరికతలో మూడో నగరం చన్హుదారో.
సి) కాలీభంగన్ అనే నగరం రాజస్థాన్‌లో ఉంది.
డి) హరియాణాలో రాకేఘర్ ఉంది.
1) ఎ, బి, డి 2) ఎ, సి, డి 3) ఎ, బి, సి, డి 4) ఎ, డి

27. సింధూ నాగరికత లిపి గురించి సరైనవి గుర్తించండి.
ఎ) 1853లో హరప్పా లిపి కనుగొన్నారు.
బి) ఈ లిపిని గుర్తించింది అలెగ్జాండర్ కన్నింగ్ హామ్.
సి) 1923 నాటికి పూర్తిగా లిపిని గుర్తించారు.
డి) అక్షరాలు 375 నుంచి 400 ఉంటాయి.
1) ఎ, బి, సి, డి 2) ఎ, సి, డి
3) ఎ, బి, డి 4) ఏవీ సరికావు

28. గ్రిడ్ ఆకారంలో వేటిని నిర్మించారు?

1) నగరాలు 2) బావి
3) రహదారులు 4) స్నానవాటికలు

29. సింధూ నాగరికత వికసించిన ప్రాంతం?
1) సింధూ - సరస్వతి 2) సింధూ - గంగా
3) సింధూ - యమునా
4) సింధూ - ఘగ్గర్ - హక్రా

30. హరప్పా నాగరికత వర్ధిల్లిన కాలం?
1) క్రీ.పూ. 2500-1700 2) క్రీ.పూ. 2800-1700
3) క్రీ.పూ. 2500-1400 4) క్రీ.పూ. 2500-1600

31. కిందివాటిలో సరికానివి?
1) హరప్పా నాగరికతలో నగరాలను ప్రణాళికా బద్ధంగా నిర్మించారు.
2) నగరాలకు రక్షణగా కోటలు ఉండేవి.
3) విశాలమైన రహదారులు లేవు.
4) మొహంజొదారోలో గొప్ప స్నానవాటిక ఉంది.

32. సింధూ ప్రజల వినోద కార్యక్రమం కానిది?
1) నాట్యం 2) చదరంగం
3) కోడిపందేలు
4) గోలీలు ఆడటం

రచయిత: గద్దె నరసింహారావు

సమాధానాలు

1-3, 2-4, 3-2, 4-2, 5-4, 6-1, 7-3, 8-4, 9-4, 10-3, 11-2, 12-2, 13-3, 14-1, 15-2, 16-3, 17-2, 18-2, 19-4, 20-2, 21-3, 22-4, 23-3, 24-4, 25-3, 26-3, 27-1, 28-3, 29-4, 30-1, 31-3, 32-3.

(c) eenadu

ఈనాడు ప్రతిభ
e-mail: support@epratibha.net
20
బుధవారం ఫిబ్రవరి 18, 2026

గణిత పరిక్రియలు

మాదిరి ప్రశ్నలు

సూచన (ప్ర. 1 – 4): దిగువ ఇచ్చిన సమీకరణాన్ని సమతౌల్యం చేయడానికి చిహ్నాల (*) స్థానంలో వరుసగా ఉంచాల్సిన సరైన గణిత చిహ్నాల కలయికను గుర్తించండి.

1. 25 * 82 * 12 * 6 * 8 * 91

1) –, ×, +, +, = 2) +, +, –, ×, =
3) +, –, +, ×, = 4) ×, +, +, –, =

సాధన: ఇచ్చికం 3లోని (+, –, +, ×, =) గణిత పరిక్రియలను సమీకరణానికి వర్తింపజేస్తే...

$25 + 82 - 12 + 6 \times 8 = 91$

$25 + 82 - 2 \times 8 = 91 \Rightarrow 25 + 82 - 16 = 91$

$107 - 16 = 91 \Rightarrow 91 = 91$

సమాధానం: 3

2. 86 * 54 * 34 * 68 * 2 * 33

1) –, +, +, ×, = 2) +, –, +, ×, =
3) ×, +, ×, –, = 4) +, +, ×, –, =

సాధన: ఇచ్చికం 1లోని (–, +, +, ×, =) గణిత పరిక్రియలను సమీకరణానికి వర్తింపజేస్తే...

$86 - 54 + 34 + 68 \times 2 = 33$ అనే సమీకరణం వస్తుంది.

$\Rightarrow 86 - 54 + \frac{1}{2} \times 2 = 33 \Rightarrow 86 - 54 + 1 = 33$

$\Rightarrow 87 - 54 = 33 \Rightarrow 33 = 33$

సమాధానం: 1

3. 150 * 3 * 10 * 2 * 7 * 46

1) –, ×, +, +, = 2) +, +, –, ×, =
3) +, –, +, ×, = 4) ×, +, +, –, =

సాధన: ఇచ్చికం 2 ప్రకారం +, +, –, ×, = అనే గుర్తులను ఇచ్చిన సమీకరణంలో ఉపయోగిస్తే

$150 + 3 + 10 - 2 \times 7 = 46$ అనే సమీకరణం వస్తుంది.

$\Rightarrow 50 + 10 - 14 = 46 \Rightarrow 46 = 46$

సమాధానం: 2



పోటీపరీక్షల్లో రీజనింగ్ విభాగంలో గణిత పరిక్రియలు ముఖ్యమైన అంశం. దీనిలో సంఖ్యలు కలిగి ఉన్న సమీకరణాలను సమతౌల్యం చేయడంపై ప్రశ్నలు ఇస్తుంటారు. సంఖ్యల మధ్య ఒక నిర్దిష్ట చిహ్నం ★ తో కూడిన సమీకరణం ఇస్తారు. ప్రాథమిక పరిక్రియలైన +, –, ×, ÷ ఉపయోగించి సమీకరణాన్ని పూర్తి చేయాలి. సంజ్ఞలను పరస్పరం మార్చడంపై ప్రశ్నలు అడగడంతోపాటు, సమితి (సెట్లు) రూపంలో సంఖ్యలు అనుసరించే నియమాన్ని ఇచ్చికాల్లోని ఏ సెట్ పాటిస్తుందో కనుక్కోమంటారు. ఈ రకమైన ప్రశ్నల సాధనకు అభ్యర్థులకు ప్రాథమిక గణితంపై అవగాహన ఉండాలి.

సరైన చిహ్నాల కలయికతోనే.. సమాధానమిచ్చే సమీకరణం!

ఏపీపీఎస్సీ వరీక్షల ప్రత్యేకం
రీజనింగ్

4. 256 * 4 * 9 * 8 * 14 = 61

1) ×, +, –, + 2) +, ×, =, +
3) ×, +, +, – 4) +, –, –, +

సాధన: ఇచ్చికం 4లోని గణిత పరిక్రియలను సమీకరణంలో ఆమర్చితే $256 + 4 - 9 - 8 + 14 = 61$ వస్తుంది.

$64 - 9 - 8 + 14 = 61$

$78 - 9 - 8 = 61 \Rightarrow 78 - 17 = 61$

సమాధానం: 4

సూచన (ప్ర. 5 – 7): దిగువ ఇచ్చిన సమీకరణాన్ని సమతౌల్యం చేయడానికి ఇచ్చికాల్లోని ఏ గుర్తులను పరస్పరం మార్చాలో కనుక్కోండి.

5. $10 - 4 + 13 + 15 \times 3 = 71$

1) +, × 2) –, + 3) –, × 4) +, ×

సాధన: ఇచ్చిన సమీకరణం $10 - 4 + 13 + 15 \times 3 = 71$

ఇచ్చికం 4లోని సంజ్ఞలను పరస్పరం మార్చితే వచ్చే సమీకరణం

$10 - 4 + 13 \times 15 + 3 = 71$

$\Rightarrow 10 - 4 + 13 \times 5 = 71$

$10 - 4 + 65 = 71 \Rightarrow 75 - 4 = 71$

$\Rightarrow 71 = 71$

సమాధానం: 4

6. $294 + 14 \times 4 + 16 - 67 = 33$

1) +, + 2) ×, + 3) +, – 4) –, +

సాధన: ఇచ్చికం 1 ప్రకారం, +, + లను ఇచ్చిన సమీకరణంలో పరస్పరం మారిస్తే

$294 + 14 \times 4 + 16 - 67 = 33$ అనే సమీకరణం లభిస్తుంది.

$21 \times 4 + 16 - 67 = 33 \Rightarrow 84 + 16 - 67 = 33$

$100 - 67 = 33 \Rightarrow 33 = 33$

సమాధానం: 1

7. $588 + 28 \times 32 + 72 - 160 = 760$

1) –, + 2) +, – 3) +, × 4) +, +

సాధన: ఇచ్చికం 1 ప్రకారం, –, + లను ఇచ్చిన సమీకరణంలో పరస్పరం మారిస్తే

$588 + 28 \times 32 - 72 + 160 = 760$ అనే సమీకరణం వస్తుంది.

$21 \times 32 - 72 + 160 = 760$

$\Rightarrow 672 - 72 + 160 = 760$

$\Rightarrow 832 - 72 = 760$

$\Rightarrow 760 = 760$

సమాధానం: 1

రచయిత
రాజేశ్ మధు,
విషయ నిపుణులు

సూచన (ప్ర. 8 – 11): దిగువ ఇచ్చిన సెట్ సంఖ్యల మధ్య ఉన్న సంబంధాన్ని కనిపెట్టి, అదేవిధంగా ఇచ్చికాల్లోని ఏ సెట్ సరిపోతుందో గుర్తించండి.

(గమనిక: కార్యకలాపాలు మొత్తం సంఖ్యలపైనే చేయాలి. సంఖ్యలను అంకెలుగా విభజించకూడదు. ఉదా. 13 - 13పై కూడిక/తీసివేత/ గుణకారం మొదలైన కార్యకలాపాలు చేయవచ్చు. 13ని 1, 3గా విభజించి, గణిత కార్యకలాపాలు నిర్వహించకూడదు)

8. I) (36, 21, 35) II) (43, 19, 53)

1) (51, 34, 39) 2) (48, 37, 25)
3) (44, 20, 54) 4) (35, 22, 34)

సాధన: సెట్ I నుంచి $36 - 21 = 15, 15 \times 2 + 5 = 35$

సెట్ II నుంచి $43 - 19 = 24, 24 \times 2 + 5 = 53$

ఇచ్చికం 1 నుంచి $51 - 34 = 17, 17 \times 2 + 5 = 39$

ఇచ్చికం 1లోని సంఖ్యలు I, II లలో సంఖ్యలు ఏ సంబంధాన్ని కలిగి ఉన్నాయో అదే సంబంధాన్ని కలిగి ఉన్నాయి.

సమాధానం: 1

9. I) (5, 32, 7) II) (4, 30, 14)

1) (7, 50, 21) 2) (7, 60, 11)
3) (6, 65, 13) 4) (8, 60, 9)

సాధన: సెట్ I నుంచి $5^2 + 7 = 32$

సెట్ II నుంచి $4^2 + 14 = 30$

ఇచ్చికం 2కు సెట్ I, II లోని సంఖ్యలు పాటించే నియమాన్ని వర్తింపజేస్తే $7^2 + 11 = 60$ వస్తుంది.

సమాధానం: 2

10. I) (3, 9, 30) II) (10, 3, 33)

1) (6, 9, 40) 2) (8, 80, 74)
3) (12, 3, 39) 4) (9, 7, 98)

సాధన: సెట్ I నుంచి $3 \times 9 + 3 = 30$,

సెట్ II నుంచి $10 \times 3 + 3 = 33$

ఇచ్చికం 3కు సెట్ I, II లోని సంఖ్యలు పాటించే నియమాన్ని వర్తింపజేస్తే $12 \times 3 + 3 = 39$ వస్తుంది.

సమాధానం: 3

11. I) (12, 8, 80) II) (16, 10, 131)

1) (11, 5, 55) 2) (13, 4, 160)
3) (14, 12, 126) 4) (9, 6, 54)

సాధన: సెట్ I నుంచి $12^2 - \left(\frac{8}{2}\right)^3 = 144 - 4^3$

$= 144 - 64 = 80$

సెట్ II నుంచి $16^2 - \left(\frac{10}{2}\right)^3$

$= 256 - 5^3 \Rightarrow 256 - 125 = 131$

ఇచ్చికం 4కు సెట్ I, II లోని సంఖ్యలు పాటించే నియమాన్ని వర్తింపజేస్తే

$9^2 - \left(\frac{6}{2}\right)^3 = 81 - 3^3$

$= 81 - 27 = 54$

సమాధానం: 4

925 Word of the Day

Unveil

Telugu meaning: బహిర్గతం చేయు, బయటపెట్టు

English meaning: The word unveil (అన్వెయిల్) is a verb that means to remove a cover from something, especially to reveal or make something known to the public for the first time.

Synonyms: Reveal, Disclose

Antonyms: Conceal, Hide

Usage: 1. The company plans to unveil its latest technological innovation at the international conference next week.

2. The government decided to unveil a new policy aimed at improving employment opportunities for young graduates.

కరెంట్ అఫైర్స్

కృత్రిమ మేధ (ఏఐ) రంగంపై విస్తృతంగా చర్చించేందుకు, అత్యాధునిక ఆవిష్కరణలపై అవగాహన కల్పించేందుకు భారత్ ఆతిథ్యమిస్తున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో-2026, సమిట్ 2026, ఫిబ్రవరి 16న దిల్లీలో ప్రారంభమైంది. ఫిబ్రవరి 20 వరకూ భారత్ మండపం, సుష్మా స్వరాజ్ భవన్, అంబేద్కర్ సెంటర్ వేదికలుగా జరగనున్న ఈ ఎక్స్‌పో, సమిట్‌లను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ సమిట్ థీమ్: సర్వ జన హితాయ.. సర్వజన సుఖాయ (అందరి సంక్షేమం).

దేశంలో 2026 జనవరి చివరికి చలామణిలో ఉన్న నగదు పరిమాణం జీవనకాల గరిష్ఠమైన రూ.40 లక్షల కోట్లకు చేరినట్లు ఎస్‌బీఐ రిసెర్చ్ తాజా నివేదిక వెల్లడించింది. అయితే అయిదేళ్ల వ్యవధిలో స్థూల దేశీయోత్పత్తితో పోలిస్తే, నగదు నిష్పత్తి 14.4% నుంచి 11 శాతానికి తగ్గినట్లు పేర్కొంది.

దేశవ్యాప్తంగా 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి పదినెలల్లో 50 వేల మెగావాట్ల విద్యుదుత్పత్తి సామర్థ్యం అదనంగా అందుబాటులోకి వచ్చినట్లు కేంద్ర విద్యుత్తు శాఖ తెలిపింది. 2025 ఏప్రిల్ 1 నుంచి 2026 జనవరి 31 నాటికి దేశవ్యాప్తంగా అన్ని ఉత్పత్తి మార్గాల్లో కలిపి నికరంగా 52,537 మెగావాట్ల విద్యుత్తు సామర్థ్యం పెరిగినట్లు వెల్లడించింది. ఇందులో 39,657 మె.వా. పునరుత్పాదక ఇంధనం ఉన్నట్లు తెలిపింది. అందులోనూ 34,955 మె.వా. సౌర, 4,613 మె.వా. పవన విద్యుత్తు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొంది.

వ్యవసాయ రంగ గ్రీన్‌హౌస్ ఉద్గారాల్లో 61 శాతానికి కారణమవుతున్న ఆరు దేశాల్లో భారత్ కూడా ఉందని తాజా అధ్యయనం పేర్కొంది. ఈ జాబితాలో చైనా, ఇండోనేసియా, అమెరికా, థాయ్‌లాండ్, బ్రెజిల్ కూడా ఉన్నాయి. అమెరికాలోని కార్నెల్ విశ్వవిద్యాలయానికి చెందిన కాలేజ్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ లైఫ్ సైన్సెస్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ పరిశోధన చేశారు. వీరు పంటలు, మూలాలపరంగా వ్యవసాయ ఉద్గారాల వివరాలను ఒక కచ్చితమైన, సవివర మ్యాప్ రూపంలో అందించారు.

మరిన్ని కరెంట్ అఫైర్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

జనరల్ స్టడీస్ - భారతదేశ సమాజం

ప్రజా సేవలు - సంక్షేమ సేవలు



ప్రజలకు ప్రయోజనాన్ని చేకూర్చడం లేదా వివిధ రకాలుగా సాయం అందించడమే సంక్షేమం. భారతదేశాన్ని సంక్షేమ రాజ్యంగా పరిగణిస్తారు. ప్రభుత్వ విధానాలన్నీ కూడా సామాజిక విధానాల రూపంలోనే రూపొందుతున్నాయి. ప్రభుత్వం చేపట్టే పథకాల్లో మొదటి ప్రాధాన్యం సంక్షేమ కార్యక్రమాలకే. అందులోనూ నగదు చెల్లింపులు, రాయితీలు, మినహాయింపులన్నీ ప్రభుత్వ పంపిణీ రూపంలో ఉంటాయి.

ప్రజలందరి కోసం ఉద్దేశించిన వాటిని ప్రజా సేవలు లేదా సాధారణ సేవలు అంటారు. కేవలం బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, వారి వెనుకబాటుతనాన్ని రూపుమాపేందుకు ఉద్దేశించిన వాటిని 'సంక్షేమ సేవలు' అంటారు.

ప్రజా సేవలు: రోడ్డు, ఆసుపత్రి, విద్య, రవాణా, పార్కులు మొదలైన సౌకర్యాలు.

సంక్షేమ సేవలు: రిజర్వేషన్లు, ప్రత్యేక కార్పొరేషన్లు, సంక్షేమ పథకాలు.

సామాజిక విధానం: ఆధునిక రాజ్యాలు రాజ్యాంగబద్ధంగా ప్రజల ద్వారా ఎన్నికై సేవలందిస్తాయి. ప్రజావసరాలను అధ్యయనం చేసి, వనరులను సమీకరించుకొని, లక్ష్యాలను నిర్ధారించుకుని, వాటిని చేరుకునే మార్గాలను నిర్వచించుకొని, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసేందుకు రూపొందించుకునే ప్రణాళికలను 'సామాజిక విధానం' అంటారు.

భారతదేశంలో సంక్షేమ యంత్రాంగం, జాతీయ స్థాయిలో బలహీన వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటైన కమిషన్లు, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మొదలైన అంశాలతోపాటు మాదిరి ప్రశ్నలతో సహా పూర్తి సమాచారం ఈనాడు ఈప్రతిభ వెబ్‌సైట్‌లో 'జనరల్ స్టడీస్ ఈ-బుక్స్' కోర్సులో ఈ-బుక్ రూపంలో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

రామకృష్ణ పరమహంస స్టడీ జోన్

భారతదేశంలో 19, 20వ శతాబ్దాల్లో జరిగిన సాంఘిక, మత సంస్కరణోద్యమాల వల్ల సమాజంలో అనేక విప్లవాత్మక మార్పులు వచ్చాయి. అవి ప్రజల జీవన విధానంపై ఎంతో ప్రభావం చూపాయి. దేశంలో సాంస్కృతిక పునరుజ్జీవనానికి నాందిగా ఆ ఉద్యమాలు నిలిచాయి. ముఖ్యంగా హిందూ మతాన్ని, హిందువులు పాటించే విశ్వాసాలను ఆధునికంగా, ఆధ్యాత్మికంగా మార్చాయి. ఈ ఉద్యమ వ్యాప్తికి ప్రముఖంగా కృషి చేసిన వారిలో రామకృష్ణ పరమహంస ఒకరు. ఆయన తన ప్రవచనాల ద్వారా హిందూ మతతత్వాన్ని ప్రబోధించారు. పాశ్చాత్య నాగరికత, నాస్తిక భావాల ప్రభావం నుంచి భారతదేశాన్ని కాపాడటమే లక్ష్యంగా పనిచేశారు. ఫిబ్రవరి 18న రామకృష్ణ పరమహంస జయంతి సందర్భంగా పోటీపరీక్షల కోణంలో ఆయన జీవితంలోని ముఖ్య విషయాలు తెలుసుకుందాం..!



☛ రామకృష్ణ పరమహంస 1836, ఫిబ్రవరి 18న పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలో ఉన్న కామర్‌పుకుర్‌లో జన్మించారు. అసలు పేరు గదాధర చటోపాధ్యాయ. ☛ ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకోవడం, పురాణాలు - ఇతిహాసాలు నేర్చుకోవడంపై ఎక్కువ ఆసక్తి కనబరిచారు.

☛ మేధోపరమైన జ్ఞానాన్ని సంపాదించడం కంటే దేవుడ్ని ప్రత్యక్షంగా చూడాలనేదే ఆయన లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. సాధువులు, సన్యాసుల వద్దే నిరంతరం గడుపుతూ వారి నుంచి ఆధ్యాత్మిక జ్ఞానాన్ని పొందారు.

చివరగా..

రామకృష్ణ పరమహంస సాంఘిక, మత సంస్కరణలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. నాటి సమాజంలో మతం పేరిట జరుగుతోన్న అకృత్యాలను అరికట్టి, ప్రజలు సన్మార్గంలో నడిచేలా తన వంతు కృషి చేశారు. అన్ని మతాల సారాంశాలు స్వయంగా తెలుసుకుని, అన్ని మార్గాలు దేవుడ్ని చేరుకోవడానికే అని విశ్వసించారు. ఆయన 1886, ఆగస్టు 16న కాశీపూర్‌లో మరణించారు.

రామకృష్ణ పరమహంసకు ఆ పేరు ఎలా వచ్చింది? ఆయన బోధనలు, గతంలో అడిగిన ప్రశ్నలు - జవాబుల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Latest Updates

Senior Resident Jobs

Employees' State Insurance Corporation (ESIC) Gurugram, Haryana, is conducting interviews for the Full Time/ Part Time Specialist and Senior Resident posts on a contract basis. The total no. of posts is 33. Eligible candidates can appear for the interview on 23 February 2026.

Manager jobs

Bank of Baroda is inviting applications for Deputy, Senior Manager, and Assistant Manager positions in various departments on a regular/contract basis. The total no. of posts is 419. The application fee is Rs. 850. The last date for submission of online applications is 26 February 2026.

Non-Teaching Posts

The Central Sanskrit University, under the Ministry of Education, Government of India, New Delhi, is inviting applications for the recruitment of Non-Teaching & other Academic posts in various departments of its Adarsh Sanskrit Mahavidyalayas and Adarsh Sanskrit Shodh Sansthan. The total number of posts is 43. Eligible candidates can apply online before 27 February 2026.

Did You Apply..?

Today (February 18) is the last date for the following Jobs

☛ 154 Junior Technician jobs at BECIL. ***Eligibility:*** 10th, Intermediate, ITI, Diploma, BSc, Degree.

☛ 28 Scientist-B posts in the Central Silk Board. ***Eligibility:*** B.Tech.

For more information and other notifications - scan QR code

Error Detection

Directions (Q.s:1 - 28): *In the following question, a sentence is divided into four parts and one of those fragments may have errors. Find out which part of the sentence has an error and select the appropriate option. If a sentence is free from error, select 'No Error' as your answer.*

1. The number of applicants (A)/ applying for the position (B)/ have increased significantly (C)/ over the past year. (D)/ No error (E)

2. A large amount of information (A)/ were shared (B)/ with the participants (C)/ during the workshop. (D)/ No error (E)

3. Neither the manager nor the employees (A)/ is responsible (B)/ for the delay (C)/ in submitting the report. (D)/ No error (E)

4. The team members (A)/ has completed (B)/ their assigned tasks (C)/ ahead of schedule. (D)/ No error (E)

5. Every student in the class (A)/ were instructed (B)/ to bring their identity cards (C)/ for the examination. (D)/ No error (E)

6. one of the senior officers (A)/ who was present (B)/ at the meeting (C)/ have raised this issue earlier. (D)/ No error (E)

7. The quality of the products (A)/ have improved (B)/ considerably after (C)/ the new policy was implemented. (D)/ No error (E)

8. Everyone present at the conference (A)/ expressed their opinions (B)/ freely during (C)/ the discussion session. (D)/ No error (E)

9. The furniture in the office (A)/ are arranged (B)/ neatly to create (C)/ a professional environment. (D)/ No error (E)

10. Either the director or his assistants (A)/ has approved (B)/ the proposal (C)/ for the upcoming project. (D)/ No error (E)

11. The list of shortlisted candidates (A)/ were published (B)/ on the official website (C)/ yesterday evening. (D)/ No error (E)

12. Many a student (A)/ have failed (B)/ to understand the importance (C)/ of time management. (D)/ No error (E)

13. The news regarding the merger (A)/ have shocked (B)/ investors and caused (C)/ a sudden drop in stock prices. (D)/ No error (E)

14. Each of the participants (A)/ were given certificates (B)/ after completing (C)/ the training program. (D)/ No error (E)

Bank Exams

English

15. The chairman, along with the board members, (A)/ were discussing (B)/ the financial results (C)/ of the previous quarter. (D)/ No error (E)

16. More than one employee (A)/ were found responsible (B)/ for the discrepancy (C)/ in the financial records. (D)/ No error (E)

17. The number of complaints (A)/ received by the department (B)/ are increasing rapidly (C)/ with each passing month. (D)/ No error (E)

18. None of the information (A)/ provided by the consultant (B)/ were useful (C)/ for solving the issue. (D)/ No error (E)

19. The CEO, together with his advisors, (A)/ have decided (B)/ to postpone the launch (C)/ of the new product. (D)/ No error (E)

20. One of the most challenging tasks (A)/ that the manager have faced (B)/ this year (C)/ is handling employee turnover. (D)/ No error (E)

21. A majority of the committee members (A)/ believes that the proposal (B)/ should be revised (C)/ before approval. (D)/ No error (E)

22. Each of the proposals submitted (A)/ by the candidates (B)/ have been reviewed (C)/ by the selection panel. (D)/ No error (E)

23. The manager is one of those leaders (A)/ who inspires their team (B)/ to perform better (C)/ under pressure. (D)/ No error (E)

24. The accounts department (A)/ are preparing its annual report (B)/ which will be presented (C)/ in the meeting tomorrow. (D)/ No error (E)

25. Hardly any of the workers (A)/ was willing (B)/ to accept the new policy (C)/ introduced by the management. (D)/ No error (E)

26. The rise and fall of stock prices (A)/ depend largely (B)/ on market sentiment (C)/ and investor confidence. (D)/ No error (E)

27. There is many factors (A)/ that influence (B)/ the success of a business (C)/ in competitive markets. (D)/ No error (E)

28. Neither the policies nor the strategy (A)/ seem effective (B)/ in addressing the issue (C)/ of declining profits. (D)/ No error (E)

Scan the QR code for Key

Writer: *P. Manoj Kumar, Subject Expert*

(c) eenadu

చదువు

21

e-mail: edc@eenadu.in

బుధవారం ఫిబ్రవరి 18, 2026 ఈనాడు

బెల్‌లో

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్), నవీ ముంబయి.. అప్రెంటిస్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

◗ గ్రాడ్యుయేట్ అప్రెంటిస్: 28 ◗ డిప్లొమా అప్రెంటిస్: 15 ◗ ఐటీఐ అప్రెంటిస్: 30

స్టైపెండ్: గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ బీఈ/బీటెక్‌తో నెలకు రూ.17,500; బీఎస్సీ, బీకామ్, బీఏలతో రూ.12,500 చెల్లిస్తారు. డిప్లొమా అప్రెంటిస్‌లకు నెలకు రూ.12,500. ఐటీఐ అప్రెంటిస్‌కు సంబంధిత ట్రేడుల ప్రకారం రూ.10,560 - 11,040 వరకు ఇస్తారు.

అర్హత: సంబంధిత కోర్సులను జులై 1, 2021 తర్వాత పూర్తి చేసినవారై ఉండాలి.

వయసు: ఫిబ్రవరి 1, 2026 నాటికి గ్రాడ్యుయేట్/ డిప్లొమా అభ్యర్థులకు 25 ఏళ్లు, ఐటీఐ అభ్యర్థులకు 21 ఏళ్లు మించకూడదు (ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల సడలింపు ఉంటుంది).

ఎంపిక: వాక్-ఇన్‌తో.

దరఖాస్తు చివరి తేదీ: ఆసక్తి గల అభ్యర్థులు నిర్దేశిత దరఖాస్తు ఫారమ్‌ను నింపి namuhr@bel.co.in కు ఫిబ్రవరి 27, 2026 లోపు మెయిల్ చేయాలి.

వాక్-ఇన్ తేదీలు: గ్రాడ్యుయేట్/డిప్లొమాలకు ఫిబ్రవరి 28, ఐటీఐతో మార్చి 2న.

వెబ్‌సైట్: https://bel-india.in/job-notifications/

స్విమ్స్ తిరుపతిలో

శ్రీవేంకటేశ్వర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, తిరుపతి (ఎస్‌వీఐఎంఎస్), ఒప్పంద ప్రాతిపదికన పలు ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలను నిర్వహిస్తోంది.

◗ మెడికల్ ఆఫీసర్స్: 04 ◗ స్టాఫ్ నర్స్: 04 ◗ ఏఎన్ఎం: 04 ◗ మామోగ్రఫీ టెక్నీషియన్: 02 ◗ కార్డియో వాస్కులర్ టెక్నీషియన్ గ్రేడ్-2: 02 ◗ డేటా ఎంట్రీ ఆపరేటర్: 02 ◗ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్: 02 ◗ మెడికో సోషల్ వర్కర్: 02 ◗ ఎలక్ట్రీషియన్: 02 ◗ డ్రైవర్: 02

అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా/ బీఎస్సీ/ జీఎన్ఎం/ ఎంబీబీఎస్/ బీడీఎస్‌తో పాటు పని అనుభవం.

వయసు: 42 ఏళ్లు మించకూడదు.

ఇంటర్వ్యూ తేదీలు: ఫిబ్రవరి 19, 20, 21, 22, 23.

వేదిక: కమిటీ హాల్, పాత డైరెక్టర్ కార్యాలయం, స్విమ్స్ తిరుపతి.

వెబ్‌సైట్: https://svimstpt.ap.nic.in/jobs.html

ఎయిమ్స్‌లో

ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్), మంగళగిరి తాత్కాలిక ప్రాతిపదికన ఫిజియోథెరపిస్ట్, సోషల్ వర్కర్ ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

◗ ఫిజియోథెరపిస్ట్: 01 ◗ సోషల్ వర్కర్: 01

అర్హత: ఫిజియోథెరపిస్ట్‌కు బీపీటీ/ఎంపీటీ. సోషల్ వర్కర్‌కు బీఎస్‌డబ్ల్యూ/ ఎంఎస్‌డబ్ల్యూ

వయసు: 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతనం: నెలకు ఫిజియోథెరపిస్ట్‌కు రూ.35,000. సోషల్ వర్కర్‌కు రూ.25,000.

ఎంపిక: ఇంటర్వ్యూతో

ఇంటర్వ్యూ తేదీ: 19.02.2026.

వేదిక: గ్రౌండ్ ఫ్లోర్, అడ్మిన్ బ్లాక్, ఎయిమ్స్ మంగళగిరి.

వెబ్‌సైట్: https://www.aiimsmangalagiri.edu.in/vacancies/

ప్రాజెక్ట్ అసోసియేట్లు

సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ, హైదరాబాద్ (సీఎస్ఐఆర్-సీసీఎంబీ) వివిధ పరిశోధన ప్రాజెక్టుల్లో ఒప్పంద ప్రాతిపదికన పనిచేయడానికి దరఖాస్తులు కోరుతోంది.

◗ ప్రాజెక్ట్ రిసెర్చ్ సైంటిస్ట్-I (నాన్-మెడికల్): 01 ◗ ప్రాజెక్ట్ అసోసియేట్-I: 04

అర్హత: పోస్టులను అనుసరించి లైఫ్ సైన్సెస్, వైల్డ్ లైఫ్ సైన్స్, అగ్రికల్చర్ లేదా బయోటెక్నాలజీలో 55 శాతంతో మాస్టర్స్ డిగ్రీ, ఉద్యోగానుభవం.

వయసు: 35 ఏళ్లు మించకూడదు.

వేతనం: నెలకు ప్రాజెక్ట్ రిసెర్చ్ సైంటిస్ట్-I (నాన్-మెడికల్)కు రూ.56,000 + హెచ్ఆర్ఏ. ప్రాజెక్ట్ అసోసియేట్-Iకు రూ.31,000 - 37,000 వరకు ఉంటుంది.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 23.02.2026.

వెబ్‌సైట్: https://www.ccmb.res.in/

సెయిల్‌లో

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్) ఒప్పంద ప్రాతిపదికన పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

◗ జనరల్ మెడిసిన్: 01 ◗ ఆర్థోపెడిక్స్: 01 ◗ జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్: 14

అర్హత: పీజీ డిప్లొమా, పీజీ డిగ్రీ, ఎంబీబీఎస్.

వయసు: 26.02.2026 నాటికి 69 ఏళ్ల మించకూడదు.

ఇంటర్వ్యూ తేదీ: 26.02.2026.

వేదిక: హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్, బీఎస్‌పీ మెయిన్ గేట్ దగ్గర, బిలాయ్ స్టీల్ ప్లాంట్.

వెబ్‌సైట్: https://sail.co.in/

అప్రెంటిస్

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ పరిధిలోని దిగ్బోయ్ రిఫైనరీ.. అప్రెంటిస్ కోసం దరఖాస్తులు కోరుతోంది.

◗ టెక్నీషియన్ అప్రెంటిస్: 14 ◗ ట్రేడ్ అప్రెంటిస్: 34

ట్రేడులు/విభాగాలు: కెమికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్.

అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా/బీఎస్సీ .

వయసు: 31.01.2026 నాటికి 18 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: విద్యార్హతలు, వైద్య పరీక్ష, ధ్రువపత్రాల పరిశీలనలతో.

దరఖాస్తు: ఎన్ఏటీ/ ఎన్ఏపీఎస్ పోర్టల్‌లో నమోదు చేసుకున్న తరువాత గూగుల్ ఫారమ్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 25.02.2026.

వెబ్‌సైట్: https://iocl.com/

ఇంటర్మీడియట్ పూర్తి చేశాను. వీడియో ఎడిటింగ్‌పై ఆసక్తి ఉంది. ఈ కోర్సు ఎక్కడ నేర్పుతారు, అవకాశాలు ఎలా ఉంటాయి. – శరత్

ఇంటర్మీడియట్ తర్వాత వీడియో ఎడిటింగ్ అనేది ఒక సృజనాత్మక అవకాశాలు కలిగిన కోర్సుగా గుర్తింపు పొందింది. యూట్యూబ్, సోషల్ మీడియా, సినిమా, టెలివిజన్, ప్రకటనలు, ఆన్‌లైన్ విద్య లాంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో వీడియోలు అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయి. వీటిని ఆకర్షణీయంగా, స్పష్టంగా, ప్రొఫెషనల్‌గా రూపొందించేందుకు వీడియో ఎడిటింగ్ అవసరం. కాబట్టి ఈ కోర్సు నేర్చుకున్న వారికి మంచి ఉపాధి, ఆదాయ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

◆ వీడియో ఎడిటింగ్ అనేది వీడియో క్లిప్‌లను కట్ చేయడం, అవసరం లేని భాగాలను తొలగించడం, బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ జోడించడం, టెక్స్ట్, ఎఫెక్ట్, ట్రాన్సిషన్స్, కలర్ కరెక్షన్ అంశాలను జోడించడం లాంటి ప్రక్రియ. దీని ద్వారా ఒక సాధారణ వీడియోను ఆకర్షణీయమైన, ప్రొఫెషనల్ వీడియోగా మార్చవచ్చు. ఈ కోర్సులో అడోబ్ ప్రీమియర్ ప్రో, అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఆపిల్ ఫైనల్ కట్ ప్రో, డావిన్సీ రిసోల్వ్ లాంటి వీడియో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్‌లను నేర్పుతారు. వీటిపై పట్టు సాధిస్తే నైపుణ్యం కలిగిన వీడియో ఎడిటర్‌గా మారవచ్చు.

◆ వీడియో ఎడిటింగ్ కోర్సులు ప్రభుత్వ, ప్రైవేట్ మల్టీ మీడియా సంస్థలు, యానిమేషన్ అకాడమీలు, ఫిల్మ్ ఇన్‌స్టిట్యూట్లు, కంప్యూటర్ శిక్షణ కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి. అదనంగా యుడెమి, కోర్స్ ఎరా, ఎడెక్స్, యూట్యూబ్ లాంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా ఇంటి నుంచే వీడియో ఎడిటింగ్ నేర్చుకోవచ్చు. కోర్సు వ్యవధి సాధారణంగా నెల నుంచి ఆరు నెలలు ఉంటుంది. కోర్సు స్థాయి, సంస్థ ఆధారంగా ఫీజు రూ.5,000-50,000 వరకు ఉండవచ్చు.

◆ ఈ కోర్సు పూర్తిచేసిన తర్వాత అనేక రంగాల్లో ఉద్యోగాలు ఉంటాయి. సినిమా పరిశ్రమ, టీవీ ఛానెళ్లు, యూట్యూబ్ ఛానెళ్లు, ప్రకటన సంస్థలు, వెడ్డింగ్ స్టూడియోలు, డిజిటల్ మార్కెటింగ్ కంపెనీలు లాంటి అనేక సంస్థలు వీడియో ఎడిటర్లను నియమిస్తాయి. ఫ్రీలాన్సింగ్ తోనూ మంచి ఆదాయం పొందవచ్చు. ఉద్యోగంలో చేరిన కొత్తలో తక్కువ వేతనం లభించినా, అనుభవం పెరిగేకొద్దీ జీతం కూడా పెరుగుతుంది.

సృజనాత్మకత, కంప్యూటర్ పరిజ్ఞానం, నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారు ఇందులో త్వరగా నైపుణ్యం సాధించి, మంచి ఉద్యోగం లేదా స్వయం ఉపాధి పొందవచ్చు. ప్రస్తుత డిజిటల్ యుగంలో వీడియో ఎడిటింగ్‌ను మంచి భవిష్యత్తు ఉన్న కెరియర్‌గా చెప్పవచ్చు. – ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

లక్షల్లో కొలువులు సృజనే పెట్టుబడి!

సాంస్కృతిక సంపద, సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశ యువతకు అనుసంధానం చేయడం ద్వారా ఉత్పన్నమయ్యేదే ఆరెంజ్ ఎకానమీ. ఈ ఆర్థిక వ్యవస్థ రూపొందడానికి భారీ యంత్ర సామగ్రి లేదా పెద్ద పరిశ్రమల స్థాపనతో పని లేదు. కేవలం యువత సృజనే పెట్టుబడి. కొత్త ఆలోచనలతో భారీ సంపద సృష్టించవచ్చనేది ఆరెంజ్ ఎకానమీ ఇచ్చే సందేశం. అందుకే దీన్ని సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ (క్రియేటివ్ ఎకానమీ)గా పిలుస్తున్నారు.

ఆరెంజ్ ఎకానమీ ప్రపంచ దృష్టినీ ఆకర్షిస్తోంది. నారింజ పండును పిండి, ఎంతటి మధురమైన రసాన్ని ఆస్వాదించవచ్చో సరిగ్గా అలాగే యువత ఆలోచనలను మదించి, వాటికి టెక్నాలజీని జతచేయడంతో సంపద సృష్టి జరుగుతుంది. ఆరెంజ్ ఎకానమీలో భాగంగా పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు అవకాశం ఉంది. అందుకే మన ఆర్థిక మంత్రి 2026-27 బడ్జెట్లో దీని గురించి ప్రతిపాదించారు. ప్రస్తుతం చెల్లాచెదురుగా ఉన్న ఆరెంజ్ ఎకానమీలోని ఉప విభాగాలన్నిటినీ ఒక చోటుకు తీసుకువచ్చి సృజనాత్మకతే పెట్టుబడిగా ఈ రంగంపై దృష్టిపెడితే మరో ఐదేళ్లకు 20 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించవచ్చునని నిర్మలా సీతారామన్ అంచనా వేస్తున్నారు.

ఆరు స్తంభాలు

స్థూలంగా చెప్పాలంటే కంటెంట్ సృష్టే ఆరెంజ్ ఎకానమీకి మూలం. కంటెంట్ సృష్టి ఆరు స్తంభాలపై నిలబడే సౌధం. ప్రతి స్తంభం నిలబడేందుకు మానవ వనరులే మూలం. 1.క్రియేటర్లు (సృజనశీలురు), 2.క్రియేటింగ్ (సృష్టించే ప్రక్రియ), 3.కొలాబరేషన్ (సహకారం-టీమ్ వర్క్), 4.క్రియేషన్ (సృష్టి), 5.కన్జంప్షన్ (వినియోగం లేదా ప్రభావం), 6.కరిక్యులం (పాఠ్యాంశంగా బోధన). ఈ ఆరు దశలనూ విజయవంతంగా దాటడం ద్వారా ఒక విసూత్న ఆలోచన తుది రూపం దాలుస్తుంది.

కాల్పనిక కథకు వందల కోట్ల వర్షం

ఆరెంజ్ ఎకానమీ వేలకోట్ల పెట్టుబడి నుంచి రాదు. ఒక సృజనాత్మక ఆలోచన నుంచి కరెన్సీ నోట్ల వర్షం కురుస్తుంది. అది ఒక రచయిత ఊహాజనిత కథ కావచ్చు. జేకే రౌలింగ్ రాసిన హ్యారీ పోటర్ అనే కాల్పనిక ఫుస్తకాల సిరీస్ ప్రపంచవ్యాప్తంగా 85కు పైగా భాషల్లో అనువాదమైంది. 60 కోట్ల కాపీలు అమ్ముడయ్యాయి. 8 భాగాల సినిమాగా విడుదలైంది. 770 కోట్ల డాలర్ల ఆదాయం సమకూరింది. 2018 నుంచి నాలుగైదేళ్ల పాటు ఈ రచన ఆధారంగా వచ్చిన ఫుస్తకాలు, సినిమాలు, ఇతర ఉత్పత్తులు లక్షల మందికి ఉపాధి కల్పించాయి.

సృజనాత్మకంగా రూపొందించే కంటెంట్ ద్వారా పెద్ద మొత్తంలో ఆదాయం లభిస్తోంది. దీంతో ఇప్పటి వరకూ పెద్దగా ఈ రంగంపై దృష్టి పెట్టని కేంద్ర ప్రభుత్వం మీడియా ఉప రంగాలన్నిటినీ ఒకే గొడుగు కిందకు తేవడానికి ప్రయత్నిస్తోంది. రానున్న సంవత్సరాల్లో ప్రోత్సహించడం ద్వారా ఆరెంజ్ ఎకానమీకి ద్వారాలు తెరుస్తోంది. ఇందులోని అవకాశాల కోసం అంతర్భాగమైన వివిధ రంగాలను లోతుగా అర్థం చేసుకోవాలి. వాటిలో లభ్యమయ్యే కెరియర్లపై అవగాహన పెంచుకుని ఆ దిశగా సన్నద్ధమవ్వాలి. అప్పుడే ఈ కొత్త రంగం స్వాగతం పలుకుతుంది.

ఉపాధి పథం
నైపుణ్య సాధనం

మరీ కొత్తదేం కాదు

ఆరెంజ్ ఎకానమీ కొత్తదేం కాదు. ప్రస్తుతం వినోదరంగంలో భాగంగా ఉన్న ఫిల్మ్ ప్రొడక్షన్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ లాంటి విభాగాలు మెరుపులు మెరిపిస్తున్నాయి. అయితే ఫిల్మ్ ప్రొడక్షన్ తప్ప మిగతా రంగాలు ఇంకా శైశవ దశలోనే ఉన్నాయి. ఇటీవల ఫిల్మ్ మేకింగ్‌లో విజువల్ ఎఫెక్ట్స్ భాగం కావడంతో అంతర్జాతీయ చిత్రాలూ మన దగ్గర రూపొందుతున్నాయి. దీంతో విదేశీ మారకద్రవ్యం సమకూరుతోంది. ఈ రంగం మంచి ఫలితాలే ఇస్తున్నప్పటికీ, ఎదురుదెబ్బ తగిలినప్పుడు కుదేలవుతోంది. మొన్నటి కొవిడ్ సంక్షోభం, నిన్నటి ప్రపంచ ఆర్థిక మాంద్యం వల్ల వినోదరంగం చిగురుటాకులా వణికిపోయింది. ఈ ఒడుదొడుకుల నుంచి బయటపడేస్తే ఈ రంగం ఆదాయం, ఉద్యోగాల కల్పవల్లిగా ఆలరిస్తుందని ప్రభుత్వం గుర్తించి, ఆరెంజ్ ఎకానమీని తెరపైకి తెచ్చింది. సృజనాత్మకత, సాంస్కృతిక వారసత్వమే కేంద్ర బిందువుగా ఇది ప్రస్థానం ప్రారంభిస్తుంది. దీనికి ఊతంగా కంటెంట్ సృష్టించడమే ప్రధాన కార్యకలాపం. దీని ద్వారానే కనక వర్షం కురుస్తుంది. మన సంస్కృతిలో భాగమైన రామాయణ, మహాభారత కథలు, పాత్రల ఆధారంగా సృష్టించిన చిత్రాలు, టీవీ సీరియల్స్, కామిక్ సిరీస్‌లు వేలకోట్ల రూపాయల ఆదాయానికి కారణమయ్యాయి.

◆ 1988-90 మధ్య బీఆర్ చోప్రా నిర్మించిన మహాభారత్ దూరదర్శన్‌లో ప్రసారమై 94 వారాల పాటు వీక్షకులను ఉర్రూతలూగించింది. రూ.9 కోట్లతో ఈ సీరియల్ రూపొందించగా అప్పటి రోజుల్లోనే రూ.23 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది.

◆ లాక్‌డౌన్ సమయంలో స్టార్ ఫ్లస్ మహాభారత్, రామాయణాన్ని తిరిగి ప్రదర్శించగా (రీరన్) 2020 ఏప్రిల్ 16న 7.7 కోట్ల మంది వీక్షించడం రికార్డుగా నమోదైంది.

◆ మన ఇతిహాసాలలో శక్తిని పునరుజ్జీవింపజేస్తే వర్తమాన తరాన్ని అలరిస్తాయి. కృత్రిమ మేధ(ఏఐ) ఆధారంగా నిర్మించిన మహాభారత్: ఏక్ ధర్మ్ యుద్ధ జియో హాట్ స్టార్‌లో 2025 నుంచీ ప్రసారమవుతోంది.

◆ భారతీయ సాంస్కృతిక స్రవంతిలోని ఇతిహాసాల ఆధారంగా రూపొందిన కంటెంట్‌కు టెక్నాలజీ జోడించి దృశ్యకావ్యంగా మలచడం ద్వారా ఉత్పన్నమైందే ఆరెంజ్ ఎకానమీ (సృజనాత్మక ఆదాయ సృష్టి).

– యస్.వి. సురేష్
సంపాదకుడు, ఉద్యోగ సోపానం

వర్క్ ఫ్రమ్ హోమ్

క్లయింట్ ఆపరేషన్స్

పంస్థ: జెకా **నైపుణ్యాలు:** అటెన్షన్ టు డిటెయిల్, గూగుల్ షీట్స్, ఎంఎస్-ఎక్సెల్ **స్టైపెండ్:** రూ.4,000-5,000 **దరఖాస్తు గడువు:** మార్చి 13
https://shorturl.at/V7Gt2

3డీ జనరలిస్ట్

పంస్థ: డెక్సా టెక్నాలజీస్ ఎల్ఎల్పీ **నైపుణ్యాలు:** బ్లెండర్ 3డీ, అన్‌రియల్ ఇంజిన్ **స్టైపెండ్:** రూ.5,000-10,000 **దరఖాస్తు గడువు:** మార్చి 12
https://tinyurl.com/jxezc8y3

ఈ-కామర్స్ సేల్స్

పంస్థ: ఉద్యోగ్‌ధన్ **నైపుణ్యాలు:** మార్కెటింగ్ స్ట్రాటజీస్, సేల్స్ **స్టైపెండ్:** రూ.20,000 **దరఖాస్తు గడువు:** మార్చి 13
https://tinyurl.com/5dz3vyv6

హైదరాబాద్‌లో మార్కెటింగ్

పంస్థ: జెనెసిస్ డిజిటల్ సొల్యూషన్స్ ఎఫ్‌జడ్‌సీఓ **నైపుణ్యాలు:** డిజిటల్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సోషల్ మీడియా మార్కెటింగ్ **స్టైపెండ్:**

ఇంటర్న్‌షిప్స్

రూ.7,400-16,000 **దరఖాస్తు గడువు:** మార్చి 12
https://shorturl.at/tpj7V

కస్టమర్ సపోర్ట్

పంస్థ: కేజీఆర్ సాఫ్ట్‌వేర్ టెక్నాలజీస్ **నైపుణ్యం:** ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ **స్టైపెండ్:** రూ.9,000-10,000 **దరఖాస్తు గడువు:** మార్చి 13
https://tinyurl.com/5y5pcmcp

ఈ-కామర్స్ ఆపరేషన్స్

పంస్థ: కాస్‌టీటా ప్రై.లి. **నైపుణ్యాలు:** ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఎంఎస్-ఎక్సెల్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్ **స్టైపెండ్:** రూ.8,000-15,000 **దరఖాస్తు గడువు:** మార్చి 11
https://tinyurl.com/4ww9z8br

సేల్స్

పంస్థ: ఫిషన్ ఇన్నోటెక్ **నైపుణ్యాలు:** కోల్డ్ కాలింగ్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఇంటర్ పర్సనల్ స్కిల్స్ **స్టైపెండ్:** రూ.7,000-13,000 **దరఖాస్తు గడువు:** మార్చి 8
https://tinyurl.com/3pd2uksp

విజయానికి ముఖ్యం స్పష్టమైన లక్ష్యం

కొన్నిసార్లు కాలానుగుణంగా, అప్పటి పరిస్థితుల ప్రకారం నిర్ణయం మార్చుకోవడం అనివార్యమవుతుంది. అయితే కెరియర్ విషయంలో మాత్రం ఈ గాలివాటం అన్ని వేళలా పనికిరాదు. ఎంచుకునే ముందే క్షుణ్నంగా ఆలోచించి ఏదైనా కోర్సులో చేరి, పూర్తిగా మమేకమైతే రాణించడానికి వీలవుతుంది. ప్రస్తుతం కొంత మంది విద్యార్థులు ఎన్నో ప్రభావాలతో తరచూ కోర్సులు మారిపోతున్నారు.

కోర్సులు మారడం తాత్కాలిక ఆనందంగా అనిపించినా, భవిష్యత్తులో అది కెరియర్ అవకాశాలను దెబ్బతీస్తుంది. ఏది నేర్చుకున్నా పూర్తి నైపుణ్యాలపై దృష్టి సారించినప్పుడే రాణించడానికి వీలవుతుంది. నిలకడ లేని లక్ష్యాలపై మొగ్గుచూపుతూ, ఏది ముఖ్యమో తేల్చుకోలేకపోతే కెరియర్ పరంగా తీవ్ర నష్టం వాటిల్లుతుంది.

ప్రభావితం కావొద్దు

నేటి పోటీ ప్రపంచంలో సోషల్ మీడియా లేదా పక్కవారిని చూసో విద్యార్థులు లక్ష్యాలను మార్చుకుంటున్నారు. ఈ రోజు సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ అవ్వాలనుకుంటారు. రేపు ఎవరో బిజినెస్‌లో బాగా సంపాదిస్తున్నారని అటు వైపు మొగ్గు చూపుతారు.

◗ తెలిసినవాళ్లు ఆ కోర్సులో ఎందుకు చేరావు, భవిష్యత్తు ఉండదు అనే సరికి ఎంతో మంది వెనకడుగు వేస్తున్నారు.

◗ ఇష్టం లేకపోయినప్పటికీ సమాజం, తల్లిదండ్రుల కోణంలో ఆలోచించి మ్యాథ్స్, సైన్స్ కోర్సుల్లో చేరి ఇబ్బంది పడి, ఏడాది తర్వాత యూటర్న్ తీసుకున్నవాళ్లనీ చూస్తుంటాం. ఇలా లక్ష్యాలను మార్చడం వల్ల వ్యక్తిగత నిర్ణయంపై నమ్మకం కోల్పోతారు, ఎంపికలో మీ ముద్ర లేకపోవడంతో రాణించడమూ కష్టమవుతుంది.

రాసి పెట్టుకోండి

మీరు ఒక లక్ష్యాన్ని ఎందుకు ఎంచుకున్నారో రాసి పెట్టుకోండి. క్లిష్ట సమయాల్లో ఆ కారణమే మిమ్మల్ని ముందుకు నడిపిస్తుంది. మిమ్మల్ని మరింత శక్తిమంతులుగా మారుస్తుంది. మీ లక్ష్యాన్ని నిర్ణయించుకోవడానికి కారణాన్ని మీరెప్పుడూ స్మరించుకోవాలి. దీని వల్ల ఎలాంటి ఒత్తిడీ మీ మీద పనిచేయదు. మీ ఏకాగ్రత కోల్పోకుండా ఉంటారు.

◗ ఎప్పుడైనా ఒత్తిడిగా అనిపిస్తే లక్ష్యం మార్చడం కాకుండా, దాన్ని ఎలా అధిగమించాలో ఆలోచించాలి.

మీ లక్ష్యానికి ఎన్ని అటుపాట్లు ఎదురైనా దృష్టి మరల్చకూడదని గుర్తుంచుకోవాలి.

◗ ప్రతిదీ తెలుసుకోవాలనే ఆరాటంతో కొన్నిసార్లు అనవసరమైన విషయాలపై దృష్టి సారిస్తారు. దాంతో మీ లక్ష్యం సరైంది కాదేమో అనిపిస్తుంది. మీ లక్ష్యంపై ఏకాగ్రత కోల్పోయే ప్రమాదమూ ఉంది. అందువల్ల లక్ష్యం కంటే ముందే అన్నీ ఆలోచించి, నిర్ణయించుకోవాలి. మీ లక్ష్యాలకు సంబంధించిన అంశాలపైనే దృష్టి సారించాలి.

లాభాలివీ

◗ మీరు సాధించాలనుకున్న దానిపైనే పూర్తి సమయం వెచ్చించి, నిబద్ధతతో కృషి చేస్తే ఆ రంగం/ కెరియర్‌లో నిపుణులుగా మారుతారు.

◗ నిపుణత్వం కారణంగా సమాజంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపూ లభిస్తుంది. ఆత్మవిశ్వాసమూ పెరుగుతుంది. ఫలితంగా ఎంతో సంతోషంగానూ ఉంటారు.

◗ భవిష్యత్తులో ఆ వృత్తి/ కెరియర్‌లో ఉన్నత స్థాయికి చేరుకుంటారు.

నిర్దేశిత లక్ష్యాలను సాధించిన వారిలో ఎక్కువ మంది మొదట విఫలమై, మళ్లీ ప్రయత్నించిన వారే. అంతే తప్ప లక్ష్యాలను మార్చుకోలేదు. అందువల్ల పరిస్థితులు వాటిని మార్చాలని ప్రయత్నించినా సంకల్పం మారకుండా దృష్టి కేంద్రీకరిస్తే విజయం మీ సొంతమవుతుంది.

నష్టాలెన్నో

◗ ఒక రంగంలో సగం దూరం వెళ్లాక దాన్ని వదిలేస్తే, అందుకోసం మీరు పడిన కష్టం, గడిపిన కాలం వృథా అవుతాయి. ◗ నేర్చుకుంటున్న దాన్ని వదిలేసి మళ్లీ వేరే దానిపై దృష్టి వెళ్లడం వల్ల ఏదీ పూర్తిగా నేర్చుకోలేరు. అది భవిష్యత్తులో ఎంతో నష్టానికి దారి తీస్తుంది.

◗ లక్ష్యాలు మార్చడం వల్ల 'నేను ఏదీ సాధించలేనేమో' అనే భయం మొదలవుతుంది. మీకంటూ సరైన వృత్తి లేకపోతే మీ మీద మీరే నమ్మకాన్ని కోల్పోతారు.

◗ కోర్సులు మారడం, పుస్తకాలు మార్చడం వల్ల డబ్బు కూడా వృథా అవుతుంది. ఎందులోనూ నైపుణ్యం రాదు. దేనిపైనా పట్టు సాధించలేరు.

కెరియర్, ఉన్నత విద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

చదువు

మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్ సిటీ –501 512 edc@eenadu.in

(c) eenadu

సభా సమయం

10 ప్రశ్నలు వంద మార్కులకు లెక్కింపు

ఈనాడు, అమరావతి: ప్రధానోపాధ్యాయ అకౌంట్ టెస్ట్ పరీక్షలో 90 ప్రశ్నలు ఇచ్చినందున వీటిని 100 మార్కులకు లెక్కిస్తామని ప్రభుత్వ పరీక్షల విభాగం తెలిపింది. 90 ప్రశ్నలనే వంద మార్కులకు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తామని వెల్లడించింది. హెడ్మాస్టర్ అకౌంట్ టెస్ట్‌కు మొత్తం 66 మంది హాజరయ్యారని పేర్కొంది. ప్రధానోపాధ్యాయ అకౌంట్ టెస్ట్ పరీక్షలో 90 మార్కులకు మాత్రమే ప్రశ్నలు ఇచ్చినందున మిగతా 10 మార్కులను గ్రేస్ మార్కులుగా కేటాయించాలని ఏపీటీచర్స్ గిల్డ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిట్టిబాలు, ఎల్‌కే చిన్నప్ప కోరారు. 10 మార్కులకు ప్రశ్నలు ఇవ్వనందున పరీక్ష రాసిన ప్రతి ఒక్కరికీ మార్కులు ఇవ్వాలని పేర్కొన్నారు.

పీఏసీఎస్ ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీపై ఉత్తర్వుల జారీ

ఈనాడు-అమరావతి: ప్రాథమిక సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) ఉద్యోగులకు హెచ్ఆర్ పాలసీ అమలుకు సంబంధించి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఏడాది జులై వరకు నిర్దేశిత కాల వ్యవధిలో తీసుకోనున్న చర్యలు వివరించింది. ఈ నెలాఖరులోగా సర్వీస్ రిజిస్టర్ల అప్‌డేట్, ధ్రువీకరణ, డీఎల్‌ఈసీ ద్వారా పేస్కేల్స్ ధ్రువీకరణ, నిర్ధారణ, అమలుపై పీఏసీఎస్‌లకు సమాచారం ఇవ్వడం తదితర చర్యలు చేపడతారు. కోర్టు/విజిలెన్స్ కేసులతో సహా ఉద్యోగుల మాస్టర్ డేటాబేస్ తయారు చేస్తారు. ఎస్టాబ్లిష్‌మెంట్ ఖర్చులకు కామన్‌పూల్ ఎకౌంట్ అమలు, పీఏసీఎస్‌ల వర్గీకరణ, జీతాల చెల్లింపుల సామర్థ్యం తదితర అంశాలపై చర్యలు తీసుకుంటారు. మార్చి నుంచి జులై వరకు అదనపు స్టాఫ్, ఖాళీల గుర్తింపు, అవసరమైన పీఏసీఎస్‌లకు అదనపు సిబ్బంది నియామకం, డీఎల్‌ఈసీల ద్వారా పదోన్నతులు, మూడేళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు సాధారణ బదిలీలు, వన్‌మేకర్ పన్‌చెకర్ మోడల్ కింద డైరెక్ట్ రిక్రూట్‌మెంట్, కొత్తగా నియమించిన/పదోన్నతి ఇచ్చిన వారికి శిక్షణ, సామర్థ్యం పెంపు చర్యలు చేపడతారు. సహకార ఉద్యోగుల 12 డిమాండ్లు, వాటిపై తీసుకున్న చర్యలను సమగ్రంగా జీవోలో వివరించారు.

కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చంద్రబాబు

ఈనాడు, అమరావతి: తెలంగాణ మాజీ సీఎం కె.చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఆయన పరిపూర్ణ జీవితం గడపాలని ఎక్స్ వేదికగా మంగళవారం ఆకాంక్షించారు.

◆ కేసీఆర్‌కు ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఓ ప్రకటనలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘ కాలంగా ప్రజాజీవితంలో ఉన్న నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.

మాజీ సీఎం జగన్ శుభాకాంక్షలు

'తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావుకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు' అని మాజీ సీఎం జగన్ మంగళవారం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఆయన ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకుంటున్నానని పేర్కొన్నారు.

జేఈఈలో ఏపీ విద్యార్థుల విజయం అభినందనీయం: మంత్రి లోకేశ్

ఈనాడు, అమరావతి: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ఏపీ విద్యార్థులు జాతీయ స్థాయిలో సత్తా చాటడం గర్వకారణమని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్'లో పేర్కొన్నారు. "దేశ వ్యాప్తంగా కేవలం 12 మంది విద్యార్థులు 100 పర్సంటైల్ సాధించగా.. అందులో మన రాష్ట్రానికి చెందిన నరేంద్ర బాబు గారి మహిత్, పసల మోహిత్ అత్యున్నత ప్రతిభ కనబరచడం అభినందనీయం. కఠోర శ్రమ, క్రమశిక్షణతో జాతీయ స్థాయిలో రాష్ట్ర కీర్తిని దశదిశలా చాటిన విద్యార్థులకు హృదయపూర్వక అభినందనలు" అని పేర్కొన్నారు.

వైకాపా నాయకుల భూదందా

తెదేపా కేంద్ర కార్యాలయంలో బాధితుడి ఫిర్యాదు

ఈనాడు, అమరావతి : స్థానిక వైకాపా నాయకులు తన పడేకరాల భూమిని కబ్జా చేశారని..ఇదేంటని ప్రశ్నిస్తే దాడులకు పాల్పడుతున్నారని కడప జిల్లా టి.సుండుపల్లె మండలానికి చెందిన వల్లెపు శ్రీరాములు ఆవేదన చెందారు. న్యాయం చేయాలని కోరుతూ మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఫిర్యాదు చేశారు. వివిధ సమస్యలతో తరలివచ్చిన బాధితుల నుంచి గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి, విజయనగరం డీసీసీబీ ఛైర్మన్ కిమిడి నాగార్జున, ఏపీ జంగం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ వి.చంద్రశేఖర్ వినతులు, ఫిర్యాదులు స్వీకరించారు.

18 మంది సబ్‌రిజిస్ట్రార్లకు జిల్లా రిజిస్ట్రార్లుగా పదోన్నతి

ఈనాడు, అమరావతి: రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖలో 18 మంది సబ్ రిజిస్ట్రార్లకు జిల్లా రిజిస్ట్రార్లుగా పదోన్నతి లభించింది. వీరికి పోస్టింగులు ఇస్తూ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎం.పార్వతి (పార్వతీపురం మన్యం జిల్లా), బి.అశోక్ (నంద్యాల జిల్లా), పి.శ్రీనివాసరావు (బాపట్ల), పీవీవీ దుర్గాప్రసాద్ (ఎస్టీఆర్), జి.శ్రీరామ్‌కుమార్ (తిరుపతి), జి.శివయ్య (పశ్చిమగోదావరి), సి.కుమారస్వామిరెడ్డి (శ్రీకాకుళం), బి.విజయభాస్కర్ (చిత్తూరు), ఎం.సూర్యనారాయణ (ఏఐజీ- ఐజీ కార్యాలయం), ఎం.రవిజోసెఫ్ (శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు), ఎస్‌కే ప్రవీణ్‌బాబి (కర్నూలు ఎంపీఅండ్‌ఏ), బి.ప్రసన్న లక్ష్మి (ఏఐజీ-ఐజీ కార్యాలయం), పీవీ రమాపతిరావు (ఏలూరు), సీహెచ్ నరసింహమూర్తి (అల్లూరి సీతారామరాజు), కె.ప్రసాదరావు (కాకినాడ), షై.బయూరి (కర్నూలు), కె.జగన్మోహన్‌రావు (తూర్పుగోదావరి), ఎస్.మోహనరావు (విజయనగరం)లను జిల్లా రిజిస్ట్రార్లుగా నియమించారు. రిజిస్ట్రేషన్ల శాఖలో పదోన్నతులకు సంబంధించి ప్రభుత్వం ఇటీవల డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ(డీపీసీ)ని నియమించింది.

రూ.500 కోట్ల రుణ సమీకరణ

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం రిజర్వుబ్యాంకు నిర్వహించిన సెక్యూరిటీల వేలంలో పాల్గొని రూ.500 కోట్ల రుణం తీసుకుంది. పదకొండేళ్ల కాలపరిమితితో తిరిగి తీర్చేలా 7.53% వడ్డీకి రుణం సమీకరించింది.

వైకాపా పాలకులు జేబులు నింపుకొన్నారు

- కేంద్ర ప్రాయోజిత పథకాలను నీరుగార్చారు
- ఎక్కువ వడ్డీలకు అప్పులు తెచ్చారు
- శాసనసభలో ధ్వజమెత్తిన ఎమ్మెల్యేలు

ఈనాడు, అమరావతి: వైకాపా ప్రభుత్వంలో సామాన్య ప్రజలను పట్టించుకోకుండా జేబులు నింపుకోవడానికే నేతలు ప్రాధాన్యం ఇచ్చారని శాసనసభ్యులు విమర్శించారు. శాసనసభలో మంగళవారం బడ్జెట్‌పై జరిగిన చర్చలో పలువురు ఎమ్మెల్యే మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యం ఇచ్చిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో 163 కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలకు నిధులు ఇవ్వకుండా జగన్ నిలిపివేశారని, నాడు బడ్జెట్‌లో నిధులు చూపించినా ఎక్కడా అభివృద్ధి జరగలేదని విమర్శించారు.

మా జిల్లాకు 'చంద్రన్న' పేరు పెట్టాలి
– ఎమ్మెల్యే కందుల

మార్కాపురం జిల్లాకు 'చంద్రన్న మార్కాపురం' జిల్లాగా పేరు పెట్టుకోవాలని అనుకున్నామని, శాసనసభ్యులందరూ సీఎం చంద్రబాబును ఒప్పించాలని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే మార్కాపురాన్ని కొత్త జిల్లాగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. జిల్లా ప్రకటించిన రోజే చంద్రబాబు పేరు పెట్టాలని అనుకున్నాం. ఈ బాధ్యత సభ్యులందరూ తీసుకుని ముఖ్యమంత్రిని ఒప్పించాలి. 76 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు రాష్ట్రం కోసం 18 గంటలు పని చేస్తుంటే.. మంత్రి నారా లోకేశ్ పెట్టుబడులు సాధించేందుకు 20 గంటలు కష్టపడుతున్నారు' అని తెలిపారు. 'గత పాలకులు సామాన్య ప్రజలను పట్టించుకోకుండా వారి జేబులు నింపుకోవడానికి పని చేశారు. వైకాపా ప్రభుత్వంలో వ్యవసాయానికి కేటాయించిన బడ్జెట్‌ను ఖర్చు చేయలేదు. గత ఐదేళ్లలో 3,812మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయకుండానే మాజీ సీఎం జగన్ అప్పట్లో ప్రారంభించారు. ఇంకా రూ.4,000 కోట్లు ఖర్చు చేస్తేగాని పూర్తయ్యే పరిస్థితి లేదు. రాబోయే ఆరు నెలల్లో పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంది' అని వెల్లడించారు.

ఎత్తిపోతల పేరుతో రూ.900 కోట్లు అవినీతి
– ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి

రాయలసీమ ఎత్తిపోతల పథకం పేరుతో వైకాపా ప్రభుత్వం రూ.900 కోట్ల అవినీతికి పాల్పడిందని ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి ఆరోపించారు. 'ఒక్క చుక్క నీరు సైతం అందించకుండా రాయలసీమ ఎత్తిపోతల పథకంపై రాజకీయం చేస్తున్నారు. ఈ ఎత్తిపోతలపై ఎన్‌జీటీ స్టే ఇచ్చినా జగన్ నోరు విప్పలేదు. దిల్లీ వెళ్లిన సమయంలో ఈ ఎత్తిపోతలపై కనీసం మాట్లాడలేదు. ఇప్పుడు పోతిరెడ్డిపాడు వద్ద వైకాపా నేతలు డ్రామాలు ఆడుతున్నారు. గత ప్రభుత్వం ఆర్డీఎస్ కుడికాల్వ, వేదవతి, గాలేరు-నగరిలాంటి ప్రాజెక్టులను రివర్స్ టెండరింగ్ పేరిట నాశనం చేసింది. రాయలసీమ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో సీఎం చంద్రబాబు నిధులు కేటాయించారు' అని పేర్కొన్నారు.

వైకాపా ప్రభుత్వం అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు: ఎమ్మెల్యే గణబాబు

గత ప్రభుత్వం అధిక వడ్డీలకు తెచ్చిన అప్పులు తీర్చేందుకు మళ్లీ అప్పులు చేయాల్సి వస్తోందని ఎమ్మెల్యే గణబాబు (పీజీవీఆర్ నాయుడు) విమర్శించారు. 'గత పాలకులు విశాఖపట్నాన్ని రాజకీయాలకు వాడుకున్నారు. గతంలో భోగాపురం విమానాశ్రయం ఎందుకన్న వైకాపా వారు ఇప్పుడు తామే తెచ్చామని అబద్ధాలు ఆడుతున్నారు. విశాఖపట్నం ఎకనామిక్ జోన్‌కు బడ్జెట్‌లో రూ.28,000 కోట్లు కేటాయించారు. అనేక ప్రాజెక్టులు రానున్నాయి. గూగుల్ డాటా సెంటర్ వస్తోంది. హైదరాబాద్‌లో సీఎం చంద్రబాబు చేసిన అభివృద్ధి చూడాల్సి వస్తుందని జగన్ బెంగళూరుకు వెళ్తున్నారు. అమరావతిలో అభివృద్ధి చూడాల్సి వస్తుందని అడ్డుపడుతున్నారు. జగన్ పాదయాత్రకు వెళ్తే కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కనిపిస్తాయి' అని తెలిపారు.

అసెంబ్లీలో పని చేయని మైక్ సిస్టమ్

- ఉదయమే సభలను వాయిదా వేసిన ఛైర్మన్, స్పీకర్
- 11 గంటల తర్వాత మండలిలో అందుబాటులోకొచ్చిన మైక్
- శాసనసభలో ప్రత్యామ్నాయ మైక్‌లతోనే కొనసాగింపు

ఈనాడు, అమరావతి: అసెంబ్లీలో మంగళవారం మైక్ సిస్టమ్ మొరాయించింది. శాసనసభలో ఉదయం 9 గంటలకు సమావేశాన్ని ప్రారంభించే సమయానికి ముందు సిబ్బంది పరిశీలించినపుడు మైకులు పని చేయడం లేదని గుర్తించారు. సాంకేతిక విభాగం హడావుడిగా సరిచేసే ప్రయత్నం చేసినా ఫలించలేదు. స్పీకర్ పోడియం వరకు తాత్కాలికంగా ప్రత్యామ్నాయ మైక్‌ను ఏర్పాటు చేశారు. ఉప సభాపతి రఘు రామకృష్ణ రాజు ఆ స్థానంలో కూర్చుని సాంకేతిక కారణాల వల్ల సభను గంటపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. గంట తర్వాత సభ ప్రారంభమైనప్పటికీ మైక్ వ్యవస్థ బాగుపడలేదు. దీంతో మధ్యాహ్నం వరకూ ప్రత్యామ్నాయంగా కార్డ్‌లెస్ మైక్‌ను వినియోగించారు. సాంకేతిక సమస్య వల్ల మైక్ సిస్టమ్ పనిచేయలేదని స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు విలేకరులతో అన్నారు.

శాసనమండలిలోనూ..

శాసనమండలి ఛైర్మన్ మోసేనురాజు ఉదయం తన కార్యాలయానికి చేరుకోగానే.. శాసనసభలో మైక్ పనిచేయని విషయాన్ని సిబ్బంది ఆయన దృష్టికి తీసుకువచ్చారు. మండలిలో పరిస్థితేంటో పరిశీలించమని ఆయన ఆదేశించారు. సిబ్బంది వెళ్లి పరిశీలించి, పనిచేస్తున్నాయని గుర్తించారు. 10 గంటలకు ఛైర్మన్ తన స్థానంలోకి వచ్చి సభను ప్రారంభించబోయేసరికి ఆయన మైక్ పనిచేయలేదు. సభను గంట తర్వాత ప్రారంభించాలని, ఈలోపు సరిచేస్తామని సాంకేతిక సిబ్బంది కోరారు. దీంతో ఛైర్మన్ అసహనం వ్యక్తం చేశారు. అయితే సభ్యుల సీట్ల వద్ద కూడా మైక్‌లు పని చేయకపోవడంతో.. సభను గంటపాటు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. వాయిదా తర్వాత సమావేశమయ్యే సరికి మైక్ సిస్టమ్ అందుబాటులోకి వచ్చింది.

ప్రాజెక్టు కొట్టుకుపోయినా పట్టించుకోని జగన్
తెదేపా ఎమ్మెల్యే మురళీమోహన్

ఈనాడు, అమరావతి: మామిడి రైతులకు కష్టం వస్తే స్థిరీకరణ నిధి ద్వారా నిధులు కేటాయించి ఆదుకున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుందని తెదేపా ఎమ్మెల్యే కె.మురళీమోహన్ పేర్కొన్నారు. అందులో భాగంగానే పులివెందుల నియోజకవర్గానికి అధిక మొత్తం నిధులు దక్కాయని చెప్పారు. 'జగన్ ప్రభుత్వ హయాంలో రాయలసీమ ప్రాంతంలో కొత్త ప్రాజెక్టులు కట్టకపోగా, ఉన్న వాటి నిర్వహణ పట్టించుకోలేదు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయినా కన్నెత్తి చూడలేదు. గొడ్డలివేటుతో అధికారంలోకి వచ్చిన జగన్.. ఒక్క జీవోతో 102 సాగునీటి ప్రాజెక్టుల పనులు ఆపేశారు' అని విమర్శించారు. ఏ ముఖం పెట్టుకుని పోతిరెడ్డిపాడు వెళ్లారని వైకాపా నేతల్ని నిలదీశారు. మంగళవారం అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చ సందర్భంగా మురళీమోహన్ మాట్లాడుతూ.. 'రైతుల కోసం గతేడాది బడ్జెట్‌లో కేటాయించిన నిధుల కంటే ఎక్కువగా ఖర్చు చేశారు. ఈ ఏడాది రాయలసీమని ఉద్యాన హబ్‌గా తయారు చేయడానికి అధిక మొత్తంలో కేటాయించారు' అని వివరించారు.

ఏపీకి నాయకత్వం వహించే ప్రాంతంగా ఉత్తరాంధ్ర

- జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి

ఈనాడు, అమరావతి: ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నాయకత్వం వహించే ప్రాంతంగా ఉత్తరాంధ్ర తయారవుతోందని జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి పేర్కొన్నారు. 'రూ.28,000 కోట్లతో విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించారు. దశాబ్దాలుగా న్యాయమైన స్థానం కోసం పోరాడుతున్న ఉత్తరాంధ్రకు ఇది గేమ్ చేంజర్ అవుతుంది. ఆ ప్రాంత యువత భవిష్యత్‌ను మారుస్తుంది. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో దేశంలో ప్రధాన ఆర్థిక కేంద్రంగా రూపుదిద్దుకోబోతోంది' అని చెప్పారు. 'ఉత్తరాంధ్రలో సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి. రైతులు పంటల పండించే భూమిల్ని భూసమీకరణ నుంచి మినహాయించాలి' అని కోరారు.

ఎంఎస్ఎంఈల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలి
– తెదేపా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

వైకాపా ప్రభుత్వ హయాంలో ఎన్నో ఎంఎస్ఎంఈలు మూత పడ్డాయని., వన్‌టైం సెటిల్‌మెంట్ కింద వారిని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకోవాలని తెదేపా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కోరారు. గత ప్రభుత్వ తప్పిదాల్ని సరిచేస్తే ఉపాధి లభిస్తుందని, నిరర్థక ఆస్తులు వినియోగంలోకి వస్తాయని చెప్పారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజధాని పనుల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఐటీఐ, ఇతర సాంకేతిక కోర్సులు చదివిన యువతకు అవకాశం కల్పించాలని, వారికి నైపుణ్య శిక్షణ కూడా ఇవ్వాలని సూచించారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఒక వ్యక్తి స్వార్థం కోసం ప్రభుత్వ ఖజానాను జేబు సంస్థగా మార్చారని ధ్వజమెత్తారు. ఉద్యోగులకు 1వ తేదీన జీతాలిచ్చిన పరిస్థితి లేదని విమర్శించారు. రూ.3 లక్షల కోట్ల బిల్లుల బకాయిలతోపాటు రూ.10 లక్షల కోట్లు అప్పులు తెచ్చారని చెప్పారు.

పంచాయతీ నిధులు మళ్లించిన వైకాపా
– భాజపా ఎమ్మెల్యే పార్థసారథి

జగన్ హయాంలో రోడ్లపై గుంతలు ఉన్నాయంటే.. ప్రతి నెలా మీ ఖాతాల్లో డబ్బు వేస్తున్నామని ప్రశ్నించారని భాజపా ఎమ్మెల్యే పార్థసారథి విమర్శించారు. 'గ్రామాల్లో తాగునీరు లేవని చెప్పినా పట్టించుకోలేదు. నరేంద్రమోదీ పంచాయతీ సర్పంచుల ఖాతాల్లో నిధులు వేస్తే.. వాటినీ కరెంటు ఛార్జీల పేరుతో మళ్లించారు' అని ధ్వజమెత్తారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ 'తాము ఇచ్చినంత సంక్షేమం మరెవరూ ఇవ్వలేరని వైకాపా నేతలు ఎన్నికల సమయంలో చెప్పారు. కూటమికి ఓటేస్తే ఉన్న పథకాలు పోతాయని దుష్ప్రచారం చేశారు. సాధ్యం కాదన్నారు. అయితే మొదటి సంతకంతోనే పింఛన్లు ఇచ్చాం. ఉచిత బస్సు నడిపిస్తున్నాం. ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. రూ.33,000 కోట్లతో ప్రపంచంలోనే అతిపెద్ద నగదు బదిలీ పథకంగా పింఛన్ల పంపిణీ నిలుస్తుంది. సంక్షేమానికి చంద్రబాబు వ్యతిరేకమని ప్రచారం చేసిన వారు దీనికి సమాధానం చెప్పాలి' అని డిమాండు చేశారు.

రైతు పక్షపాతి.. కూటమి ప్రభుత్వం
– తెదేపా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి అని తెదేపా ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. సీఎం చంద్రబాబు వ్యవసాయంలో ఏఐ వినియోగంతో బిల్ గేట్స్ ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. గోదాములు, మార్కెట్ వసతుల కల్పనకు నిధులు కేటాయిస్తున్నారని బడ్జెట్‌పై చర్చ సందర్భంగా వివరించారు. వైకాపా నేతలు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేసే ముందు.. ప్రజల్లోకి వెళ్లి వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు.

జగన్ హయాంలో పెట్టుబడిదారులు పారిపోయారు
– తెదేపా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

'వైకాపా ప్రభుత్వ హయాంలో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి పారిపోయారు.. కూటమి ప్రభుత్వంలో పెట్టుబడిదారులు విదేశాల నుంచి తరలివస్తున్నారు. ఇదీ చంద్రబాబు బ్రాండ్' అని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. 'రాష్ట్ర పురోగతికి దోహదపడే బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టింది. వికసిత భారత్, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యసాధనకు ఇది బలమైన పునాది వేస్తుంది' అని బడ్జెట్‌పై చర్చ సందర్భంగా చెప్పారు

ఇళ్ల స్థలాల కోసం 4 లక్షల దరఖాస్తులు

- 28 కొత్త పీహెచ్‌సీలకు ఆమోదం
- మండలిలో సభ్యుల ప్రశ్నలకు మంత్రుల సమాధానం

ఈనాడు, అమరావతి: మండలిలో వైకాపా సభ్యుల గందరగోళం నడుమ ఛైర్మన్ మోషేను రాజు ప్రశ్నోత్తరాలను చేపట్టారు. రెండు ప్రశ్నలకు మాత్రమే మంత్రులు సమాధానం ఇచ్చే అవకాశం వచ్చింది. మంగళవారం మండలి ప్రారంభమైన వెంటనే వైకాపా సభ్యులు నిరసనలు, నినాదాలతో సభ నిర్వహణకు పదే పదే అడ్డుపడ్డారు.

* 2019-24 మధ్య 22,80,358 మంది అర్హులైన పేదలకు అప్పటి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేసినట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. '2024 జూన్ నుంచి ఈ ఏడాది జనవరి వరకు మొత్తం 4,01,876 మంది నుంచి ఇళ్ల స్థలాల కోసం దరఖాస్తులు అందాయి. వాటిలో 1,03,494 ఆమోదించాం. 1,01,928 దరఖాస్తులు వివిధ కారణాలతో తిరస్కరణకు గురయ్యాయి. మిగిలిన 1,56,454 దరఖాస్తులు వివిధ స్థాయుల్లో పరిశీలన జరుగుతోంది' అని పేదలకు ఇళ్ల స్థలాలపై సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు.

* రాష్ట్రంలో 1,144 పీహెచ్‌సీలు పనిచేస్తున్నాయని. వాటికి సొంత భవనాలు ఉన్నాయని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. 'మరో 28 కొత్త పీహెచ్‌సీలు మంజూరు చేశాం. వాటికి సొంత భవనాల నిర్మాణమవుతున్నాయి. 12 పీహెచ్‌సీల భవనాలు శిథిలావస్థకు చేరాయి. వాటికి కొత్త భవనాలు నిర్మించాల్సి ఉంది' అని సభ్యుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

సభ్యులకు క్రీడా పోటీలు

ఈ నెల 24, 25, 26 తేదీల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు క్రీడా పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఛైర్మన్ సభలో ప్రకటించారు. పాల్గొనే వారు ఫొటోలు నింపి.. ప్రభుత్వ చీఫ్ విప్‌నకు అందించాలని పేర్కొన్నారు.

పీఏసీఎస్‌ల ఆర్థిక పరిస్థితిపై ఉన్నతస్థాయి కమిటీ

ఈనాడు, అమరావతి: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల(పీఏసీఎస్) ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల హెచ్ఆర్ సంబంధిత సమస్యల్ని పరిశీలించి తగిన సూచనలు చేసేందుకు ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీని నియమించింది. వ్యవసాయ శాఖ ఎక్స్ అఫీషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఛైర్మన్‌గా, ఆప్కాబ్ ఎండీ సభ్య కన్వీనర్‌గా వ్యవహరించే ఈ కమిటీలో సహకార శాఖ కమిషనర్, నాబార్డు సీజీఎం సభ్యులుగా ఉంటారు. వీరు పీఏసీఎస్‌ల ఆర్థిక పరిస్థితిని పరిశీలించి, వాటి బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలుసూచిస్తారు. సుస్థిర అభివృద్ధి, హెచ్ఆర్ సంబంధిత సమస్యలు, సర్వీసు కండిషన్లు, సంక్షేమ చర్యలు, సామర్థ్య పెంపు, ఫైబుజ్యం కల్పించడం, సర్వీస్ డెలివరీ మెరుగుపరచడం వంటి అంశాలపైనా సిఫారసులు చేస్తారు.

అంతర్జాతీయ భాగస్వామ్యంతో 'డీఎండీఐసీ'
ఎన్టీఆర్, సింగపూర్ వర్సిటీల మధ్య త్వరలో ఒప్పందం

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో ప్రజారోగ్య వ్యవస్థను సాంకేతికత ఆధారంగా బలోపేతం చేసేందుకు డిసీజ్ మోడలింగ్ అండ్ డెసిషన్ ఇంటెలిజెన్స్ సెంటర్ (డీఎండీఐసీ) వ్యవస్థను సమర్థంగా అందుబాటులోకి తేవాలని ఫైద్యారోగ్య- కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ సూచించారు. ఈ అంశంపై సచివాలయంలో ఆయన మంగళవారం సమీక్ష నిర్వహించారు. గేట్స్ ఫౌండేషన్ వ్యూహాత్మక భాగస్వామ్యంతో ఆరోగ్య రంగంలో ఏఐ సాయంతో విప్లవాత్మక మార్పులకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిన నేపథ్యంలో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఎన్టీఆర్ వర్సిటీ కేంద్రంగా డీఎండీఐసీ ఏర్పాటులో భాగంగా ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం- సింగపూర్ వర్సిటీల మధ్య త్వరలో ఒప్పందం జరగనుందన్నారు. ఈ సాంకేతికత సహాయంతో వ్యాధుల ముందస్తు అంచనా, నివారణ, తక్షణ చర్యలకు వీలుగా కీలకమైన డీఎండీఐసీ వ్యవస్థ ఏర్పాటు, నియామకాలు, కార్యకలాపాలు ఎలా ఉండాలన్న దానిపై సమీక్షించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ ద్వారా 'మాస్టర్ ఇన్ పబ్లిక్ హెల్త్' పేరుతో రెండేళ్ల కోర్సు ప్రారంభం, ఎవేర్‌తో నూతన వ్యవస్థ అనుసంధానం వైనా చర్చించారు. ఇందుకు సంబంధించి ఉన్నత స్థాయిలో ఏర్పాటు చేయాల్సిన కమిటీలపై సౌరభ్‌గౌర్ సూచనలు చేశారు. సమావేశంలో ప్రజారోగ్యశాఖ అదనపు, సంయుక్త సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వరి, మల్లేశ్వరి, ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వీసీ చంద్రశేఖర్, అధికారులు పాల్గొన్నారు.

నేడు సభ ముందుకు ఏడు సవరణ బిల్లులు

ఈనాడు, అమరావతి: పంచాయతీరాజ్, మున్సిపల్, విద్యుత్, ఆరోగ్య దేవాదాయ శాఖలకు చెందిన ఏడు చట్టాల్లో సవరణలకు సంబంధించిన బిల్లులను బుధవారం ఆయా శాఖల మంత్రులు శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. రహదారులకు ఇరువైపులా పచ్చదనం పెంపు, మాజీ సైనికులకు భూమితోపాటు వివిధ నియోజకవర్గాల అంశాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు సంబంధిత శాఖల మంత్రులు ప్రశ్నోత్తరాల సమయంలో సమాధానాలివ్వనున్నారు. బడ్జెట్‌పై సాధారణ చర్చ రెండోరోజు కొనసాగించనున్నారు.

శాసనమండలిలో

బడ్జెట్‌పై సాధారణ చర్చ రెండోరోజు కొనసాగించనున్నారు. మాజీ సభ్యులు ఐలాపురం వెంకయ్య, టి.రత్నాబాయిల మృతికి సంతాపం తెలియజేయనున్నారు. ప్రశ్నోత్తరాల్లో 'ప్రభుత్వ రుణాలు, బైర్-2, 3 నగరాల్లో ఐటీ పార్కులు, నక్కపల్లి మండలంలో బల్క్‌డ్రగ్ పార్క్, సామాజిక మాధ్యమాల్లో పోస్టులు, చినకాకాని వద్ద వక్ఫ్‌భూమిలో పారిశ్రామిక పార్క్, ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాలకు సొంత భవనాలు, ఆదిక